SUPREME AUDIT INSTITUTION OF INDIA
लोकहितार्थ सत्यनिष्ठा
Dedicated to Truth in Public Interest

# 2022 మార్చితో ముగిసిన కాలానికి స్థానికసంస్థలపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

## తెలంగాణ ప్రభుత్వం

## 2025లో నివేదిక సంఖ్య 1

## (స్థానిక పరిపాలన)

# 2022 మార్చితో ముగిసిన కాలానికి
# స్థానిక సంస్థలపై
# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

తెలంగాణ ప్రభుత్వం

2025లో నివేదిక సంఖ్య 1

# విషయసూచిక


| వివరణ | పేరా | పేజీ |
|---|---|---|
| ముందుమాట | -- | vii |
| నివేదిక అవలోకనం | -- | ix |
| **విభాగం - I** | | |
| **అవలోకనం** | | |
| **అధ్యాయం-I: పరిచయం** | | |
| రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలు | 1.1 | 1 |
| రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు | 1.2 | 2 |
| **అధ్యాయం-II: పంచాయతీరాజ్ సంస్థలు** | | |
| రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల పనితీరుపై ఒక అవలోకనం | 2.1 | 5 |
| జవాబుదారీతనం విధివిధానాలు, ఆర్థిక నివేదన అంశాలు | 2.2 | 11 |
| **అధ్యాయం-III: పట్టణ స్థానిక సంస్థలు** | | |
| రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల పనితీరుపై ఒక అవలోకనం | 3.1 | 17 |
| జవాబుదారీతనం విధివిధానాలు, ఆర్థిక నివేదన అంశాలు | 3.2 | 23 |
| **విభాగం - II** | | |
| **ఆడిట్ సమీక్ష** | | |
| **పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణపై ఆడిట్ సమీక్ష** | | |
| **అధ్యాయం-I: పరిచయం** | | |
| ఘన వ్యర్థాల నిర్వచనం, లక్షణాలు | 1.1 | 25 |
| ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ | 1.2 | 26 |
| ఘన వ్యర్థాల నిర్వహణలో పరిపాలన, నిర్వహణ కోసం విధివిధానాలు | 1.3 | 26 |
| సంస్థాగత నిర్మాణం | 1.4 | 27 |
| ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలను అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పట్టణ స్థానిక సంస్థలు నిర్వర్తించే విధులు, బాధ్యతలు | 1.5 | 29 |
| ఆడిట్ లక్ష్యాలు | 1.6 | 30 |
| ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు | 1.7 | 30 |
| ఆడిట్ నమూనా, పరిధి | 1.8 | 30 |
| ఆడిట్ విధానం | 1.9 | 31 |
| ధన్యవాదాలు | 1.10 | 32 |

| | | |
|---|---|---|
| **అధ్యాయం-II: ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రణాళిక, వ్యూహం** | | |
| ఘన వ్యర్థాల నిర్వహణలో రాష్ట్రం అవలంబించే విధానం, వ్యూహం | 2.1 | 33 |
| 3ఆర్ విధానం అమలు కోసం వ్యూహం | 2.2 | 36 |
| మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక | 2.3 | 38 |
| ఆకస్మిక ప్రణాళికలు తయారు చేయటం | 2.4 | 39 |
| ప్రణాళికలో అందరు వాటాదారుల ప్రమేయం | 2.5 | 39 |
| ఘన వ్యర్థాల ఉత్పత్తి, వాటి అంచనా | 2.6 | 40 |
| సేవా స్థాయి ప్రమాణాలు | 2.7 | 44 |
| పట్టణ స్థానిక సంస్థల బాధ్యత, జవాబుదారీతనం కేటాయింపు | 2.8 | 48 |
| సామర్థ్యం పెంపుదల | 2.9 | 50 |
| సారాంశం | 2.10 | 51 |
| సిఫార్సులు | 2.11 | 51 |
| **అధ్యాయం-III: ఆర్థిక నిర్వహణ** | | |
| ప్రభావవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ కోసం నిధుల అవసరాన్ని అంచనా వేయడం | 3.1 | 52 |
| కేంద్ర సాయాన్ని కోల్పోవడం | 3.2 | 54 |
| ఘన వ్యర్థాల నిర్వహణ కోసం వినియోగదారు చార్జీల విధింపు, వసూలు | 3.3 | 55 |
| రైల్వే సంస్థల నుండి వినియోగదారు చార్జీలను తక్కువగా వసూలు చేయడం | 3.4 | 57 |
| టిప్పింగ్ రుసుము వసూలు చేయడంలో బకాయిలు | 3.5 | 58 |
| సారాంశం | 3.6 | 59 |
| సిఫార్సులు | 3.7 | 59 |
| **అధ్యాయం-IV: మునిసిపల్ ఘన వ్యర్థాలను వేరుచేయడం, సేకరించడం, తరలించడం** | | |
| వేరుచేయడం | 4.1 | 60 |
| సేకరణ | 4.2 | 67 |
| ఘన వ్యర్థాల తరలింపు | 4.3 | 72 |
| రాయితీ సంస్థతో ఒప్పంద నిర్వహణ | 4.4 | 86 |
| సారాంశం | 4.5 | 88 |
| సిఫార్సులు | 4.6 | 88 |
| **అధ్యాయం-V: మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడం, నిర్మూలించడం** | | |
| మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడం | 5.1 | 89 |
| వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయడం, శుద్ధి చేసే సాంకేతికత | 5.2 | 93 |
| మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్మూలన | 5.3 | 101 |
| గమనించిన మంచి నిర్వహణ పద్ధతులు | 5.4 | 113 |
| సారాంశం | 5.5 | 116 |

| | | |
|---|---|---|
| సిఫార్సు | 5.6 | 116 |
| **అధ్యాయం-VI: నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు** | | |
| నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కొరకు రాష్ట్ర విధానం | 6.1 | 117 |
| నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ఉత్పత్తి స్థితి | 6.2 | 117 |
| నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కొరకు స్థలాన్ని గుర్తించడం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు | 6.3 | 118 |
| నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంటులు పూర్తి సామర్థ్యంతో పనిచేయకపోవడం-హైదరాబాదు మహానగర పాలక సంస్థలో ప్రాసెస్ చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిల్వలు పేరుకుపోవడం | 6.4 | 120 |
| అసమర్థ పర్యవేక్షణ, అమలు కారణంగా క్లెయిము చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలలో పెరుగుదల | 6.5 | 122 |
| ప్రాసెస్ చేయకుండా, హైదరాబాదు మహానగర పాలక సంస్థ అనుమతి లేకుండా స్థల అభివృద్ధి కోసం సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను రాయితీ సంస్థ వినియోగించుకోవడం | 6.6 | 124 |
| నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల అనధికారిక/ప్రమాదకరమైన తరలింపు, పారబోసినందుకు విధించిన జరిమానాలు | 6.7 | 125 |
| నిర్మాణ పనులకు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను వినియోగించకపోవడం | 6.8 | 127 |
| నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలును తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షించకపోవడం | 6.9 | 128 |
| గమనించిన మంచి నిర్వహణ పద్ధతులు | 6.10 | 129 |
| నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలకు సంబంధించి రాయితీ సంస్థ పనితీరును అంచనా వేయడానికి సామాజిక తనిఖీని నిర్వహించకపోవడం | 6.11 | 132 |
| నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సుస్థిరమైన, సమర్థవంతమైన నిర్వహణ కోసం ప్రణాళికలో కన్సల్టింగ్ సంస్థ సిఫార్సుల అమలు | 6.12 | 133 |
| సారాంశం | 6.13 | 134 |
| సిఫార్సులు | 6.14 | 134 |
| **అధ్యాయం-VII: పర్యవేక్షణ, మూల్యాంకనం** | | |
| రాష్ట్ర స్థాయి సలహా సంఘం పర్యవేక్షణ | 7.1 | 135 |
| తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణ | 7.2 | 135 |
| తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ద్వారా పర్యావరణ పర్యవేక్షణ | 7.3 | 137 |
| పట్టణ స్థానిక సంస్థలలో పర్యవేక్షణ, మూల్యాంకన వ్యవస్థ, వార్డు స్థాయి కమిటీలు | 7.4 | 137 |
| పట్టణ స్థానిక సంస్థల ద్వారా వార్షిక నివేదికల సమర్పణ | 7.5 | 138 |
| రాయితీ సంస్థ వార్షిక నివేదికల సమర్పణ | 7.6 | 139 |
| పట్టణ స్థానిక సంస్థలలో ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ | 7.7 | 140 |
| జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను పట్టణ స్థానిక సంస్థలు పాటించడం | 7.8 | 141 |
| తెలంగాణ రాష్ట్రంలో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు అందుకున్న స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలు | 7.9 | 143 |

| | | |
|---|---|---|
| సమాచార, విద్య, ప్రసార కార్యకలాపాల అమలు | 7.10 | 144 |
| సారాంశం | 7.11 | 147 |
| సిఫార్సులు | 7.12 | 147 |

| | | |
|---|---|---|
| **విభాగం - III** | | |
| **నియమాల పాటింపుపై ఆడిట్ పేరాలు** | | |
| పర్యావరణ ప్రభావ రుసుమును తప్పుగా విధించడం - ₹2.29 కోట్లు | 1.1 | 149 |
| లైబ్రరీ సెస్సును తక్కువగా వసూలు చేయడం/తక్కువగా జమ చేయడం | 1.2 | 151 |

# అనుబంధాలు


| అనుబంధం సంఖ్య | వివరణ | పేరా | పేజీ |
|---|---|---|---|
| | విభాగం-II - ఆడిట్ సమీక్ష | | |
| 1.1 | హైదరాబాదు మహానగర పాలక సంస్థలోని ఆరు జోన్లలోని 30 సర్కిళ్లను చూపుతున్న నివేదిక | 1.8.1 | 155 |
| 2.1 | మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఆడిట్ కాలానికి (2017-18 నుండి 2021-22 వరకు) అంచనా వేసిన, ఉత్పత్తయిన, వేరు చేసిన, ప్రాసెస్ చేసిన, నిర్మూలించిన వాస్తవ మునిసిపల్ ఘన వ్యర్థాల వివరాలు | 2.2 | 156 |
| 2.2 | జీహెచ్‌ఎమ్‌సీ రూపొందించిన డీపీఆర్‌లో 2011 నుండి 2041 సంవత్సరాలకు జనాభా అంచనా, ఎమ్‌ఎస్ డబ్ల్యూను అంచనా వేసిన గణాంకాల వివరాలు | 2.6.1 | 157 |
| 2.3 | 2017-22 కాలానికి మచ్చుకు తనిఖీ చేసిన 14 ఇతర యూఎల్‌బీలలో ఘన వ్యర్థాల అంచనా, ఉత్పత్తి | 2.6.2 | 158 |
| 2.4 | ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ఎస్‌ఎల్‌బీ పనితీరు సూచికలు, ప్రమాణాలు | 2.7 | 161 |
| 2.5 | 2021-22 సంవత్సరానికి ఎస్‌డబ్ల్యూఎమ్‌కి సంబంధించిన పనితీరు సూచికలకు ప్రతిగా మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 12 యూఎల్‌బీలలో ఎస్‌ఎల్‌బీల సాధన | 2.7.1 | 162 |
| 2.6 | 2021-22లో మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఉత్పత్తి చేసిన, సేకరించిన, వేరు చేసిన /శుద్ధి చేసిన, నిర్మూలించిన ఎమ్‌ఎస్‌డబ్ల్యూ వివరాలు | 2.7.1 | 164 |
| 2.7 | వివిధ వాటాదారుల సామర్థ్యం పెంచేందుకు అవలంబిస్తున్న పద్ధతులు | 2.9 | 165 |
| 3.1 | ఎమ్‌ఎస్‌డబ్ల్యూను జీహెచ్‌ఎమ్‌సీలోని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలింపు కొరకు 9 యూఎల్‌బీలు మరియు ఒక గ్రామ పంచాయితీ నుండి రావలసిన టిప్పింగ్ ఫీజు బకాయిలు | 3.5 | 166 |
| 4.1 | 2017-22 మధ్యకాలంలో మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఎమ్‌ఎస్‌డబ్ల్యూ మూలం వద్ద విభజన కోసం డబ్బాల కొనుగోలు | 4.1.1.1 | 167 |
| 4.2 | 2017-22 మధ్యకాలంలో మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు ఎమ్‌ఎస్‌డబ్ల్యూ వ్యర్థాల మూలం వద్ద విభజన కోసం సామాజిక/చెత్త డబ్బాల కొనుగోలు | 4.1.1.1 | 168 |
| 4.3 | మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం అందుబాటులో ఉన్న వాహనాలు | 4.2.1 | 169 |
| 4.4 | మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో రోజువారీ రోడ్లు ఊడ్చే పరిధి | 4.2.2 | 170 |
| 4.5 | మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో సరైన అనుమతి లేకుండా ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం వినియోగించిన వాహనాలు | 4.3.2 | 171 |
| 4.6 | జీహెచ్‌ఎమ్‌సీ ప్రాంతంలోని బదిలీ స్టేషన్లు, ద్వితీయ సేకరణ తరలింపు కేంద్రాలు, తిరస్కృతులను కుదించే వాహనాల జాబితా | 4.3.4 | 172 |

| అనుబంధం సంఖ్య | వివరణ | పేరా | పేజీ |
|---|---|---|---|
| 5.1 | గృహాల నుండి వ్యర్థాలు జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి చేరుకునే వరకు జరిగే ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రక్రియ | 5.1.2 | 173 |
| 5.2 | జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్ద మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ, శుద్ధి, నిర్మూలన ప్రక్రియ | 5.1.2 | 174 |
| 5.3 | ఎమ్ఎస్‌డబ్ల్యూ నిర్వహణకు సంబంధించి వివిధ ప్రయోజనాల కోసం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలోని భూమి వినియోగం | 5.2.4 | 175 |
| 6.1 | తెలంగాణలోని జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ సదుపాయం ప్రక్రియ ఫ్లో చార్టు | 6.4 | 176 |
| 6.2 | జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల శుద్ధి కేంద్రంలో 2020-22 మధ్యకాలంలో మునుపటి మూడు నెలల కాలానికి సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కంటే ఎక్కువ పరిమాణంలో ప్రాసెస్ చేయకుండా పేరుకుపోయిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల పరిమాణాన్ని చూపించే నివేదిక | 6.4 | 177 |
| 6.3 | నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం ప్రణాళిక నివేదికలో సిఫార్సులు, జీహెచ్ఎమ్‌సీలో వాటి అమలు స్థితి | 6.12 | 178 |
| 7.1 | మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ అమలు దశలు - ఐఈసీ కార్యకలాపాల కింద లక్ష్యాలు మరియు లక్షిత ప్రేక్షకులు | 7.10 | 181 |
| | **విభాగం-III - నియమాల పాటింపుపై ఆడిట్ పేరాలు** | | |
| 1.1 | నగర పాలక సంస్థలు మరియు పురపాలికల (జీహెచ్ఎమ్‌సీ మినహా) ద్వారా లైబ్రరీ సెస్సు వసూలు, జమలు | 1.2 | 182 |
| 1.2 | జీహెచ్ఎమ్‌సీ ద్వారా లైబ్రరీ సెస్సు వసూలు, జమలు | 1.2 | 182 |
| పొడి అక్షరాల వివరణ | | | 183 |

# ముందుమాట

సీఏజీ డీపీసీ చట్టం, 1971 ప్రకారం రాష్ట్ర శాసనసభ ముందు ఉంచేందుకు తెలంగాణ గవర్నరుకు సమర్పించే నిమిత్తం 2022 మార్చితో ముగిసిన సంవత్సరానికి ఈ నివేదికను సిద్ధం చేయడం జరిగింది.

సంబంధిత శాఖలతో సహా రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థలను ఆడిట్ చేసినపుడు కనుగొన్న ముఖ్యమైన విషయాలను ఈ నివేదికలో చేర్చడమైంది.

2021-22 సమయంలో మచ్చుకు చేసిన తనిఖీలో వెల్లడైన అంశాలు ఈ నివేదికలో ఉన్నాయి. అంతకుముందు సంవత్సరాల్లోనే ఆడిట్ దృష్టికివచ్చి, గత నివేదికల్లో పొందుపరచని అంశాలను కూడా అవసరమైన చోట చేర్చడం జరిగింది.

ఈ నివేదికలో 'పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ'పై ఒక ఆడిట్ సమీక్ష, నియమాల పాటింపుపై రెండు ఆడిట్ పేరాలు ఉన్నాయి.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్‌ని నిర్వహించడమైంది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

# నివేదిక అవలోకనం

# నివేదిక అవలోకనం

పంచాయతీరాజ్ సంస్థలు (పీఆర్ఐలు) పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి (పీఆర్ఆర్డీ) శాఖ పరిధిలోకి, పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్బీలు) మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి (ఎమ్ఏయూడీ) శాఖ పరిధిలోకి వస్తాయి.

స్థానిక సంస్థలపై ఆడిట్ నివేదికలు 2008 మార్చి నుండి రాష్ట్ర శాసనసభకు సమర్పించడమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో మొత్తం ఏడు ఆడిట్ నివేదికలు (2005-06 నుండి 2013-14 వరకు పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, 2010-11, 2011-12 మినహాయించి), 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలకు సంబంధించి మూడు ఆడిట్ నివేదికలు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో సమర్పించడం జరిగింది.

అయితే, పై ఆడిట్ నివేదికలలో చేర్చిన పేరాలు, సమీక్షలపై వివరణాత్మక నివేదికలు అందలేదు. ఈ ఆడిట్ నివేదికలపై చర్చించేందుకు రాష్ట్ర శాసనసభ, స్థానిక సంస్థల కోసం ప్రత్యేక కమిటీని ఇంకా ఏర్పాటు చేయలేదు.

ఇది తెలంగాణ ప్రభుత్వంపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీఏజీ) నివేదిక. ఈ నివేదికలో 'పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ'పై నిర్వహించిన ఆడిట్ సమీక్షలో కనుగొన్న విషయాలు, యూఎల్బీలలో నియమాల పాటింపుపై రెండు ఆడిట్ పేరాలు ఉన్నాయి.

ముఖ్యమైన ఆడిట్ పరిశీలనల అవలోకనం కింద ఇవ్వడమైనది:

## ఆడిట్ సమీక్ష

### పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ

పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ నేడు మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా మారింది. వేగవంతమైన పట్టణీకరణ వల్ల పరిస్థితి మరింత దిగజారింది. వ్యర్థాల అసమర్థ నిర్వహణ ప్రజారోగ్యం, పర్యావరణ పరంగా గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని కలిగించింది. అంతేకాకుండా, ఇది అందమైన పరిసరాల స్వరూపాన్ని కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రభుత్వం, వ్యర్థాల ఉత్పత్తిదారులు, సంఘాలు, వ్యక్తిగత గృహాల ప్రమేయంతో కూడిన ఒక సమగ్ర, సమీకృత విధానం అవసరం ఉంది. స్థిరమైన వ్యర్థాల నిర్వహణ పద్ధతులు పర్యావరణంపై వ్యర్థాల ప్రభావాన్ని తగ్గించి, మరింత సుస్థిరమైన, స్వచ్ఛమైన భవిష్యత్తును ప్రోత్సహిస్తాయి.

ఘన వ్యర్థాల నిర్వహణలో ఉన్న కొన్ని కీలక అంశాలు, వ్యూహాలు (i) వ్యర్థాలను తగ్గించడం, (ii) మూలం వద్ద విభజన, క్రమబద్ధంగా అమర్చడం, (iii) సేకరణ, తరలింపు, (iv) రీసైక్లింగ్, వనరుల పునరుద్ధరణ, (v) ప్రజా అవగాహన, సామర్థ్యం పెంపుదల, (vi) శుద్ధి, నిర్మూలన.

తెలంగాణ రాష్ట్రంలో, 142 పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్బీలు) (13 నగర పాలక సంస్థలు, 129 మున్సిపాలిటీలు) ఉన్నాయి. ఈ మొత్తం 142 యూఎల్బీలలో, 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా 1,44,40,527, అందులో హైదరాబాదు మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎమ్సీ) జనాభా 67,39,158 (47 శాతం).

2020-21 సంవత్సరానికి కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, న్యూఢిల్లీ వార్షిక నివేదిక ప్రకారం దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం ఘన వ్యర్థాలకు (1,60,039 టీపీడీ) గానూ తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ఘన వ్యర్థాలు (9,965 టీపీడీ) 6.23 శాతంగా ఉన్నాయి.

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016కి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం (జీఓటీ) 2018 సెప్టెంబరులో ఘన వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర విధానం, వ్యూహాన్ని విడుదల చేసింది.

రాష్ట్రంలోని మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి (ఎమ్ఏయూడీ) శాఖకు రాష్ట్ర స్థాయిలో ఘన వ్యర్థాల నిర్వహణ బాధ్యతను అప్పగించారు. జిల్లా స్థాయిలో ఘన వ్యర్థాల నిర్వహణ బాధ్యత నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీలపై ఉంటుంది. రాష్ట్ర పరిధిలో పర్యావరణ చట్టాలు, నియమాలను అమలు చేసే బాధ్యతను చట్టబద్ధ సంస్థ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్‌పీసీబీ)కి అప్పగించారు. టీఎస్‌పీసీబీ రాష్ట్రంలో ఎస్‌డబ్ల్యూఎమ్ నిబంధనలను యూఎల్‌బీల ద్వారా అమలు చేసి, ఈ నిబంధనల అమలును సమీక్షించాలి.

2017-18 నుండి 2021-22 వరకు ఐదు సంవత్సరాల కాలానికి 'పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ' పై ఆడిట్ సమీక్షను నిర్వహించడమైనది. ఈ ఆడిట్ కోసం, రాష్ట్రంలోని 142 యూఎల్‌బీలకుగాను 15 యూఎల్‌బీలను మచ్చుకు ఎంపిక చేయడం జరిగింది - (i) జీహెచ్ఎమ్‌సీ (మూడు జోన్‌లు: చార్మినార్, ఖైరతాబాదు, కూకట్‌పల్లి) ఒక్కో దానిలో రెండు సర్కిళ్ళ చొప్పున (మలక్‌పేట, సంతోష్‌నగర్, ఖైరతాబాదు, జూబ్లీహిల్స్, మూసాపేట, కూకట్‌పల్లి) (ii) 2 నగర పాలక సంస్థలు (ఖమ్మం, పీర్జాదిగూడ) (iii) 12 మున్సిపాలిటీలు (బొల్లారం, చందూరు, హాలియా, కల్వకుర్తి, ఖానాపూర్, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి, జహీరాబాదు).

ముఖ్యమైన ఆడిట్ ఫలితాలను కింద ఇవ్వడమైనది:

## *అధ్యాయం-II: ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రణాళిక, వ్యూహం*

- ఎస్‌డబ్ల్యూఎమ్‌లో పాల్గొన్న యూఎల్‌బీలలోని సిబ్బందికి ఖచ్చితమైన పాత్రలు, బాధ్యతలను ఎస్‌డబ్ల్యూఎమ్‌పై రాష్ట్ర విధాన పత్రం నిర్దేశించలేదు. 3ఆర్‌ను (తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం) అవలంబించడం ద్వారా యూఎల్‌బీలలో ఘన వ్యర్థాలను తగ్గించే ప్రభావవంతమైన పద్ధతులను రాష్ట్ర విధాన పత్రంలో ప్రస్తావించలేదు.

- సురక్షితమైన నేలపూడికకు చేరే ఘన వ్యర్థాల పరిమాణాన్ని గరిష్ఠంగా వ్యర్థాల ఉత్పత్తిలో 20 శాతానికి పరిమితం చేయాలనే రాష్ట్ర విధాన లక్ష్యం జీహెచ్ఎమ్‌సీలో మాత్రమే సాధించడమైంది. ఇది మంచి నిర్వహణ పద్ధతులను సూచిస్తుంది.

- మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు, ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలను సిద్ధం చేయలేదు. తద్వారా ఎస్‌డబ్ల్యూఎమ్‌కి క్రమబద్ధమైన విధానాన్ని అవలంబించే అవకాశాన్ని యూఎల్‌బీలు కోల్పోయాయి.

## *అధ్యాయం-III: ఆర్థిక నిర్వహణ*

- మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు ఘన వ్యర్థాల నిర్వహణ సేవల కోసం మూలధన పెట్టుబడులకు తగిన నిధులను కేటాయించలేదు. స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎమ్)-పట్టణ కింద ఎస్‌డబ్ల్యూఎమ్ అంశం కోసం రాష్ట్రం కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించలేదు. 2022 మార్చి 31 నాటికి 37 శాతం నిధులు వినియోగించకుండా మిగిలిపోయాయి.

- హైదరాబాదు మహానగర పాలక సంస్థ తన పరిధిలోని రైల్వే స్టేషన్‌ల నుండి ఎమ్ఎస్‌డబ్ల్యూ కోసం వినియోగదారు చార్జీల సేకరణ విధానాన్ని సమీక్షించలేదు. ఎస్‌డబ్ల్యూఎమ్, నియమాలు 2016 ప్రకారం రోజుకు 100 కిలోల కంటే ఎక్కువ ఎమ్ఎస్‌డబ్ల్యూని ఉత్పత్తి చేసే వాటిని భారీ వ్యర్థాల ఉత్పత్తిదారులుగా (బీడబ్ల్యూజీలు) వర్గీకరించాల్సి ఉంటుంది. రోజుకు 100 కిలోల కంటే ఎక్కువ ఎమ్ఎస్‌డబ్ల్యూని ఉత్పత్తి చేసే రైల్వే స్టేషన్‌ల నుండి వసూలు చేసిన వినియోగదారు చార్జీలను సరిపోల్చి చూడలేదు.

- తొమ్మిది పట్టణ స్థానిక సంస్థలు, ఒక గ్రామ పంచాయితీ, సికింద్రాబాదు కంటోన్మెంటు బోర్డు నుండి ₹47.77 కోట్ల టిప్పింగ్ రుసుమును వసూలు చేయడంలో హైదరాబాదు మహానగర పాలక సంస్థ విఫలమైంది.

## అధ్యాయం-IV: మునిసిపల్ ఘన వ్యర్థాలను వేరుచేయడం, సేకరించడం, తరలించడం

- మూలం వద్ద విభజన కోసం చెత్త డబ్బాలను జారీ చేసినప్పటికీ, సామాజిక/చెత్త డబ్బాలను వ్యూహాత్మక సేకరణ పాయింట్ల వద్ద ఉంచినప్పటికీ, మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో చెత్తను వేరుచేసే లక్ష్యాన్ని సాధించలేదు. సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని వాహనాల్లో మిశ్రమ పద్ధతిలో తరలించడం లేదా వేరు చేయకుండా మిశ్రమ పద్ధతిలో డంపు స్థలాల వద్ద పారవేయడం జరిగింది.

- ఎస్‌డబ్ల్యూఎమ్‌లో వ్యర్థాలను ఏరుకునేవారి/చెత్త ఏరుకునేవారి ప్రమేయం కోసం, వారిని సామాజికంగా భాగస్వాములను చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేయలేదు. చెత్తను ఏరుకునేవారు, వ్యర్థాల డీలర్ల నమోదు కోసం ఎటువంటి పథకం కూడా లేదు.

- 2012 ఫిబ్రవరి నుండి 2020 జూలై వరకు 44.16 లక్షల మెట్రిక్ టన్నుల పొడి వ్యర్థాల శుద్ధి, నిర్మూలన (టీ అండ్ డీ) చార్జీల కోసం హైదరాబాదు మహానగర పాలక సంస్థ ₹313.20 కోట్ల మొత్తాన్ని, పొడి చెత్తను ప్రాసెస్ చేయనప్పటికీ రాయితీ సంస్థకు చెల్లించింది.

## అధ్యాయం-V: మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడం, నిర్మూలించడం

- వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీ కేంద్రం కోసం ఎస్ఈఐఏఏ ఇచ్చిన పర్యావరణ అనుమతిలో పేర్కొన్న షరతుల ప్రకారం, రాయితీ సంస్థ సంవత్సరానికి ₹34 కోట్ల మూలధన వ్యయం, ₹12 లక్షల పునరావృత వ్యయంతో పర్యావరణ పరిరక్షణ చర్యల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయలేదు.

- ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకటించి ఐదేళ్లకు పైగా గడిచిన తర్వాత కూడా మచ్చుకు తనిఖీ చేసిన 14 ఇతర యూఎల్‌బీలలో నేలపూడిక స్థలాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన భూములను కేటాయించలేదు. ఫలితంగా, 50 శాతానికి పైగా ప్రాసెస్ చేయని ఎమ్ఎస్‌డబ్ల్యూని బహిరంగ డంపు స్థలాలలో పారవేయడం వల్ల, ఈ ప్రాంతంలో ఆరోగ్యం, పర్యావరణ ప్రమాదాలకు దారితీసింది.

> జీహెచ్ఎమ్‌సీ అధికార పరిధిలోని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన (టీ అండ్ డీ) కేంద్రంలో, మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి వివిధ సౌకర్యాలు అనగా, ఎమ్ఎస్‌డబ్ల్యూ తూకం కోసం శుద్ధి, నిర్మూలన కేంద్రం ప్రవేశద్వారం వద్ద వేబ్రిడ్జీలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్, బయోగ్యాస్ ప్లాంట్, వ్యర్థాల నుండి తీసిన ఇంధనం (ఆర్‌డీఎఫ్) యూనిట్, కంపోస్టు యార్డు, వ్యర్థాల నుండి విద్యుత్తు తయారి ప్లాంటులను ఏర్పాటు చేశారు. మొత్తం శుద్ధి, నిర్మూలన కేంద్రం మొక్కలు, పచ్చదనంతో నిండి అంతర్గత రహదారులను కలిగి ఉంది. జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో ఎమ్ఎస్‌డబ్ల్యూని ప్రాసెస్ చేయడం, నిర్మూలించడంలో ఇవి మంచి నిర్వహణ పద్ధతులుగా నిలుస్తాయి.

## అధ్యాయం-VI: నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు

- రాష్ట్ర ప్రభుత్వం 2023 సెప్టెంబరు నాటికి నిర్మాణం, కూల్చివేత (సీ అండ్ డీ) వ్యర్థాల నిర్వహణ కోసం రాష్ట్ర విధానాన్ని ప్రకటించలేదు. జీహెచ్ఎమ్‌సీలో నాలుగు చోట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం తగిన నిబంధనలని చేర్చడానికి జీహెచ్ఎమ్‌సీ చట్టం, 1955 (1956లో చట్టం II) ను సవరించలేదు.

- తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019 ప్రకారం తప్పనిసరి అయినప్పటికీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్మూలనకు అనువైన స్థలాలను గుర్తించలేదు. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి ప్రాసెసింగ్ సౌకర్యాల ఏర్పాటు కోసం సమగ్ర ప్రణాళికనూ సిద్ధం చేయలేదు.
- రాయితీ సంస్థ పూర్తి సామర్థ్యంతో నిర్మాణం, కూల్చివేత (సీ అండ్ డీ) వ్యర్థాల కోసం కేంద్రాన్ని నిర్వహించలేదు. దీని ఫలితంగా, 2022 మార్చి 31 నాటికి జీడిమెట్లలో 3,51,186 మెట్రిక్ టన్నులు, ఫతుల్లాగూడ కేంద్రంలో 7,11,300 మెట్రిక్ టన్నుల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు పేరుకుపోయాయి.

జీహెచ్ఎమ్‌సీ అధికార పరిధిలోని ఫతుల్లాగూడ, జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత (సీ అండ్ డీ) వ్యర్థాల కేంద్రాలలో (i) వే‌బ్రిడ్జి, (ii) పచ్చదనం, (iii) అప్రోచ్ రోడ్లు, (iv) పీపీఈ కిట్‌లను నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిర్వహించే సిబ్బందికి అందించడం, వంటి సౌకర్యాలు మంచి నిర్వహణ విధానాలను అవలంభించడాన్ని సూచిస్తుంది.

## అధ్యాయం-VII: పర్యవేక్షణ, మూల్యాంకనం

- రాష్ట్రంలో ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 అమలుపై టీఎస్‌పీసీబీ పర్యవేక్షణ ప్రభావవంతంగా లేదు. నియమాల కింద షెడ్యూల్-I, II, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016లో పేర్కొన్న విధంగా జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో అన్ని ప్రమాణాల పాటింపుకి సంబంధించి పర్యవేక్షణ లేదు.
- ఆడిట్ కాలానికి ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల పనితీరును సమీక్షించడం కోసం మచ్చుకు తనిఖీ చేసిన అన్ని యూఎల్‌బీలలో వార్డు స్థాయి కమిటీలు ఏర్పాటు చేయలేదు. మచ్చుకు తనిఖీ చేసిన అన్ని యూఎల్‌బీలలో ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం ఒక ప్రత్యేకమైన పర్యవేక్షణ, మూల్యాంకన బృందం ఏర్పాటు కాలేదు.

## సిఫార్సులు :

*1. రాష్ట్ర విధానంలో టీఎస్‌పీసీబీకి, యూఎల్‌బీలలోని సిబ్బందికి ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల పర్యవేక్షణ, మూల్యాంకనంకు సంబంధించి ఖచ్చితమైన పాత్రలు, బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాలి.*

*2. రాష్ట్ర ప్రభుత్వం 3ఆర్‌ల విధానం (తగ్గించడం, పునర్వినియోగం, రీసైకిల్) అవలంబించడం ద్వారా వ్యర్థాలను తగ్గించడానికి, గృహ కంపోస్టింగ్‌ను ఆచరించేలా పౌరులను ప్రోత్సహించాలి.*

*3. మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఎస్ఎల్‌బీ కరదీపికలో సూచించిన పద్ధతి ప్రకారం మునిసిపల్ ఘన వ్యర్థాల అంచనా కోసం పట్టణ స్థానిక సంస్థలు నిర్ణీత కాలవ్యవధులలో సర్వేలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలి.*

*4. ఘన వ్యర్థాల నిర్వహణకి క్రమబద్ధమైన విధానం కోసం దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలను సిద్ధం చేయడానికి, అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ప్రణాళిక చేయడం కోసం పట్టణ స్థానిక సంస్థలకు అవసరమైన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలి.*

*5. ఘన వ్యర్థాల నిర్వహణ కోసం తగినంత బడ్జెటు కేటాయింపులు చేయాలని, తగిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ఘన వ్యర్థాల నిర్వహణ కోసం అందుకున్న ఎస్‌బీఎమ్-పట్టణ నిధులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.*

*6. గృహాల నుండి మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ కోసం కాలానుగుణంగా వినియోగదారు చార్జీల సవరణను చేపట్టేలా, వ్యర్థాల ఉత్పత్తిదారుల వర్గం ఆధారంగా ప్రాంతాల వారీగా రేట్లు, మారే రేట్లను తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎమ్‌సీని ఆదేశించాలి.*

7. పట్టణ స్థానిక సంస్థలు బీడబ్ల్యూజీలను గుర్తించి, మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ కోసం సూచించిన వినియోగదారు చార్జీల రేట్లను వర్తింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలి.

8. కరదీపికలోని నిబంధనలకు అనుగుణంగా పట్టణ స్థానిక సంస్థల అధికార పరిధిలోని అన్ని రైల్వే స్టేషన్ల నుండి మునిసిపల్ ఘన వ్యర్థాల వినియోగదారు చార్జీల సేకరణ విధానాన్ని సమీక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.

9. 100 శాతం సేకరణ, గృహాల వద్దే మునిసిపల్ ఘన వ్యర్థాలను వేరుచేయడం, వేరు చేసిన వ్యర్థాలను శుద్ధి, నిర్మూలన కేంద్రాలకు తరలించేలా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.

10. గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలు, పారిశుధ్య వ్యర్థాలుగా వర్గీకరించిన పదార్థాలను తెలియజేయడం, మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్ నిబంధనలకు అనుగుణంగా వాటి నిర్మూలన కోసం ప్రభావవంతమైన పద్ధతులను, తగిన వ్యూహాలను ప్రచారం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.

11. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలుపై వార్షిక నివేదికలో పొందుపరచడానికి ముందు మున్సిపల్ ఘన వ్యర్థాలపై డేటాను పట్టణ స్థానిక సంస్థల వద్ద అందుబాటులో ఉన్న గణాంకాలతో సమన్వయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించాలి.

12. ఘన వ్యర్థాల నిర్వహణలో అనధికారిక రంగానికి చెందిన వ్యర్థాల సేకరణకర్తలు, చెత్తను ఏరుకునేవారి ప్రమేయం, సామాజిక భాగస్వామ్యం కోసం మార్గదర్శకాలనూ, రాష్ట్ర విధానంలో నిర్దేశించిన విధంగా వ్యర్థాల సేకరణకర్తలు, వ్యర్థాల డీలర్ల నమోదు కోసం ఒక పథకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలి.

13. పారిశుధ్య నేలపూడిక స్థలాలను ఏర్పాటుచేయడానికి, అవసరమైన మౌలిక సదుపాయాలతో మునిసిపల్ ఘన వ్యర్థాల శుద్ధి, నిర్మూలన కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడానికి పట్టణ స్థానిక సంస్థలకు అనువైన భూములను కేటాయించడం కోసం కార్యాచరణ ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలి.

14. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం రాష్ట్ర విధానాన్ని తెలియజేయాలి. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను సక్రమంగా నిర్మూలించడానికి యూఎల్‌బీలకు అనువైన స్థలాలను కేటాయించాలి.

15. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం జీహెచ్ఎంసీ చట్టంలో తగిన నిబంధనలను ఏర్పాటుచేసేలా రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీని ఆదేశించాలి.

16. రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలును పర్యవేక్షించేలా, ఘన వ్యర్థాలను నీటి వనరులలో పారవేసే పట్టణ స్థానిక సంస్థలపై చర్యలను తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించాలి.

17. ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల పనితీరును సమీక్షించడం కోసం వార్డు స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం, ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి అన్ని పట్టణ స్థానిక సంస్థలలో అంకితమైన పర్యవేక్షణ, మూల్యాంకన బృందం ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.

## నియమాల పాటింపుపై ఆడిట్ పేరాలు

### పర్యావరణ ప్రభావ రుసుమును తప్పుగా విధించడం - ₹2.29 కోట్లు

భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తున్నప్పుడు, పర్యావరణ ప్రభావ రుసుము విధింపు, సేకరణపై ప్రభుత్వ ఉత్తర్వులను పాటించడంలో హైదరాబాదు మహానగర పాలక సంస్థ విఫలమైంది, ఫలితంగా ప్రభుత్వం ₹2.29 కోట్ల ఆదాయం కోల్పోయింది.

(పేరా 1.1/విభాగం-III)

## లైబ్రరీ సెస్సును తక్కువగా వసూలు చేయడం/తక్కువగా జమ చేయడం

రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు ₹324.96 కోట్ల మేర లైబ్రరీ సెస్సును తక్కువగా వసూలు చేయడం / తక్కువగా జమ చేయడం వలన తెలంగాణ ప్రజా గ్రంథాలయాల చట్టం, 1960 నిబంధనల ఉల్లంఘన జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థలకు నిధులు సమకూర్చాలనే శాసనం తాలూకు ఉద్దేశం నెరవేరలేదు.

*(పేరా 1.2/విభాగం-III)*

# విభాగం-I

# అవలోకనం

# అధ్యాయం I

# పరిచయం

# అధ్యాయం I
# పరిచయం

## 1.1 రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలు

దేశంలో మరింత భాగస్వామ్య పాలనా విధానం ఉండేలా చూసుకోవడం కోసం స్థానిక స్వపరిపాలన సంస్థలుగా పంచాయతీరాజ్ సంస్థలకు (పీఆర్ఐలు) సాధికారత కల్పించడం కోసం భారత ప్రభుత్వం రాజ్యాంగానికి 73వ సవరణను చేసింది (1992). పూర్వపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, గ్రామ పంచాయితీ (జీపీ), మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ), జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీపీ) అనే మూడంచెల వ్యవస్థను వరుసగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ఏర్పాటు చేయడానికి, అప్పుడు ఉన్న అన్ని చట్టాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (ఏపీపీఆర్) చట్టం, 1994ను రూపొందించింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం 2014 జూన్‌లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తెలంగాణ ప్రభుత్వం 2018 ఏప్రిల్ 18 నుండి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం (టీపీఆర్ చట్టం), 2018ని అమలులోకి తెచ్చింది.

### 1.1.1 రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల ముఖచిత్రం

రాష్ట్రంలోని పీఆర్ఐల ముఖచిత్రాన్ని పట్టిక-1.1లో ఇవ్వడమైనది.

**పట్టిక-1.1: రాష్ట్రంలోని పీఆర్ఐల ముఖచిత్రం**

| సూచిక | ప్రమాణము | రాష్ట్ర గణాంకాలు |
|---|---|---|
| ప్రాంతం | చ.కి.మీ | 1,12,077 |
| మండలం/తహశీళ్ళు (పట్టణ, గ్రామీణ) | సంఖ్య | 594 |
| రెవెన్యూ గ్రామాలు (2011 జనాభా లెక్కలు) | సంఖ్య | 10,434 |
| మొత్తం జనాభా (2011 జనాభా లెక్కలు) | కోటి | 3.50 |
| గ్రామీణ జనాభా | కోటి | 2.14 |
| గ్రామీణ లింగ నిష్పత్తి | 1,000 మంది పురుషులకు స్త్రీలు | 999 |
| సాంద్రత | చ.కి.మీకి వ్యక్తులు | 312 |
| గ్రామీణ అక్షరాస్యత రేటు | శాతం | 57.30 |
| పురుషుల అక్షరాస్యత రేటు | శాతం | 75.04 |
| స్త్రీ అక్షరాస్యత రేటు | శాతం | 57.99 |
| షెడ్యూల్డ్ కులాల జనాభా | శాతం | 15.45 |
| షెడ్యూల్డ్ తెగల జనాభా | శాతం | 9.08 |
| జిల్లా ప్రజా పరిషత్‌లు (హైదరాబాదు మినహా గ్రామీణ జిల్లాలు) | సంఖ్య | 32 |
| మండల ప్రజా పరిషత్‌లు (గ్రామీణ మండలాలు) | సంఖ్య | 539 |
| గ్రామ పంచాయితీలు | సంఖ్య | 12,769 |

మూలం: పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి శాఖ సంచాలకులు అందించిన సమాచారం. తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక, గణాంకాల డైరెక్టరేటు రూపొందించిన తెలంగాణ ముఖచిత్రం 2022, https://ecostat.telangana.gov.in లో అందుబాటులో ఉంది.

### 1.1.1 పంచాయతీరాజ్ సంస్థల సంస్థాగత నిర్మాణం

పీఆర్ఐలకు సంబంధించిన సంస్థాగత ఏర్పాట్లను **చార్టు** -1.1లో ఇవ్వడం జరిగింది.

**చార్టు-1.1**




మొత్తం 32 జిల్లా ప్రజా పరిషత్తులు, 536 మండల ప్రజా పరిషత్తులకు చివరిసారిగా 2019లో ఎన్నికలు నిర్వహించినట్లు డైరెక్టరు, పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి (పీఆర్ఆర్ఈ) తెలియజేశారు (2023 జనవరి). 12,769 గ్రామ పంచాయితీలకుగాను, 12,680 గ్రామ పంచాయితీలకు చివరిసారిగా 2019లో ఎన్నికలు జరిగాయి. మిగిలిన 89 గ్రామ పంచాయితీల్లో, కోర్టు ఆదేశాల మేరకు లేదా అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో ఎన్నికలు నిర్వహించలేదు.

జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజా పరిషత్తు, గ్రామ పంచాయితీలకు ఎన్నికైన సభ్యులకు వరుసగా చైర్‌పర్సన్, ప్రెసిడెంట్, సర్పంచ్‌లు నేతృత్వం వహిస్తారు. వీరు స్థాయి సంఘాలు, సర్వసభ్యులను సమావేశపరచి, వాటికి అధ్యక్షత వహిస్తారు.

## 1.2 రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు

పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీలు) స్థానిక స్వపరిపాలన సంస్థలుగా సమర్థవంతంగా పనిచేయడానికి సాధికారతను కల్పించడానికి భారత ప్రభుత్వం రాజ్యాంగానికి 74వ సవరణను చేసింది (1992). స్థానిక సంస్థలు స్వయంపాలక సంస్థలుగా పనిచేయడానికి, అధికారాలు, బాధ్యతల పంపిణీకి సంబంధించిన నిబంధనలను చేయటానికి, సంబంధించిన చట్టాలను రూపొందించడానికి 74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992లోని అధికరణం 243డబ్ల్యూ రాష్ట్ర శాసనసభలకు అధికారం ఇచ్చింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నగర పాలక సంస్థలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థల చట్టం, 1994ను రూపొందించింది. హైదరాబాదు నగర పాలక సంస్థ (హెచ్ఎమ్‌సీ) చట్టం, 1955 లోని నిబంధనలను, పన్నులు లేదా ఫీజుల విధింపుకు, వసూలుకు సంబంధించిన నిబంధనలతో సహా రాష్ట్రంలోని

అన్ని ఇతర నగర పాలక సంస్థలకు విస్తరించడం జరిగింది. అయితే, మున్సిపాలిటీలను, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం, 1965 ద్వారా నిర్వహించడమైంది.

తదనంతరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత, ఇతర మున్సిపాలిటీల ఏర్పాటుకు, వాటి బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019[1]ని రూపొందించింది. హైదరాబాదు మహానగర పాలక సంస్థ తప్ప అన్ని పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థలు ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. హైదరాబాదు మహానగర పాలక సంస్థ, హైదరాబాదు మహానగర పాలక సంస్థ (హెచ్ఎమ్సీ) చట్టం, 1955[2] పరిధిలోనే ఉంటుంది.

## 1.2.1 రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ముఖచిత్రం

రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ముఖచిత్రం పట్టిక-1.2లో ఇవ్వడమైనది.

**పట్టిక-1.2: రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ముఖచిత్రం**

| సూచిక | ప్రమాణము | రాష్ట్ర గణాంకాలు |
|---|---|---|
| పట్టణ జనాభా | కోటి | 1.36 |
| పురుషులు | లక్ష | 69.07 |
| స్త్రీలు | లక్ష | 67.02 |
| పట్టణ లింగ నిష్పత్తి | 1000 మంది పురుషులకు స్త్రీలు | 970 |
| పట్టణ అక్షరాస్యత రేటు | శాతం | 81.09 |
| నగర పాలక సంస్థలు | సంఖ్య | 13 |
| మున్సిపాలిటీలు | సంఖ్య | 129 |
| పట్టణ గృహాలు | లక్ష | 31.35 |

మూలం: తెలంగాణ ముఖచిత్రం-2022

## 1.2.2 పట్టణ స్థానిక సంస్థల సంస్థాగత నిర్మాణం

యూఎల్బీలకు సంబంధించిన సంస్థాగత ఏర్పాట్లను చార్టు-1.2లో ఇవ్వడమైంది.

**చార్టు-1.2**




[1] తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019 అమలుకు ముందు, తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు 'ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం, 1965' కింద, నగర పాలక సంస్థలు 'ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థల చట్టం, 1994' కింద ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రం వాటిని అవలంబించింది

[2] హైదరాబాదు నగర పాలక సంస్థల చట్టం, 1955 ను, 2007లో హైదరాబాదు మహానగర పాలక సంస్థ చట్టం, 1955 (జీహెచ్ఎమ్సీ చట్టం)గా మార్చడమైంది.

పురపాలక పరిపాలన కమీషనరు మరియు సంచాలకులు (సీడీఎమ్ఏ), పరిపాలనా నియంత్రణలో పట్టణ స్థానిక సంస్థలు ఉంటాయి. మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థలు సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం తమ కార్యకలపాలను నిర్వహిస్తాయి. అన్ని యూఎల్‌బీల రోజువారీ నిర్వహణ, సంబంధిత కమీషనర్లపై ఆధారపడి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో 142 యూఎల్‌బీలు ఉన్నాయి (జీహెచ్ఎమ్‌సీ, 141 యూఎల్‌బీలు[3]).

141 యూఎల్‌బీలలో (12 నగర పాలక సంస్థలు, 129 మున్సిపాలిటీలు), 2020, 2021 సంవత్సరాల్లో 12 నగర పాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడమైంది. 2018 నుండి 2021 సంవత్సరాలలో 125 మున్సిపాలిటీలకు ఎన్నికలను నిర్వహించడం జరిగింది. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న మున్సిపాలిటీలకు టీఎమ్ చట్టం, 2019 పొడిగించనందున మూడు మున్సిపాలిటీలలో[4], పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల కారణంగా జహీరాబాదులోని మున్సిపాలిటీకు ఎన్నికలు నిర్వహించలేదు. ఇవి కాకుండా, జీహెచ్ఎమ్‌సీకి 2020 డిసెంబరులో ఎన్నికలు జరిగాయి.

[3] నగర పాలక సంస్థలు: 12, మున్సిపాలిటీలు:129

[4] మందమర్రి, మణుగూరు, పాల్వంచ

# అధ్యాయం II

# పంచాయతీరాజ్ సంస్థలు

# అధ్యాయం II
# పంచాయతీరాజ్ సంస్థలు

## 2.1 రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల పనితీరుపై ఒక అవలోకనం

### 2.1.1 పంచాయతీరాజ్ సంస్థల పనితీరు

73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992లోని పదకొండవ షెడ్యూల్‌లో పీఆర్ఐలను బలోపేతం చేయడానికి 29 విషయాలలో అధికారాల పంపిణీ కోసం జాబితా రూపొందించింది. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్ఐలకు 10 విధులను[5] పూర్తిగా బదిలీ చేసినట్లు పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి సంచాలకులు తెలిపారు (2022 అక్టోబరు). బదిలీ చేసిన విధులకు సంబంధించిన నిధులను పీఆర్ఐలకు సంబంధిత ప్రభుత్వ శాఖల[6] ద్వారా విడుదల చేయడం జరుగుతుంది.

2021-22లో బదిలీ చేసిన ప్రతి విధిని అమలు చేయడానికి నిధుల విడుదలకు బాధ్యత వహించే సంబంధిత ప్రభుత్వ శాఖల వివరాలను ఆడిట్ కోరింది. 2021-22 మధ్యకాలంలో, రాష్ట్రంలోని ముప్పైరెండు జిల్లాలకు గానూ (హైదరాబాదు మినహాయించి) మూడింటిలో[7] మత్స్య సంబంధిత కార్యక్రమాల కోసం కేవలం మత్స్య శాఖ మాత్రమే ₹1.24 కోట్ల నిధులను విడుదల చేసిందని, ఈ మూడు జిల్లాలు విడుదల చేసిన నిధుల నుండి ₹1.02[8] కోట్ల వ్యయం జరిగిందని పీఆర్ఆర్ఈ సంచాలకులు, హైదరాబాదు తెలియజేశారు (2023 జనవరి).

### 2.1.2 వివిధ కమిటీల ఏర్పాటు

#### *2.1.2.1 స్థాయీ సంఘాల ఏర్పాటు*

టీపీఆర్ చట్టం, 2018లోని సెక్షన్లు 183, 49 వరుసగా జిల్లా ప్రజా పరిషత్తు[9], గ్రామ పంచాయితీ[10] స్థాయిలలో వివిధ స్థాయీ సంఘాల ఏర్పాటును తప్పనిసరి చేసింది.

మొత్తం 32 జిల్లా ప్రజా పరిషత్తులు 12,769 గ్రామ పంచాయితీలలో స్థాయీ సంఘాలను ఏర్పాటు చేసినట్లుగా పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి సంచాలకులు తెలియజేశారు (2023 ఆగస్టు).

---

[5] (i) వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ (ii) పశుసంవర్ధక, పాడి, కోళ్ళ పరిశ్రమ (iii) తాగునీరు (iv) ప్రాథమిక, మాధ్యమిక, వయోజన విద్య, సాంప్రదాయేతర విద్య (v) మత్స్య (vi) ఆరోగ్యం, పారిశుద్ధ్యం (vii) పేదరిక నిర్మూలన కార్యక్రమం (viii) స్త్రీ, శిశు అభివృద్ధి (ix) సాంఘిక సంక్షేమం, వికలాంగుల, మానసిక అంగవైకల్యము గల వారి సంక్షేమం (x) బలహీన వర్గాల సంక్షేమం ప్రత్యేకించి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు

[6] రాష్ట్ర స్థాయిలో నిర్దిష్ట నేపథ్య రంగాలకు సంబంధించిన ప్రభుత్వ శాఖల ఆదేశాలు ఉంటాయి

[7] జగిత్యాల (₹62.64 లక్షలు), కుమురం భీమ్-ఆసిఫాబాద్ (₹0.37 లక్షలు), నల్గొండ (₹60.89 లక్షలు)

[8] జగిత్యాల (₹62.64 లక్షలు), కుమురం భీమ్-ఆసిఫాబాద్ (₹0.37 లక్షలు), నల్గొండ (₹38.62 లక్షలు)

[9] పనులు, ప్రణాళిక, ఆర్థిక స్థితిగతుల కోసం స్థాయీ సంఘం (ii) గ్రామీణాభివృద్ధి కోసం స్థాయీ సంఘం (iii) వ్యవసాయం కోసం స్థాయీ సంఘం (iv) విద్య, వైద్య సేవల కోసం స్థాయీ సంఘం (v) మహిళా సంక్షేమం కోసం స్థాయీ సంఘం (vi) సాంఘిక సంక్షేమం కోసం స్థాయీ సంఘం (vii) పనుల కోసం స్థాయీ సంఘం

[10] (i) పారిశుద్ధ్యం, డంపింగ్ యార్డు, శ్మశాన వాటిక, (ii) వీధి దీపాలు (iii) మొక్కల పెంపకం, పచ్చదనం అభివృద్ధి (iv) పనులు, సంతలు

### 2.1.2.2 జిల్లా ప్రణాళికా సంఘాల ఏర్పాటు

తెలంగాణ జిల్లా ప్రణాళికా సంఘాల చట్టం, 2005[11]లోని సెక్షన్ 3, జిల్లా స్థాయిలో జిల్లా ప్రణాళికా సంఘాన్ని (డీపీసీ) ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. జిల్లాలో పంచాయతీల వారీగా రూపొందించిన ప్రణాళికలను డీపీసీ ఏకీకృతం చేసి జిల్లా మొత్తానికి ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను (డీడీపీ) జిల్లా ప్రణాళికా సంఘం రూపొందించాలి.

32 జిల్లాలకు గాను, 10[12] జిల్లాల్లో (హైదరాబాదు మినహా) జిల్లా ప్రణాళికా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. పది జిల్లాల్లోని గ్రామ పంచాయితీలు ఆయా డీపీసీలకు ప్రణాళికలు సమర్పించే స్థితిని పట్టిక-2.1లో ఇవ్వడమైంది.

పట్టిక-2.1: గ్రామ పంచాయితీల ద్వారా ప్రణాళికల సమర్పణ స్థితి

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | డీపీసీ ఏర్పాటు నెల, సంవత్సరం | జిల్లాలో జీపీల సంఖ్య | అభివృద్ధి ప్రణాళికలను డీపీసీకి పంపిన జీపీల సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | భద్రాద్రి-కొత్తగూడెం | 2021 మే | 480 | 0 |
| 2. | హన్మకొండ | 2021 ఏప్రిల్ | 208 | 0 |
| 3. | ఖమ్మం | 2021 ఏప్రిల్ | 589 | 589 |
| 4. | మంచిర్యాల | 2021 ఫిబ్రవరి | 310 | 0 |
| 5. | ములుగు | 2021 జూలై | 174 | 0 |
| 6. | నాగర్‌కర్నూల్ | 2021 ఏప్రిల్ | 461 | 461 |
| 7. | రంగారెడ్డి | 2021 జూన్ | 558 | 558 |
| 8. | సిద్దిపేట | 2021 ఏప్రిల్ | 499 | 0 |
| 9. | వనపర్తి | 2019 జూలై | 255 | 255 |
| 10. | వరంగల్ (గ్రామీణ) | 2021 ఏప్రిల్ | 401 | 401 |

మూలం: పీఆర్‌ఆర్‌ఈ సంచాలకులు అందించిన సమాచారం, పరిపాలన-భౌగోళిక ముఖచిత్రం

## 2.1.3 నిధుల వనరులు

పీఆర్‌ఐల వనరులు

i. పన్ను[13] వసూలు ద్వారా సొంత ఆదాయం

ii. పన్నేతర[14] ఆదాయాలు

iii. రాష్ట్ర, కేంద్ర ఆర్థిక సంఘాల సూచన మేరకు బదిలీ చేసిన నిధులు. నిర్వహణ, అభివృద్ధి ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు

iv. ఇతర రాబడులు[15]

---

[11] ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా సంఘాల చట్టం, 2005, 2005 నవంబర్ 15న గవర్నర్ ఆమోదం పొందింది. ఉమ్మడి రాష్ట్రంలో 2014 జూన్ 02 నాటికి అమలులో ఉన్న చట్టాన్ని, 2016 జూన్ 01 నాటి జీ.ఓ.ఎమ్ఎస్.నం.45, న్యాయ (ఎఫ్) శాఖ జారీ చేసిన తెలంగాణ చట్టాల అనుసరణ ఆదేశం, 2016 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (కేంద్ర చట్టం 2014లో 6) లోని సెక్షన్ 101 కింద తెలంగాణ రాష్ట్రానికి అనుగుణంగా స్వీకరించడం జరిగింది.

[12] భద్రాద్రి-కొత్తగూడెం, హన్మకొండ, ఖమ్మం, మంచిర్యాల, ములుగు, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సిద్దిపేట, వనపర్తి, వరంగల్ (గ్రామీణ).

[13] ఆస్తి పన్ను, ప్రకటన రుసుము మొదలైనవి.

[14] నీటి పన్ను, మార్కెట్లు, దుకాణాలు, ఇతర ఆస్తులు నుండి అద్దెలు, వేలం ద్వారా వచ్చే ఆదాయం మొదలైనవి.

[15] విరాళాలు, డిపాజిట్లపై వడ్డీ మొదలైనవి.

2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు పీఆర్ఐల రాబడి వివరాలు పట్టిక-2.2లో ఇవ్వడమైంది.

**పట్టిక-2.2: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు పీఆర్ఐల వసూళ్ల వివరాలు**

(₹ కోట్లలో)

| క్ర.సం. | రాబడి | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| 1 | సొంత ఆదాయం | 21.64 | 25.30 | 29.18 | 31.79 | 27.43 |
| 2 | కేటాయించిన ఆదాయం[16] | 128.57 | 153.41 | 180.58 | 33.13 | 20.91 |
| 3 | ఆర్థిక సంఘం గ్రాంట్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు | 99.57 | 121.51 | 879.91 | 1,991.42 | 2,047.02 |
| 4 | ఆర్థిక సంఘం గ్రాంట్లతో పాటు భారత ప్రభుత్వ గ్రాంట్లు | 959.99 | 1,091.17 | 1,607.67 | 2,264.83 | 1,805.22 |
| 5 | ఇతర రాబడులు | 61.89 | 73.94 | 74.76 | 105.23 | 444.30 |
| మొత్తం | | 1,271.66 | 1,465.33 | 2,772.10 | 4,426.40 | 4,344.88 |

మూలం : సంచాలకులు, పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి

పట్టిక-2.2లో చూపిన విధంగా, 2019-20తో పోల్చితే 2020-21, 2021-22 సంవత్సరాల్లో కేటాయించిన ఆదాయంలో తగ్గుదల ఉంది. ఖజానా మరియు లెక్కల శాఖ సూచనలకు (2020 జనవరి[17]) అనుగుణంగా మొత్తాలను బదిలీ చేయడం నిలిపివేసినందున, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ద్వారా స్టాంపు డ్యూటీపై సర్‌ఛార్జీని బదిలీ చేయకపోవడమే దీనికి కారణం. అయితే, 2020-21, 2021-22 సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన గ్రాంట్లలో పెరుగుదల ద్వారా కేటాయించిన ఆదాయంలో తగ్గుదలను భర్తీ చేయడం జరిగింది.

### *2.1.3.1 పంచాయతీరాజ్ సంస్థలకు ఆర్థిక సహాయం*

2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు గ్రాంట్లు లేదా ఋణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పీఆర్ఐలకు అందించిన ఆర్థిక సహాయం మొత్తాన్ని పట్టిక-2.3లో ఇవ్వడం జరిగింది.

**పట్టిక-2.3: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు గ్రాంట్లు లేదా ఋణాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పీఆర్ఐలకు అందించిన మొత్తం ఆర్థిక సహాయం**

(₹ కోట్లలో)

| వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| బడ్జెటు | 723.12 | 677.07 | 973.91 | 1,413.00 | 1,913.39 |
| వాస్తవ విడుదల | 694.33 | 1,655.13 | 769.06 | 1,690.55 | 2,177.77 |
| వ్యయం | 995.60 | 806.29 | 1,200.75 | 1,547.38 | 1,446.26 |

మూలం: సంచాలకులు, పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి

పట్టిక-2.3లో చూపిన విధంగా, 2018-19, 2020-21, 2021-22 సంవత్సరాలకు నిధుల వాస్తవ విడుదల బడ్జెటు కంటే ఎక్కువగా ఉన్నాయి. అలాగే, 2017-18, 2019-20 సంవత్సరాలకు సంబంధించి వ్యయం వాస్తవంగా విడుదల చేసిన నిధుల కంటే ఎక్కువగా ఉంది. దీనిపై స్పష్టత ఇవ్వాలని, కమీషనరు పీఆర్ఆర్ఈ కార్యాలయాన్ని కోరినప్పటికీ (2023 ఆగస్టు), 2024 మార్చి నాటికి సమాధానం రాలేదు.

[16] గనులు, భూగర్భ శాఖ మరియు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ సేకరించిన సీనరేజి రుసుము, స్టాంప్ డ్యూటీపై సర్‌ఛార్జీని స్థానిక సంస్థలకు కేటాయించిన ఆదాయం రూపంలో కేటాయించడం జరుగుతుంది.

[17] లేఖ సంఖ్య ఎఫ్4/827/2016, తేది 2020 జనవరి 08 న ఆర్థిక శాఖకు, తెలంగాణ ఖజానా మరియు లెక్కల శాఖ సంచాలకులు ద్వారా పంపడమైంది.

#### 2.1.3.2 నిధుల వినియోగం

2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు పీఆర్ఐలు చేసిన ఖర్చుల వివరాలను పట్టిక-2.4లో ఇవ్వడమైంది.

**పట్టిక-2.4: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు ఆదాయ, మూలధన వ్యయాల వివరాలు**

(₹ కోట్లలో)

| క్ర.సం. | ఖర్చు రకం | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| 1 | రెవెన్యూ వ్యయం | 307.39 | 227.68 | 304.80 | 301.08 | 306.72 |
| 2 | మూలధన వ్యయం | 284.92 | 285.99 | 388.38 | 378.81 | 253.76 |
| మొత్తం | | 592.31 | 513.67 | 693.18 | 679.89 | 560.48 |

మూలం : సంచాలకులు, పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి

### 2.1.4 రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు

రాజ్యాంగంలోని అధికరణం 243-ఐ, టీపీఆర్ చట్టం, 2018లోని సెక్షన్ 244 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం నుండి స్థానిక సంస్థలకు నిధుల బదిలీకి సంబంధించి సిఫార్సులు చేయడానికి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని (ఎస్ఎఫ్సీ) ఐదేళ్లకు ఒకసారి ఏర్పాటు చేయాలి. తెలంగాణ ప్రభుత్వం 2015[18] మార్చిలో మొదటి ఎస్ఎఫ్సీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, మొదటి ఎస్ఎఫ్సీ ఛైర్మన్, సభ్యులను 2018 జనవరిలో అంటే, మొదటి ఎస్ఎఫ్సీ ఏర్పాటయిన రెండు సంవత్సరాల తర్వాత నియమించారు[19].

మొదటి ఎస్ఎఫ్సీ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి 2020 అక్టోబరులో సమర్పించింది. సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించాల్సి ఉంది (2023 మార్చి). 2021-22లో, రాష్ట్ర ప్రభుత్వం పీఆర్ఐలకు ₹1,658.72 కోట్లు విడుదల చేసింది, పూర్తి మొత్తాన్ని 2022 మార్చి నాటికి ఖర్చు చేయడమైనది.

మొదటి ఎస్ఎఫ్సీ పదవీకాలం 2020 మార్చి నాటికి పూర్తయింది. రెండవ ఎస్ఎఫ్సీని 2023 మార్చి నాటికి ఏర్పాటు చేయలేదు.

### 2.1.5 కేంద్ర ఆర్థిక సంఘాల సిఫార్సులు

#### 2.1.5.1 పద్నాలుగవ ఆర్థిక సంఘం

ప్రణాళిక, ప్రాథమిక సేవలను[20] అందించడం కోసం స్థానిక సంస్థలకు భరోసాతో కూడిన నిధుల బదిలీని పద్నాలుగో ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. గ్రాంట్లను రెండు అంశాల క్రింద అనగా ప్రాథమిక గ్రాంటు, పనితీరు గ్రాంటుగా 90:10 నిష్పత్తిలో విడుదల చేస్తారు.

భారత ప్రభుత్వం 2017-20 మధ్యకాలంలో రాష్ట్రానికి ₹3,570.63 కోట్లు విడుదల చేసిందని, ఆ పూర్తి మొత్తాన్ని పీఆర్ఐలకు విడుదల చేసినట్లుగా పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి సంచాలకులు తెలిపారు (2023 జనవరి). 2024 మార్చి నాటికి విడుదలయిన మొత్తంలో ఖర్చు చేసిన నిధుల వివరాలను ఆడిట్‌కు అందించలేదు.

---

[18] జీ.ఓ.ఎమ్ఎస్.నం. 31 పీఆర్ఆర్డీ (పీటీఎస్. III) శాఖ, తేది 2015 మార్చి16

[19] జీ.ఓ.నం.1 పీఆర్ఆర్డీ (పీటీఎస్.III) శాఖ తేది 2018 జనవరి 03

[20] నీటి సరఫరా, సెప్టిక్ నిర్వహణతోపాటు పారిశుద్ధ్యం, మురుగు-ఘన వ్యర్థాల నిర్వహణ, వరద నీటి కాలువలు, సామాజిక ఆస్తుల నిర్వహణ, రహదారులు , కాలిబాటలు, వీధి దీపాలు, శ్మశాన వాటికల నిర్వహణతో సహా

### 2.1.5.2 పదిహేనవ ఆర్థిక సంఘం

పదిహేనవ ఆర్థిక సంఘం (2021-2026), పీఆర్ఐల కోసం కేటాయించిన మొత్తం గ్రాంటులో 60 శాతాన్ని తాగునీటి సరఫరా, వాన నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం వంటి జాతీయ ప్రాధాన్యతల కోసం (**టైడ్ గ్రాంట్లు**) కేటాయించాలని సిఫార్సు చేసింది. జీతాలు, ఇతర కార్యాలయ ఖర్చులకు తప్ప మిగిలిన 40 శాతం గ్రాంట్లు (**అన్‌టైడ్ లేదా ప్రాథమిక గ్రాంట్లు**) రాజ్యాంగంలోని పదకొండవ షెడ్యూలులో పొందుపరిచిన 29 అంశాల క్రింద పీఆర్ఐలు ఉపయోగించుకోవచ్చు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బాహ్య సంస్థల ద్వారా పద్దుల ఆడిటింగ్ కోసం అవసరమైన ఖర్చులను ఈ గ్రాంటు నుండి చేయవచ్చు.

2021-22లో, కేటాయించిన మొత్తం ₹1,365 కోట్ల గ్రాంట్లకు గాను, భారత ప్రభుత్వం రాష్ట్రానికి మొదటి విడత గ్రాంటుగా విడుదల చేసిన ₹682.50 కోట్లను పీఆర్ఐలకు విడుదల చేసింది. దీనికి అదనంగా, భారత ప్రభుత్వం నుండి నిధుల విడుదలను ఆశిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం 2వ విడతగా పీఆర్ఐలకు ₹682.50 కోట్లు విడుదల చేసింది. అయితే, ₹1305.92 కోట్ల వ్యయానికి గానూ, ₹1,365 కోట్లకు వినియోగ ధ్రువపత్రాన్ని (యూసీ) ఇవ్వడం జరిగింది.

ఇది కాకుండా, పీఆర్ఐల కోసం ఆరోగ్య రంగం గ్రాంట్ల కింద 2021-22లో రాష్ట్ర ప్రభుత్వానికి ₹134.24 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనిని 2022 మార్చి నాటికి ఖర్చు చేయలేదు.

## 2.1.6 ఆడిట్‌కు అధికారాలు కల్పించిన చట్ట నిబంధనలు

### 2.1.6.1 ప్రాథమిక తనిఖీదారు

తెలంగాణ రాష్ట్ర ఆడిట్ చట్టం, 1989[21] ప్రకారం, పీఆర్ఐలకు చట్టబద్ధమైన తనిఖీదారుగా రాష్ట్ర ఆడిట్ సంచాలకులు (డీఎస్ఏ) ఉంటారు. ఇది ఆర్థిక శాఖ పరిపాలనా నియంత్రణలో పనిచేస్తుంది. డీఎస్ఏకి రాష్ట్రంలో రెండు ప్రాంతీయ కార్యాలయాలు, ముప్పై మూడు జిల్లా కార్యాలయాలు ఉన్నాయి. చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం, స్థానిక సంస్థల నిధులకు నష్టం కలిగించినందుకు బాధ్యులైన వ్యక్తులపై సర్‌ఛార్జి విధించేందుకు డీఎస్ఏకి అధికారం ఉంది. అటువంటి మొత్తాలను రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం ప్రకారం సంబంధిత కార్యనిర్వాహక అధికారి వసూలు చేయాలి.

### (ఎ) ఏకీకృత వార్షిక ఆడిట్, సమీక్షా నివేదిక తయారీ

ఈ చట్టంలోని సెక్షన్ 11(2), రాష్ట్ర శాసనసభకు సమర్పించడానికి ఏకీకృత వార్షిక ఆడిట్, సమీక్షా నివేదిక (సీఏఆర్ఆర్)ను సిద్ధం చేయాలని డీఎస్ఏను ఆదేశిస్తుంది.

2020-21 సంవత్సరాల వరకు అన్ని పీఆర్ఐల ఖాతాలకు సంబంధించి ఆడిట్ పూర్తయిందని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు తెలియజేశారు (2022 డిసెంబరు). 2017-18, 2018-19 సంవత్సరాలకు సంబంధించిన సీఏఆర్ఆర్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించగా (2022 మార్చి), 2024 ఫిబ్రవరి 15న వాటిని రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టారు. 2019-20, 2020-21 సంవత్సరాలకు సంబంధించిన సీఏఆర్ఆర్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా సమర్పించవలసి ఉంది. 2021-22 సీఏఆర్ఆర్‌కి సంబంధించి పీఆర్ఐల ఆడిట్ పూర్తయిందని, యూఎల్‌బీల ఆడిట్ పూర్తయిన తర్వాత, 2021-22కి సంబంధించిన సీఏఆర్ఆర్‌ని సిద్ధం చేస్తామని కూడా తెలియజేసింది.

---

[21] ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ చట్టం, 1989కి, 1989 ఏప్రిల్ 19న గవర్నర్ ఆమోదం లభించింది. ఉమ్మడి రాష్ట్రంలో 2014 జూన్ 02 నాటికి అమలులో ఉన్న ఈ చట్టాన్ని, ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 101 ప్రకారం (కేంద్ర చట్టం 2014లో 6), జీ.ఓ.ఎమ్ఎస్.నం.45, న్యాయ(ఎమ్) శాఖ, తేది 2016 జూన్ 01లో జారీచేసిన తెలంగాణ చట్టాల అనుసరణ ఉత్తర్వులకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం తీసుకుంది

### (బి) సర్‌ఛార్జి విధింపు, వసూలు

చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం, స్థానిక సంస్థల నిధులకు నష్టం కలిగించినందుకు బాధ్యులైన వ్యక్తులపై సర్‌ఛార్జి విధించేందుకు డీఎస్ఏకి అధికారం ఉంది. అటువంటి మొత్తాలను రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం ప్రకారం సంబంధిత కార్యనిర్వాహక అధికారి వసూలు చేయాలి.

2021-22లో, జీపీలకు ₹0.45 కోట్లకు సంబంధించి 49 సర్‌చార్జి సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగిందని, వాటిలో ఎనిమిది కేసులకు సంబంధించి ₹0.02 కోట్లు వసూలు చేయడమైందని, 41 కేసులలో ₹0.43 కోట్ల మొత్తం 2022 మార్చినాటికి వసూలు కాకుండా పెండింగ్‌లో ఉందని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు తెలియజేశారు (2022 డిసెంబరు).

అంతేకాక, 2021-22 ముందు సంవత్సరాలకు సంబంధించిన 56 సర్‌ఛార్జి సర్టిఫికెట్లకు[22] చెందిన ₹0.72 కోట్లు 2022 మార్చి నాటికి వసూలు కాకుండా పెండింగ్‌లో ఉన్నాయి.

### 2.1.6.2 భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ద్వారా ఆడిట్

పదకొండవ ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా, సీఏజీ (డీపీసీ) చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం, స్థానిక సంస్థల పద్దులు, ఆడిట్‌లకు సంబంధించి సాంకేతిక మార్గదర్శకత్వం, పర్యవేక్షణ (టీజీఎస్) అందించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం సీఏజీకి అప్పగించింది (2004 ఆగస్టు).

పీఆర్ఐల మచ్చుకు తనిఖీ ఆధారంగా, ప్రతి ఆర్థిక సంవత్సరం చివరలో ఒక సమగ్ర నివేదికను (టీజీఎస్ నోట్) తయారు చేసి రాష్ట్ర ఆడిట్ సంచాలకులకు అందజేస్తారు. వారి నివేదికల నాణ్యతను మెరుగుపరిచేందుకు ఇది దోహదపడుతుంది. 2021-22 సంవత్సరానికి టీజీఎస్ నోట్‌ను 2023 ఆగస్టులో జారీ చేయడమైంది.

***ఆడిట్ ప్రణాళిక, నిర్వహణ***

ఖర్చులు, క్లిష్టమైన/సంక్లిష్టమైన కార్యకలాపాలు, కార్యాకలాపాలకి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఆర్థిక అధికారాల అప్పగింత స్థాయి, అంతర్గత నియంత్రణల అంచనా, వాటాదారుల ప్రయోజనాల ఆధారంగా అంచనా వేసిన రిస్క్[23]తో ఆడిట్ ప్రక్రియ మొదలవుతుంది.

ఈ ప్రక్రియలో మునుపటి ఆడిట్ ఫలితాలను కూడా పరిగణించడం జరుగుతుంది. అంచానా వేసిన ఈ రిస్క్ ఆధారంగా, ఆడిట్ ఆవృత్తి, పరిధిని నిర్ణయించడం, వార్షిక ఆడిట్ ప్రణాళికని రూపొందించడం జరుగుతుంది. 2021-22లో, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోకి వచ్చే 34 పీఆర్ఐల (4 జెడ్‌పీపీలు, 6 ఎంపీపీలు, 24 జీపీలు) ఆడిట్‌ని చేపట్టడం జరిగింది.

### 2.1.7 ఆడిట్ పరిశీలనలకు ప్రతిస్పందన

ఆడిట్ పూర్తయిన తర్వాత, ఆడిట్ ఫలితాలను కలిగి ఉన్న తనిఖీ నివేదికలను (ఐఆర్‌లు) సంబంధిత కార్యాలయ అధిపతికి జారీ చేయడం జరుగుతుంది. కార్యాలయాల అధిపతులు, తదుపరి ఉన్నతాధికారులు ఒక నెలలోపు, ఐఆర్‌లలో ఉన్న పరిశీలనలపై స్పందించి తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. ఐఆర్‌లలో తెలియజేసిన ఆడిట్ పరిశీలనలను జిల్లా స్థాయిలో పీఆర్ఆర్‌డీ శాఖ అధికారులు, అకౌంటెంట్ జనరల్ కార్యాలయ అధికారులతో జరిగే సమావేశాలలో కూడా చర్చించడం జరుగుతుంది.

2023 ఆగస్టు నాటికి, పట్టిక-2.5లో చూపిన విధంగా, 2014-15 నుండి 2021-22 వరకు 2,886 పేరాలను కలిగి ఉన్న 258 ఐఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో, 16 ఐఆర్‌లు, 232 పేరాలకు సంబంధించి తొలి సమాధానాలు రాలేదు.

---

[22] ఎంపీపీ: 2 కేసులు (₹11,533), జీపీలు: 54 కేసులు (₹72,07,496)

[23] ప్రభుత్వ శాఖ /స్థానిక సంస్థ/పథకం/కార్యక్రమం మొదలైనవి

పట్టిక-2.5: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించి జారీ చేసిన తనిఖీ నివేదికలు, పేరాలు, పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నవి

| సంవత్సరం | ఐఆర్‌లు/పేరాల సంఖ్య | | తొలి సమాధానాలు కూడా రాని ఐఆర్‌లు/పేరాలు | |
|---|---|---|---|---|
| | ఐఆర్‌లు | పేరాలు | ఐఆర్‌లు | పేరాలు |
| 2017-18 వరకు | 114 | 1,441 | 6 | 90 |
| 2018-19 | 58 | 480 | 3 | 44 |
| 2019-20 | 52 | 498 | 3 | 40 |
| 2020-21 | 10 | 127 | 1 | 15 |
| 2021-22 | 24 | 340 | 3 | 43 |
| మొత్తం | 258 | 2,886 | 16 | 232 |

ఐఆర్‌లపై చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ నివేదికల్లో ప్రస్తావించిన తీవ్రమైన ఆర్థిక అవకతవకలు పరిష్కారించకుండానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

స్థానిక సంస్థలపై ఆడిట్ నివేదికలను 2008 మార్చి నుండి రాష్ట్ర శాసనసభకు సమర్పించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో మొత్తం ఏడు ఆడిట్ నివేదికలను (పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానివి 2005-06 నుండి 2013-14 వరకు, 2010-11 నుండి 2011-12 మినహాయించి ) సమర్పించడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాల ఆడిట్ నివేదికలు రాష్ట్ర శాసనసభలో వరుసగా 2016 మార్చి 30, 2017 మార్చి 27, 2018 మార్చి 29 తేదీలలో సమర్పించడం జరిగింది.

అయితే, పై ఆడిట్ నివేదికలలో చేర్చిన పేరాలు, సమీక్షలు వేటికీ వివరణాత్మక నివేదికలు అందలేదు. ఈ ఆడిట్ నివేదికలపై 2008 నుండి చర్చను చేపట్టలేదు.

## 2.2 జవాబుదారీతనం విధివిధానాలు, ఆర్థిక నివేదన అంశాలు

## 2.2.1 అకౌంటింగ్ విధివిధానాలు

### *2.2.1.1 స్వతంత్ర న్యాయాధికారి(అంబుడ్స్‌మన్)*

స్థానిక సంస్థలకు ఒక స్వతంత్ర న్యాయాధికారి వ్యవస్థను ఏర్పాటు చేయాలని పదమూడవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. తెలంగాణలో స్వతంత్ర న్యాయాధికారి వ్యవస్థను ఏర్పాటు చేయలేదని పిఆర్ఆర్ఈ సంచాలకులు తెలిపారు (2023 జనవరి). అయితే, పిఆర్ఐల కార్యనిర్వాహకులు, ఎన్నికైన ప్రతినిధులపై ఫిర్యాదులను స్వీకరించడానికి, రాష్ట్ర ప్రభుత్వం ఇతర చట్టాలు, నియమాల[24]తోపాటు ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టం, 1983 (1983లో ఏ.పి. చట్టం 11) ను తీసుకున్నారు.

2021-22 మధ్యకాలంలో నమోదైన నాలుగు కేసులకు సంబంధించి లోకాయుక్తకు నివేదిక సమర్పించామని, ఈ కేసులు 2023 జనవరి నాటికి పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి శాఖ సంచాలకులు తెలియజేశారు (2023 జనవరి).

[24] జీ.ఓ.ఎంఎస్.నం.45, న్యాయ (ఎఫ్) శాఖ, తేది 2016 జూన్ 01న జారీ చేసిన తెలంగాణ చట్టాల అనుసరణ ఉత్తర్వు

### 2.2.1.2 సామాజిక తనిఖీ

సామాజిక కార్యక్రమం/పథకం అమలుపై పర్యవేక్షణ, ప్రాథమిక హక్కుదారులు చురుకుగా పాల్గొంటూ, సమాజం ఆశించిన ఫలితాలు పొందే విధంగా సామాజిక తనిఖీ ఉంటుంది. 2009 మేలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మునుపటి రాష్ట్ర ప్రభుత్వం సామాజిక తనిఖీ, జవాబుదారీతనం, పారదర్శకత (ఎస్ఎస్ఏఏటీ) అనే ఒక స్వతంత్ర, స్వయంప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేసింది. 2014 జూన్ 02 నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లుగా విభజన తర్వాత, ప్రస్తుత సంస్థను తెలంగాణ రాష్ట్రంతో కొనసాగించారు.

ప్రధాన కార్యక్రమం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా సామాజిక తనిఖీ, జవాబుదారీతనం, పారదర్శకత సంఘాన్ని ఏర్పాటు చేసింది.

సామాజిక తనిఖీ, జవాబుదారీతనం, పారదర్శకత సంఘం ప్రధానంగా పని చేసే రంగాలు:

- ➢ సామాజిక తనిఖీ ప్రక్రియను లోతుగా, బలోపేతం చేయడం కోసం పని చేయడం
- ➢ పేద ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాల సామాజిక తనిఖీలను నిర్వహించడంలో గ్రామసభకు అధికారాన్ని, మద్దతును ఇవ్వడం
- ➢ పరిపాలనా యంత్రాంగంతో కలిసి పనిచేయడం, బలోపేతం చేయడం, అది సామాజిక తనిఖీ ప్రక్రియకు ప్రతిస్పందించేలా, దాని కార్యకలాపాలకు జవాబుదారీగా ఉండేలా చూసుకోవడం

ఎస్ఎస్ఏఏటీ నిర్దిష్ట లక్ష్యాలు:

ఎ. తెలంగాణలో నిష్పక్షపాతంగా, లక్ష్య సాధన దిశగా సామాజిక తనిఖీల నిర్వహణకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం.

బి. సామాజిక తనిఖీ ప్రక్రియ ప్రధాన ప్రభుత్వ పరిపాలన నుండి, అమలు చేసే ఏజెన్సీల నుండి అన్ని సమయాలలో స్వయంప్రతిపత్తి కలిగి ఉండేలా చూసుకోవడం.

సి. తెలంగాణలోని పేదలకు ప్రయోజనం చేకూర్చే ఎంజీఎన్ఆర్ఈజీఏ, ఇతర ప్రభుత్వ కార్యక్రమం/పథకాల సామాజిక తనిఖీలకు బాధ్యత వహించడం.

డి. ప్రభుత్వ కార్యక్రమాల కోసం సామాజిక తనిఖీలను నిర్వహించడానికి అట్టడుగు స్థాయి సామర్థ్యాన్ని (పౌర సమాజం, పౌరులు ఇద్దరూ) నిర్మించడం.

2021-22లో, 12,769 జీపీలకు గాను, ఎస్ఎస్ఏఏటీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) సంబంధించి 3,904 జీపీలలో సామాజిక తనిఖీలను నిర్వహించడానికి ప్రణాళిక చేసి, 3,739 జీపీలలో తనిఖీ నిర్వహించింది.

కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి, సామాజిక తనిఖీ యూనిట్‌లకు నిధుల కేటాయింపు, విడుదలలో కొరతలను జీపీ తనిఖీల నిర్వహణలో లోటుకు కారణంగా సామాజిక తనిఖీ, జవాబుదారీతనం, పారదర్శకత సంఘం చూపింది (2023 జనవరి).

2021-22 సంవత్సరంలో, సామాజిక తనిఖీ, జవాబుదారీతనం, పారదర్శకత సంఘం రూ.22.01 కోట్ల మొత్తానికి సంబంధించిన ఉల్లంఘనలు, దుర్వినియోగాలను గుర్తించిందని, వీటిలో ₹21.99 కోట్లు (మొత్తం ఉల్లంగనలలో 99 శాతం) సంబంధిత ప్రిసైడింగ్ అధికారులు[25] అంగీకరించారని సామాజిక తనిఖీ, జవాబుదారీతనం, పారదర్శకత సంఘం సంచాలకులు తెలిపారు (2023 డిసెంబరు). ఉల్లంఘనలు/దుర్వినియోగాలకు సంబంధించి ₹0.18 కోట్ల జరిమానాతో పాటు ₹1.80 కోట్ల మొత్తం తిరిగి రాబట్టడం కోసం తుది ఉత్తర్వులు జారీ చేసి, ఆ మొత్తాన్ని పూర్తిగా వసూలు చేసినట్లుగా తెలిపారు.

[25] జిల్లా కార్యక్రమ అధికారి పబ్లిక్ హియరింగ్‌కు అధ్యక్షత వహించడానికి అదనపు జిల్లా ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ స్థాయి కంటే తక్కువ లేని సీనియర్ అధికారిని నామినేట్ చేస్తారు

### 2.2.2 వినియోగ ధ్రువపత్రాల సమర్పణ

మంజూరు చేసిన వారి నుండి శాఖాధికారులు వినియోగ ధ్రువపత్రాలను పొందాలని, ధృవీకరించిన తర్వాత భారత ప్రభుత్వానికి పంపాలని, కేంద్ర ప్రాయోజిత పథకాలు (సీఎస్ఎస్), కేంద్ర ఆర్థిక సంఘాల (సీఎఫ్సీలు) పథకం మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నాయి.

2021-22లో, పదిహేనవ ఆర్థిక సంఘం గ్రాంటులకు సంబంధించి మొత్తం ₹1,365 కోట్ల విడుదల కోసం, రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వానికి యూసీలను పంపింది. అయితే, ఆరోగ్య రంగం కింద గ్రామీణ స్థానిక సంస్థలకు విడుదల చేసిన ₹134.24 కోట్ల మొత్తానికి యూసీలు సమర్పించడం పెండింగ్‌లో ఉన్నాయి. అంతేకాకుండా, పద్నాలుగో ఆర్థిక సంఘానికి సంబంధించి ₹3.96 కోట్ల గ్రాంట్లకు కూడా యూసీలు సమర్పించడం మచ్చుకు తనిఖీ చేసిన ఎనిమిది జీపీల[26] నుండి పెండింగ్‌లో ఉన్నాయి.

### 2.2.3 పంచాయతీరాజ్ సంస్థల అంతర్గత తనిఖీ, అంతర్గత నియంత్రణ వ్యవస్థ

పంచాయతీరాజ్ అధికారులకు అధికారాల బదలాయింపు నియమావళి, 2000 ప్రకారం, కమీషనరు అన్ని జెడ్‌పీపీలను సంవత్సరానికి ఒకసారి తనిఖీ చేసి, తనిఖీ నివేదికల ప్రతులను ప్రభుత్వ సమీక్ష కోసం సమర్పించాలి. 2021-22లో, 32 జిల్లాలకు గాను, 4[27] జిల్లాల్లో 10 తనిఖీలు నిర్వహించడమైందని పీఆర్ఆర్ఈ సంచాలకులు తెలిపారు (2023 జనవరి).

టీపీఆర్ చట్టం, 2018లోని సెక్షన్ 51(3)(బి) ప్రకారం, ప్రభుత్వం లేదా కమీషనరు లేదా జిల్లా కలెక్టరు, అన్ని లేదా ఏదైనా జీపీల కార్యకలాపాలను తనిఖీ చేయడం, పర్యవేక్షించడం కోసం జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, విస్తరణ అధికారులను (పీఆర్ఆర్డీ) నియమించవచ్చు.

2017-18 నుండి 2021-22 వరకు వివిధ అధికారులు నిర్వహించిన తనిఖీలపై సంవత్సరాల వారీగా స్థితిని కోరగా, 2024 మార్చి నాటికి ఆడిట్‌కు అందించలేదు.

### 2.2.4 రికార్డుల నిర్వహణ

పంచాయతీరాజ్ సంస్థల ఆడిట్ కోసం, భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సూచనల కరదీపికలోని పేరా 2.5.3, పేరా 4.10.1, నగదు పుస్తకం, ఆస్తుల రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ మొదలైన రికార్డుల నిర్వహణను నిర్దేశిస్తుంది.

2021-22లో, 34 పీఆర్ఐల రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, తొమ్మిది[28] పీఆర్ఐలలో (27 శాతం) నగదు పుస్తకం సరిగ్గా నిర్వహించలేదని[29] తేలింది. ఐదు[30] పీఆర్ఐలలో (15 శాతం) స్టోర్సు, స్టాక్ రిజిస్టర్లు నిర్వహించలేదు.

#### *2.2.4.1 స్టోర్సు, స్టాకుల ప్రత్యక్ష తనిఖీ*

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక నియమావళిలోని ఆర్టికల్ 143, అన్ని స్టోర్సు, స్టాకులను సంబంధిత కార్యాలయ అధిపతి సంవత్సరానికి ఒకసారి ప్రత్యక్షంగా తనిఖీ చేసి వాటి వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని నిర్దేశిస్తుంది. 2021-22లో 34 పీఆర్ఐల రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, మూడు పీఆర్ఐలకు[31] (9 శాతం) సంబంధించి స్టోర్లు, స్టాక్‌ల వార్షిక ప్రత్యక్ష తనిఖీని నిర్వహించలేదని వెల్లడైనది.

---

26 అమీర్‌పేట, బాటసింగారం, ఫసల్‌వాడి, గడ్డపోతారం, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, ఖాజీపల్లి, తారామతిపేట, తుమ్మలూరు

27 ఆదిలాబాదు (3 తనిఖీలు), భద్రాద్రి-కొత్తగూడెం (3 తనిఖీలు), జనగాం (2 తనిఖీలు), నారాయణపేట (2 తనిఖీలు)

28 ఎంపీపీ: ఖమ్మం (గ్రామీణ), జీపీలు: అమీర్‌పేట, అనాజ్‌పూర్, గడ్డపోతారం, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, ఖాజీపల్లి, మాధారం, మహేశ్వరం, తారామతిపేట

29 నగదు పుస్తకం ఆడిట్‌కు సమర్పించలేదు. డ్రాయింగ్ డిస్బర్సింగ్ అధికారి సరిపోల్చి చూడడం/ధ్రువీకరణలు చేయలేదు.

30 ఎంపీపీ: సంగారెడ్డి, జీపీలు: బాటసింగారం, గడ్డపోతారం, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, ఖాజీపల్లి

31 జెడ్‌పీపీలు: కామారెడ్డి; ఎంపీపీలు: జిన్నారం, ఖమ్మం (గ్రామీణ)

### 2.2.4.2 ఖజానా శాఖ గణాంకాలతో ప్రభుత్వ శాఖ గణాంకాలను సరిచూడకపోవడం

తెలంగాణ బడ్జెటు మాన్యువల్‌లోని పేరా 19.6 ప్రకారం, డీడీఓలు ప్రతి నెలా తమ శాఖ రికార్డులలో నమోదైన రాబడులు, ఖర్చులను ఖజానాలో నమోదైన అంకెలతో సరిచూసుకొని మోసపూరిత లావాదేవీలను, వర్గీకరణ దోషాలను నివారించాలి. మచ్చుకు తనిఖీ చేసిన ఆరు పీఆర్ఐలకు[32] సంబంధించి, 2022 మార్చి నాటికి సరిపోల్చి చూడటం పెండింగ్‌లో ఉంది.

### 2.2.4.3 నిధుల దుర్వినియోగం కేసులు

ప్రభుత్వ నిధుల విషయంలో వ్యవహరించాల్సిన సందర్భాలలో ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలు, ప్రభుత్వానికి నష్టం వాటిల్లినప్పుడు అందుకు బాధ్యులను గుర్తించే విధానం, రికవరీకి అనుసరించవలసిన పద్ధతులను తెలంగాణ రాష్ట్ర ఆర్థిక నియమావళి నిర్దేశిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం కేసులను నెలవారీగా సమీక్షించాలని శాఖా కార్యదర్శులను ఆదేశించింది (2004 ఫిబ్రవరి). ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ కేసులను సంబంధిత కార్యదర్శులందరితో ఆరు నెలలకు ఒకసారి సమీక్షించాలి. రాష్ట్ర ఆడిట్ సంచాలకులు గమనించినవి, 2014-15 నుండి పెండింగ్‌లో ఉన్నవి, 2022 మార్చి నాటికి పరిష్కరించవలసిన దుర్వినియోగం కేసులు పట్టిక-2.6లో ఇవ్వడమైనది.

**పట్టిక-2.6: పెండింగ్‌లో ఉన్న నిధుల దుర్వినియోగ కేసుల వివరాలు**

(₹ కోట్లలో)

| యూనిట్ | 2021-22 వరకు | |
|---|---|---|
| | కేసుల సంఖ్య | మొత్తం |
| జిల్లా ప్రజా పరిషత్‌లు | 19 | 0.09 |
| మండల ప్రజా పరిషత్‌లు | 91 | 0.72 |
| గ్రామ పంచాయితీలు | 4,180 | 34.56 |
| **మొత్తం** | **4,290** | **35.37** |

మూలం: సంచాలకులు , రాష్ట్ర ఆడిట్

ఈ సమస్యలపై విచారణ జరిపి, దానికి బాధ్యులైన వ్యక్తుల నుండి నష్టాన్ని వసూలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలను నివారించడానికి అంతర్గత నియంత్రణలను కూడా బలోపేతం చేయాలి.

## 2.2.5 పంచాయతీరాజ్ సంస్థల ద్వారా పద్దుల నిర్వహణ

పంచాయతీరాజ్ సంస్థలు నగదు ఆధారిత పద్దులను నిర్వహిస్తాయి. భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌తో సంప్రదించి ఒక నమూనా అకౌంటింగ్ వ్యవస్థను భారత ప్రభుత్వం సూచించింది. జాతీయ ఇన్ఫర్మేటిక్స్ కేంద్రం (ఎన్ఐసీ) ద్వారా అభివృద్ధి చేసిన ప్రియాసాఫ్ట్‌ని[33] ఉపయోగిస్తూ, ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది (2010 సెప్టెంబరు).

అన్ని పీఆర్ఐలలో ఆన్‌లైన్ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ (ప్రియాసాఫ్ట్) అమలు చేయడమైనదని పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి సంచాలకులు తెలియజేశారు (2023 జనవరి).

2017-18 నుండి 2021-22 వరకు గల సంవత్సరాలకు పీఆర్ఐలలో పద్దుల ధ్రువీకరణ స్థితిని పట్టిక-2.7లో ఇవ్వడమైనది.

---

[32] జీపీలు: బాటసింగారం, ఫసల్‌వాడి, గడ్డపోతారం, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, ఖాజిపల్లి, మాధారం

[33] పంచాయతీరాజ్ సంస్థల అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్

పట్టిక-2.7: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు పీఆర్ఐలలో పద్దుల ధ్రువీకరణ స్థితి

| పీఆర్ఐ పేరు | యూనిట్ల సంఖ్య | పూర్తయిన పద్దుల ధృవీకరణ | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
| జెడ్పీపీ | 32 | 11 | 11 | 31 | 31 | 29 |
| ఎంపీపీ | 539 | 385 | 385 | 460 | 459 | 435 |
| జీపీ | 12,769 | 9,360 | 12,209 | 12,761 | 12,769 | 12,701 |

మూలం: పీఆర్ఆర్ఈ సంచాలకులు అందించిన సమాచారం

## 2.2.6 వియుక్త ఆగంతుక /వివరణాత్మక ఆగంతుక బిల్లులకు సంబంధించిన అంశాలు

ప్రభుత్వ ఆదేశాల[34] ప్రకారం, వియుక్త ఆగంతుక (ఏసీ) బిల్లులపై డ్రా చేసిన మొత్తాన్ని, డ్రా చేసిన ఒక నెలలోపు చేసిన ఖర్చుకు మద్దతుగా వోచర్లను జతపరిచి సంబంధించిన వివరణాత్మక ఆగంతుక (డీసీ) బిల్లును అకౌంటెంట్ జనరల్ (పద్దులు అండ్ హక్కులు)కి సమర్పించడం ద్వారా సర్దుబాటు చేయాలి.

2019 నుండి 2021 వరకు రాష్ట్రంలోని ఐదు జెడ్పీపీల ద్వారా ఏసీ బిల్లులపై ₹26.95 కోట్లు డ్రా చేయడం జరిగిందని, అందులో 2022 మార్చి నాటికి ₹24.63 కోట్ల డీసీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి సంచాలకులు తెలియజేశారు (2023 జనవరి).

## 2.2.7 పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక స్థితిగతులపై డేటాబేసు, అందులోని ఫార్మాట్ల నిర్వహణ

పదిహేనవ ఆర్థిక సంఘం కింద పీఆర్ఐల ఆర్థిక స్థితగతులపై డేటాబేసు రూపొందించడానికి, రాష్ట్ర ప్రభుత్వానికి ₹648.27 కోట్ల మొత్తాన్ని 2021-22లో భారత ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో, రాష్ట్ర ప్రభుత్వం 2021-22లో ₹644.41 కోట్లను తెలంగాణ పంచాయతీరాజ్ కమీషనరుకు బదిలీ చేసింది.

ఆర్థిక స్థితిగతులపై డేటాబేసు రూపొందించడానికి ₹166.11 కోట్లు ఖర్చు చేసినట్లు పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి సంచాలకులు తెలిపారు (2023 జనవరి).

[34] జీ.ఓ.ఎమ్ఎస్.నం.285 ఆర్థిక (టీఎఫ్ఆర్-II) శాఖ తేది 2005 అక్టోబరు 15, తెలంగాణ ఖజానా నియమావళి, నియమం 16, ఉప నిబంధన 18(డి), ఆర్థిక శాఖ 2002 ఏప్రిల్/మేలో జారీ చేసిన జీ.ఓ.ఎమ్ఎస్.నంబర్లు. 391, 507

# అధ్యాయం III

# పట్టణ స్థానిక సంస్థలు

# అధ్యాయం III

# పట్టణ స్థానిక సంస్థలు

## 3.1 రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల పనితీరుపై ఒక అవలోకనం

### 3.1.1 పట్టణ స్థానిక సంస్థల పనితీరు

74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992, రాజ్యాంగంలోని పన్నెండవ షెడ్యూల్‌లో పొందుపరిచిన విధంగా 18 విధులను యూఎల్‌బీల కోసం గుర్తించింది. 'అగ్నిమాపక సేవలు' మినహా, ఈ షెడ్యూల్‌లో పేర్కొన్న అన్ని విధులను రాష్ట్రంలోని యూఎల్‌బీలకు బదిలీ చేయడం జరిగింది.

### 3.1.2 వివిధ సంఘాల ఏర్పాటు

పట్టణ స్థానిక సంస్థలు ఎన్నుకున్న సంఘాల కూర్పు **చార్టు**-3.1లో ఇవ్వడమైనది.

**చార్టు-3.1**




నగర పాలక సంస్థలు/మున్సిపాలిటీలలో, మునిసిపల్ వార్డు కమిటీలు పనులు చేపట్టేందుకు, నిబంధనలను రూపొందించడానికి, మునిసిపల్ ఖాతాలను పరిశీలించడానికి నిర్ణీత వ్యవధులలో సమావేశమవుతాయి.

పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల వార్డు కమిటీల విధులలో ప్రధానంగా పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజా మరుగుదొడ్లు, మార్కెట్ స్థలాలు వంటి సదుపాయాలు కలగచేసి వాటిని నిర్వహించడం, పన్నులు, ఫీజులు, ఇతర బకాయిల వసూళ్లను సులభతరం చేయడం లాంటివి ఉంటాయి.

అన్ని యూఎల్‌బీలలో వార్డు కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా పురపాలక పరిపాలన సంచాలకులు తెలియజేశారు (2023 నవంబరు).

### 3.1.3 ఆదాయ వనరులు

పట్టణ స్థానిక సంస్థల ఆదాయ వనరులలో ఈ కింది వాటిని కలిగి ఉంటాయి.

i. పన్నుల వసూలు[35] ద్వారా సమకూరే సొంత ఆదాయం

ii. పన్నేతర[36] ఆదాయాలు

iii. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల సూచన మేరకు నిర్వహణ, అభివృద్ధి ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్ల బదిలీలు

iv. ఇతర రాబడులు[37]

2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించి జీహెచ్ఎమ్‌సీలో రాబడుల వివరాలను పట్టిక-3.1లో ఇవ్వడమైంది.

పట్టిక-3.1: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించి జీహెచ్ఎమ్‌సీ రాబడుల వివరాలు

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | రాబడులు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| 1 | సొంత రాబడి | 2,293.7 | 2,532.33 | 2,728.65 | 2,560.03 | 2,759.09 |
| 2 | కేటాయించిన ఆదాయం[38] | 273.54 | 342.11 | 498.62 | 0.00 | 0.00 |
| 3 | ఆర్థిక సంఘాల గ్రాంట్లతోపాటు రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు | 578.14 | 12.10 | 2.52 | 377.42 | 379.19 |
| 4 | ఆర్థిక సంఘాల గ్రాంట్లతోపాటు కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు | 186.45 | 93.18 | 207.78 | 455.50 | 239.00 |
| 5 | ఇతర రాబడులు | 207.35 | 243.97 | 154.12 | 5.71 | 68.48 |
| మొత్తం | | 3,539.18 | 3,223.69 | 3,591.69 | 3,398.66 | 3,445.76 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించి మిగిలిన 141 యూఎల్‌బీలలోని రాబడుల వివరాలు పట్టిక-3.2లో ఇవ్వడమైనది.

పట్టిక-3.2 : 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించి మిగిలిన 141 యూఎల్‌బీల రాబడుల వివరాలు

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | రాబడులు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| 1 | సొంత రాబడి | 327.45 | 414.80 | 530.61 | 681.65 | 636.34 |
| 2 | కేటాయించిన ఆదాయం[39] | 100.23 | 153.75 | 136.13 | 2.81 | 0.07 |
| 3 | రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు | 337.79 | 474.40 | 738.67 | 1,132.83 | 806.16 |
| 4 | కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు | 142.62 | 298.35 | 409.52 | 660.84 | 188.11 |
| 5 | ఇతర రాబడులు | 450.96 | 537.10 | 688.21 | 720.07 | 780.13 |
| మొత్తం | | 1,359.05 | 1,878.4 | 2,503.14 | 3,198.2 | 2,410.81 |

మూలం : సీడీఎమ్ఏ అందించిన సమాచారం

[35] ఆస్తి పన్ను, ప్రకటనలపై పన్ను మొదలైనవి

[36] నీటి పన్ను, మార్కెట్లు, దుకాణాలు, ఇతర ఆస్తుల నుండి వసూలయ్యే అద్దెలు, వేలం ద్వారా వచ్చిన ఆదాయాలు మొదలైనవి

[37] విరాళాలు, డిపాజిట్ల మీద వడ్డీలు మొదలైనవి

[38] గనులు, భూగర్భ శాఖ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వసూలు చేసిన సీనరేజ్ ఫీజు, స్టాంపు డ్యూటీలపై సర్‌ఛార్జిని కేటాయించిన రెవెన్యూ రూపేణా స్థానిక సంస్థలకు పంపిణీ చేస్తారు

[39] గనులు, భూగర్భ శాఖ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వసూలు చేసిన సీనరేజ్ ఫీజు, స్టాంపు డ్యూటీలపై సర్‌ఛార్జిని కేటాయించిన రెవెన్యూ రూపేణా స్థానిక సంస్థలకు పంపిణీ చేస్తారు

### 3.1.3.1 పట్టణ స్థానిక సంస్థలకు ఆర్థిక సహాయం

గ్రాంటుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం యూఎల్‌బీలకు ఆర్థిక సహాయం అందిస్తుంది. 2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో జీహెచ్ఎమ్‌సీకి రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయం వివరాలను పట్టిక-3.3లో ఇవ్వడమైంది.

**పట్టిక-3.3: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో గ్రాంటుల రూపేణా జీహెచ్ఎమ్‌సీకి ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం**

(₹ కోట్లలో)

| వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| బడ్జెటు | 62.23 | 65.11 | 20.10 | 17.60 | 17.60 | 182.64 |
| వాస్తవంగా విడుదల చేసింది | 9.34 | 0.34 | - | - | - | 9.68 |
| వ్యయం | 9.34 | 0.34 | - | - | - | 9.68 |

మూలం : జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో మిగిలిన 141 యూఎల్‌బీలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం వివరాలు పట్టిక-3.4లో ఇవ్వడమైనది:

**పట్టిక-3.4: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో గ్రాంటుల రూపేణా మిగిలిన 141 యూఎల్‌బీలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం**

(₹ కోట్లలో)

| వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| బడ్జెటు | 1,581.08 | 2,054.73 | 1,067.15 | 906.17 | 2,895.24 |
| వాస్తవంగా విడుదల చేసింది | 569.78 | 296.81 | 429.27 | 1,309.60 | 1,269.16 |
| వ్యయం | 193.59 | 289.08 | 406.52 | 1,309.60 | 1,269.16 |

మూలం: సీడీఎమ్ఏ అందించిన సమాచారం

### 3.1.3.2 నిధుల వినియోగం

2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు జీహెచ్ఎమ్‌సీ చేసిన వ్యయం వివరాలను పట్టిక-3.5లో ఇవ్వడమైనది:

**పట్టిక-3.5: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు జీహెచ్ఎమ్‌సీ చేసిన వ్యయం వివరాలు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | వ్యయంలోని రకాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| 1 | రెవెన్యూ వ్యయం | 1,939.51 | 2,044.02 | 1,910.26 | 2,176.00 | 2,555.74 |
| 2 | క్యాపిటల్ వ్యయం | 1,118.62 | 1,804.06 | 1,266.41 | 2,175.34 | 3,091.06 |
| మొత్తం | | **3,058.13** | **3,848.08** | **3,176.67** | **4,351.34** | **5,646.80** |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు మిగతా 141 యూఎల్‌బీలు చేసిన వ్యయం వివరాలను పట్టిక-3.6లో ఇవ్వడమైంది.

**పట్టిక-3.6: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు మిగతా 141 యూఎల్‌బీలు చేసిన వ్యయం వివరాలు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | వ్యయం లోని రకాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| 1 | రెవెన్యూ వ్యయం | 542.32 | 719.97 | 1,098.10 | 1,349.33 | 1,476.93 |
| 2 | క్యాపిటల్ వ్యయం | 564.42 | 661.86 | 893.49 | 1,336.62 | 1,362.02 |
| మొత్తం | | **1,106.74** | **1,381.83** | **1,991.59** | **2,685.95** | **2,838.95** |

మూలం: సీడీఎమ్ఏ అందించిన సమాచారం

## 3.1.4 రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-ఐ, టీపీఆర్ చట్టం, 2018లోని సెక్షన్ 244 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం నుండి స్థానిక సంస్థలకు నిధుల బదిలీపై సిఫార్సులు చేయడానికి ఐదు సంవత్సరాలకు ఒకసారి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని (ఎస్ఎఫ్‌సీ) నియమించాలి. మొదటి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి 2015[40] మార్చిలో తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, మొదటి ఎస్ఎఫ్‌సీ ఛైర్మన్, సభ్యులను 2018 జనవరిలో అంటే, మొదటి ఎస్ఎఫ్‌సీని ఏర్పాటు చేసిన రెండు సంవత్సరాల తర్వాత నియమించడం[41] జరిగింది.

మొదటి ఎస్ఎఫ్‌సీ తన నివేదికను 2020 అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సిఫార్సులను ప్రభుత్వం ఇంకా ఆమోదించాల్సి ఉంది (2023 మార్చి).

మొదటి ఎస్ఎఫ్‌సీ పదవీకాలం 2020 మార్చితో ముగిసింది. 2023 మార్చి నాటికి కూడా రెండవ ఎస్ఎఫ్‌సీని ఏర్పాటు చేయలేదు.

2021-22 మధ్యకాలంలో, 141 యూఎల్‌బీలకు (జీహెచ్ఎంసీని మినహాయించి) ఎస్ఎఫ్‌సీ ₹3,742.83 కోట్ల నిధులను విడుదల చేయగా, అందులో ₹3,304.41 కోట్లు ఖర్చు చేసారు.

## 3.1.5 కేంద్ర ఆర్థిక సంఘాల సిఫార్సులు

### *3.1.5.1 పద్నాల్గవ ఆర్థిక సంఘం*

ప్రణాళిక, ప్రాథమిక సేవలను[42] అందించడం కోసం స్థానిక సంస్థలకు భరోసాతో కూడిన నిధుల బదిలీని పద్నాల్గవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. నిధులను రెండు అంశాల క్రింద విడుదల చేస్తారు. అవి 90:10 నిష్పత్తిలో ప్రాథమిక గ్రాంటు, పనితీరు ఆధారిత గ్రాంట్లు.

2017-20 మధ్యకాలంలో భారత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.1,785.04 కోట్లు విడుదల చేసిందని పురపాలక పరిపాలన సంచాలకులు తెలియచేశారు (2023 జనవరి). పూర్తి మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం యూఎల్‌బీలకు విడుదల చేసి, ఖర్చు చేసినట్లుగా తెలిపారు.

### *3.1.5.2 పదిహేనవ ఆర్థిక సంఘం*

2021-26 కాలానికి సంబంధించి పదిహేనవ ఆర్థిక సంఘం తన నివేదికలో పట్టణ స్థానిక సంస్థలను రెండు వర్గాలుగా విభజించింది: (ఎ) మిలియన్-ప్లస్ పట్టణ సముదాయాలు/నగరాలు (ఢిల్లీ, శ్రీనగర్ మినహా), (బి) ఒక మిలియన్ కంటే తక్కువ జనాభా కలిగిన ఇతర అన్ని నగరాలు, పట్టణాలు (మిలియన్ ప్లస్ కాని నగరాలు). పదిహేనవ ఆర్థిక సంఘం వాటికి ప్రత్యేక నిధులను సిఫార్సు చేసింది. మిలియన్ ప్లస్ కాని నగరాల కోసం సంఘం సిఫార్సు చేసిన మొత్తం గ్రాంటులో, 40 శాతం ప్రాథమిక (**అన్‌టైడ్**) గ్రాంటు, మిగిలిన 60 శాతం టైడ్ గ్రాంటు. వేతనం, ఇతర సంస్థాగత వ్యయాల చెల్లింపులకు మినహా, ప్రాథమిక గ్రాంట్లను (**అన్‌టైడ్**) నిర్దిష్టమైన ప్రాదేశిక అవసరాల కోసం ఉపయోగిస్తారు.

మరోవైపు, ప్రాథమిక సేవలను అందజేయడంలో మద్దతు, బలోపేతం కోసం మిలియన్ ప్లస్ కాని నగరాలకు టైడ్ గ్రాంట్లను విడుదల చేస్తారు. మొత్తం టైడ్ గ్రాంటులో, 50 శాతం పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణకు, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్‌యూఏ) అభివృద్ధి చేసిన స్టార్ రేటింగ్‌ల సాధనకు కేటాయించారు. మిగిలిన 50 శాతం 'త్రాగునీరు, వాన నీటి సంరక్షణ, నీటి పునరుపయోగం'తో ముడిపడి ఉంది.

---

[40] జీ.ఓ.ఎమ్ఎస్.నం. 31 పీఆర్ఆర్‌డీ (పీటిఎస్ III) శాఖ తేది 2015 మార్చి 16

[41] జీ.ఓ.ఎమ్ఎస్.నం. 1 పీఆర్ఆర్‌డీ (పీటిఎస్ III) శాఖ తేది 2018 జనవరి 03

[42] నీటి సరఫరా, సెప్టిక్ నిర్వహణ, మురుగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణతోపాటు పారిశుద్ధ్యం, వాన నీటి కాలువ, సామాజిక ఆస్తుల నిర్వహణ, రహదారులు, కాలిబాటలు, వీధి దీపాలు, శ్మశాన, దహన వాటికల నిర్వహణతో సహా

2021-22 మధ్యకాలంలో, భారత ప్రభుత్వం ₹672 కోట్లను రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది. విడుదల చేసిన మొత్తాన్ని యూఎల్‌బీలకు ఇవ్వటం, అవి ఖర్చు చేయటం జరిగింది.

## 3.1.6 ఆడిట్‌కు అధికారాలు కల్పించిన చట్ట నిబంధనలు

### *3.1.6.1 ప్రాథమిక ఆడిటరు*

తెలంగాణ రాష్ట్ర ఆడిట్ చట్టం - 1989[43] ప్రకారం, ఆర్థిక శాఖ పరిపాలనా ఆధ్వర్యంలో పనిచేస్తున్న రాష్ట్ర ఆడిట్ సంచాలకులు, రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలకు చట్టం బద్ధమైన తనిఖీదారు. రాష్ట్రంలో డీఎస్ఏకు రెండు ప్రాంతీయ కార్యాలయాలు, ముప్పైమూడు జిల్లా కార్యాలయాలు ఉన్నాయి. స్థానిక సంస్థల నిధులకు నష్టం కలగడానికి బాధ్యులైన వ్యక్తులపై సర్‌ఛార్జి విధించేలా చర్యలు చేపట్టడానికి ఈ చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం రాష్ట్ర ఆడిట్ సంచాలకులకు అధికారం ఉంది. ఆయా సంస్థల కార్య నిర్వాహక అధికారులు అట్టి మొత్తాలను సంబంధిత వ్యక్తుల నుండి రెవెన్యూ రికవరీ చట్టం కింద వసూలు చేయాల్సి ఉంటుంది.

### *(ఎ)* వార్షిక ఏకీకృత ఆడిట్, సమీక్షా నివేదికను తయారు చేయటం

ఈ చట్టంలోని సెక్షన్ 11(2) ప్రకారం, రాష్ట్ర శాసనసభకు సమర్పించడానికి వార్షిక ఏకీకృత ఆడిట్, సమీక్షా నివేదిక (సీఏఆర్ఆర్)ను రాష్ట్ర ఆడిట్ సంచాలకులు రూపొందించాలి.

2020-21 సంవత్సరాల వరకు అన్ని పట్టణ స్థానిక సంస్థల పద్దులకి సంబంధించిన ఆడిట్ పూర్తయిందని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు తెలియచేశారు (2022 డిసెంబరు). 2017-18, 2018-19 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక ఏకీకృత ఆడిట్, సమీక్షా నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు (2022 మార్చి). వాటిని 2024 ఫిబ్రవరి 15 న రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టారు. 2019-20, 2020-21 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక ఏకీకృత ఆడిట్, సమీక్షా నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. 2021-22 సీఏఆర్ఆర్‌కి సంబంధించి, పంచాయతీరాజ్ సంస్థల ఆడిట్ పూర్తయిందని, పట్టణ స్థానిక సంస్థల ఆడిట్ పూర్తయిన తర్వాత, 2021-22 సమగ్ర వార్షిక తనిఖీ, సమీక్ష నివేదికను సిద్ధం చేస్తామని కూడా తెలియజేసారు.

రికార్డులు సమర్పించని కారణంగా రెండు పురపాలక సంఘాల[44] లో మినహా మిగిలిన అన్ని యూఎల్‌బీలలో ఆడిట్ పూర్తయిందని, 140 యూఎల్‌బీలకు (జీహెచ్ఎమ్‌సీతో సహా) (పురపాలక సంఘాలు: 127, నగరపాలక సంస్థలు: 13) సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు తెలిపారు (2022 డిసెంబరు).

### *(బి)* సర్‌ఛార్జి విధింపు, వసూలు

చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం, స్థానిక సంస్థల నిధులకు నష్టం కలిగించినందుకు బాధ్యులైన వ్యక్తులపై సర్‌ఛార్జి విధించేందుకు డీఎస్ఏకి అధికారం ఉంది. అటువంటి మొత్తాలను రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం ప్రకారం సంబంధిత కార్యనిర్వాహక అధికారి వసూలు చేయాలి.

2021-22కి ముందు ₹0.09 కోట్ల మొత్తానికి ఒక సర్‌చార్జి సర్టిఫికెట్[45] జారీ చేయడమైందని, అది 2022 మార్చి నాటికి అపరిష్కృతంగా ఉందని, ఇంకా రాష్ట్ర ఆడిట్ మాన్యువల్‌లో ఉన్న నిబంధనల ప్రకారం, ఆ మొత్తాలను వసూలు చేసే ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్లను కోరడమైందని, 2021-22లో సర్‌చార్జి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగలేదని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు తెలియచేశారు (2022 డిసెంబరు).

---

[43] ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ చట్టం, 1989కి 1989 ఏప్రిల్ 19న గవర్నర్ ఆమోదం లభించింది. ఉమ్మడి రాష్ట్రంలో 2014 జూన్ 02 నాటికి అమలులో ఉన్న చట్టాన్ని జీ.ఓ.ఎమ్ఎస్.సం.45, న్యాయ (ఎఫ్) శాఖ తేది 2016 జూన్ 01లో జారీచేసిన తెలంగాణ చట్టాల అనుసరణ ఉత్తర్వుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (2014లో కేంద్ర చట్టం 6) లోని సెక్షన్ 101 ప్రకారం తీసుకోవడమైంది.

[44] రామాయంపేట మున్సిపాలిటీ (2021-22), చేర్యాల మున్సిపాలిటీ (2019-20 నుండి 2021-22)

[45] సర్‌ఛార్జీకి తనపై ఆరోపణని లేదా నష్టానికి బాధ్యతను తెలియజేసే ధ్రువపత్రం అని అర్థం

### 3.1.6.2 భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ద్వారా ఆడిట్

పదకొండవ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, స్థానిక సంస్థల పద్దులు, తనిఖీలకు సంబంధించి, సాంకేతిక నిర్దేశం, పర్యవేక్షణ (టీజీఎస్) బాధ్యతలను సీఏజీ (డీపీసీ) చట్టంలోని సెక్షన్ 20(1) కింద రాష్ట్ర ప్రభుత్వం సీఏజీకి అప్పగించింది (2004 ఆగస్టు).

పట్టణ స్థానిక సంస్థల మచ్చుకు తనిఖీ ఆధారంగా, ప్రతి ఆర్థిక సంవత్సరం చివరన ఒక సమగ్ర నివేదికను (టీజీఎస్ నోట్) తయారు చేసి రాష్ట్ర ఆడిట్ సంచాలకులకు అందచేస్తారు. వారి నివేదికల నాణ్యతను ఇనుమడింపచేసుకునేందుకు ఇది దోహద పడుతుంది. 2021-22 సంవత్సరానికి టీజీఎస్ నోట్‌ను 2023 ఆగస్టులో జారీ చేయడమైంది.

#### ఆడిట్ ప్రణాళిక, నిర్వహణ

ఒక ప్రభుత్వ శాఖ, స్థానిక సంస్థ, పథకం, కార్యక్రమం మొదలైన వాటిలోని నష్ట భయాన్ని[46] అంచనా వేయడంతో ఆడిట్ ప్రక్రియ మొదలౌతుంది. చేసిన ఖర్చు, వాటి కార్యకలాపాల తీవ్రత/సంక్లిష్టత, ఈ కార్యకలాపాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఆర్థికపరమైన అధికారాల అప్పగింత స్థాయి, అంతర్గత నియంత్రణలు, భాగస్వామ్య పక్షాల ప్రయోజనాల మదింపు వంటి పలు అంశాలు ఈ అంచనాకు ఆధారం.

గత ఆడిట్‌లో కనుగొన్న విషయాలను కూడా ఈ సందర్భంగా పరిగణలోకి తీసుకోవటం జరుగుతోంది. ఎంత కాలానికి ఒకసారి ఆడిట్ చేయాలి, ఎంత మేరకు ఆడిట్ చేయాలనే విషయాలను ఈ అంచనా ఆధారంగా నిర్ణయించి, ఆడిట్ నిర్వహణ కోసం వార్షిక ఆడిట్ ప్రణాళికను రూపొందించటం జరుగుతోంది. 2021-22 సంవత్సరంలో, మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని 14[47] పట్టణ స్థానిక సంస్థలలో ఆడిట్ నిర్వహించడం జరిగింది.

### 3.1.7 ఆడిట్ పరిశీలనలపై స్పందన

ఆడిట్ పూర్తయిన తర్వాత, ఆడిట్ పరిశీలనలతో కూడిన తనిఖీ నివేదికలను (ఐఆర్‌లు) సంబంధిత కార్యాలయ అధిపతికి జారీచేయడం జరుగుతుంది. తనిఖీ నివేదికలలో పేర్కొన్న ఆడిట్ పరిశీలనలను సంబంధిత కార్యాలయ అధిపతి, ఆ పై ఉన్నత స్థాయి అధికారులు పరిశీలించి నెలలోపు తమ సమాధానాలు పంపించి, తగిన దిద్దుబాటు చర్యలను చేపట్టాలి. తనిఖీ నివేదికలలోని ఆడిట్ పరిశీలనలపై జిల్లా స్థాయిలో మునిసిపల్ పరిపాలన- పట్టణాభివృద్ధి శాఖాధికారులు అకౌంటెంట్ జనరల్ కార్యాలయ సభ్యులతో కూడా చర్చించడం జరుగుతుంది.

2023 ఆగస్టు నాటికి, పట్టిక-3.7లో చూపిన విధంగా 2014-15 నుండి 2021-22 వరకు 164 తనిఖీ నివేదికలు, అందులోని 2,811 పేరాలు అపరిష్కృతంగా ఉన్నాయి. వాటిలో, 41 తనిఖీ నివేదికలు, అందులోని 776 పేరాలకు సంబంధించి తొలి సమాధానాలు కూడా రాలేదు.

**పట్టిక-3.7: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు జారీ చేసిన, అపరిష్కృతంగా ఉన్న తనిఖీ నివేదికలు, పేరాలు**

| సంవత్సరం | అపరిష్కృతంగా ఉన్నవి | | తొలి సమాధానాలు కూడా రాని ఐఆర్‌లు/పేరాలు | |
|---|---|---|---|---|
| | తనిఖీ నివేదికలు | పేరాలు | తనిఖీ నివేదికలు | పేరాలు |
| 2017-18 వరకు | 63 | 1,106 | 4 | 56 |
| 2018-19 | 45 | 656 | 2 | 15 |
| 2019-20 | 30 | 522 | 15 | 263 |
| 2020-21 | 11 | 206 | 8 | 165 |
| 2021-22 | 15 | 321 | 12 | 277 |
| **మొత్తం** | **164** | **2,811** | **41** | **776** |

ఐఆర్‌లపై చర్యలు చేపట్టకపోవడం వల్ల, ఈ నివేదికల్లో లేవనెత్తిన తీవ్రమైన ఆర్థిక అవకతవకలు పరిష్కారంకాకుండా కొనసాగే ఆస్కారం ఉంది.

[46] ప్రభుత్వ శాఖ/స్థానిక సంస్థ/పథకం/కార్యక్రమం మొదలైనవాటికి సంబంధించిన

[47] నగర పాలక సంస్థలు -4 (కరీంనగర్, నిజామాబాదు, రామగుండం, వరంగల్), మున్సిపాలిటీలు -10 (భువనగిరి, బోధన్, దేవరకొండ, జనగాం మధిర, మెదక్, మిర్యాలగూడ, నల్గొండ, సదాశివపేట, వనపర్తి)

## 3.2 జవాబుదారీతనం విధివిధానాలు, ఆర్థిక నివేదన అంశాలు

### 3.2.1 అకౌంటింగ్ విధివిధానాలు

#### 3.2.1.1 *స్వతంత్ర న్యాయాధికారి (అంబుడ్స్‌మన్)*

ఒక స్వతంత్ర స్థానిక సంస్థల న్యాయాధికార వ్యవస్థ ఏర్పాటును పదమూడవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. రాష్ట్రంలో స్వతంత్ర న్యాయాధికార వ్యవస్థను అనుసరించలేదు. అయితే, పురపాలక సంఘాలకు ఎన్నికైన సభ్యులందరినీ[48] అమలులో ఉన్న లోకాయుక్త చట్టం, 1983 పరిధిలోకి తీసుకురాడానికి రాష్ట్ర ప్రభుత్వం సవరణలు చేసింది.

#### 3.2.1.2 *సామాజిక తనిఖీ*

2024 మార్చి నాటికి పట్టణ స్థానిక సంస్థల ద్వారా మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి శాఖ (ఎమ్ఏయూడీ) అమలు చేసిన పథకాలు/కార్యక్రమాల కోసం నిర్వహించిన సామాజిక తనిఖీ వివరాలు ఎస్ఎస్ఏఏటీ సమర్పించలేదు.

#### 3.2.1.3 *ఆస్తి పన్ను బోర్డు*

పదమూడవ ఆర్థిక సంఘం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను బోర్డుని స్థాపించాలి. ఆస్తి పన్ను మదింపు కోసం ఆ మండలి స్వతంత్ర, పారదర్శక విధానాన్ని తయారు చేయటంలో నగర పాలక సంస్థలకు తోడ్పాటు నందించాలి. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 105 ప్రకారం, రాష్ట్రంలోని అన్ని యూఎల్‌బీలకు తమ పరిధిలోని భవనాలు, భూమిపై ఆస్తిపన్ను సరైన మదింపు కోసం సహాయం, సాంకేతిక నిర్దేశాన్ని అందించడానికి తెలంగాణ ఆస్తి పన్ను బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్తిపన్ను బోర్డుని ఏర్పాటు చేయడానికి ఉత్తర్వులు జారీ చేసింది (2011 మార్చి). బోర్డు సమర్థవంతంగా పనిచేయడానికి 28 పోస్టులను మంజూరు చేసింది (2013 అక్టోబరు). ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణకు 14 పోస్టులను కేటాయించడమైంది. అయితే, 2023 సెప్టెంబరు నాటికి ఈ పోస్టులు భర్తీ కాలేదు.

తొమ్మిది పోస్టుల (బోర్డు ఛైర్మన్/ఛైర్‌పర్సన్‌తో సహా) భర్తీకి ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు (2022 మార్చి) పురపాలక పరిపాలన సంచాలకులు తెలియజేశారు (2023 ఆగస్టు). అయితే, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ఇంకా రావలసి ఉన్నాయి (2023 ఆగస్టు). బోర్డు సాధారణ ఛైర్మన్/ఛైర్‌పర్సన్ నియామకం పెండింగ్‌లో ఉండడం వలన డీఎమ్ఏ బోర్డు ఛైర్మన్ విధులను నిర్వర్తిస్తున్నారు.

#### 3.2.1.4 *సేవా స్థాయి ప్రమాణాలు*

పదమూడవ కేంద్ర ఆర్థిక సంఘం, నాలుగు[49] ప్రధాన రంగాలకు సంబంధించి ఆర్థిక సంవత్సరం చివరికల్లా సాధించవలసిన సేవా ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వంగానీ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పట్టణ స్థానిక సంస్థలుగానీ తప్పనిసరిగా ప్రకటించాలని నిర్దేశిస్తుంది. 2014-15 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించింది (2014 మార్చి). 2015-16 నుండి, యూఎల్‌బీలు తామే స్వయంగా సేవా స్థాయి ప్రమాణాలను (ఎస్ఎల్‌బీలు) ప్రచారం చేయాలని ఆదేశించడమైంది.

141 యూఎల్‌బీలలో, 58 యూఎల్‌బీలు 2018-19 సంవత్సరానికి సంబంధించి ఎస్ఎల్‌బీ లక్ష్యాలను ప్రచురించాయి.

---

[48] మేయర్, డిప్యూటీ మేయర్, నగరపాలక సంస్థలకు ఎన్నికైన సభ్యులు, ఛైర్‌పర్సన్, వైస్-ఛైర్‌పర్సన్, పురపాలక సంఘాలకు (పురపాలికలు) ఎన్నికైన సభ్యులు

[49] నీటి సరఫరా, మురుగునీటి పారుదల, వరద నీటి కాలువలు, ఘన వ్యర్థాల నిర్వహణ

### 3.2.2 రికార్డుల నిర్వహణ

#### *3.2.2.1 ముగిసిన పథకాల బ్యాంకు ఖాతాలలో మిగులు నిధులు*

ముగిసిన పథకాల మిగులు నిధులను ప్రభుత్వ ఖాతాకి జమ చేయాలని పథకం మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నాయి. ముగిసిన పథకాలకు సంబంధించి వివిధ పట్టణ స్థానిక సంస్థలలో మిగిలి ఉన్న నిధులను ఆయా పథకాలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి అధికారులు, డీఎమ్ఏ ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

2021-22 సంవత్సరంలో మూడు పట్టణ స్థానిక సంస్థల రికార్డులను పరిశీలించగా, మెదక్, దేవరాయకొండ మున్సిపాలిటీలు, రామగుండం నగరపాలక సంస్థలలో ఐహెచ్‌హెచ్ఎల్[50], బీఆర్‌జీఎఫ్[51] లాంటి ముగిసిన పథకాలకు సంబంధించిన ₹14.24 కోట్లు 2022 మార్చి నాటికి నిరుపయోగంగా ఉన్నాయి.

#### *3.2.2.2 సర్దుబాటు కాని అడ్వాన్సులు*

తెలంగాణ ఆర్థిక నియమావళి ప్రకారం, అడ్వాన్సులను ఎలాంటి జాప్యం లేకుండా సర్దుబాటు చేయాలి. సంబంధిత డ్రాయింగ్, డిస్బర్సింగ్ అధికారులు (డీడీఓ) వీటి సర్దుబాటుపై దృష్టి పెట్టాలి. 2021-22 సంవత్సరంలో ఆరు యూఎల్‌బీల రికార్డుల పరిశీలనలో, రామగుండం, కరీంనగర్, వరంగల్ మహానగర పాలక సంస్థలు, బోధన్, వనపర్తి, సదాశివపేట మున్సిపాలిటీలలో అడ్వాన్సుల[52] రూపంలో ఇచ్చిన మొత్తం ₹3.70 కోట్లు 2022 మార్చి నాటికి సర్దుబాటు కాలేదని వెల్లడైంది.

### 3.2.3 నిధుల దుర్వినియోగం కేసులు

ప్రభుత్వ నిధుల విషయంలో వ్యవహరించాల్సిన సందర్భాలలో ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలు, ప్రభుత్వానికి నష్టం వాటిల్లినప్పుడు అందుకు బాధ్యులను గుర్తించే వైనం, రికవరీకి అనుసరించవలసిన పద్ధతులను తెలంగాణ రాష్ట్ర ఆర్థిక నియమావళి నిర్దేశిస్తుంది. 2022 మార్చి నాటికి, రాష్ట్ర ఆడిట్ సంచాలకులు గుర్తించిన, 2014-15 నుండి పరిష్కారం కాకుండా ఉన్న దుర్వినియోగం కేసుల వివరాలు కింద పట్టిక-3.8లో చూపడమైంది.

పట్టిక-3.8: యూఎల్‌బీలలో పరిష్కారం కాకుండా ఉన్న నిధుల దుర్వినియోగం కేసుల వివరాలు

(₹ కోట్లలో)

| సంస్థ | 2021-22 వరకు | |
|---|---|---|
| | కేసుల సంఖ్య | మొత్తం |
| నగర పాలక సంస్థలు | 133 | 10.07 |
| మున్సిపాలిటీలు | 339 | 19.39 |
| మొత్తం | 472 | 29.46 |

మూలం : సంచాలకులు, రాష్ట్ర ఆడిట్

ఈ అంశాలపై విచారణ జరిపి, దానికి బాధ్యులైన వ్యక్తుల నుండి నష్టాన్ని వసూలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్య తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు జరగకుండా అంతర్గత నియంత్రణలను కూడా పటిష్ఠం చేయాలి.

### 3.2.4 పట్టణ స్థానిక సంస్థల పద్దుల నిర్వహణ

పద్దుల నిర్వహణ కోసం సుపరిపాలన కేంద్రం అభివృద్ధి పరచిన సాఫ్ట్‌వేర్, మోడల్ అకౌంటింగ్ సిస్టమ్‌ను పట్టణ స్థానిక సంస్థలు అవలంబించాయి.

జీహెచ్ఎమ్‌సీతోపాటు మొత్తం 142 యూఎల్‌బీలలో డబుల్ ఎంట్రీ అక్రూవల్ బేస్డ్ అకౌంటింగ్ సిస్టమ్ (డీఈఏబీఏఎస్) ను అమలు చేస్తున్నారు.

[50] వ్యక్తిగత కుటుంబ మరుగుదొడ్లు
[51] వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి
[52] 2015 ఏప్రిల్ నుండి 2021 మార్చి వరకు వివిధ ప్రయోజనాల కోసం సిబ్బందికి అందించిన అడ్వాన్సులు

# విభాగం-II

# ఆడిట్ సమీక్ష

# మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి శాఖ

## పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణపై ఆడిట్ సమీక్ష

## అధ్యాయం I

## పరిచయం

### 1.1 ఘన వ్యర్థాల నిర్వచనం, లక్షణాలు

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 (ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016)లో నిర్వచించిన[53] విధంగా పారిశ్రామిక వ్యర్థాలు, జీవ వైద్య వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, బ్యాటరీ వ్యర్థాలు[54], రేడియోధార్మిక వ్యర్థాలు లాంటివి కాకుండా స్థానిక సంస్థల పరిధిలో గానీ, ఇతర సంస్థల[55] ప్రాంతాల పరిధిలో గానీ ఉత్పత్తి అయ్యే "ఇళ్ల నుండి వచ్చే ఘన వ్యర్థాలు లేదా పాక్షిక ఘన వ్యర్థాలు", ఇతరత్రా[56] వ్యర్థాలను "ఘన వ్యర్థాలు" గా పరిగణిస్తారు. పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ (ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్) నేడు మన దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాళ్లలో ఒకటిగా మారింది. వేగవంతమైన పట్టణీకరణ వలన పరిస్థితి మరింత దిగజారింది. వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా లేకపోతే, ప్రజారోగ్యం, పర్యావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. అంతేకాక, ఇది అందమైన పరిసరాల స్వరూపాన్ని కూడా ప్రతికూలంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రంలో 142 పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీలు) (13 నగరపాలక సంస్థలు, 129 మున్సిపాలిటీలు) ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ 142 యూఎల్‌బీలలో జనాభా 1,44,40,527. అందులో హైదరాబాదు మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎమ్‌సీ) జనాభా 67,39,158 (47 శాతం). భారతదేశంలోని అన్ని యూఎల్‌బీలలో ఘన వ్యర్థాల తొలగింపు స్థితితో తెలంగాణ రాష్ట్రాన్ని పోల్చుతూ వివరాలను పట్టిక-1.1లో చూపడమైనది.

**పట్టిక-1.1: దేశంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్మూలన స్థితి**

{విలువలు రోజుకు టన్నులలో (టీపీడీ)}

| వివరణ | భారతదేశం | తెలంగాణ |
|---|---|---|
| ఉత్పత్తి చేసినది | 1,60,039 | 9,965 |
| సేకరించినది | 1,52,750 | 9,965 |
| శుద్ధి చేసినది | 79,956 | 7,530 |
| నేలపూడిక చేసినది | 29,427 | 991 (జీహెచ్ఎమ్‌సీ మాత్రమే) |
| బహిరంగ డంపు స్థలాలు | 43,367 | 1,444 (ఇతర 141 యూఎల్‌బీలు) |

మూలం: 2020-21 సంవత్సరానికిగాను ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలుపై న్యూఢిల్లీలోని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీచేసిన వార్షిక నివేదిక

---

[53] 2016 ఏప్రిల్‌లో భారత ప్రభుత్వ(జీఓఐ) పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఈఎఫ్‌సీసీ) జారీ చేసిన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని - నియమం 3 (46)

[54] బ్యాటరీ వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2020లోని నియమం-3(40), వినియోగదారుడు లేదా భారీ వినియోగదారులు బ్యాటరీ ఇంకా దాని భాగాలను పూర్తిగా లేదా పాక్షికంగా వ్యర్థాలుగా తీసివేసినవి, అలాగే తయారీ, పునరుద్ధరణ, మరమ్మత్తు ప్రక్రియల నుండి తిరస్కరించిన వాటిని బ్యాటరీ వ్యర్థాలుగా నిర్వచిస్తుంది.

[55] పట్టణ సముదాయాల పెరుగుదల, భారత రిజిస్ట్రార్ జనరల్ మరియు సెన్సస్ కమీషనరు ప్రకటించిన విధంగా జనాభా గణన పట్టణాలు, ప్రకటిత ప్రాంతాలు, ప్రకటించిన పారిశ్రామిక టౌన్‌షిప్‌లు, భారతీయ రైల్వేలు, విమానాశ్రయాలు, ఎయిర్‌బేస్‌లు, పోర్ట్‌లు, హార్బర్‌ల నియంత్రణలో ఉన్న ప్రాంతాలు, రక్షణ సంస్థలు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటించిన పుణ్యక్షేత్రాలు, మతపరమైన, చారిత్రిక ప్రాముఖ్యతను కలిగిన స్థలాలు

[56] పారిశుద్ధ్య వ్యర్థాలు, వాణిజ్య వ్యర్థాలు, సంస్థాగత వ్యర్థాలు, క్యాటరింగ్ ఇంకా మార్కెట్ వ్యర్థాలు, ఇతర నివాసేతర వ్యర్థాలు, వీధులు ఊడ్చడం, ఉపరితల కాలువల నుండి తొలగించిన లేదా సేకరించిన పూడిక, ఉద్యానవన వ్యర్థాలు, వ్యవసాయం మరియు పాడిపరిశ్రమ వ్యర్థాలు, శుద్ధి చేయబడిన జీవ వైద్య వ్యర్థాలు

దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం ఘన వ్యర్థాలలో (1,60,039 టీపీడీ) తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాలు (9,965 టీపీడీ) 6.23 శాతంగా ఉన్నాయి.

## 1.2 ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ

ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎమ్) వ్యూహం పటిష్ఠంగా వుండాలంటే తమ పరిధిలో ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాలను సరైన రీతిలో పూర్తిగా సేకరించాలి. ఆ పైన, వాటన్నింటినీ తరలించడంతో పాటు తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం లాంటి సూత్రాలకు అనుగుణంగా సురక్షితంగా ప్రాసెస్ చేయాలి. ప్రాసెసింగ్ తర్వాత మిగిలిన జడ పదార్థాన్ని సురక్షితంగా నిర్మూలించాలి. ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రక్రియను **చార్టు**-1.1లో చిత్రాల రూపంలో చూపడమైంది.

చార్టు-1.1: ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ




## 1.3 ఘన వ్యర్థాల నిర్వహణలో పరిపాలన, నిర్వహణ కోసం విధివిధానాలు

పర్యావరణ (రక్షణ) చట్టం, 1986లోని నిబంధనలకు లోబడి పర్యావరణాన్ని రక్షించడానికి, మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ద్వారా కల్పించబడిన ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 దేశంలో ఘన వ్యర్థాల నిర్వహణ, నిర్మూలన కోసం చట్టబద్ధమైన విధివిధానాలను అందించింది.

భారతదేశంలో ఎస్‌డబ్ల్యూఎమ్ పరిపాలన, నిర్వహణ కోసం విధివిధానాలను స్థూలంగా మూడు అంచెలలో-కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలుగా విభజించడం జరిగింది. ఇతర భాగస్వాములు అనగా గృహాలు, వ్యాపారాలు, పరిశ్రమలు, అనధికారిక రంగాలు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవోలు), సామాజిక ఆధారిత సంస్థలు (సీబీవోలు), స్వయం-సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీలు) మొదలైనవారు దీనిలో కీలక పాత్రను పోషిస్తారు. దశల వారీగా ఘన వ్యర్థాల నిర్వహణలో ఈ వాటాదారులందరి ప్రమేయం చాలా అవసరం. పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియలో పాల్గొన్న వాటాదారుల పాత్ర, బాధ్యతలను పట్టిక-1.2లో ఇవ్వడమైంది.

పట్టిక-1.2: ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియలో పాల్గొన్న వాటాదారుల పాత్ర మరియు బాధ్యతలు

| సంస్థ/వాటాదారులు | ఘన వ్యర్థాల నిర్వహణలో పాత్ర, బాధ్యతలు |
|---|---|
| కేంద్ర ప్రభుత్వం {పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఈఎఫ్సీసీ), పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎమ్ఓయూడి), కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ)} | చట్టాలు, నియమాల రూప కల్పన; విధానాలు, నిబంధనలు; మార్గదర్శకాలు; కరదీపికలు; సాంకేతిక సహాయం; ఆర్థిక మద్దతు; చట్టాలు, నియమాల అమలును పర్యవేక్షించడం |
| రాష్ట్ర ప్రభుత్వం {కార్యదర్శి/ముఖ్య కార్యదర్శి నేతృత్వంలోని పట్టణాభివృద్ధి శాఖ మరియు సభ్య కార్యదర్శి నేతృత్వంలోని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఎస్పీసీబీ) | పట్టణ స్థానిక సంస్థలలో విధానాల రూపకల్పన; చట్టాలు, నియమాల అమలును పర్యవేక్షించడం; రాష్ట్ర విధానం; ఎస్డబ్ల్యూఎమ్ వ్యూహాలు; మార్గదర్శకాలు; కరదీపికలు; సాంకేతిక సహాయం; ఆర్థిక మద్దతు; సేవా స్థాయి ప్రమాణాలపై (ఎస్ఎల్బీలు) ఎమ్ఓయూడీకి నివేదించటం; స్థానిక సంస్థల సామర్థ్యం పెంపుదల; చెత్తను శుద్ధి చేసిన తరవాత దానిని సరైన రీతిలో నిర్మూలించడం లాంటి కార్యకలాపాలను ఏర్పాటు చేయడానికి సమ్మతిని మంజూరు చేయడం. |
| జిల్లా కలెక్టరు లేదా డిప్యూటీ కమీషనరు (డీసీ) | వ్యర్థాల నిర్వహణ ప్రక్రియపై పట్టణ స్థానిక సంస్థల పనితీరును సమీక్షించడం; ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసి దాని తరువాత నిర్మూలించడానికి సౌకర్యాలను కలుగ చేయడం కోసం తగిన భూమిని గుర్తించి, కేటాయించడం. |
| పట్టణ స్థానిక సంస్థలు (కమీషనరు నేతృత్వం వహించినవి) | ఎస్డబ్ల్యూఎమ్ నియమాల అమలు, ఎస్డబ్ల్యూఎమ్ సేవలను అందించడం; ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఒక ప్రణాళికని తయారు చేయటం; ఉప-నిబంధనలని రూపొందించడం; రుసుములను విధించి వసూలుచేయటం, ఎస్డబ్ల్యూఎమ్ వ్యవస్థకి ఆర్థిక సహాయాన్ని అందించటం; ప్రజలకు అవగాహన కల్పించడం; ఎస్డబ్ల్యూఎమ్లో అనధికారిక రంగాలవారికి ప్రమేయం కల్పించడం. |
| అనధికారిక రంగం (వ్యర్థాలని పునర్వినియోగించేవారు, ఎన్జీవోలు, సీబీవోలు, ప్రైవేటు భాగస్వాములు) | వివిధ దశలలో వనరుల పునరుద్ధరణ, పునర్వినియోగం; స్థానికంగా వుండే రీసైక్లింగ్ పరిశ్రమకు మద్దతునివ్వటం; సామాజిక సంఘాల ప్రమేయం వుండేటట్లు చూడటం; అవగాహన కల్పించడం; చెత్తని సేకరించటం, తరలించటం; సాంకేతికత ప్రదాతలు. |

మూలం: ఎమ్ఎస్డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016

## 1.4 సంస్థాగత నిర్మాణం

తెలంగాణ రాష్ట్రంలో విధానాల రూపకల్పన, ఎస్డబ్ల్యూఎమ్ అమలు, పర్యవేక్షణలో అన్ని స్థాయిల్లో వివిధ సంస్థల పాత్రను చార్టు-1.2లో చూపడమైనది.

చార్టు 1.2: మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణలకు సంబంధించిన ప్రణాళిక, అమలు, పర్యవేక్షణలో వివిధ సంస్థల పాత్ర



పట్టణ రంగ నిర్వహణ బాధ్యతను మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి శాఖ (ఎమ్ఏయూడీ)కు అప్పగించడం జరిగింది. దానికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేతృత్వం వహిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సంస్థాగత నిర్మాణంలోని దశలను **చార్టు-1.3**లో చూపడమైంది.

చార్టు-1.3: తెలంగాణ రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం సంస్థాగత నిర్మాణం




మూలం: మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి శాఖ, సీడీఎమ్ఏ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థల అధికారిక వెబ్సైట్ల నుండి సంకలనం చేయబడింది, ఇంకా జీహెచ్ఎమ్సీ అందించిన సమాచారం

## 1.5 ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలను అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పట్టణ స్థానిక సంస్థలు నిర్వర్తించే విధులు, బాధ్యతలు

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లో నిర్దేశించిన విధంగా ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, యూఎల్‌బీలు నిర్వర్తించే విధులు, బాధ్యతలను పట్టిక-1.3లో క్లుప్తంగా ఇవ్వడమైంది.

**పట్టిక-1.3: ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పట్టణ స్థానిక సంస్థలు నిర్వర్తించే విధులు మరియు బాధ్యతలు**

| నియమం | సంస్థలు/ వాటాదారులు | ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకారం తప్పనిసరి విధులు, బాధ్యతలు |
|---|---|---|
| 11వ నియమం | రాష్ట్ర ప్రభుత్వం/ పురపాలక పరిపాలన కమీషనరు మరియు సంచాలకుల ద్వారా ఆ రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి | • రాష్ట్రానికి సంబంధించి రాష్ట్ర విధానాన్ని, ఎస్‌డబ్ల్యూఎమ్ వ్యూహాన్ని సిద్ధం చేయటం.<br>• పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యం పెంపుదలకు ఏర్పాట్లు చేయటం.<br>• చెత్తని ఏరుకునేవారు, దానికి సంబంధించిన డీలర్లను నమోదు చేసే పథకాన్ని ప్రారంభించటం.<br>• రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల ద్వారా ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాల అమలును నిర్ధారించటం.<br>• ప్రాసెసింగ్, నిర్మూలన సదుపాయాల కోసం తగిన భూముల గుర్తింపు, కేటాయింపును నిర్ధారించటం.<br>• సాధారణ ప్రాంతీయ నేలపూడికల స్థలాల ఏర్పాటును సులభతరం చేయటం.<br>• ఎస్‌డబ్ల్యూఎమ్ సదుపాయాల కోసం బఫర్ జోన్‌ను ప్రకటించడం. |
| 16వ నియమం | రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి | • రాష్ట్రంలో, అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016ని అమలు చేయడం.<br>• ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 అమలును సమీక్షించడం.<br>• గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాల సురక్షిత నిర్వహణ, నిర్మూలన కోసం ఆదేశాలు జారీ చేయడం.<br>• చెత్తని ప్రాసెస్ చేసే సదుపాయాల ఏర్పాటును అనుమతించడానికి ప్రతిపాదనలను పరిశీలించడం.<br>• అనుమతుల జారీ, పునరుద్ధరణ, నిలిపివేయడం లేదా జారీచేసిన అనుమతును రద్దు చేయటం, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని షెడ్యూల్-I మరియు IIలో నిర్దేశించిన ప్రమాణాలను పర్యవేక్షించడం.<br>• చెత్త ప్రాసెసింగ్ సదుపాయాలలో పర్యావరణ ప్రమాణాలను పర్యవేక్షించడం. |
| 15వ నియమం | స్థానిక అధికారులు/ పట్టణ స్థానిక సంస్థలు | • ఉప-చట్టాల రూపకల్పన, అక్కడికక్కడే జరిమానాలు విధించడానికి వినియోగదారు రుసుము, ప్రమాణాలను నిర్దేశించటం.<br>• సమాచారం, విద్య, సమాచార ప్రసారాల (ఐఈసీ) కార్యకలాపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించటం.<br>• వార్షిక బడ్జెట్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ సేవలకు సంబంధించి మూలధన పెట్టుబడులకు, ఆపరేషన్, నిర్వహణకు తగిన నిధులను అందించటం.<br>• చెత్తను ఏరుకునేవారిని గుర్తించడానికి ఒక వ్యవస్థను ఏర్పాటుచేయడం, స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ) ఏర్పాటును సులభతరం చేయడం.<br>• గృహాల నుండి ఉత్పత్తి అయ్యే ప్రమాదకర వ్యర్థాల కోసం నిక్షేపణ కేంద్రాలను ఏర్పాటు చేయడం, గృహాల నుండి ఉత్పత్తి అయ్యే ప్రమాదకర వ్యర్థాల సురక్షితమైన నిల్వ, తరలింపును నిర్ధారించడం.<br>• వికేంద్రీకృత కంపోస్ట్ సదుపాయాల ఏర్పాటును ప్రోత్సహించడం.<br>• ఇంటింటి నుండి మునిసిపల్ ఘన వ్యర్థాలను సేకరించడంతో పాటు వీధులను ఊడ్చటం ద్వారా వచ్చే చెత్త సేకరణకు ఏర్పాటు చేయడం.<br>• మాధ్యమికంగా నిల్వ వుంచే సౌకర్యం, వస్తువులను రికవరీ చేసే సౌకర్యాన్ని స్థాపించడం<br>• వేరుచేసిన బయోడిగ్రేడబుల్, బయోడిగ్రేడబుల్ కానటువంటి వ్యర్థాలను తరలించడం, ఇంటివద్దనే కంపోస్టింగ్ చేసుకునేలా ప్రోత్సహించడం.<br>• ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యాల ఏర్పాటు కోసం ఎస్‌పీసీబీకి దరఖాస్తు చేసుకోవడం/దరఖాస్తు చేసుకున్న దానిని పునరుద్ధరణ చేయటం.<br>• ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యాల నిర్మాణం, ఆపరేషన్, నిర్వహణను స్వంతంగా కానీ లేదా ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో గానీ సులభతరం చేయటం.<br>• పారిశుద్ధ్య నేలపూడికల నిర్మాణం, ఆపరేషన్, నిర్వహణలను చేపట్టడం.<br>• బయో-మైనింగ్, బయో-మిథనేషన్ లేదా శాస్త్రీయంగా క్యాపింగ్ మొదలైన వాటి కోసం పాత డంపు స్థలాలను పరిశోధించడం, విశ్లేషించటం.<br>• ఎస్‌డబ్ల్యూఎమ్ అమలుపై వార్షిక నివేదికలను సిద్ధం చేయటం, వాటిని సమర్పించడం. |

మూలం: ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016

## 1.6 ఆడిట్ లక్ష్యాలు

ఘన వ్యర్థాల నిర్వహణ పనితీరు ఆడిట్‌ని కింది లక్ష్యాల అంచనా కోసం చేపట్టడం జరిగింది:

- పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ వ్యూహం, ప్రణాళిక అనేది ఉత్పత్తయ్యే వ్యర్థాలకు అనుగుణంగా, ప్రస్తుతం ఉన్న చట్టపరమైన విధివిధానాలకు సమానంగా ఉందా;
- వ్యర్థాల సేకరణ, వేరుసేత, నిల్వ, తరలింపు, నిర్మూలనతో పాటు ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన పురపాలక పనులు, అనధికారిక చెత్త కార్మికుల సామాజిక భాగస్వామ్యం ఆర్థికంగా, సమర్థవంతంగా, ప్రభావవంతంగా ఉందా;
- పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టుల ప్రణాళిక, నిర్మాణం, ఆరంభం, ఆపరేషన్, నిర్వహణ, ప్రభావవంతంగా, సమర్థవంతంగా, ఆర్థికపరంగా సుస్థిరంగా ఉందా;
- అవగాహన కల్పించడం, ప్రవర్తనలో మార్పుతేవడంకోసం పౌరులను బాధ్యులుగా చేయడం, పౌరుల కోసం ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం, పర్యావరణ ప్రభావాల అంచనాతోపాటు ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ పర్యవేక్షణ, మూల్యాంకనం, అంతర్గత నియంత్రణల అమలు తగినంతగా, ప్రభావవంతగా ఉన్నాయా.

## 1.7 ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు

కింది వాటి నుండి తీసుకున్న ప్రమాణాలతో ఆడిట్‌లో కనుగొన్న అంశాలను బేరీజు వేయడం జరిగింది:

- భారత ప్రభుత్వం (జీఓఐ), పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రజారోగ్యం, పర్యావరణ ఇంజినీరింగు సంస్థ (సీపీహెచ్ఈఈవో) జారీచేసిన మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ (ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్) మాన్యువల్, 2016;
- ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016;
- నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016
- ఎస్ఎల్‌బీ మార్గదర్శకాలలో నిర్దేశించిన పనితీరు పరామితులు;
- పర్యావరణ (పరిరక్షణ) చట్టం మరియు నియమాలు 1986;
- నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1974;
- తెలంగాణ ప్రభుత్వ ఘన వ్యర్థాల నిర్వహణ విధానం, వ్యూహం (2018 సెప్టెంబరు)
- పలు విడతలుగా ఘన వ్యర్థాల నిర్వహణపై కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, జీవోఐ/రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన సూచనలు, మార్గదర్శకాలు, విధానాలు.

## 1.8 ఆడిట్ నమూనా, పరిధి

2017-18 నుండి 2021-22 వరకు గల ఐదు సంవత్సరాల కాలానికి ఆడిట్ సమీక్షను 2022 ఆగస్టు, 2023 మార్చి మధ్యన నిర్వహించడం జరిగింది. 142 పట్టణ స్థానిక సంస్థలలో, 15 పట్టణ స్థానిక సంస్థలను దిగువ వివరించిన విధంగా ఎంపిక చేయడం ద్వారా ఆడిట్‌లో (జీహెచ్ఎమ్‌సీ, 14 ఇతర పట్టణ స్థానిక సంస్థలు) మచ్చుకు తనిఖీ చేయడం జరిగింది.

### 1.8.1 పట్టణ స్థానిక సంస్థల ఎంపిక

తెలంగాణలో 142 పట్టణ స్థానిక సంస్థలు (13 నగర పాలక సంస్థలు, 129 మున్సిపాలిటీలు) ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ 142 పట్టణ స్థానిక సంస్థలలో పట్టణ జనాభా 1,44,40,527. ఇందులో జీహెచ్ఎమ్‌సీ జనాభా 67,39,158 (47 శాతం). ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత, 2018 నుండి 2020 వరకు సంవత్సరాలలో,

అప్పటికే ఉన్న నగర పంచాయతీలను మున్సిపాలిటీలుగా స్థాయిపెంచినందున, తెలంగాణ రాష్ట్రంలో, నగర పంచాయతీలు లేవు. పట్టణ స్థానిక సంస్థల నమూనా ఎంపిక కింది ప్రమాణాలతో జరిగింది:

ఎ. జీహెచ్ఎమ్సీ ఎంపిక జనాభా పరిమాణం (రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల మొత్తం జనాభాలో 47 శాతం), జీహెచ్ఎమ్సీ ఉత్పత్తి చేసిన ఘన వ్యర్థాల గణనీయమైన మొత్తం (రాష్ట్రంలో ఉత్పత్తయిన మొత్తం ఘన వ్యర్థాలలో 50 శాతం కంటే ఎక్కువ, పట్టిక-*2.2*, పేరా *2.6*) ఆధారంగా జరిగింది. జీహెచ్ఎమ్సీలో, 30 సర్కిళ్ళతో కూడిన ఆరు జోన్లు ఉన్నాయి (**అనుబంధం**-1.1). ఆడిట్ కాలానికి (2017-18 నుండి 2021-22 వరకు) జోన్ల వారీగా ఘన వ్యర్థాల సేకరణ పరిమాణం అత్యధికం నుండి అత్యల్పానికి పట్టిక-1.4లో ఇవ్వడమైనది.

**పట్టిక-1.4: 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో జీహెచ్ఎమ్సీలో జోన్ల వారీగా ఘన వ్యర్థాల సేకరణ పరిమాణం అత్యధికం నుండి అత్యల్పానికి**

| క్రమ సంఖ్య | జోను పేరు | సేకరించిన ఘన వ్యర్థాల మొత్తం పరిమాణం మెట్రిక్ టన్నులలో (ఎమ్టీ) |
|---|---|---|
| 1. | చార్మినార్ | 20,93,307 |
| 2. | సికింద్రాబాదు | 20,16,657 |
| 3. | ఖైరతాబాదు | 17,95,051 |
| 4. | కూకట్పల్లి | 16,34,418 |
| 5. | ఎల్బీ నగర్ | 15,04,042 |
| 6. | శేరిలింగంపల్లి | 10,47,765 |

మూలం: జీహెచ్ఎమ్సీ అందించిన సమాచారం

పట్టిక-1.5లో వివరించిన విధంగా ఆడిట్ను చేపట్టేందుకు మూడు జోన్లను, ఒక్కో జోనుకి రెండు సర్కిళ్ళ చొప్పున యాదృచ్ఛిక పద్ధతిలో ఎంపిక చేయడం జరిగింది.

**పట్టిక-1.5: జీహెచ్ఎమ్సీలో ఎంపిక చేసిన జోనులు, సర్కిళ్ళు**

| క్రమ సంఖ్య | జోను పేరు | ఆడిట్ కోసం ఎంపిక చేసిన సర్కిళ్ళు (జోనుకి రెండు చొప్పున) |
|---|---|---|
| 1. | చార్మినార్ | సర్కిల్-6 మలక్పేట, సర్కిల్-7 సంతోష్ నగర్ |
| 2. | ఖైరతాబాదు | సర్కిల్-17 ఖైరతాబాదు, సర్కిల్-18 జూబిలీ హిల్స్ |
| 3. | కూకట్పల్లి | సర్కిల్-23 మూసాపేట, సర్కిల్-24 కూకట్పల్లి |

బి. మిగిలిన 141 పట్టణ స్థానిక సంస్థలలో, 14 పట్టణ స్థానిక సంస్థలను - రెండు నగర పాలక సంస్థలు[57] మరియు 12 మున్సిపాలిటీలు[58] తిరిగి భర్తీ జరగని సాధారణ యాదృచ్ఛిక నమూనా (సింపుల్ ర్యాండమ్ శాంప్లింగ్ వితౌట్ రీప్లేస్మెంట్) విధానంలో ఎంపిక చేయడం జరిగింది.

2021-22లో 74వ రాజ్యాంగ సవరణ చట్టంపై ఆడిట్ సమీక్ష ఇంకా జిల్లా కేంద్రీకృత ఆడిట్లకు సంబంధించి 22 పట్టణ స్థానిక సంస్థల ఆడిట్ను నిర్వహిస్తున్నప్పుడు ఘన వ్యర్థాల నిర్వహణ అంశాన్ని కూడా చూసినందున, నమూనా నుండి ఈ 22 పట్టణ స్థానిక సంస్థలను మినహాయించడం జరిగింది.

## 1.9 ఆడిట్ విధానం

మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి, పురపాలక పరిపాలన సంచాలకులు (డీఎమ్ఏ), జీహెచ్ఎమ్సీ అదనపు కమీషనరు (ఎస్డబ్ల్యూఎమ్), జీహెచ్ఎమ్సీ అదనపు కమీషనరు (ఫైనాన్స్)లతో 2022 ఆగస్టు 24న సమీక్షారంభ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అందులో, ఆడిట్ విధివిధానాలను చర్చించడమైంది. ఆడిట్ విధానంలో పత్రాల పరిశీలన, ఆడిట్ విచారణలు జారీ చేయడం, వాటికి స్పందనలను పొందడం, పురపాలక సిబ్బందితో

[57] ఖమ్మం, పీర్జాదిగూడ

[58] బొల్లారం, చందూరు, హాలియా, కల్వకుర్తి, ఖానాపూర్, కొత్తగూడెం, మహబూబ్నగర్, మంచిర్యాల, నాగారం, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి, జహీరాబాదు

కలిసి ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ (జేపీవీ) నిర్వహించడం, మచ్చుకు తనిఖీ చేసిన 15 పట్టణ స్థానిక సంస్థలలో (జీహెచ్ఎమ్‌సీ మరియు 14 ఇతర పట్టణ స్థానిక సంస్థలు) ఫోటోగ్రఫిక్ సాక్ష్యాధారాలను సేకరించడం వంటివి భాగంగా ఉన్నాయి. అంతేకాక, ఘన వ్యర్థాల నిర్వహణకి సంబంధించిన సమాచారాన్ని పొందడం కోసం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎమ్ఏయూడీ శాఖ, సీడీఎమ్ఏ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలను కోరడం జరిగింది.

ఆడిట్‌లో కనుగొన్న అంశాలను కలిగి ఉన్న ముసాయిదా నివేదికను వారి వ్యాఖ్యల కోసం ప్రభుత్వానికి/సంస్థలకు పంపించటం జరిగింది (2023 జూలై). 2023 సెప్టెంబరులో నిర్వహించిన సమీక్షానంతర సమావేశంలో ఎమ్ఏయూడీ శాఖ ప్రభుత్వ కార్యదర్శితో ఆడిట్‌లో కనుగొన్న అంశాలను చర్చించటం జరిగింది. 2023 నవంబరు నాటికి అందిన మేరకు ప్రభుత్వ సమాధానాలను సముచితంగా పొందుపరచడం జరిగింది.

## 1.10 ధన్యవాదాలు

ఆడిట్ సమీక్షను నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం, సీడీఎమ్ఏ, టీఎస్‌పీసీబీ, జీహెచ్ఎమ్‌సీ ఇంకా మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలు అందించిన సహకారానికి ఆడిట్ ధన్యవాదాలు తెలియజేస్తున్నది.

# అధ్యాయం II
# ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రణాళిక, వ్యూహం

## 2.1 ఘన వ్యర్థాల నిర్వహణలో రాష్ట్రం అవలంబించే విధానం, వ్యూహం

ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎమ్) నియమాలు, 2016లోని నియమం 11(ఎ), ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016, ఘన వ్యర్థాల నిర్వహణపై జాతీయ విధానం, ఎమ్ఓయూడీ జాతీయ పట్టణ పారిశుద్ధ్య విధానానికి అనుగుణంగా రాష్ట్ర విధానాన్ని, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యూహాన్ని రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుండి ఒక సంవత్సరం లోపు, అనగా 2017 ఏప్రిల్ నాటికి సిద్ధం చేయాలని నిర్దేశిస్తుంది. రాష్ట్ర విధానాన్ని, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యూహాన్ని వ్యర్థాల నిర్వహణ రంగంలో పని చేస్తున్న చెత్త ఏరుకునేవారు, ఎస్‌హెచ్‌జీలు, ఇలాంటి సమూహాల ప్రతినిధులతో సహా వాటాదారులతో సంప్రదించి సిద్ధం చేయాలి. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 23 ప్రకారం, నియమాల అధికారిక ప్రకటన తేదీ (2016 ఏప్రిల్) నుండి ఆరు నెలలలోపు రాష్ట్ర స్థాయి సలహా సంఘాన్ని[59] ఏర్పాటు చేయాలి.

రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి సలహా సంఘం (ఎస్ఎల్ఏబీ) 2017 జూలైలో ఏర్పాటు అయ్యింది[60]. ఘన వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర విధానం, వ్యూహాన్ని 2018 సెప్టెంబరులో[61] జారీ చేయడం జరిగింది.

### 2.1.1 రాష్ట్ర విధానంలో నిర్దేశించిన కార్యకలాపాల పాటింపు

రాష్ట్ర విధానంలో (పేరా 11) నిర్దేశించిన విధంగా, పట్టణ స్థానిక సంస్థలు కాలక్రమాల ప్రకారం నిర్దేశిత కార్యకలాపాలను అమలు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి. అలాంటి కార్యకలాపాలకు ప్రతిగా ఆడిట్‌లో గమనించిన పాటింపును పట్టిక-2.1లో ఇవ్వడమైంది.

**పట్టిక-2.1: రాష్ట్ర విధానంలో తప్పనిసరిగా పాటించాల్సిన కార్యకలాపాలను మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల అమలుపై స్థితి**

| క్రమ సంఖ్య | కార్యకలాపం | విధానాన్ని ప్రకటించిన తేదీ నుండి అమలు చేయడం కోసం కాలక్రమాలు | జీహెచ్ఎమ్‌సీ | మచ్చుకు తనిఖీ చేసిన 14 ఇతర పట్టణ స్థానిక సంస్థలు |
|---|---|---|---|---|
| 1. | ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి సదుపాయాల ఏర్పాటుకు అనువైన స్థలాల గుర్తింపు. | 6 నెలలు (2019 మార్చి నాటికి) | జవహర్‌నగర్‌లో ఇప్పటికే ఉన్న డంప్ స్థలాన్ని పునరుద్ధరించడమైంది. జవహర్ నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో మాత్రమే ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది.<br>అంతేకాకుండా, పునర్వినియోగించదగిన సామాగ్రిని వర్గించడానికి పొడి వ్యర్థాల వేరుసేత కోసం 14 పొడి వనరుల సేకరణ కేంద్రాలను (డీఆర్‌సీసీ) ఏర్పాటు చేశారు (పేరా *4.1.2*). | ఇప్పటికే ఉన్న డంప్‌స్థలాలలో వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం కింది సదుపాయాలను ఏర్పాటు చేయడానికి తగిన స్థలాలను గుర్తించడం జరిగింది.<br>(i) నాలుగు యూఎల్‌బీలలో[62] ఎరువుల తయారీ (కంపోస్ట్) ద్వారా తడి చెత్తను ప్రాసెస్ చేయడం (*పట్టిక-5.2, పేరా 5.2.1*)<br>(ii) తొమ్మిది యూఎల్‌బీలలో[63] ఏర్పాటుచేసిన, పనిచేస్తున్న పొడి వనరుల సేకరణ కేంద్రాల (డీఆర్‌సీసీ) ద్వారా పొడి చెత్త వేరుసేత (పేరా *4.1.2*). |

[59] ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లను తగురీతిలో, త్వరితగతిన అమలుచేయడం కోసం బోర్డు సమీక్షిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలనిస్తుంది

[60] ఎమ్ఏయూడీ శాఖ జారీ చేసిన జీ.ఓ.ఆర్‌టీ.సం.447, తేది 2017 జూలై 26

[61] ఎమ్ఏయూడీ శాఖ జారీ చేసిన జీ.ఓ.ఆర్‌టీ.సం.808, తేది 2018 సెప్టెంబరు 24

[62] కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, జహీరాబాదు

[63] కల్వకుర్తి, ఖమ్మం, ఖానాపూర్, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, పీర్జాదిగూడ, జహీరాబాదు

| క్రమ సంఖ్య | కార్యకలాపం | విధానాన్ని ప్రకటించిన తేదీ నుండి అమలు చేయడం కోసం కాలక్రమాలు | జీహెచ్ఎమ్‌సీ | మచ్చుకు తనిఖీ చేసిన14 ఇతర పట్టణ స్థానిక సంస్థలు |
|---|---|---|---|---|
| 2. | ఐదు లక్షలలోపు జనాభాను కలిగిన స్థానిక సంస్థల తగిన సమూహాల కోసం ఉమ్మడి ప్రాంతీయ పారిశుధ్య నేలపూడిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాల గుర్తింపు. ఐదు లక్షలు లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన అన్ని స్థానిక సంస్థలలో ఉమ్మడి ప్రాంతీయ పారిశుధ్య నేలపూడిక సదుపాయాలు లేదా స్వతంత్ర (స్టాండ్-ఎలోన్) పారిశుధ్య నేలపూడిక సదుపాయాలను ఏర్పాటు చేయడం కోసం. | 6 నెలలు (2019 మార్చి నాటికి) | జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో మాత్రమే పారిశుధ్య నేలపూడిక స్థలం ఉంది. అయితే, 5 లక్షల కంటే తక్కువ జనాభాను కలిగిన సమీపంలోని ఇతర పట్టణ స్థానిక సంస్థల నుండి కూడా ఎమ్ఎస్‌డబ్ల్యూని జీహెచ్ఎమ్‌సీ అనుమతించిన విధంగా జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్ద కుప్పగా పోయడం కనిపించింది (పేరా *3.5*). | మచ్చుకు తనిఖీ చేసిన 14 పట్టణ స్థానిక సంస్థలలో స్థానిక సంస్థల తగిన సమూహాల కోసం ఉమ్మడి ప్రాంతీయ పారిశుధ్య నేలపూడిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి తగిన స్థలాల గుర్తింపు జరుగలేదు. ఈ పట్టణ స్థానిక సంస్థల సంబంధిత ప్రస్తుత డంపు స్థలాలలో ఎమ్ఎస్‌డబ్ల్యూని కుప్పగా పోస్తున్నట్లుగా ఆడిట్‌లో గమనించడమైంది. |
| 3. | ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయం, పారిశుధ్య నేలపూడిక సదుపాయాల ఏర్పాటుకు అనువైన స్థలాల సేకరణ. | 6 నెలలు (మార్చి 2019 నాటికి) | పారిశుధ్య నేలపూడిక స్థలం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో మాత్రమే ఉంది. ప్యారానగర్‌లో అదనంగా మరొక స్థలాన్ని గుర్తించినట్లు జీహెచ్ఎమ్‌సీ తెలిపింది (పేరా *5.2.4*). | మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఏవీ కూడా తగిన భూములని సేకరణ చేయలేదు. పైన క్రమ సంఖ్య 1లో పేర్కొన్న విధంగా ఇప్పటికే ఉన్న డంపు స్థలాలలో ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం సదుపాయాలను ఏర్పాటు చేయడమైంది. ఎమ్ఎస్‌డబ్ల్యూని బహిరంగ డంపు స్థలాలలో పారబోయడం జరిగింది. |
| 4. | జీవ-విచ్ఛిన్నత చెందగల, పునర్వినియోగపరచదగిన, మండే, పారిశుధ్య వ్యర్థాలు గృహాలనుండి వెలువడే ప్రమాదకర, జడ ఘన వ్యర్థాలను వ్యర్థ ఉత్పత్తిదారులు మూలం వద్దనే వేరు చేసే పద్ధతిని అమలు చేయడం. | 6 నెలలు (మార్చి 2019 నాటికి) | ఆడిట్‌లో అటువంటి అమలు ఏదీ గమనించడం జరుగలేదు | ఆడిట్‌లో అటువంటి అమలు ఏదీ గమనించడం జరుగలేదు |
| 5. | వేరుచేసిన వ్యర్థాలను ఇంటింటికీ సేకరించడం, ప్రాసెసింగ్ లేదా నిర్మూలన సదుపాయాలకు పైన కప్పి ఉంచిన వాహనాల్లో వాటిని రవాణా చేయడం. | 6 నెలలు (మార్చి 2019 నాటికి) | ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణను చేపట్టడమైంది. టీఎస్‌పీసీబీ నివేదిక ప్రకారం 63 శాతం కుటుంబాలకు సంబంధించి మాత్రమే వ్యర్థాల వేరుసేత జరిగింది.<br>రాయితీ సంస్థ ఎమ్ఎస్‌డబ్ల్యూను పైన కప్పి ఉంచిన వాహనాల ద్వారా రవాణా చేయడం జరిగింది. | ఇంటింటికీ చెత్త సేకరణ చేపట్టడమైంది. అయితే, మూడు పట్టణ స్థానిక సంస్థలలో (బొల్లారం, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి) ఇంటింటికీ ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ చేయని సందర్భాలు ఉన్నాయి (పేరా *4.2.1*).<br>ఐదు పట్టణ స్థానిక సంస్థలలో (ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, జహీరాబాద్)లో కూడా ఘన వ్యర్థాలను వాహనాల్లో పైన కప్పి ఉంచకుండా డంపు స్థలాలకు తరలించిన సందర్భాలను గుర్తించడం జరిగింది (పేరా *4.3.1*). |
| 6. | భవన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రత్యేక నిల్వ, సేకరణ, రవాణాను నిర్ధారించడం. | 6 నెలలు (మార్చి 2019 నాటికి) | భవన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ ద్వారా నిర్ధారించడమైంది (పేరా *6.3*). | నిర్ధారించడం జరుగలేదు (పేరా *6.3*). |
| 7. | లక్ష లేదా అంతకంటే ఎక్కువ జనాభాను కలిగిన అన్ని స్థానిక సంస్థలు ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయడం. | 2022 నాటికి | జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్ద ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయడమైంది (పేరా *5.1.2*, పేరా *5.4*/బాక్సు సంఖ్య1). | ఖమ్మం, మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థలు ఒక్కొటి లక్షకు పైగా జనాభాను కలిగి ఉన్నాయి. మహబూబ్‌నగర్ యూఎల్‌బీలోని డంపు స్థలం లోపల కంపోస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అది నిర్వహణలో ఉంది. |
| 8. | 2011 జనాభా లెక్కల ప్రకారం లక్ష కంటే తక్కువ జనాభాను కలిగిన స్థానిక సంస్థలు, పట్టణాలు ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయడం. | 2022 నాటికి | లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్నందున వర్తించదు. | లక్ష కంటే తక్కువ జనాభాను కలిగిన 12 పట్టణ స్థానిక సంస్థలకుగాను మూడు[64] పట్టణ స్థానిక సంస్థలలో మాత్రమే ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం కంపోస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడమైనది. డంపు స్థలాలలో ఎమ్ఎస్‌డబ్ల్యూ నుండి పునర్వినియోగపరచదగిన వాటిని వేరుచేయడం, రకాల వారీగా సరికూర్చడం, రికవరీ చేయడం కోసం, చందూరు, వర్ధన్నపేట మినహా పది పట్టణ స్థానిక సంస్థలలో పొడి వనరుల సేకరణ కేంద్రాలను (డీఆర్‌సీసీలు) స్థాపించడం జరిగింది. ఒక పట్టణ స్థానిక సంస్థ -హాలియాలో, డీఆర్‌సీసీ నిర్మాణం పురోగతిలో ఉంది. ఎల్లారెడ్డి పట్టణ స్థానిక సంస్థలోని |

[64] కొత్తగూడెం,మంచిర్యాల, జహీరాబాదు

| క్రమ సంఖ్య | కార్యకలాపం | విధానాన్ని ప్రకటించిన తేదీ నుండి అమలు చేయడం కోసం కాలక్రమాలు | జీహెచ్ఎంసీ | మచ్చుకు తనిఖీ చేసిన14 ఇతర పట్టణ స్థానిక సంస్థలు |
|---|---|---|---|---|
| | | | | డంపు స్థలంలో ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో డీఆర్సీసీని ఉపయోగంలోకి తేలేదని ఆడిట్ గమనించింది (పేరా *4.1.2*). |
| 9. | ఎస్డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకారం అనుమతించినటువంటి అవశేష వ్యర్థాలను అలాగే శుద్ధి చేయలేని జడ వ్యర్థాలను మాత్రమే నిర్మూలించడం కోసం 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ జనాభాను కలిగిన అన్ని స్థానిక సంస్థలు ఉమ్మడి లేదా స్వతంత్ర పారిశుధ్య నేలపూడికలను ఏర్పాటు చేయడం. | 2022 నాటికి | జీహెచ్ఎంసీ ప్రాంతానికి జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్ద మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. | ప్రతి యూఎల్‌బిలో జనాభా 5 లక్షల కంటే తక్కువగా ఉన్నందున, ఈ పట్టణ స్థానిక సంస్థలకు వర్తించదు. |
| 10. | నియమాలు ప్రకారం అనుమతించిన వ్యర్థాల నిర్మూలన కోసం 5 లక్షలలోపు జనాభాను కలిగిన స్థానిక సంస్థలు, జనాభా లెక్కల ప్రకారం పట్టణాలు ఉమ్మడి లేదా ప్రాంతీయ పారిశుధ్య నేలపూడికలను ఏర్పాటు చేయడం | 2022 నాటికి | జీహెచ్ఎంసీ జనాభా 5 లక్షలకు పైగా ఉన్నందున వర్తించదు. | మచ్చుకు తనిఖీ చేసిన 14 ఇతర పట్టణ స్థానిక సంస్థలలో వాటిని ఏర్పాటు చేయలేదు. |
| 11. | పాత, వదిలవేసిన డంప్ స్థలాల బయోరిమిడియేషన్[65] లేదా క్యాపింగ్. | 2022 నాటికి | జవహర్‌నగర్ డంపు స్థలానికి మూత వేశారు. ఫతుల్లాగూడ డంపు స్థలాన్ని పునరుద్ధరించి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం ఉపయోగించడమైంది. టైటిల్ వివాదాల కారణంగా గంధంగూడ డంపు స్థలం పునరుద్ధరణ పూర్తి కాలేదు. పంపీగూడ డంపు స్థలాన్ని పాక్షికంగా పునరుద్ధరించడం జరిగింది. | కల్వకుర్తి, ఖమ్మం, కొత్తగూడెంలలో ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ (జేపీవీ) సమయంలో మూత లేకుండా ఉన్న పాత లేదా వదిలివేసిన డంపు స్థలాలను గుర్తించడమైంది. |

## 2.1.2 రాష్ట్ర విధానంలో పరిష్కరించాల్సిన అంశాలు

మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని తప్పనిసరి నిబంధనలకు అనుగుణంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానం, ఈ కింది అంశాలపై పట్టణ స్థానిక సంస్థల ద్వారా అమలు చేయడానికి ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికలను, పద్ధతులను అందించలేదు:

**(ఎ) రాష్ట్ర విధానంలో కార్యాచరణ ప్రణాళికలు, సూచనాత్మక పద్ధతులు అందించని ఘన వ్యర్థాల నిర్వహణ అంశాలు**

i. పట్టణ స్థానిక సంస్థలలో మునిసిపల్ ఘన వ్యర్థాలను అంచనావేయడం, ఉత్పత్తి అయ్యే ఎమ్ఎస్‌డబ్ల్యూను విశ్వసనీయమైన పరిమాణం గణించటం (పేరా *2.6*).

ii. పట్టణ స్థానిక సంస్థలలో మునిసిపల్ ఘన వ్యర్థాల ప్రాసెసింగ్, నిర్మూలన సదుపాయాల ఏర్పాటు కోసం అనువైన భూములను కేటాయించడం (పేరా *5.3.1*).

iii. గృహాల విస్తృతి, చెత్త సేకరణ, వేరుసేత సామర్థ్యంకు సంబంధించి 100 శాతం సేవల స్థాయి ప్రమాణాలను (ఎస్ఎల్‌బీలు) సాధించడం (పేరా *2.7.1*).

iv. 3ఆర్‌ను (తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం) అవలంబించి పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాలని తగ్గించడం .

v. తగ్గించడం, పునర్వినియోగించటం, రీసైకిల్ లాంటి పద్ధతుల ద్వారా వ్యర్థాలను నివారించడం, తగ్గించడాన్ని

[65] బయోరిమిడియేషన్ అనేది జీవసాంకేతిక ప్రక్రియ. ఇది కాలుష్యాన్ని తగ్గిస్తుంది లేదా శుభ్రపరుస్తుంది. ఇది ఒక రకమైన వ్యర్థాల నిర్వహణ సాంకేతిక ప్రక్రియ. కలుషిత ప్రాంతం నుండి కాలుష్య కారకాలను తొలగించడానికి లేదా ఉపయోగించుకోవడానికి జీవుల ఉపయోగం ఇందులో భాగంగా ఉంటుంది.

ప్రోత్సహించడానికి సమాచారం, విద్య, సమాచార ప్రసార కార్యకలాపాల కోసం పట్టణ స్థానిక సంస్థలకు కాలక్రమాలను నిర్ణయించాలి (పేరా *2.2, 7.10* ).

vi. ప్రాసెస్ చేయటం/శుద్ధి చేయటం/నిర్వీర్యం చేయటం లాంటి పనులు సవ్యంగా జరకపోయినా, ఘన వ్యర్థాల నిర్మూలనలో పాల్గొన్న మునిసిపల్ కార్మికులు ఊహించని పరిస్థితులలో సమ్మెచేసినా, ప్రకృతి వైపరీత్యాలైన భూకంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు మొదలైనవి సంభవించినా, అలాంటి పరిస్థితులను అధిగమించడానికి, ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఆకస్మిక ప్రణాళికలు ఉండాలి (పేరా *2.4*).

**(బి) ఘన వ్యర్థాల నిర్వహణలో మానవ వనరులకు సంబంధించిన అంశాలను చేర్చకపోవడం**

i. రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల పర్యవేక్షణ, మూల్యాంకనానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రమేయమున్న యూఎల్‌బీలలోని సిబ్బందికి ఖచ్చితమైన పాత్రను, బాధ్యతలను అప్పగించడం (పేరా *2.8*, పేరా *7.2*).

ii. ఘన వ్యర్థాల నిర్వహణలో వ్యర్థాలను సేకరించే/చెత్తను ఏరుకునే లాంటి అనధికారిక రంగానికి చెందిన వారి ప్రమేయాన్ని సామాజికంగా గుర్తించడానికి మార్గదర్శకాలు ఇవ్వడం (పేరా *4.2.4*).

## 2.2 3ఆర్ విధానం అమలు కోసం వ్యూహం

మున్సిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016 (సెక్షన్ 2.1) (భాగం-II), పర్యావరణకి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో వివిధ వ్యర్థ పదార్థాల నిర్వహణ కోసం దశల వారీ విధానంలో చెత్త నిర్మూలన కంటే చెత్తను నివారించడమే అత్యంత అనుకూలమైనదిగా నిర్దేశిస్తుంది. ఇది 3ఆర్ (తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్)[66] విధానంతో దగ్గర సంబంధం కలిగి ఉంది. ఇది వ్యర్థాల పరిమాణం, దాని నిర్వహణకు సంబంధించిన ఖర్చు, దాని వల్ల పర్యావరణపై పడే ప్రభావాలను తగ్గించడంలో సహాయపడుతుంది. వ్యర్థాల నిర్వహణలో సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ (ఐఎస్‌డబ్ల్యూఎమ్) సోపానక్రమం అత్యంత ప్రాధాన్య వ్యర్థాల నిర్వహణ వ్యూహంగా వ్యర్థాలను తగ్గించడం (మూలం వద్ద తగ్గింపు, పునర్వినియోగం)కు ప్రాధాన్యతనిస్తుంది **(చార్టు-2.1)**.

**చార్టు-2.1: సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలోని అంశాల క్రమం**




మూలం: ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016

---

[66] 3ఆర్: తగ్గించడం-అనవసరమైన వ్యర్థాల ఉత్పత్తిని నివారించడం, పునర్వినియోగం-మళ్లీ ఉపయోగించడం, రీసైకిల్-అవాంఛిత వస్తువులను ఉపయోగకరమైన, విక్రయించదగిన రీసైకిల్ ఉత్పత్తులుగా మార్చటం

రాష్ట్రం తమ విధాన పత్రంలో (పేరా 6.3) 3ఆర్ (తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం) విధానానికి ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ, పట్టణ స్థానిక సంస్థలు దీనిని సాధించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదు (పేరా *2.1.2*).

రాష్ట్ర విధానం లక్ష్యాలలో భాగంగా (పేరా 5) చెత్తను వేరుచేయడం, వనరుల రీసైకిల్/పునరుద్ధరణను ప్రోత్సహించడం ద్వారా సురక్షితమైన నేలపూడికకు చేరే ఘన వ్యర్థాల పరిమాణాన్ని గరిష్ఠంగా 20 *శాతానికి* పరిమితం చేయడం.

**జీహెచ్ఎమ్‌సీలో:** 3ఆర్ ద్వారా అనుసరించే విధానం ప్రకారం ఉత్పత్తి దగ్గరే తగ్గించడం, పునర్వినియోగించడం ద్వారా వ్యర్థాలను తగ్గించడం లాంటి పద్ధతి జరగలేదని గమనించడమైంది. అయితే, జీహెచ్ఎమ్‌సీలోని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయడం, తడి చెత్తనుండి కంపోస్ట్ తయారు చేయడం, చెత్త నుండి విద్యుత్తును తయారు చేయటం (డబ్ల్యూటీఈ) వంటివి జరిగాయి (పేరా *5.4*, **బాక్సు సంఖ్య** 1).

జీహెచ్ఎమ్‌సీలో 80 *శాతం* కంటే ఎక్కువ మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడమైంది (పేరా *5.1.1*, పట్టిక-*5.1*). ఉత్పత్తి చేసిన, సేకరించిన వ్యర్థాల నుండి నేలపూడిక చేసిన అవశేష వ్యర్థాలు 20 *శాతం* కంటే తక్కువగా ఉన్నాయి (పేరా *5.3*, పట్టిక-*5.4*).

తద్వారా, సురక్షితమైన నేలపూడికకు చేరే ఘన వ్యర్థాల పరిమాణాన్ని గరిష్ఠంగా 20 *శాతానికి* పరిమితం చేయాలనే రాష్ట్ర విధాన లక్ష్యం జీహెచ్ఎమ్‌సీలో మాత్రమే సాధించడం జరిగింది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో:** మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో 2017-22 సంవత్సరాల మధ్యలో ఉత్పత్తి చేసిన, సేకరించిన, వేరు చేసిన/ప్రాసెస్ చేసిన, డంపు స్థలంలో పారబోసిన మునిసిపల్ ఘన వ్యర్థాల వివరాలను డంపు స్థలాలలో ప్రస్తుతం ఉన్న వేరుసేత, ప్రాసెసింగ్ సదుపాయాలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో పరిశీలనలతో పాటు **అనుబంధం-2.1**లో ఇవ్వడమైంది. **చార్టు-2.1**లో నిర్దేశించిన వ్యర్థాల నిర్వహణ ప్రాధాన్యతలకు వ్యతిరేకంగా, పునర్వినియోగపరచదగిన పదార్థాల రికవరీ కోసం కంపోస్టింగ్, పొడి వ్యర్థాల వేరుసేత, కింద చర్చించిన విధంగా కొన్ని పట్టణ స్థానిక సంస్థలలో మాత్రమే జరుగుతున్నట్లుగా ఆడిట్‌లో గమనించడమైనది.

అందించిన సమాచారాన్ని ఆడిట్‌లో విశ్లేషించగా (*అనుబంధం-2.1*) ఈ కింది విషయాలు వెల్లడయ్యాయి:

ఎ. మునిసిపల్ ఘన వ్యర్థాల (పేరా *4.1.2*) నుండి వ్యర్థాలను వేరుచేయటం, వాటిని క్రమ పద్ధతిలో అమర్చటం, పునర్వినియోగపరచదగిన వాటిని రికవరీ చేయడం కోసం పొడి వనరుల సేకరణ కేంద్రాలు (డీఆర్‌సీసీలు)[67], మునిసిపల్ ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం కంపోస్టింగ్ సదుపాయాలు (పేరా *5.2.1*) ఉన్నప్పటికీ, రెండు పట్టణ స్థానిక సంస్థలు[68] డంపు స్థలంలో కుప్పగా పోసిన ప్రాసెస్ చేయని మునిసిపల్ ఘన వ్యర్థాల శాతాన్ని 70 *శాతం* కంటే ఎక్కువగా నివేదించాయి. ఇది ప్రభావవంతంగాలేని నిర్వహణని, వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం డీఆర్‌సీసీలు, కంపోస్టింగ్ సదుపాయాల తక్కువ వినియోగాన్ని సూచించింది.

బి. డీఆర్‌సీసీలు, కంపోస్టింగ్ సదుపాయాలు లేనప్పటికీ, నాలుగు పట్టణ స్థానిక సంస్థలు[69] ప్రాసెస్ చేయని మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్మూలన 21 *శాతం* కంటే తక్కువగా చేసినట్టుగా నివేదించటం జరిగింది, అనగా, ప్రాసెస్ చేసిన/వేరు చేసిన మునిసిపల్ ఘన వ్యర్థాలు 80 *శాతం* కంటే ఎక్కువగా ఉన్నాయి. దీనిని బట్టి, ఈ పట్టణ స్థానిక సంస్థలు అందించిన సమాచారం నమ్మదగినదిగా లేదని, దీనిని సరిపోల్చి చూసే అవసరం ఉందని ఇది సూచించింది.

సి. రెండు పట్టణ స్థానిక సంస్థలలో[70] డీఆర్‌సీసీలు మాత్రమే ఉన్నాయి, కంపోస్టింగ్ ప్రక్రియకు సంబంధించిన సదుపాయాలు లేవు. అయినప్పటికీ, పట్టణ స్థానిక సంస్థలు ఇచ్చిన డేటా ప్రకారం, డంపు స్థలంలో ప్రాసెస్ చేయని మునిసిపల్ ఘన వ్యర్థాల శాతం 21 నుండి 39 *శాతం* పరిధిలో ఉంది. అనగా, మునిసిపల్ ఘన వ్యర్థాల

---

[67] డంపు స్థలాల వద్ద ఎమ్ఎస్‌డబ్ల్యూ వివిధ భాగాల నుండి పునర్వినియోగపరచదగిన వాటిని వేరు చేయడం, క్రమబద్ధంగా అమర్చటం, రికవరీ చేయడం వంటి సౌలభ్యాల కోసం డీఆర్‌సీసీలను ఏర్పాటు చేయడమైంది.

[68] మహబూబ్‌నగర్, జహీరాబాదు

[69] చందూరు, హాలియా, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి

[70] కల్వకుర్తి, ఖానాపూర్

ప్రాసెసింగ్ 61 నుండి 79 శాతం పరిధిలో ఉందని తెలుస్తుంది. ఈ సదుపాయాలు లేనందున, యూఎల్‌బీలు ఇచ్చిన వివరాలు అవాస్తవికంగా కనిపిస్తున్నాయి.

డి. నాగారం, పీర్జాదిగూడ పట్టణ స్థానిక సంస్థలలో సేకరించిన మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెసింగ్ కోసం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించటం జరుగుతోంది. ఈ రెండు యూఎల్‌బీలలో డీఆర్‌సీసీలు మాత్రమే ఉన్నాయి (పట్టిక-*5.2*, పేరా *5.2.1*). అయితే, ఈ రెండు పట్టణ స్థానిక సంస్థలు అందించిన సమాచారం ప్రకారం సేకరించిన మునిసిపల్ ఘన వ్యర్థాలలో, ప్రాసెస్ చేయకుండా పారబోసిన మునిసిపల్ ఘన వ్యర్థాల శాతం 40 నుండి 51 శాతం పరిధిలో ఉంది.

మిగిలివున్న మునిసిపల్ ఘన వ్యర్థాలని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించటానికి ముందు, మొత్తం సేకరించిన మునిసిపల్ ఘన వ్యర్థాల నుండి పొడి చెత్త నుండి పునర్వినియోగపరచదగిన పదార్థాలను వేరుచేయడం, క్రమబద్ధంగా అమర్చడం, రికవరీ చేయడం వంటివి 49 నుండి 60 శాతం పరిధిలో ఉన్నట్లుగా సూచించాయి. పైన క్రమ సంఖ్య (సి) లో పేర్కొన్న కారణాల వల్ల ఇంకా మునిసిపల్ ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలోనే జరుగుతుందనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోగా, ఈ డేటా అవాస్తవికంగా కనిపిస్తోంది.

అంతేకాక, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో బయో-మిథనేషన్, చెత్త నుండి విద్యుత్తు తయారీ ప్లాంట్లు, బయోగ్యాస్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లు లాంటి ఇతర వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయలేదు.

డంపు స్థలంలో పారబోసిన ప్రాసెస్ చేయని మునిసిపల్ ఘన వ్యర్థాల మొత్తం శాతం 60 శాతం కంటే ఎక్కువ (*అనుబంధం-2.1*). అందువల్ల, సురక్షితమైన నేలపూడిక/డంపు స్థలానికి చేరే ఘన వ్యర్థాల పరిమాణాన్ని గరిష్ఠంగా 20 శాతానికి పరిమితం చేయాలన్న రాష్ట్ర విధాన పత్రంలోని నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడం జరుగలేదు. ఆ విధంగా, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించడం జరుగలేదు.

## 2.3 మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక

దీర్ఘకాలిక (20-25 సంవత్సరాలు), స్వల్పకాలిక (5 సంవత్సరాలు) ప్రణాళికలతో కూడిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాల్సిన అవసరం పట్టణ స్థానిక సంస్థలకు ఉందని మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షన్లు 1.4.5, 1.4.6 నొక్కిచెబుతున్నాయి. స్వల్పకాలిక ప్రణాళిక, దీర్ఘకాలిక ప్రణాళిక సాధనకు దారితీసేలా ఉండాలి. అన్ని ప్రణాళిక కార్యకలాపాలను అమలు చేయడంలో అధిక సాఫల్యత నిర్ధారణకు, ప్రతి స్వల్పకాలిక ప్రణాళికను 2-3 సంవత్సరాలకు ఒకసారి సమీక్షించాలి. సంస్థాగత బలోపేతం, సామాజిక సమీకరణ, వ్యర్థాలను తగ్గించే కార్యక్రమాలు, వ్యర్థాల సేకరణ, తరలింపు, శుద్ధి, నిర్మూలన ఇంకా అవసరమైనదిగా భావించే ఇతర విధానపరమైన మార్పులు లాంటి అంశాలు స్వల్పకాలిక ప్రణాళికలో ఉండాలి. ప్రతి కార్యాచరణ ప్రణాళికకు అవసరమైన ఆర్థిక వ్యయాన్ని విశదీకరించాలి, ప్రణాళికా దశలో ఆర్థిక వనరులను నిర్ధారించాలి. మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక ఈ కింది వాటిని కలిగి ఉంటుంది:

i. సంస్థాగత బలోపేతం;

ii. మానవ వనరుల అభివృద్ధి;

iii. సాంకేతిక సామర్థ్యం పెంపుదల;

iv. ఆర్థిక సామర్థ్యం, ఏర్పాట్లు {ప్రభుత్వ ప్రవేటు భాగస్వామ్యం విధివిధానాలు};

v. సామాజిక భాగస్వామ్యం;

vi. చట్టపరమైన విధివిధానాలు, దాని అమలు కోసం యంత్రాంగం;

vii. ప్రజా సమస్యలు లేదా ఫిర్యాదుల పరిష్కారం

అంతేకాక, మునిసిపల్ ఘన వ్యర్థాల నియమాలు, 2016లోని నియమం 15(ఎ) ప్రకారం, రాష్ట్ర విధానం, వ్యూహంపై ప్రకటన వెలువడిన తేదీ నుండి ఆరు నెలల లోపు రాష్ట్ర విధానం, వ్యూహం ప్రకారం ఘన వ్యర్థాల నిర్వహణపై స్థానిక

సంస్థలు ఒక ప్రణాళికను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత శాఖలకు సమర్పించాలి.

సమీకృత మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ (ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్) కోసం తయారు చేసిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఆధారంగా, రాయితీ ఒప్పందం (సీఏ) చేసుకున్న రాయితీ సంస్థ ద్వారా ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్‌ను హైదరాబాదు మహానగర పాలక సంస్థ 25 సంవత్సరాల పాటు అమలు చేస్తోంది (పేరా *2.6.1*). అయితే, మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016కి అనుగుణంగా 25 సంవత్సరాల పాటు జీహెచ్ఎమ్‌సీ రాయితీ ఒప్పందాన్ని పున:సమీక్షించలేదు.

చెత్తని సేకరించటం, తరలించటం (సీ అండ్ టీ), శుద్ధి చేయటం, నిర్వీర్యం చేయటం (టీ అండ్ డీ), నిర్వహణ (ఓ అండ్ ఎమ్) లాంటి ప్రణాళికలు మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016కి అనుగుణంగానే సిద్ధం చేసినందున వాటినే మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికగా పరిగణించడమైందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

సమీకృత మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు కుదుర్చుకున్న రాయితీ ఒప్పందం (సీఏ) సంబంధిత చట్టాలకు అనుగుణంగా మాత్రమే అమల్లో ఉంటుంది. అంతేకాక, రాయితీ ఒప్పందం తేదీ (2009 ఫిబ్రవరి) తర్వాత అమలులోకి వచ్చిన నియమాలు, నిబంధనలు కూడా ఈ ఒప్పందం అమలుకు వర్తిస్తాయి. కావున, ప్రభుత్వ సమాధానం ఈ వాస్తవానికి విరుద్ధంగా ఉంది. అందువల్ల, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 నిబంధనలను తదనుగుణంగా అవలంబించాలి. ఏదేమైనప్పటికీ, రాయితీ సంస్థ ద్వారా అమలు చేసిన ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్, 2012లో తయారు చేసిన సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ఆధారపడింది (పేరా *2.6.1*), ఆ తర్వాత ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016కు అనుగుణంగా పున:సమీక్షించడం జరుగలేదు.

మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016లో నిర్దేశించిన విధంగా కార్యకలాపాలను (క్రమ సంఖ్య. i నుండి vii వరకు) కలిగి ఉన్న ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రణాళికను తయారు చేయలేదని ఆడిట్ గమనించింది. స్వల్పకాలిక ప్రణాళిక (5 సంవత్సరాలు) కూడా మచ్చుకు తనిఖీ చేసిన 14 పట్టణ స్థానిక సంస్థలలో వేటిలోనూ తయారు చేయలేదు. దీని వల్ల, ఎస్‌డబ్ల్యూఎమ్‌కి క్రమబద్ధమైన విధానాన్ని అవలంబించే అవకాశాన్ని కోల్పోవటం జరిగింది.

## 2.4 ఆకస్మిక ప్రణాళికలు తయారు చేయటం

మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016 (సెక్షను 5.4) (భాగం-II), పట్టణ స్థానిక సంస్థలు ఏవైనా ఊహించని సంఘటనలు/పరిస్థితులను అధిగమించడానికి, వ్యర్థాలను తగిన నిల్వ చేయడానికి ఆకస్మిక ప్రణాళికలను సిద్ధం చేయాలని నిర్దేశిస్తుంది.

మచ్చుకు తనిఖీ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఆకస్మిక ప్రణాళికలను సిద్ధం చేయలేదని ఆడిట్ గమనించింది. ఆకస్మిక ప్రణాళికను తయారు చేసే ఆవశ్యకతని రాష్ట్ర విధానంలో చెప్పలేదు, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు దానిని ప్రస్తావించలేదు.

## 2.5 ప్రణాళికలో అందరు వాటాదారుల ప్రమేయం

మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికను అభివృద్ధి చేయాలంటే ఘన వ్యర్థాల నిర్వహణ సేవలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల ప్రమేయం వుండేలా ఒక కీలక/సలహా జట్టుని (అంతర్గత వాటాదారులు[71]) ఏర్పరచాలని మున్సిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016 (సెక్షన్లు 1.4.4, 1.4.4.1.1, 1.4.4.1.2) (భాగం-II) నిర్దేసిస్తున్నది. ఇది మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళికలో, దాని అమలులో గృహాలు, అనధికారిక రంగం, ఎన్‌జీవోలు, సీబీవోలు, ఎస్‌హెచ్‌జీలు, మహిళా సంఘాలు, మాధ్యమిక పాఠశాలలు, కళాశాల విద్యార్థులు మొదలగు బాహ్య వాటాదారుల ప్రమేయాన్ని కూడా కలిగి ఉంటుంది .

[71] (i) యూఎల్‌బీ కమీషనరు లేదా ముఖ్య కార్యనిర్వహణాధికారి, (ii) ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగాధిపతి, (iii) ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగంలో పర్యావరణ ఇంజనీరు, (iv) టౌన్ ప్లానింగ్ విభాగాధిపతి, (v) నీటి సరఫరా, ప్రజారోగ్యం లేదా పారిశుద్ధ్యం మరియు మురుగునీటి పారుదల విభాగాల అధిపతులు, (vi) అకౌంట్స్ విభాగం అధిపతి, (vii) ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగంలో వార్డు స్థాయి అధికారులు

ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 లో నిర్దేశించిన కార్యకలాపాలను (క్రమ సంఖ్య i నుండి vii వరకు) కలిగి ఉన్న మచ్చుకు తనిఖీ చేసిన ఏ పట్టణ స్థానిక సంస్థలోనూ ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రణాళిక లేదు (పేరా *2.3*). మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో దేనిలోనూ అంతర్గత/బాహ్య వాటాదారులతో కూడిన కీలక/సలహా జట్టుని ఏర్పాటు చేయలేదని కూడా ఆడిట్ కనుగొంది.

ఎనిమిది యూఎల్‌బీలలో[72] తక్షణమే ఒక కీలక బృందాన్ని లేదా ఒక సలహా బృందాన్ని ఏర్పాటు చేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది (2023 నవంబరు). నిర్ణీత వ్యవధిలో సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తులో ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యాచరణ ప్రణాళిక కోసం కీలక బృందం నుండి వచ్చిన సూచనలను అమలు చేస్తామని కూడా తెలిపింది.

## 2.6 ఘన వ్యర్థాల ఉత్పత్తి, వాటి అంచనా

ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక, కట్టుదిట్టమైన అమలు కోసం పట్టణ స్థానిక సంస్థ పరిధిలో ఉత్పత్తయ్యే వివిధ రకాల వ్యర్థాల విశ్వసనీయ అంచనా చాలా ముఖ్యం. మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016 (భాగం-II) లోని సెక్షన్ 1.4.3.3, ప్రతి పట్టణ స్థానిక సంస్థ ప్రభావవంతమైన మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను ప్రణాళిక చేయడానికి, రూపొందించడానికి ఉత్పత్తి అయిన వ్యర్థాల పరిమాణం, కూర్పును అంచనా వేయాలని నిర్దేశిస్తుంది. పట్టణ స్థానిక సంస్థలో ఉత్పత్తి అయిన మునిసిపల్ ఘన వ్యర్థాల (ఎమ్ఎస్‌డబ్ల్యూ) పరిమాణం, కూర్పు అవలంబించగల సేకరణ, ప్రాసెసింగ్, నిర్మూలన ఎంపికలను నిర్ణయిస్తుంది.

2017-18 నుండి 2021-22 మధ్యకాలంలో రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలు, జీహెచ్ఎమ్‌సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తి అయిన మునిసిపల్ ఘన వ్యర్థాల వివరాలను పట్టిక-2.2లో ఇవ్వడమైనది. రాష్ట్రంలో 50 శాతానికిపైగా మునిసిపల్ ఘన వ్యర్థాలు జీహెచ్ఎమ్‌సీలోనే ఉత్పత్తి అయ్యాయి.

**పట్టిక-2.2: 2017-18 నుండి 2021-22 మధ్యకాలంలో రాష్ట్రంలోని అన్ని యూఎల్‌బీలు, జీహెచ్ఎమ్‌సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీల ద్వారా ఉత్పత్తయిన ఎమ్ఎస్‌డబ్ల్యూ**

(గణాంకాలు రోజుకి టన్నుల్లో)

| సంవత్సరం | రాష్ట్రం | జీహెచ్ఎమ్‌సీ | మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలు |
|---|---|---|---|
| 2017-18 | 7,871 | 4,864 | 337 |
| 2018-19 | 8,497 | 5,298 | 382 |
| 2019-20 | 9,285 | 5,799 | 437 |
| 2020-21 | 9,965 | 5,668 | 494 |
| 2021-22 | 11,057 | 6,166 | 538 |
| **మొత్తం** | **46,675** | **27,795** | **2,188** |

మూలం: సీపీసీబీకి ఘన వ్యర్థాల నిర్వహణపై టీఎస్‌పీసీబీ సమర్పించిన వార్షిక నివేదికలు, జీహెచ్ఎమ్‌సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలు అందించిన సమాచారం

దీర్ఘకాలిక ప్రణాళిక కోసం, నిర్దిష్ట తరగతి ఉత్పత్తిదారుల ద్వారా పారవేసిన వ్యర్థాల సగటు మొత్తాన్ని అనేక నమూనాల సగటు డేటా ద్వారా మాత్రమే అంచనా వేయాలని, మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షను 1.4.3.3.1 నిర్దేశిస్తుంది. పట్టణ స్థానిక సంస్థల పరిధిలోని బహుళ ప్రాతినిధ్య ప్రదేశాల్లో, మూడు ప్రధానమైన ఋతువులు అనగా, వేసవి, శీతాకాలం, వర్షాకాల ఋతువులన్నింటిలో ఏడు రోజుల పాటు నిరంతరంగా సేకరించాలి. ఏడు రోజుల పాటు వ్యర్థాలను కూడదీయాలి, బరువు తూచాలి, సగటు పరిమాణాన్ని లెక్కించాలి. ఈ పరిమాణాలను మొత్తం పట్టణ స్థానిక సంస్థకు ఎక్స్‌ట్రాపోలేట్ చేసి, తలసరి ఉత్పత్తిని అంచనా వేయడం జరుగుతుంది.

[72] బొల్లారం, చందూరు, హాలియా, కల్వకుర్తి, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, పీర్జాదిగూడ

భారత ప్రభుత్వపు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఎస్ఎల్‌బీల[73] కరదీపికలో సూచించిన వ్యర్థాల ఉత్పత్తి అంచనా పద్ధతి, ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా కోసం సర్వే నిర్వహణను తప్పనిసరి చేస్తుంది. ఇది తలసరి ఆధారిత ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనాతో పోల్చినప్పుడు అత్యధిక స్థాయి విశ్వసనీయతను కలిగి ఉండాలి.

### 2.6.1 హైదరాబాదు మహానగర పాలక సంస్థలో ఉత్పత్తయ్యే ఘన వ్యర్థాల అంచనా

హైదరాబాదు మహానగర పాలక సంస్థ ప్రభుత్వ ప్రైవేటురంగ భాగస్వామ్య (పీపీపీ) విధానం ద్వారా హైదరాబాదులో సమీకృత మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ (ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్) ప్రాజెక్టు అమలును చేపట్టింది. హైదరాబాదులోని[74] రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ సంస్థతో 25 సంవత్సరాల రాయితీ వ్యవధికి రాయితీ ఒప్పందాన్ని (సీఏ) కుదుర్చుకుంది (2009 ఫిబ్రవరి). అనంతరం సంస్థ పేరును రీ సస్టైనబిలిటీ లిమిటెడ్‌గా (రాయితీ సంస్థ) మార్చడం జరిగింది (2022 ఫిబ్రవరి). ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రాజెక్టును 2012 సంవత్సరంలో ఈ పనికై రూపొందించిన డీపీఆర్ ఆధారంగా హైదరాబాదు ఇంటిగ్రేటెడ్ మునిసిపల్ సాలిడ్ వేస్ట్ లిమిటెడ్ (హెచ్ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎల్)[75] (రాయితీ సంస్థకు పూర్తిగా అనుబంధ సంస్థ) అమలు చేస్తోంది.

హైదరాబాదు మహానగర పాలక సంస్థ డీపీఆర్‌ని తయారుచేసే సమయంలో సమగ్ర సర్వే ఆధారంగా 2011 మూల సంవత్సరంలో 83,89,068 జనాభాకు, నగరంలో మునిసిపల్ ఘన వ్యర్థాల ఉత్పత్తిని 4,400 టీపీడీగా పరిగణించింది. డీపీఆర్‌లో మునిసిపల్ ఘన వ్యర్థాల తలసరి ఉత్పత్తిని రోజుకి 524.5 గ్రా. జీహెచ్ఎమ్‌సీ అంచనా వేసింది. తదనుగుణంగా, 2011 నుండి 2041 సంవత్సరాలకు ఎమ్ఎస్‌డబ్ల్యూ మూల్యాంకనం డీపీఆర్ (పేరా 1.11, డీపీఆర్‌లోని పట్టిక-1.9)లో **అనుబంధం-2.2**లో వివరించిన విధంగా తలసరి వ్యర్థాల ఉత్పత్తి (గ్రా/రోజు) ఏటా 1.5 శాతం చొప్పున పెరుగుతుందని ఊహిస్తూ తలసరి ఆధారిత పద్ధతిలో జరిగింది.

2021 సంవత్సరానికి అంచనా వేసిన ఎమ్ఎస్‌డబ్లూ ఉత్పత్తి 6,263 టీపీడీ, అంటే 22,85,995 మెట్రిక్ టన్నులుగా **అనుబంధం**-2.2 నుండి చూడవచ్చు. అయితే, జీహెచ్ఎమ్‌సీ ఆడిట్‌కు అందించిన డేటా ప్రకారం, 2021-22 సంవత్సరానికి ఉత్పత్తయిన, జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్ద వాస్తవంగా అందుకున్న మొత్తం వ్యర్థాలు 24,23,637 మెట్రిక్ టన్నులుగా ఉంది. ఇది డీపీఆర్‌లో అంచనాల కంటే ఎక్కువగా (6 శాతం) ఉంది. జీహెచ్ఎమ్‌సీ ప్రాంతం కోసం డీపీఆర్‌ని సిద్ధం చేసినప్పటికీ, జీహెచ్ఎమ్‌సీ పరిధి సమీపంలోని ఇతర యూఎల్‌బీలలో ఉత్పత్తయిన వ్యర్థాలను జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించడానికి తరువాత అనుమతించడం జరిగింది. తద్వారా ప్రస్తుతం ఉన్న శుద్ధి, నిర్మూలన కేంద్రంపై భారం పెరుగుతుంది. ఎమ్ఎస్‌డబ్ల్యూను అంచనావేయడం కోసం డీపీఆర్‌ను సిద్ధం చేసే సమయంలో ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోలేదు.

రాయితీ ఒప్పందం అనేది ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ అమలు కోసం, వర్తించే చట్టాలు అనగా రాయితీ ఒప్పందం తేదీ (2009 ఫిబ్రవరి) తర్వాత అమలులోకి వచ్చిన, అమలైన నియమాలు, నిబంధనలు ఉంటాయి. అందువల్ల, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యూవల్, 2016, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 నిబంధనలను తదనుగుణంగా అవలంబించాల్సిన అవసరం ఉంది.

2012లో డీపీఆర్‌ని సిద్ధం చేసిన తర్వాత ఎస్ఎల్‌బీల కరదీపికలో భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

---

[73] త్రైమాసిక సర్వే/గణాంకాలపరంగా ముఖ్యమైన, ప్రాతినిధ్య సంఖ్యలో ఉన్న గృహాలు, సంస్థల నమూనా ఆధారంగా వ్యర్థాల ఉత్పత్తి అంచనాలు జరుగుతాయి. వ్యర్థాల పరిమాణం ఉత్పత్తిలో ఆయా కాలాలననుసరించి వైవిధ్యం ఈ అంచనాలలో సంగ్రహించడమైంది. వ్యర్థ సేకరణ అనేది పారబోత ప్రదేశంలో వేబ్రిడ్జిపై తూచే వ్యర్థాల వాస్తవ బరువుపై ఆధారపడి ఉంటుంది (ఇది కంపోస్టింగ్ యార్డ్ వద్ద, పారిశుద్ధ్య నేలపూడిక స్థలం వద్ద ఇంకా సేకరించిన తర్వాత రీసైక్లింగ్/పునర్వినియోగం కోసం వాడిన వ్యర్థాల మొత్తం బరువు)

[74] ఎమ్ఏయూడీ (జే) శాఖ జీ.ఓ.ఎమ్ఎస్.నం.136 తేదీ 2009 ఫిబ్రవరి 19. ఇందులో, వచ్చిన రెండు బిడ్డులలో, హైదరాబాదులోని రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ వేసిన బిడ్ ఎల్1 అయినందున ఎంపిక చేయడం జరిగింది

[75] హెచ్ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎల్, ఆర్ఈఈఎల్ ప్రత్యేక వాహక సంస్థ అయినందున, రాయితీ ఒప్పందం కింద రాయితీ సంస్థ బాధ్యతలను చేపట్టి, అమలు చేస్తుంది. రాయితీ ఒప్పందం కింద రాయితీ సంస్థ హక్కులను చెలాయిస్తుంది. హెచ్ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎల్‌కి రాయితీ ఒప్పందం కింద అన్ని విధులను, బాధ్యతలను కేటాయించినప్పటికీ, మొత్తం రాయితీ కాలానికి వాటన్నింటికీ హెచ్ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎల్ ముఖ్యంగా బాధ్యత వహిస్తుంది.

నిర్దేశించిన విధంగా ఎలాంటి సర్వే జరగలేదని ఆడిట్‌లో గమనించడమైంది. దీర్ఘకాలిక ప్రణాళిక కోసం ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 ప్రకారం ఎమ్ఎస్‌డబ్లుని తిరిగి అంచనావేయడాన్ని చేపట్టలేదు.

జీహెచ్ఎమ్‌సీలో 100 శాతం వ్యర్థాలను సేకరిస్తున్నందున, ఏటా వ్యర్థాల పెరుగుదల ధోరణిని అంచనా వేయడం, తదనుగుణంగా కేంద్రం సామర్థ్యాన్ని పెంచడం జరిగిందని, అందువల్ల ఎటువంటి సర్వే చేపట్టలేదని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

అందుకున్న ఘన వ్యర్థాల పెరుగుదలను ప్రాసెస్ చేయడం కోసం శుద్ధి, నిర్మూలన[76] కేంద్రం సామర్థ్యాన్ని పెంచడం జరిగింది అనే వాస్తవంతో ఈ సమాధానం ఏకీభవించడంలేదు. అయితే, 2012లో సమగ్ర ప్రాజెక్టు నివేదికని తయారు చేసిన తర్వాత, ఎమ్ఓయూడీ, ఎస్ఎల్‌బీల కరదీపికలో భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్దేశించినట్లుగా, ఉత్పత్తయ్యే ఘన వ్యర్థాలపై విశ్వసనీయమైన అంచనా వేయడం జరుగలేదు.

### 2.6.2 మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తయిన ఘన వ్యర్థాల అంచనా

మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలలో ఆడిట్ కాలానికి (2017-18 నుండి 2021-22 వరకు) జనాభా పెరుగుదల, అంచనా వేసిన, ఉత్పత్తయిన ఎమ్ఎస్‌డబ్ల్యూ వివరాలను **అనుబంధం-2.3**లో ఇవ్వడమైనది. జనాభా పెరుగుదల, అంచనా వేసిన, ఉత్పత్తయిన ఎమ్ఎస్‌డబ్ల్యూకు సంబంధించి యూఎల్‌బీలు అందించిన డేటా/సమాచారాన్ని విశ్లేషించగా, ఆడిట్ కింది వాటిని గమనించింది:

ఎ. 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో అంచనా వేసిన, వాస్తవంగా ఉత్పత్తయిన ఎమ్ఎస్‌డబ్ల్యూ రెండింటికీ ఒకే పరిమాణ గణాంకాలను ఎనిమిది[77] యూఎల్‌బీలు పేర్కొన్నాయి. ఉత్పత్తి గణాంకాలను అంచనా వేసిన గణాంకాలుగా చూపడం జరిగింది, కావున ఈ యూఎల్‌బీలలో ఎమ్ఎస్‌డబ్ల్యూని అంచనా వేయడం జరగలేదని ఇది సూచిస్తుంది.

బి. మునిసిపల్ ఘన వ్యర్థాల అంచనా, ధ్రువీకరణను సహాయక ఇంజనీరు / పర్యావరణ ఇంజనీరు / పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ చేసినట్లుగా పేర్కొనడమైంది. అయితే, ఎమ్ఎస్‌డబ్ల్యూని అంచనా వేయడం జరిగిందనడానికి మద్దతుగా అంచనా వేయడం కోసం అవలంబించిన పద్ధతిని చూపుతున్న ఎలాంటి రుజు పత్రాలను మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు ఆడిట్‌కు సమర్పించలేదు. అందువల్ల, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా కోసం అనుసరించిన పద్ధతిని, అది సరైనదా కాదా అనే విషయాన్ని ఆడిట్ ధ్రువీకరించలేకపోయింది.

సి. మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలోని డంపు స్థలాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో, సేకరించిన, డంపు స్థలాలకు తరలించిన ఘన వ్యర్థాల బరువుని తూచడానికి 12 యూఎల్‌బీ[78] లలో బరువుని తూచే పరికరం లేదని గుర్తించడం జరిగింది (పేరా *5.3.3*, చార్టు-*5.1*). అందువల్ల, సేకరించిన, తరలించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ బరువుని తూచే పరికరం లేనందున, ఈ 12 యూఎల్‌బీలు అందించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి గణాంకాలు నమ్మదగినవి కావు.

డి. వార్షిక జనాభా గణాంకాలు ఒకే విధంగా ఉన్నప్పటికీ, సంబంధిత ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనాలు నాలుగు యూఎల్‌బీ[79]లలో యాదృచ్ఛిక వార్షిక పెరుగుదలను చూపించాయి. ఇది సంవత్సరానికి సంబంధిత జనాభా పెరుగుదలను పరిగణనలోకి తీసుకోకుండా ఎమ్ఎస్‌డబ్ల్యూని అంచనా వేయడం జరిగింది. అందువల్ల చేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా లోపభూయిష్టంగా ఉంది.

ఇ. జనాభాలో వార్షిక పెరుగుదల గాని లేదా సంబంధిత ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనాలు గాని లేవు. ఫలితంగా, మూడు

[76] 2012 సంవత్సరంలో 2,000 టీపీడీ నుండి 2022 సంవత్సరంలో 8,000 టీపీడీ వరకు
[77] కల్వకుర్తి, ఖానాపూర్, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నాగారం, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి, జహీరాబాదు
[78] బొల్లారం, చందూరు, హాలియా, కల్వకుర్తి, ఖమ్మం, ఖానాపూర్, కొత్తగూడెం, మంచిర్యాల, నాగారం, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి, జహీరాబాదు
[79] కల్వకుర్తి, పీర్జాదిగూడ, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి

యూఎల్‌బీలు[80] ప్రతి సంవత్సరం జనాభాకు ఒకే విధమైన ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా వేసిన గణాంకాలను చూపించాయి. ఈ యూఎల్‌బీలు ఎమ్ఎస్‌డబ్ల్యూని అంచనా వేయలేదని ఇది సూచిస్తుంది.

ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యూవల్, 2016 (భాగం-II) లోని సెక్షన్ 1.4.5.1.2 జనాభా పెరుగుదల అంచనాల కోసం, అంక గణిత పెరుగుదల, రేఖాగణిత పెరుగుదల, ఇంక్రిమెంటల్ పెరుగుదల మొదలైన కొన్ని పద్ధతులను అవలంబించాలని నిర్దేశిస్తుంది. ఉదాహరణకి, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యూవల్, 2016 లోని సెక్షను 1.4.3.3లో సూచించిన శాతాల ప్రకారం ఒక యూఎల్‌బీ మహబూబ్‌నగర్‌కు సంబంధించిన జనాభా పెరుగుదలను, సంబంధిత ఎమ్ఎస్‌డబ్ల్యూను ఆడిట్ అంచనా[81] వేసింది. ఆడిట్‌కు అందించిన గణాంకాలతో పోలుస్తూ పట్టిక-2.3లో వివరించడమైంది.

**పట్టిక-2.3: 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థ అందించిన జనాభా పెరుగుదల అంచనాలు, అంచనా వేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ గణాంకాలను ఆడిట్ అంచనాలతో పోలిక**

(గణాంకాలు ఎమ్‌టీ/సంవత్సరం)

| సంవత్సరం | మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థ అంచనాలు | | | ఆడిట్ అంచనాలు | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | యూఎల్‌బీ తీసుకున్న జనాభా | గత సంవత్సరం కంటే జనాభా పెరుగుదల శాతం | అంచనా వేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | ఆడిట్ లెక్కకట్టిన జనాభా | గత సంవత్సరం కంటే జనాభా పెరుగుదల శాతం | ఆడిట్ ప్రకారం తలసరి ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి గ్రాములు / రోజుకి | గత సంవత్సరం కంటే తలసరి ఎమ్ఎస్‌డబ్ల్యూలో పెరుగుదల శాతం | అంచనా వేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ |
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8= (నిలువుగడి 4* నిలువుగడి 6*365/10⁶) |
| **2017-18** | 2,17,143 | - | 28,080 | 2,66,924 | - | 378 | - | 36,827 |
| **2018-19** | 2,20,513 | 1.55 | 28,080 | 2,76,267 | 3.5 | 383 | 1.3 | 38,620 |
| **2019-20** | 2,23,481 | 1.35 | 29,520 | 2,85,936 | 3.5 | 388 | 1.3 | 40,494 |
| **2020-21** | 2,40,564 | 7.6 | 35,280 | 2,95,944 | 3.5 | 393 | 1.3 | 42,451 |
| **2021-22** | 2,54,514 | 5.8 | 38,160 | 3,06,302 | 3.5 | 398 | 1.3 | 44,496 |

మూలం: మహబూబ్‌నగర్ యూఎల్‌బీ అందించిన సమాచారం

మహబూబ్‌నగర్ యూఎల్‌బీ 2011 జనాభా లెక్కల ప్రకారం 2,17,143 జనాభాను 2017-18కి ఆధార గణాంకాలుగా తీసుకుంది. ఇది జనాభా పెరుగుదల అంచానాలలో సరైన విధానం కాదు. అంతేకాకుండా, ఆడిట్ అంచనాల ప్రకారం ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా గణాంకాలు, మహబూబ్‌నగర్ యూఎల్‌బీ అంచనాల మధ్య వ్యత్యాసం జనాభా పెరుగుదల, సంబంధిత ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనాలకు సంబంధించి మహబూబ్‌నగర్ యూఎల్‌బీ సరైన పద్ధతిని అనుసరించలేదని స్పష్టం చేస్తుంది. అదేవిధంగా, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 13 యూఎల్‌బీలు కూడా జనాభా పెరుగుదల అంచనాలను సరిగ్గా చేయనందున, ఇది ఎమ్ఎస్‌డబ్ల్యూ తప్పుడు అంచనాకు దారితీసింది.

ఆ విధంగా, జీహెచ్ఎమ్‌సీతో సహా అన్ని మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు దీర్ఘకాలిక ప్రణాళిక కోసం ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016లో నిర్దేశించిన విధంగా ఎమ్ఎస్‌డబ్ల్యూని అంచనా వేయడం గాని లేదా ఎస్ఎల్‌బీల కరదీపికలో భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ సూచించిన పద్దతికి కట్టుబడి ఘన వ్యర్థాలను అంచనా వేయడానికి సర్వేని గాని నిర్వహించలేదు.

80 కొత్తగూడెం, మంచిర్యాల, జహీరాబాదు

81 ఆధార సంవత్సరం (2011 జనాభా లెక్కలు) జనాభాను 2,17,143గా , వార్షిక వృద్ధి రేటును 3.5 శాతంగా, ఎమ్ఎస్‌డబ్ల్యూ వార్షిక పెరుగుదలను 1.3 శాతంగా తీసుకోవడమైంది (ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016లోని సెక్షను 1.4.3.3). 2011 జనాభా లెక్కల ఆధార సంవత్సరం (2,17,143) లో, ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా కోసం, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016లోని సెక్షన్ 1.4.3.3 ప్రకారం, 2,00,000 నుండి 5,00,000 వరకు జనాభా ఉన్న నగరాల్లో రోజుకి తలసరి 350 గ్రాములను రేటుగా స్వీకరించింది. ఇది 2011-12 సంవత్సరానికి 27,740 ఎమ్‌టీగా లెక్కించడమైంది

## 2.7 సేవా స్థాయి ప్రమాణాలు

భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నీటి సరఫరా, మురుగునీటి పారుదల, ఎస్‌డబ్ల్యూఎమ్, వరద నీటి నిర్వహణ వంటి నాలుగు కీలక రంగాలలో సేవలను అందించడానికి జాతీయ స్థాయిలో ఎస్ఎల్‌బిలను ఏర్పాటు చేసింది. పనితీరు, మెరుగుదలను పర్యవేక్షించడం సేవా స్థాయి ప్రమాణాల లక్ష్యం. యూఎల్‌బీలు తమ కార్యకలాపాలను మెరుగుపరచడానికి లక్ష్యం దిశగా పనితీరు విశ్లేషణను చేపట్టేందుకు ప్రమాణాలను ఒక సాధనంగా ఉపయోగించాలి. భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పనితీరు సూచికలను పర్యవేక్షించడానికి, నివేదించడం కోసం ఒక ఉమ్మడి కనీస విధివిధానాలను నిర్వచించింది. వీటిలో **అనుబంధం-2.4**లో వివరించిన విధంగా ఎస్‌డబ్ల్యూఎమ్‌కి సంబంధించి ఎనిమిది పనితీరు సూచికలు ఉన్నాయి.

మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు ప్రకటించిన 2021-22కి సంబంధించిన ఎస్ఎల్‌బీల సాధనపై ఆడిట్ పరిశీలనలను తదుపరి పేరాలలో చర్చించడం జరిగింది.

### 2.7.1 మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో నిర్దేశించిన లక్ష్యాలు, వాటి సాధన

ఈ పనితీరు సూచికలకు సంబంధించి జీహెచ్ఎమ్‌సీ అందించిన సేవా స్థాయి ప్రమాణాల ప్రకటనలను (2021-22) పట్టిక-2.4 లో చూపడమైంది.

**పట్టిక-2.4: జీహెచ్ఎమ్‌సీ ద్వారా సేవా స్థాయి ప్రమాణాల సాధన (2021-22)**

| క్రమ సంఖ్య | పనితీరు సూచిక | నిర్దేశిత ప్రమాణం (శాతంలో) | సాధించినవి (శాతంలో) |
|---|---|---|---|
| 1. | గృహ స్థాయిలో ఎస్‌డబ్ల్యూఎమ్ సేవల విస్తృతి | *100* | *100* |
| 2. | మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణలో సామర్థ్యం | *100* | *100* |
| 3. | మునిసిపల్ ఘన వ్యర్థాలను ఎంత మేరకు వేరుచెయ్యడం | *100* | *63* |
| 4. | మునిసిపల్ ఘన వ్యర్థాలను ఎంత మేరకు రికవరీ చేయడం | *80* | *85* |
| 5. | మునిసిపల్ ఘన వ్యర్థాలను ఎంత మేరకు శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించడం | *100* | *100* |
| 6. | ఘన వ్యర్థాల నిర్వహణ సేవల్లో చేసిన ఖర్చులను ఎంత మేరకు తిరిగి రాబట్టడం | *100* | *80* |
| 7. | వినియోగదారుని ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థత | *80* | *85* |
| 8. | ఘన వ్యర్థాల నిర్వహణ కోసం వినియోగదారు చార్జీల వసూలులో సమర్థత | *90* | *80* |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

**జీహెచ్ఎమ్‌సీలో:** అందించిన మేరకు సంబంధిత డేటా/సమాచారంతో జీహెచ్ఎమ్‌సీ చేసిన ఎస్ఎల్‌బీ ప్రకటనలను ఆడిట్ విశ్లేషించింది. ఈ కింది అంశాలను గమనించడమైంది:

ఎ. పేరా *4.1.1.1*లో చర్చించిన విధంగా, చెత్తను సేకరించేవారు / చెత్తను ఏరుకునేవారు ఇళ్ళ నుండి వచ్చే మునిసిపల్ ఘన వ్యర్థాలను మిశ్రమ పద్ధతిలో ప్రాథమిక సేకరణ వాహనాలకు బదిలీ చేయడం జరుగుతుంది. ఆ తర్వాత దానిని మధ్యస్థమైన నిల్వ సౌకర్యాలకు తరలించడం జరుగుతుంది. సేకరణ దశలోనే చెత్తను వేరుచేయటం కొంత మేరకు జరుగుతున్నప్పటికి, మునిసిపల్ ఘన వ్యర్థాలను మిశ్రమ పద్ధతిలోనే జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలిస్తున్నట్లు, మధ్యస్థంగా నిల్వ ఉంచే సౌకర్యాల దగ్గర కూడా వేరుచేయటం ఆచరణలో లేదని జీహెచ్ఎమ్‌సీ ధ్రువీకరించింది. అందువల్ల, ఎస్ఎల్‌బీ ప్రకటనలో 63 శాతం వాస్తవంగా సరైనది కాదు.

బి. వినియోగదారుని ఫిర్యాదుల పరిష్కారంలోని సామర్థ్యం 85 శాతంగా ఉందని జీహెచ్ఎమ్‌సీ పేర్కొన్నప్పటికీ, 2017-22 మధ్య కాలంలో ఫిర్యాదుల పరిష్కారంలో సంవత్సరాల వారీ డేటాను పరిశీలిస్తే, ఫిర్యాదుల పరిష్కారానికి నిర్దేశించిన 24 గంటల సమయం కాకుండా కనిష్ఠ సమయం 48 గంటలు తీసుకున్నారని ఆడిట్‌లో గమనించడం జరిగింది.

అంతేకాక, 2017-22 మధ్య కాలంలో జీహెచ్ఎంసీ అందుకున్న 1,41,649 ఫిర్యాదులలో[82], 2023 మే 23 నాటికి 1,35,832 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది (96 *శాతం*). మిగిలిన 5,817 ఫిర్యాదులను పరిష్కరించలేదు. అపరిష్కృతంగా ఉన్న ఈ 5,817 ఫిర్యాదులలో, పరిష్కారం కాని 3,754 (64 *శాతం*) ఫిర్యాదులు రెండేళ్లకు పైబడి ఉన్నాయి.

వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు మొదలైనటువంటి అపరిష్కృతంగా ఉన్న ఫిర్యాదులు జీహెచ్ఎంసీలోని ఇతర విభాగాలకు సంబంధించినవని, హైదరాబాదు మహానగర మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల సంస్థకి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) సంబంధించిన నీటి సరఫరా ఫిర్యాదులు తప్పుగా (తెలియక) ఆరోగ్యం, పారిశుద్ధ్యం కింద నమోదు చేయడమైందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం (2023 సెప్టెంబరు) ఇచ్చింది.

ఆడిట్‌కు అందించిన డేటా ప్రకారం, జీహెచ్ఎంసీ అందుకున్న 1,41,649 ఫిర్యాదులు, అలాగే అపరిష్కృతంగా మిగిలి ఉన్న ఫిర్యాదులతో కలిపి ఘన వ్యర్థాల నిర్వహణసేవలకు చెందినవేనన్న వాస్తవానికి ఈ సమాధానం విరుద్ధంగా ఉంది. అంతేకాక, ఎస్ఎల్బీలు ప్రకటించిన 85 *శాతం* లక్ష్యాల సాధనను ధ్రువీకరించడానికి నిర్దేశించిన విధంగా 24 గంటల్లో పరిష్కరించిన ఫిర్యాదుల సంఖ్యకు సంబంధించి రుజు పత్రాలను ఆడిట్‌కు అందించలేదు (*పేరా 7.7*).

సి. వినియోగదారు చార్జీల వసూలులో సమర్థతకు సంబంధించి, స్వంతంగా నడుపుతూ, మరమ్మతులు లాంటివి కూడా వారే నిర్వహించే స్వచ్ఛ ఆటో టిప్పర్లు (ఎస్ఏటీలు) వ్యర్థాల ఉత్పత్తిదారుల (గృహాలు) నుండి వినియోగదారు చార్జీలను వసూలు చేస్తున్నారు. అందువలన గృహ వినియోగదారుల నుండి వసూలు చేసే చార్జీల నుండి జీహెచ్ఎంసీకి ఎటువంటి ఆదాయం లేదు. వ్యర్థాల భారీ ఉత్పత్తిదారుల నుండి వసూలు చేసే వినియోగదారు చార్జీలు సాధారణ నిధి ఖాతాకి జమ చేయడం జరుగుతుంది.

సంబంధిత కాలానికి సంబంధించిన మొత్తం నిర్వహణ ఆదాయాలకు ప్రతిగా వసూలు చేసిన ప్రస్తుత సంవత్సరం రాబడుల[83] ఆధారంగా వినియోగదారు చార్జీల వసూలులో సమర్థతకు సంబంధించిన సేవా స్థాయి ప్రమాణం (ఎస్ఎల్బీ) సూచికను కొలుస్తారు (*అనుబంధం-2.4*). అయితే, ప్రస్తుత సంవత్సరం (2021-22) రాబడుల డేటా ఆడిట్‌కు అందించలేదు. అందువల్ల, వినియోగదారు చార్జీల వసూలులో సమర్థతపై జీహెచ్ఎంసీ చేసిన ఎస్ఎల్బీ ప్రకటనను ఆడిట్‌లో ధ్రువీకరించడం వీలుకాలేదు (*పేరా 3.3*).

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో:** రెండు పట్టణ స్థానిక సంస్థలు (కొత్తగూడెం, వర్ధన్నపేట) ఎస్ఎల్బీ ప్రకటనల సమాచారాన్ని ఆడిట్‌కు అందించలేదు. ఈ పనితీరు సూచికలకు సంబంధించి మిగిలిన 12 మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు[84] అందించిన ఎస్ఎల్బీల ప్రకటనల (2021-22) సారాంశాన్ని సంకలనం చేసి, **పట్టిక-2.5**లో చూపడమైంది. 2021-22 సంవత్సరానికి, పనితీరు సూచికలకు ప్రతిగా మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 12 పట్టణ స్థానిక సంస్థలు ఎస్ఎల్బీల సాధనకు సంబంధించి చేసిన వివరణాత్మక ప్రకటనలు **అనుబంధం-2.5**లో ఇవ్వడమైంది.

**పట్టిక-2.5: 2021-22 సంవత్సరానికి మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 12 పట్టణ స్థానిక సంస్థలు సాధించిన సేవా స్థాయి ప్రమాణాలు**

| క్రమ సంఖ్య | మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఎస్ఎల్బీ ప్రకటనల వివరాలు | పట్టణ స్థానిక సంస్థల సంఖ్య (సాధించిన వాటి పరిధి శాతంలో) | | | | |
|---|---|---|---|---|---|---|
| | | శూన్యం | 1 నుండి 20 వరకు | 21 నుండి 50 వరకు | 51 నుండి 80 వరకు | 81 నుండి 100 వరకు |
| 1. | గృహ స్థాయిలో ఎస్డబ్ల్యూఎమ్ సేవల విస్తృతి | *0* | *0* | *0* | *0* | *12* |
| 2. | మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణలో సామర్థ్యం | *0* | *0* | *0* | *0* | *12* |

[82] (i) వ్యర్థాల వేరుసేత జరగలేదు, (ii) నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను తొలగించడం, (iii) వీధులు ఊడ్చడం జరుగలేదు, (iv) చెత్త పారబోత, (v) చెత్తను దహనం చేయటం, (vi) చెత్తను తరలించేటప్పుడు వచ్చే ఇబ్బందికి సంబంధించిన ఫిర్యాదులు

[83] ఆ సంవత్సరంలో వచ్చిన బిల్లుల కోసం వసూలు చేసిన ఆదాయం. ఇందులో బకాయిల వసూలును మినహాయించాలి. ఎందుకంటే, బకాయిలను చేర్చడం ద్వారా అది ప్రతిబింబించే పని తీరును తారుమారు చేసే అవకాశం ఉంది

[84] బొల్లారం, చందూరు, హాలియా, కల్వకుర్తి, ఖమ్మం, ఖానాపూర్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి, జహీరాబాదు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 3. | మునిసిపల్ ఘన వ్యర్థాలను ఎంత మేరకు వేరుచెయ్యడం | *0* | *0* | *6* | *5* | *1* |
| 4. | మునిసిపల్ ఘన వ్యర్థాలను ఎంత మేరకు రికవరీ చేయడం | *1* | *0* | *1* | *9* | *1* |
| 5. | మునిసిపల్ ఘన వ్యర్థాలను ఎంత మేరకు శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించడం | *10* | *0* | *0* | *0* | *2* |
| 6. | ఘన వ్యర్థాల నిర్వహణ సేవల్లో చేసిన ఖర్చులను ఎంత మేరకు తిరిగి రాబట్టడం | *9* | *0* | *2* | *1* | *0* |
| 7. | వినియోగదారుని ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థత | *1* | | *0* | *7* | *4* |
| 8. | ఘన వ్యర్థాల నిర్వహణ కోసం వినియోగదారు చార్జీల వసూలులో సమర్థత | *5* | *0* | *0* | *1* | *6* |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర *12* పట్టణ స్థానిక సంస్థలు అందించిన సమాచారం

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో నేలపూడిక స్థలాలను గుర్తించనందున, ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్మూలన చేయట్లేదని ఆడిట్ గమనించింది. అందువల్ల సాధించాల్సిన లక్ష్యాలు ప్రమాణాల కంటే గణనీయంగా తక్కువగా ఉన్నాయి. 2021-22 సంవత్సరానికి అందించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి, సేకరణ, వేరుసేత /ప్రాసెసింగ్ డేటాకు (**అనుబంధం-**2.6, పేరా *4.1.2*) సంబంధించి మచ్చుకు తనిఖీ చేసిన 12 పట్టణ స్థానిక సంస్థలు (అనుబంధం-*2.5*) చేసిన ఎస్ఎల్‌బీ ప్రకటనల (2021-22) ఆడిట్ విశ్లేషణ కింది విధంగా ఉంది:

i. 2021-22 లో బొల్లారం పట్టణ స్థానిక సంస్థలో ఇంటింటి సేకరణలో భాగంగా హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన వాటి విస్తృతి కేవలం 14 శాతంగా ఉంటే, ఘన వ్యర్థాల నిర్వహణ సేవలను అందించటంలో 80 శాతానికి పైగా సాధించిందని సేవా స్థాయి ప్రమాణం (ఎస్ఎల్‌బీ) ప్రకటన (**పట్టిక-2.5లో క్రమ సంఖ్య.1**) చెప్పడం వాస్తవానికి విరుద్ధంగా ఉంది (పేరా *4.2.1*).

   హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైనవాటి నుండి ఎమ్ఎస్‌డబ్ల్యూ ఇంటింటి సేకరణకు చర్యలను తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 నవంబరు).

ii. ఆడిట్‌కు అందించిన డేటా ప్రకారం జహీరాబాదు యూఎల్‌బీలో వేరు చేసిన/ప్రాసెస్ చేసిన మునిసిపల్ ఘన వ్యర్థాల శాతం (మునిసిపల్ ఘన వ్యర్థాల రికవరీ మేరకు) ఒక శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ, రికవరీ చేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూకు (**పట్టిక-2.5లోని క్రమ సంఖ్య.4**) ప్రతిగా సాధించిన ఎస్ఎల్‌బీ శాతాన్ని 81 నుండి 100 శాతం మధ్య ప్రకటించడం జరిగింది. ఇది వాస్తవానికి విరుద్ధంగా ఉంది.

   అదేవిధంగా, మూడు[85] ఇతర పట్టణ స్థానిక సంస్థలలో, వేరు చేసిన/ప్రాసెస్ చేసిన మునిసిపల్ ఘన వ్యర్థాల శాతం, 50 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ (అనుబంధం-*2.6* ), సంబంధిత ఎస్ఎల్‌బీ ప్రకటనలు 51 నుండి 80 శాతం మధ్య ఉన్నాయి. ఇది కూడా వాస్తవానికి విరుద్ధంగా ఉంది.

iii. 2023 మార్చి 31 నాటికి, ఎమ్ఎస్‌డబ్ల్యూని పారిశుద్ధ్య నేలపూడికలో శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేసే ప్రక్రియ జీహెచ్ఎమ్‌సీలో మాత్రమే జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్ద జరుగుతోంది. దీనిని ఎస్‌డబ్ల్యూఎమ్‌పై సీపీసీబీకి సమర్పించిన 2021-22 వార్షిక నివేదికలో టీఎస్‌పీసీబీ కూడా ప్రస్తావించింది.

   'మునిసిపల్ ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్మూలన' సూచికకు ప్రతిగా మహబూబ్‌నగర్ యూఎల్‌బీ 80 శాతం కంటే ఎక్కువ ఎస్ఎల్‌బీని సాధించినట్లుగా ప్రకటించింది (**పట్టిక-2.5లోని క్రమ సంఖ్య.5**). అయితే, మహబూబ్‌నగర్ యూఎల్‌బీ డంపు స్థలాన్ని ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ చేసినప్పుడు పారిశుద్ధ్య నేలపూడిక స్థలం లేదని నిర్ధారణ అయ్యింది (పేరా *5.3.1*, పట్టిక-*5.6*).

   మహబూబ్‌నగర్ యూఎల్‌బీలో పారిశుద్ధ్య నేలపూడిక లేదని, ఆడిట్‌కు అందించిన డేటా తప్పు అని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది (2023 నవంబరు).

[85] బొల్లారం, ఖమ్మం, మహబూబ్ నగర్

నాగారం యూఎల్‌బీలో, తరలించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని తాత్కాలికంగా డంపు స్థలంలో నిల్వ చేయడం జరుగుతుంది (పేరా 5.3.3, పట్టిక-5.6 కూడా). అక్కడి నుండి పారిశుద్ధ్య నేలపూడికలో శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించడం కోసం జీహెచ్ఎమ్‌సీ పరిధిలో ఉన్న జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్దకు అంతిమంగా నిర్వీర్యం చేయటం కోసం గుత్తేదారు ద్వారా తరలించడం జరుగుతోంది. అందువల్ల, నాగారం యూఎల్‌బీ ప్రకటించిన ఎస్ఎల్‌బీ 80 *శాతం* కంటే ఎక్కువగా ఉందనేది (*అనుబంధం-2.5*) వాస్తవంగా సరైనది కాదు.

iv. 2021-22 సంవత్సరానికిగాను రెండు యూఎల్‌బీలు (బొల్లారం, మహబూబ్‌నగర్) అందించిన ఎస్‌డబ్ల్యూఎమ్ సేవలపై ఖర్చుని తిరిగి రాబట్టాల్సిన వివరాలు[86] చూస్తే, ఖర్చుని తిరిగి రాబట్టాల్సిన *శాతం* ఈ రెండు యూఎల్‌బీలలో వరుసగా 32.94 *శాతం*, 7.3 *శాతం*గా ఉందని ఆడిట్‌లో గమనించడమైంది. అయితే, ఎస్‌డబ్ల్యూఎమ్ సేవలకి సంబంధించి ఖర్చుని తిరిగి రాబట్టాల్సిన సూచికకు ప్రతిగా (**పట్టిక-2.5, క్రమ సంఖ్య.6**) ఈ రెండు యూఎల్‌బీలు ప్రకటించిన ఎస్ఎల్‌బీలు వరుసగా 45, 46 *శాతం*గా ఉన్నాయి (*అనుబంధం-2.5*). ఇది వాస్తవానికి విరుద్ధంగా ఉంది.

v. **పట్టిక-2.5లోని క్రమ సంఖ్య.7లోని** సూచికకు ప్రతిగా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థతకు సంబంధించి ఏడు[87] యూఎల్‌బీలు 51 నుండి 80 *శాతం* వరకు లక్ష్యసాధనని (*అనుబంధం-2.5*) ప్రకటించాయి. అయితే, 24 గంటలలోపు అందుకున్న మొత్తం ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ఫిర్యాదుల నుండి పరిష్కరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ఫిర్యాదులకు సంబంధించి రుజు పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు. 81 నుండి 100 *శాతం* వరకు (*అనుబంధం-2.5*) ప్రకటన చేసిన ఇతర నాలుగు[88] యూఎల్‌బీల విషయంలో కూడా అదే జరిగింది.

vi. ఆడిట్‌కు అందించిన ఎస్‌డబ్ల్యూఎమ్ వినియోగదారు చార్జీల సమాచారం నుండి 14 యూఎల్‌బీలు వినియోగదారు చార్జీలను వసూలు చేయడం లేదని ఆడిట్ గమనించింది. అధీకృత చెత్త సేకరణకర్తలు సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ కోసం వ్యర్థాల ఉత్పత్తిదారులు/గృహాల నుండి వినియోగదారు చార్జీలను వసూలు చేస్తున్నాయని యూఎల్‌బీలు పేర్కొన్నాయి (పేరా *3.3*).

అందువల్ల, 'ఎస్‌డబ్ల్యూఎమ్ వినియోగదారు చార్జీల వసూలులో సమర్థత' సూచికకు ప్రతిగా (**పట్టిక-2.5లోని క్రమ సంఖ్య.8**) ఒక యూఎల్‌బీ (మహబూబ్‌నగర్) ప్రకటించిన 51 నుండి 80 *శాతం*, ఆరు[89] యూఎల్‌బీలు ప్రకటించిన 81 నుండి 100 *శాతం* ఎస్ఎల్‌బీల సాధన (*అనుబంధం-2.5*) వాస్తవానికి సరైనది కాదు.

ఆ విధంగా, క్లెయిమ్‌లకు మద్దతుగా ఆడిట్‌కు రుజు పత్రాలను సమర్పించని మేరకు మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు ప్రకటించిన ఎస్ఎల్‌బీల సాధనల ఖచ్చితత్వాన్ని ఆడిట్‌లో ధ్రువీకరించడం జరుగలేదు. అంతేకాక, పైన పేర్కొన్న ఆడిట్ విశ్లేషణ/పరిశీలనలు మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 12 యూఎల్‌బీలు చేసిన ఎస్ఎల్‌బీ ప్రకటనలు విరుద్ధమైనవి మాత్రమే కాకుండా వాస్తవంగా కూడా తప్పుగా ఉన్నాయని సూచిస్తున్నాయి.

---

[86] బొల్లారం: వార్షిక (2021-22) నిర్వహణ ఆదాయం (₹0.45 కోట్లు), నిర్వహణ ఖర్చులు (₹1.366 కోట్లు). మహబూబ్‌నగర్: వార్షిక (2021-22) నిర్వహణ ఆదాయం (₹0.65 కోట్లు), నిర్వహణ ఖర్చులు (₹8.90 కోట్లు). ఎస్‌డబ్ల్యూఎమ్ సేవల్లో ఖర్చులను తిరిగి రాబట్టిన శాతాన్ని [వార్షిక నిర్వహణ ఆదాయాలు/వార్షిక నిర్వహణ ఖర్చులు]*100గా లెక్కించడం జరిగింది (ఎస్ఎల్‌బీలపై భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, కరదీపిక ప్రకారం)

[87] చందూరు, హాలియా, ఖమ్మం, ఖానాపూర్, మంచిర్యాల, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి

[88] బొల్లారం, కల్వకుర్తి, మహబూబ్‌నగర్, నాగారం

[89] బొల్లారం, చందూరు, ఖమ్మం, నాగారం, మంచిర్యాల, పీర్జాదిగూడ

## 2.8 పట్టణ స్థానిక సంస్థల బాధ్యత, జవాబుదారీతనం కేటాయింపు

చట్టాలు, నియమాల పాటింపును సజావుగా, ప్రభావవంతంగా ఉండేలా చూడడానికి నోడల్ సంస్థలు, అమలు సంస్థలను గుర్తించడం, వాటికి బాధ్యతలను, జవాబుదారీతనాన్ని కేటాయించడం చాలా అవసరం. ఎమ్ఎస్‌డబ్ల్యూ నిర్వహణకు సంబంధించి నిర్దిష్టమైన సాంకేతిక, నిర్వహణ నైపుణ్యాలను కలిగిన సిబ్బందితో కూడిన ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II) లోని సెక్షను 1.4.5.4, యూఎల్‌బీలకు గట్టిగా సిఫార్సు చేస్తోంది. ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగంలో సిబ్బందిని నియమించడానికి యూఎల్‌బీ వాటి సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను పాటించాలి.

**జీహెచ్ఎమ్‌సీలో:** జీహెచ్ఎమ్‌సీలో సిబ్బంది నమూనా సంబంధిత హేతుబద్ధీకరణ 2013[90] సంవత్సరంలో జరిగింది (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు ముందు). ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం ఒక ప్రత్యేక విభాగం ఏర్పడింది. ఎస్‌డబ్ల్యూఎమ్‌తో వ్యవహరించడానికి సిబ్బంది కొరతను తదుపరి పేరాలో చర్చించడం జరిగింది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం ఏర్పాటు, ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలను చూస్తున్న సిబ్బంది స్థితిని కింద ఇవ్వడం జరిగింది:

- పర్యావరణ ఇంజనీర్లు, పొరుగుసేవల ఏజన్సీ నుండి సాంకేతిక, పర్యవేక్షణ మద్దతుతో ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్లు నేతృత్వం వహిస్తున్నారని బొల్లారం, హాలియా, మంచిర్యాల, నాగారం, పీర్జాదిగూడ యూఎల్‌బీలు సమాధానం ఇచ్చాయి.
- ఒక పర్యావరణ ఇంజనీరు, 28 మంది పారిశుద్ధ్య జవాన్లు ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం నిమగ్నమై ఉన్నారని చందూరు యూఎల్‌బీ తెలిపింది.
- ఒక పర్యావరణ ఇంజనీరుతో ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం ఏర్పాటైనదని కల్వకుర్తి యూఎల్‌బీ తెలిపింది.
- ఒక పర్యావరణ ఇంజనీరు, ఎనిమిది మంది పారిశుద్ధ్య జవాన్లు, ఒక పారిశుద్ధ్య ఇన్స్పెక్టరు(ఇన్‌చార్జి)తో ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలను చూడటానికి ఎస్‌డబ్ల్యూఎమ్ కేంద్రం కోసం అంకితమైన సిబ్బంది ఏర్పాటైనదని కొత్తగూడెం యూఎల్‌బీ తెలిపింది.
- పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్లతో కూడిన ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం ఏర్పాటైనదని, సాంకేతిక మద్దతు కోసం ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న పర్యావరణ ఇంజనీరును కూడా నియమించినట్లు ఖమ్మం యూఎల్‌బీ తెలిపింది.
- కేటాయించిన సిబ్బంది[91] తో ఎస్‌డబ్ల్యూఎమ్ నిర్వహణని పారిశుద్ధ్యం విభాగం చూస్తుందని మహబూబ్‌నగర్ యూఎల్‌బీ తెలిపింది.
- సిబ్బంది లేమి కారణంగా ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగాన్ని ఏర్పాటు చేయలేదని వర్ధన్నపేట యూఎల్‌బీ తెలిపింది.

అంతేకాక, మిగిలిన మూడు[92] యూఎల్‌బీలలో ప్రత్యేక ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం లేనందున ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలను చూస్తున్న సిబ్బంది వివరాలను ఆడిట్‌కు అందించలేదు.

పర్యావరణ ఇంజనీరు అందిస్తున్న సాంకేతిక, పర్యవేక్షణ మద్దతుతో మునిసిపల్ ఆరోగ్య అధికారి, ఉప మునిసిపల్ ఆరోగ్య అధికారి/పారిశుద్ధ్య పర్యవేక్షకుడు/పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ నేతృత్వం వహిస్తున్న పారిశుద్ధ్య సెక్షనులు ఎస్‌డబ్ల్యూఎమ్‌తో వ్యవహరిస్తున్నాయని పురపాలక పరిపాలన కమీషనరు, సంచాలకులు (సీడీఎమ్ఏ), హైదరాబాదు తెలిపారు (2022 అక్టోబరు).

---

[90] ఎమ్ఏయూడీ (ఏ1) శాఖ జారీ చేసిన జీ.ఓ.ఎంఎస్.నం.156, తేది 2013 ఏప్రిల్ 09

[91] పర్యావరణ ఇంజనీర్ -01, పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్లు -03, ఆరోగ్య సహాయకుడు-01, పారిశుద్ధ్య జవాన్లు -18, కంపోస్టింగ్ సిబ్బంది -06

[92] ఘానాపూర్, ఎల్లారెడ్డి, జహీరాబాదు

141 యూఎల్‌బీలలో అందుబాటులో ఉన్న మొత్తం మానవ వనరుల స్థితికి (2023 జనవరి నాటికి) సంబంధించి సీడీఎమ్ఏ, హైదరాబాద్ సమర్పించిన నివేదికలో మునిసిపల్ ఆరోగ్య అధికారులు, ఉప మునిసిపల్ ఆరోగ్య అధికారి వంటి మంజూరైన పోస్టులు లేవని ఆడిట్ గమనించింది. జీహెచ్ఎమ్‌సీ మాదిరిగానే ఇతర యూఎల్‌బీలలో ప్రత్యేకంగా ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలను చూసేందుకు నిర్ణీత సిబ్బంది నమూనాతో ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయలేదు.

## 2.8.1 ఘన వ్యర్థాల నిర్వహణ కోసం మానవ వనరులు

రాష్ట్రంలోని 141 యూఎల్‌బీలలో, పారిశుద్ధ్యం-ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలకు సంబంధించిన ఎనిమిది వర్గాలలో (2023 జనవరి నాటికి) మంజూరైన 4,389 పోస్టులకు గాను, 2192 మంది సిబ్బంది పని చేస్తున్నారు. పట్టిక-2.6లో వివరించిన విధంగా మొత్తంగా 50 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

**పట్టిక-2.6: 141 యూఎల్‌బీలలో పారిశుద్ధ్యం-ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలకు సంబంధించి మంజూరైన పోస్టులు, పనిచేస్తున్న సిబ్బంది తోపాటు ఖాళీగా ఉన్న పోస్టులు ( జీహెచ్ఎమ్‌సీ మినహాయించి)**

| క్రమ సంఖ్య | పోస్టు పేరు | మంజూరైన పోస్టులు | పనిచేస్తున్న సిబ్బంది (పీఐపీ) | ఖాళీలు |
|---|---|---|---|---|
| 1. | పర్యావరణ ఇంజనీరు | 22 | 07 | 15 |
| 2. | ఆరోగ్య సహాయకుడు | 144 | 70 | 74 |
| 3. | మునిసిపల్ ఆరోగ్య ఇన్‌స్పెక్టరు | 02 | 02 | 0 |
| 4. | ప్రజారోగ్య కార్మికులు | 3,768 | 1,906 | 1,862 |
| 5. | పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టరు | 101 | 59 | 42 |
| 6. | పారిశుద్ధ్య జవాన్ | 314 | 137 | 177 |
| 7. | పారిశుద్ధ్య మేస్త్రీ | 25 | 06 | 19 |
| 8. | పారిశుద్ధ్య పర్యవేక్షకుడు | 13 | 05 | 08 |
| **మొత్తం** | | **4,389** | **2,192** | **2,197** |

*మూలం: సీడీఎమ్ఏ అందించిన సమాచారం*

**జీహెచ్ఎమ్‌సీలో:** కింద మంజూరైన పోస్టులతో ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. 2022 మార్చి31 నాటికి మంజూరైన పోస్టులకు ప్రతిగా పని చేస్తున్న సిబ్బందిని పట్టిక-2.7లో ఇవ్వడమైంది.

**పట్టిక-2.7: జీహెచ్ఎమ్‌సీలోని ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగంలో 2022 మార్చి 31 నాటికి మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బంది, ఖాళీగా ఉన్న పోస్టులను చూపుతున్న వివరణ**

| క్రమ సంఖ్య | పోస్టు పేరు | మంజూరీ చేసిన పోస్టుల సంఖ్య | పని చేస్తున్న సిబ్బంది | ఖాళీగా వున్న పోస్టులు |
|---|---|---|---|---|
| 1. | పర్యవేక్షక ఇంజనీరు | 1 | 1 | 0 |
| 2. | కార్య నిర్వాహక ఇంజనీర్లు | 8 | 3 | 5 |
| 3. | ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు | 34 | 18 | 16 |
| 4. | సహాయక కార్య నిర్వాహక ఇంజనీర్లు/ సహాయక ఇంజనీర్లు | 36 | 28 | 8 |
| 5. | సూపరింటెండెంట్ | 1 | 1 | 0 |
| 6. | సీనియర్ అసిస్టెంట్ | 2 | 0 | 2 |
| 7. | జూనియర్ అసిస్టెంట్ | 2 | 0 | 2 |
| **మొత్తం** | | **84** | **51** | **33** |

మూలం : జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

పట్టిక-2.7లో చూపిన విధంగా, ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగంలో మొత్తం మీద 39 శాతం ఖాళీలు ఉన్నట్లుగా గమనించడం జరిగింది. కార్య నిర్వహక ఇంజనీర్లు (ఈఈ), ఉప కార్య నిర్వహక ఇంజనీర్లు (డీఈఈ) లాంటి పర్యవేక్షక సిబ్బందిలో ఖాళీలు 40 శాతానికిపైగా ఉన్నాయి. సహాయక సిబ్బంది హోదాలో ఉన్న సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పదవుల్లో ఖాళీలు 100 శాతంగా ఉన్నాయి.

ప్రతి 30 సర్కిళ్ళకు ఒక డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎమ్)ని, 6 జోన్‌లలో ప్రతి జోనుకు ఒక ఈఈ (ఎస్‌డబ్ల్యూఎమ్), ప్రధాన కార్యాలయంలో సహాయక సిబ్బందిని నియమించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో, ప్రత్యేకంగా మంజూరైన సిబ్బంది, పని చేస్తున్న సిబ్బందితో కూడిన ప్రత్యేక విభాగం ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం లేదు (పేరా *2.8*). పారిశుధ్య విభాగం సిబ్బందే పారిశుధ్యం, ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలను రెండింటినీ చూసుకుంటున్నారు.

## 2.9 సామర్థ్యం పెంపుదల

ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని, నియమం 11(ె), ఘన వ్యర్థాలను నిర్వహించటం, వాటిని వేరుచేయడం, తరలించటం లేదా మూలం వద్దే అటువంటి వ్యర్థాలను ప్రాసెస్ చేయటానికి సంబంధించి రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఏర్పాట్లు చేయాలని నిర్దేశిస్తుంది. నియమాలు 15(ఎల్) మరియు 15(జెడ్‌సీ) ప్రకారం యూఎల్‌బీలు ఈ కింది వాటిని చేయాలి -

- చెత్తను ఏరుకునేవారికి/ వ్యర్థాల సేకరణ కర్తలకు ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణను అందించాలి.
- వేరుచేసిన చెత్తను ఇంటింటినుంచీ సేకరించడం, ప్రాథమిక, ద్వితీయ స్థాయిలో వేరు చేసిన వ్యర్థాలను ప్రాసెసింగ్ లేదా నిర్వీర్యం చేసే సదుపాయానికి తరలించే సమయంలో కాంట్రాక్టు కార్మికులు, సూపర్‌వైజర్‌లతోపాటు కార్మికులకు వ్యర్థాల గురించి అవగాహన కల్పించటం.

అంతేకాకుండా, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షన్ 1.4.5.5, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్‌లో సామర్థ్యం పెంపొందించడానికి సంబంధించిన విధానంలో కేవలం సాంకేతికతపై మాత్రమే కాకుండా పాలన, ఆర్థిక చేయూత, ప్రణాళికలు తయారు చేయటం, మెరుగైన సేవలు అందించటం లాంటి వివిధ అంశాలపైన కూడా దృష్టిపెట్టాలి. ఇంకా, ఈ వివిధ అంశాల మీద వాటాదారులకు అనగా, (i) ఎన్నికోబడిన ప్రతినిధులు, (ii) సీనియర్ అధికారులు, (iii) సేకరణ సిబ్బంది, (iv) తరలింపు సిబ్బంది, (v) ఎన్‌జీఓలు/సీబీఓలు, (vi) ప్రాసెసింగ్ కేంద్రంలోని సిబ్బందికి అవసరమైన శిక్షణను, **అనుబంధం-2.7**లో వివరించిన విధంగా ఇవ్వాలి.

**రాష్ట్ర ప్రభుత్వం:** 2020 నుండి 2022 సంవత్సరాలకు సంబంధించి 141 యూఎల్‌బీలకు స్వచ్ఛ సర్వేక్షణ్[93] పై వర్క్‌షాపు ఏర్పాటు చేయడమైందని సీడీఎమ్ఏ సమాధానం (2023 మే) ఇచ్చారు.

అయితే, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లో నిర్దేశించినప్పటికీ, ఘన వ్యర్థాల నిర్వహణ, వేరుసేత, తరలింపులో లేదా అటువంటి వ్యర్థాలను మూలం వద్దే ప్రాసెస్ చేయడంలో స్థానిక సంస్థల సిబ్బందికి నిర్దిష్టమైన సామర్థ్యం పెంపుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు.

**జీహెచ్ఎమ్‌సీలో:** 2017-21 మధ్యకాలంలో పర్యావరణ నిపుణుడు, స్థానిక సంక్షేమ సంఘాలు, ఎన్‌జీఓల భాగస్వామ్యంతో శిక్షణలు/అవగాహన సదస్సులు/వర్కుషాపులను నిర్వహించినట్లుగా జీహెచ్ఎమ్‌సీ తెలిపింది. అయితే, మాన్యువల్ నిబంధనల ప్రకారంపైన పేర్కొన్న భాగస్వాములకు నిర్వహించిన నిర్దిష్ట శిక్షణలకు సంబంధించిన వివరాలను ఆడిట్‌కు సమర్పించలేదు.

నిర్వహించిన శిక్షణ వివరాలను ఆడిట్ సమయంలో అందించామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023సెప్టెంబరు). అయితే, ఆడిట్‌లో లేవనెత్తిన విధంగా (**అనుబంధం-2.7**), మాన్యువల్ నిబంధనల ప్రకారం శిక్షణను నిర్వహించనందుకు నిర్దిష్ట సమాధానం ఇవ్వలేదు.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** 2017-22 మధ్య కాలంలో ఐదు[94] యూఎల్‌బీలు ఎస్‌డబ్ల్యూఎమ్‌పై శిక్షణలు నిర్వహించలేదని ఆడిట్ గమనించింది. ఇతర తొమ్మిది[95] యూఎల్‌బీలు వేరుసేత, చెత్త పారబోత, ఇంటి వద్దే కంపోస్టింగ్ చేయడం, చెత్తని తరలించటం, ప్రాసెస్ చేయటం, చెత్త నుండి కంపోస్టు తయారు చేయడానికి సంబంధించిన కోర్సులపై శిక్షణను నిర్వహించినట్లుగా పేర్కొన్నాయి.

---

[93] దేశంలోని పట్టణ ప్రాంతాలను వాటి పరిశుభ్రత స్థాయిలపై, స్వచ్ఛతా మిషన్ కార్యక్రమాలను సకాలంలో, వినూత్న పద్ధతిలో క్రియాత్మక అమలు కోసం భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓహెచ్‌యూఏ) స్వచ్ఛ సర్వేక్షణ్ అనే వార్షిక ర్యాంకింగ్ కసరత్తుని చేపట్టింది.

[94] బొల్లారం, చండూరు, కల్వకుర్తి, నాగారం, వర్ధన్నపేట

[95] హాలియా, ఖమ్మం, ఖానాపూర్, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి, జహీరాబాదు

వాటాదారులకు పాలన, ఆర్థిక, ప్రణాళిక తయారీపై సామర్థ్యం పెంపుదల నిర్వహించలేదని ఆడిట్ గమనించింది. అంతేకాకుండా, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II) లోని సెక్షను 1.4.5.5, నియమాలు 15(ఎల్), 15(జెడ్‌సి)లో నిర్దేశించిన విధంగా మచ్చుకు తనిఖీ చేసిన అన్ని యూఎల్‌బీలలో నిర్దిష్ట వాటాదారుల కోసం నిర్దేశించిన (*అనుబంధం-2.7*) శిక్షణ, సామర్థ్యం పెంపుదల కార్యకలాపాలు నిర్వహించలేదు. అందువల్ల, మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు చేపట్టిన సామర్థ్యం పెంపుదలను, సామర్థ్యం పెంపుదలకు సంబంధించి అందరు వాటాదారుల విస్తృతితో పోల్చినప్పుడు లోటుపాట్లు ఉన్నట్లుగా కనుగొనడం జరిగింది.

బొల్లారం, కల్వకుర్తి, నాగారం యూఎల్‌బీలు ఎస్‌డబ్ల్యూఎమ్‌పై శిక్షణ ఇచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 నవంబరు). అయితే, ఎలాంటి ఆధార పత్రాలను ఆడిట్‌కు అందించలేదు. ఎస్‌డబ్ల్యూఎమ్‌పై సామర్థ్యాన్ని పెంచడం కోసం శిక్షణను నిర్వహించలేదని కూడా వర్ధన్నపేట యూఎల్‌బీ తెలిపింది.

## 2.10 సారాంశం

2018 సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఘన వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర విధాన పత్రంలో ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల పర్యవేక్షణ, మూల్యాంకనం విషయంలో టీఎస్‌పీసీబీకి, ఎస్‌డబ్ల్యూఎమ్‌లో పాల్గొన్న యూఎల్‌బీల సిబ్బందికి ఖచ్చితమైన పాత్రలు, బాధ్యతలను నిర్దేశించలేదు. 3ఆర్‌ను (తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం) అవలంబించడం ద్వారా యూఎల్‌బీలలో ఘన వ్యర్థాలను తగ్గించే ప్రభావవంతమైన పద్ధతులను రాష్ట్ర విధాన పత్రంలో ప్రస్తావించలేదు. ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకి చెందిన ఎస్ఎల్‌బీ కరదీపికలో ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా కోసం సర్వేలు తప్పనిసరిగా నిర్వహించాలని చెప్పినప్పటికీ, మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలు 2017-22 మధ్యకాలంలో ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా సర్వేలు నిర్వహించలేదు. జీహెచ్ఎమ్‌సీ, ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా కోసం తక్కువ స్థాయి విశ్వసనీయతను కలిగి ఉన్న తలసరి అంచనాలను అనుసరించింది. మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అనుసరిస్తున్న తలసరి ఆధారిత అంచనా కూడా నమ్మదగినది కాదు. జీహెచ్ఎమ్‌సీలో ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం ఏర్పాటు చేసినప్పటికీ, పర్యవేక్షణ, సహాయక సిబ్బంది కేడర్‌లలో 40 శాతం కంటే ఎక్కువ ఖాళీలు ఉన్నాయి. మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఎస్‌డబ్ల్యూఎమ్ సెల్/విభాగం ఏర్పాటు చేయలేదు. మచ్చుకు తనిఖీ చేసిన అన్ని యూఎల్‌బీలు ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలను సిద్ధం చేయలేదు. దీని వలన యూఎల్‌బీలు ఎస్‌డబ్ల్యూఎమ్‌కి క్రమబద్ధమైన విధానాన్ని అవలంబించే అవకాశాన్ని కోల్పోయాయి.

## 2.11 సిఫార్సులు

*(i)* *రాష్ట్ర విధానంలో టీఎస్‌పీసీబీకి, యూఎల్‌బీలలోని సిబ్బందికి ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల పర్యవేక్షణ, మూల్యాంకనంకు సంబంధించి ఖచ్చితమైన పాత్రలు, బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాలి.*

*(ii)* *రాష్ట్ర ప్రభుత్వం 3ఆర్‌ల విధానం (తగ్గించడం, పునర్వినియోగం, రీసైకిల్) అవలంబించడం ద్వారా వ్యర్థాలను తగ్గించడానికి, గృహ కంపోస్టింగ్‌ను ఆచరించేలా పౌరులను ప్రోత్సహించాలి.*

*(iii)* *మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఎస్ఎల్‌బీ కరదీపికలో సూచించిన పద్ధతి ప్రకారం మునిసిపల్ ఘన వ్యర్థాల అంచనా కోసం పట్టణ స్థానిక సంస్థలు నిర్ణీత కాలవ్యవధులలో సర్వేలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలి.*

*(iv)* *ఘన వ్యర్థాల నిర్వహణకి క్రమబద్ధమైన విధానం కోసం దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలను సిద్ధం చేయడానికి, అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ప్రణాళిక చేయడం కోసం పట్టణ స్థానిక సంస్థలకు అవసరమైన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలి.*

# అధ్యాయం III

# ఆర్థిక నిర్వహణ

## 3.1 ప్రభావవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ కోసం నిధుల అవసరాన్ని అంచనా వేయడం

పురపాలక అధికారులు మూలధన పెట్టుబడులు, ఘన వ్యర్థాల నిర్వహణ సేవల కోసం వార్షిక బడ్జెటులో తగినన్ని నిధులను కేటాయించాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II) లోని సెక్షన్ 1.4.1.4, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని నిబంధన 15(ఎక్స్) నిర్దేశిస్తున్నాయి. ఈ నిబంధనల ప్రకారం, స్థానిక సంస్థ ఎస్‌డబ్ల్యూఎమ్, ఇతర తప్పనిసరి విధులకు అవసరమైన నిధులను సమకూర్చిన తర్వాత మాత్రమే స్థానిక సంస్థ విచక్షణాత్మక విధులకు సంబంధించి నిధులు కేటాయించడమైందని నిర్ధారించిన తరువాత వారు దీన్ని చేయాలి.

'కాపెక్స్' (మూలధన వ్యయం), 'ఒపెక్స్' (నిర్వహణ వ్యయం) సంబంధించి "ఎస్‌డబ్ల్యూఎమ్" పద్దు కింద అన్ని యూఎల్‌బీలు ప్రత్యేక బడ్జెటు కేటాయింపులను చేయాలని రాష్ట్ర విధానంలోని పేరా 6.16 నిర్దేశిస్తుంది. ఆమోదం పొందిన బడ్జెటు మొత్తాన్ని ప్రత్యేకంగా ఎస్‌డబ్ల్యూఎమ్ అమలు కోసం ఉపయోగించాలి.

### 3.1.1 ఘన వ్యర్థాల నిర్వహణ కోసం బడ్జెటు కేటాయింపు, వ్యయం

**జీహెచ్ఎమ్‌సీలో:** జీహెచ్ఎమ్‌సీలో 2017-18 నుండి 2021-22 మధ్యకాలంలో మొత్తం బడ్జెటు కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్‌పై వ్యయం వివరాలను పట్టిక-3.1లో చూపడమైంది.

**పట్టిక-3.1: జీహెచ్ఎమ్‌సీలో సంవత్సరాల వారీగా మొత్తం బడ్జెటు కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్‌పై వ్యయం వివరాలు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | మొత్తం బడ్జెటు | కేటాయించిన బడ్జెటు | | వ్యయం (ఎస్‌డబ్ల్యూఎమ్) | | మొత్తం వ్యయం |
|---|---|---|---|---|---|---|
| | | ఎస్‌డబ్ల్యూఎమ్ | ఇతరాలు | రెవెన్యూ | క్యాపిటల్ | |
| **2017-18** | 5,643 | 293 | 5,350 | 151 | 153 | 304 |
| **2018-19** | 6,077 | 373 | 5,704 | 187 | 185 | 372 |
| **2019-20** | 6,150 | 354 | 5,796 | 190 | 183 | 373 |
| **2020-21** | 5,380 | 427 | 4,953 | 182 | 205 | 387 |
| **2021-22** | 5,600 | 377 | 5,223 | 214 | 258 | 472 |
| **మొత్తం** | **28,850** | **1,824** | **27,026** | **924** | **984** | **1,908** |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం హైదరాబాదు మహానగర పాలక సంస్థ మొత్తం బడ్జెటులో 6.3 శాతం కేటాయించింది. రాయితీ ఒప్పందం (పేరా *2.6.1*) ప్రకారం, రాయితీ సంస్థ ద్వారా ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రాజెక్టు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడమైంది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** 2017-18 నుండి 2021-22 వరకు మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలలో మొత్తం బడ్జెటు కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం బడ్జెటు కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్‌పై వ్యయం వివరాలను పట్టిక-3.2లో చూపడమైంది.

పట్టిక-3.2: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో సంవత్సరాల వారీగా మొత్తం బడ్జెటు కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్‌పై వ్యయం వివరాలు

(₹ కోట్లలో)

| సంవత్సరం | మొత్తం బడ్జెటు కేటాయింపు | బడ్జెటు కేటాయింపు | | వ్యయం (ఎస్‌డబ్ల్యూఎమ్) | | మొత్తం వ్యయం |
|---|---|---|---|---|---|---|
| | | ఎస్‌డబ్ల్యూఎమ్ | ఇతరాలు | రెవెన్యూ | క్యాపిటల్ | |
| 2017-18 | 72 | 14 | 58 | 11 | 2 | 13 |
| 2018-19 | 100 | 9 | 91 | 8 | 2 | 10 |
| 2019-20 | 142 | 11 | 131 | 10 | 5 | 15 |
| 2020-21 | 142 | 21 | 121 | 14 | 16 | 30 |
| 2021-22 | 171 | 21 | 150 | 16 | 13 | 29 |
| **మొత్తం** | **627** | **76** | **551** | **59** | **38** | **97** |

*మూలం: సీడీఎమ్ఏ, హైదరాబాదు అందించిన సమాచారం*

మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు మొత్తం బడ్జెటులో కేవలం 12 *శాతం* మాత్రమే ఎస్‌డబ్ల్యూఎమ్‌కి కేటాయించాయని పైన పట్టిక-3.2 నుండి గమనించవచ్చు.

అంతేకాక, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో 50 *శాతం* కంటే తక్కువ వ్యర్థాలు ప్రాసెస్ అయ్యాయి. మిగిలిన ఘన వ్యర్థాలలో ఎక్కువ భాగం డంపు స్థలాలలో పారబోయడం జరిగింది (పేరా *5.3, పట్టిక-5.5*). 14 యూఎల్‌బీలలో తగిన శుద్ధి/ప్రాసెసింగ్ సదుపాయాల కోసం ప్రణాళిక, బడ్జెటు లేకపోవడంతో, 50 *శాతానికి* పైగా ప్రాసెస్ చేయని ఎమ్ఎస్‌డబ్ల్యూని బహిరంగ డంపు స్థలాలకు తరలించడంతో, ఆ ప్రాంతంలో ఆరోగ్య, పర్యావరణ ప్రమాదాలకు ఆస్కారం ఉంది.

అందువల్ల, ఘన వ్యర్థాల నిర్వహణ సేవల కోసం మూలధన పెట్టుబడులకు తగినన్ని నిధులను యూఎల్‌బీలు కేటాయించలేదు. మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలు, ఎస్‌డబ్ల్యూఎమ్ నిర్వహణను జీహెచ్ఎమ్‌సీ తరహాలో శాస్త్రీయంగా చేపట్టలేదు. మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలు, ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రాసెసింగ్ కోసం ప్రైవేట్ ఏజెన్సీలను నియమించుకునే ప్రయత్నాలు జరిగాయని సూచించడానికి ఎటువంటి రికార్డులను ఆడిట్‌కు సమర్పించలేదు.

## 3.1.2 స్వచ్ఛ భారత్ మిషన్-పట్టణ కింద అందుకున్న నిధులు, వాటి వినియోగం

భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తన ప్రధాన పథకమైన స్వచ్ఛ భారత్ మిషన్-పట్టణ (ఎస్‌బీఎమ్-యు) ఫేజ్-Iను 2014 అక్టోబరులో ప్రారంభించింది. దాని ఆరు అంశాలలో[96] ఎస్‌డబ్ల్యూఎమ్ ఒకటి. ఎస్‌డబ్ల్యూఎమ్ అంశానికి సంబంధించి నిధుల నమూనాలో 25 *శాతం* కేంద్ర వాటా, 75 *శాతం* రాష్ట్రం / పీపీపీ / యూఎల్‌బీ (తప్పనిసరి రాష్ట్ర వాటా 5 *శాతంతో*) వాటా ఉంది. దీనిని 35 *శాతం* కేంద్ర వాటాగా, 65 *శాతం* రాష్ట్ర వాటాగా సవరించడమైనది (2017 జనవరి). 2017-22 సంవత్సరాల్లో ఎస్‌బీఎమ్-యు, ఫేజ్-1 కింద రాష్ట్రం అందుకున్న నిధుల వివరాలు, ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం కేటాయింపులు, దానిపై చేసిన వ్యయం పట్టిక-3.3లో ఇవ్వడమైంది.

[96] (i) గృహ మరుగుదొడ్లుతో పాటు అపరిశుభ్రమైన మరుగుదొడ్లను పోర్-ఫ్లష్ మరుగుదొడ్లుగా మార్చడం, (ii) సామాజిక మరుగుదొడ్లు, (iii) ప్రజా మరుగుదొడ్లు, మూత్రశాలలు, (iv) ఘన వ్యర్థాల నిర్వహణ, (v) ఐఈసీ, ప్రజలకు అవగాహన, (vi) సామర్థ్యం పెంపొందించడం, పరిపాలన, కార్యాలయ ఖర్చులు (ఏ అండ్ ఓఈ)

పట్టిక-3.3: 2017-22 సంవత్సరాల్లో స్వచ్ఛ భారత్ మిషన్-పట్టణ, ఫేజ్-1 కింద రాష్ట్రం అందుకున్న నిధుల వివరాలు, ఘన వ్యర్థాల నిర్వహణ కోసం చేసిన కేటాయింపులు, దానిపై చేసిన వ్యయం వివరాలు

(₹ కోట్లలో)

| సంవత్సరం | ఎస్‌డబ్ల్యూఎమ్ కింద అందుకున్న నిధులు | | ఎస్‌డబ్ల్యూఎమ్ కింద అందుకున్న మొత్తం నిధులు | ఎస్‌డబ్ల్యూఎమ్ అంశం కోసం కేటాయింపు | | ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం మొత్తం కేటాయింపు (మొత్తం అందుకున్న నిధులలో శాతం) | వ్యయం | ముగింపు నిల్వ |
|---|---|---|---|---|---|---|---|---|
| | కేంద్ర వాటా | రాష్ట్ర వాటా | | కేంద్ర వాటా | రాష్ట్ర వాటా | | | |
| 2017-18 | 30 | 72 | 102 | 27 | 50 | 77 (*75*) | వివరాలు అందించ లేదు | వివరాలు అందించ లేదు |
| 2018-19 | 20 | 36 | 56 | 20 | 36 | 56 (*100*) | | |
| 2019-20 | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం | | |
| 2020-21 | 130 | 239 | 369 | 111 | 207 | 318 (*86*) | | |
| 2021-22 | 54 | 97 | 151 | 36 | 65 | 101(*67*) | | |
| మొత్తం | 234 | 444 | 678 | 194 | 358 | 552 (*81*) | | |

మూలం: సీడీఎమ్ఏ అందించిన సమాచారం

**జీహెచ్ఎమ్‌సీలో:** 2021-22 సంవత్సరంలో సీడీఎమ్ఏ, హైదరాబాదు నుండి 2017-22 కాలానికి సంబంధించి ఎస్‌బీఎమ్-యు కోసం కేంద్రం వాటాగా ₹76.33 కోట్లు అందిందని, ఆ నిధులను ఎస్ఏటీల కొనుగోలుకు, జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో మూత వేయడానికి, కలుషిత ద్రావణి శుద్ధి కోసం ఉపయోగించడం జరిగిందని జీహెచ్ఎమ్‌సీ తెలియజేసింది (2023 జూలై). అయితే, సంబంధిత రాష్ట్ర వాటాను విడుదల చేయలేదని ఆడిట్‌లో గమనించడమైనది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** 2017-18 నుండి 2021-22 వరకు ఎస్‌బీఎమ్-యు, ఫేజ్-I కోసం మొత్తం నిధుల కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్ అంశానికి కేటాయింపు, ఎస్‌డబ్ల్యూఎమ్‌పై ఖర్చుల వివరాలు పట్టిక-3.4లో చూపడమైంది.

పట్టిక-3.4: 2017-22 సంవత్సరాలలో ఎస్‌బీఎమ్-యూ, ఫేజ్-I కింద మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలు అందుకున్న నిధులు, ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం కేటాయింపు, దాని కోసం చేసిన వ్యయం వివరాలు

(₹ కోట్లలో)

| సంవత్సరం | అందుకున్న నిధులు | | అందుకున్న మొత్తం నిధులు | ఎస్‌డబ్ల్యూఎమ్ అంశం కోసం కేటాయింపు | ఎస్‌డబ్ల్యూఎమ్ అంశంపై వ్యయం | ముగింపు నిల్వ (ఎస్‌డబ్ల్యూఎమ్) |
|---|---|---|---|---|---|---|
| | భారత ప్రభుత్వం | రాష్ట్రం | | | | |
| 2017-18 | 4 | 2 | 6 | 1 | 0.6 | 0.4 |
| 2018-19 | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం |
| 2019-20 | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం | శూన్యం |
| 2020-21 | 6 | 16 | 22 | 17 | 11 | 6 |
| 2021-22 | 7 | 11 | 18 | 13 | 8 | 5 |
| మొత్తం | 17 | 29 | 46 | 31 | 19.6 | 11.4 |

మూలం: సీడీఎమ్ఏ,హైదరాబాదు అందించిన సమాచారం

మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలలో, ఎస్‌డబ్ల్యూఎమ్ అంశానికి కేటాయించిన మొత్తం ₹31 కోట్లకు గానూ 63 శాతం ఖర్చుకాగా, 2022 మార్చి 31 నాటికి 37 శాతం నిధులు వినియోగించకుండా మిగిలిపోయాయి.

2018-19లో, రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డబ్ల్యూఎమ్ అంశం కోసం రాష్ట్రంలోని యూఎల్‌బీలకు ₹56 కోట్లు (పట్టిక-*3.3*) విడుదల చేసింది. అయితే, ఈ 14 యూఎల్‌బీలకు ఆ సంవత్సరానికి నిధులు కేటాయించలేదు, తద్వారా ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం అవసరమైన నిధులను అవి కోల్పోయాయి.

## 3.2 కేంద్ర సాయాన్ని కోల్పోవడం

పద్నాల్గవ ఆర్థిక సంఘం (ఎఫ్ఎఫ్‌సీ) సిఫార్సులలోని పేరాలు 9.70, 9.71 ప్రకారం భారత ప్రభుత్వం యూఎల్‌బీలకు ప్రాథమిక గ్రాంట్లు (బీజీ), పనితీరు గ్రాంట్లు (పీజీ) కేటాయించాలని నిర్దేశిస్తున్నాయి. ప్రాథమిక గ్రాంటు అనేది యూఎల్‌బీలకు కేటాయించిన ప్రాథమిక విధుల నిర్వర్తించడంలో షరతులు లేని మద్దతును అందించే చర్య. పనితీరు

గ్రాంటుకి అర్హత పొందేందుకు, యూఎల్‌బీలు, క్లెయిము చేయాలనుకుంటున్న సంవత్సరాని కంటే ముందు రెండు సంవత్సరాలకి సంబంధించిన ఆడిట్ పూర్తయిన వార్షిక పద్దులను (10 శాతం పరిగణన) సమర్పించాలి. ఆడిట్ పూర్తయిన పద్దులలో ప్రతిబింబించిన విధంగా, ఇది మునుపటి సంవత్సరం కంటే సొంత రాబడిలో పెరుగుదలను (40 శాతం పరిగణన) కూడా చూపవలసి ఉంటుంది. అదనంగా, యూఎల్‌బీలు అవసరమైన నాలుగు సేవలకు సంబంధించి ఎల్ఎల్‌బీలను ప్రచురించాలి (50 శాతం పరిగణన) అవి (i) నీటి సరఫరా విస్తృత నిష్పత్తి (15 శాతం పరిగణన), (ii) రెవెన్యూయేతర నీటి సరఫరాలో తగ్గింపు (15 శాతం పరిగణన), (iii) ప్రజా/సామాజిక మరుగుదొడ్లకు నీటి సరఫరా విస్తృతి (10 శాతం పరిగణన), (iv) ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్మూలించడం (10 శాతం పరిగణన).

రాష్ట్రానికి సిఫార్సు చేసిన ఎఫ్ఎఫ్‌సీ గ్రాంట్లు, రాష్ట్రం అందుకున్నవి, వాటిలో కొరత వివరాలను పట్టిక-3.5లో ఇవ్వడమైనది.

**పట్టిక-3.5: 2017-22 మధ్యకాలంలో రాష్ట్రానికి సిఫార్సు చేసిన ఎఫ్ఎఫ్‌సి గ్రాంట్లు, రాష్ట్రం అందుకున్నవి మరియు వాటిలో కొరత వివరాలు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | సిఫార్సు చేసిన గ్రాంట్లు | | | అందిన గ్రాంట్లు | | | గ్రాంట్ల కొరత | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | బీజీ | పీజీ | మొత్తం | బీజీ | పీజీ | మొత్తం | బీజీ | పీజీ | మొత్తం |
| **2017-18** | 520 | 150 | 670 | 475 | 126 | 601 | 45 | 24 | 69 |
| **2018-19** | 602 | 171 | 773 | 532 | శూన్యం | 532 | 70 | 171 | 241 |
| **2019-20** | 813 | 224 | 1,037 | 779 | శూన్యం | 779 | 34 | 224 | 258 |
| **2020-21** | 889 | శూన్యం | 889 | 889 | శూన్యం | 889 | శూన్యం | శూన్యం | శూన్యం |
| **2021-22** | 672 | శూన్యం | 672 | 672 | శూన్యం | 672 | శూన్యం | శూన్యం | శూన్యం |
| **మొత్తం** | **3,496** | **545** | **4,041** | **3,347** | **126** | **3,473** | **149** | **419** | **568** |

మూలం: సీడీఎమ్ఏ, హైదరాబాదు అందించిన సమాచారం

పైన పట్టిక-3.5లో చూపిన విధంగా, సిఫార్సు చేసిన మొత్తం పనితీరు గ్రాంట్లలో, అందుకున్న పనితీరు గ్రాంట్ల కొరత 77 శాతంగా ఉంది, కేంద్ర సాయంలో ₹568 కోట్లు (బీజీ: ₹149 కోట్లు + పీజీ: ₹419 కోట్లు) కోల్పోవడం జరిగింది. ఇతర తప్పనిసరి షరతులతోపాటు ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్మూలించడంతో సహా నాలుగు ప్రాథమిక ఆవశ్యక సేవలకు సంబంధించిన ఎస్ఎల్‌బీలను సాధించకపోవడం దీనికి కారణం.

## 3.3 ఘన వ్యర్థాల నిర్వహణ కోసం వినియోగదారు చార్జీల విధింపు, వసూలు

స్థానిక సంస్థలు ఎప్పటికప్పుడు సముచితంగా వినియోగదారు రుసుమును నిర్ణయించి, ఆ రుసుమును స్వయంగా లేదా అధీకృత సంస్థ ద్వారా వ్యర్థాల ఉత్పత్తిదారుల నుండి వసూలు చేయాలని ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నిబంధన 15(ఎఫ్) నిర్దేశిస్తుంది.

వినియోగదారు రుసుము, వ్యర్థాల ఉత్పత్తిదారులు ఉత్పత్తి చేసే వ్యర్థాల పరిమాణానికి, అందించే సేవల స్థాయికి అనుపాతంగా ఉండాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యూవల్, 2016లోని సెక్షన్ 1.4.5.6.3 నిర్దేశిస్తుంది. వాణిజ్య, సంస్థాగత, పారిశ్రామిక సంస్థలతో పోలిస్తే కుటుంబాలు చాలా తక్కువ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాయి; కుటుంబాలలో, ధనిక కుటుంబాలతో పోలిస్తే పేదలు తక్కువ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తారు. అందువల్ల, వ్యర్థాల ఉత్పాదక సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ వర్గాల వ్యర్థాల ఉత్పత్తిదారులకు వేరు వేరు రేట్లు సూచించాల్సిన అవసరం ఉందని మాన్యూవల్ ఆదేశిస్తుంది.

**జీహెచ్ఎమ్‌సీలో:** జీహెచ్ఎమ్‌సీ పరిధిలో వినియోగదారు రుసుమును ప్రతి ఇంటికి నెలకు కనీసం ₹50గా, మురికివాడల్లో నివసించే వారికి నెలకు ₹25గా జీహెచ్ఎమ్‌సీ ప్రకటన చేసింది (2016 సెప్టెంబరు). ఈ వినియోగ రుసుములు టోకు (హోల్‌సేల్) ధరల సూచిక ఆధారంగా వార్షిక పెరుగుదలతో ప్రతిపాదించారు. వ్యర్థాలను భారీగా ఉత్పత్తి చేసేవారికి

(బీడబ్ల్యూజీలు)[97] సంబంధించి, రేటును కిలోకు ₹2.25గా నిర్ణయించారు. ఒకవేళ ఉత్పత్తిదారు ఉన్నచోటనే కంపోస్టింగ్ లేదా బయో-మెథనేషన్‌ను ఏర్పాటు చేస్తే, వినియోగదారు రుసుములో 25 శాతాన్ని ప్రోత్సాహకంగా మాఫీ చేయవచ్చు.

అంతేకాక, జీహెచ్ఎమ్‌సీ ద్వారా ఎప్పటికప్పుడు రుసుమును తెలియజేసే విధంగా, వాణిజ్య/బీడబ్ల్యూజీల నుండి వినియోగదారు రుసుమును వసూలు చేయడానికి రాయితీ సంస్థకు అధికారం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది (2022 మార్చి). అనంతరం, వాణిజ్య/బీడబ్ల్యూజీల విషయంలో, జీహెచ్ఎమ్‌సీ జారీ చేసిన మొదటి ప్రకటన నుండి ఆరు సంవత్సరాల తర్వాత 2022 సెప్టెంబరులో ఈ రేటును కిలోకు ₹2.9కి సవరించడమైంది.

హైదరాబాదు మహానగర పాలక సంస్థ ప్రకారం, గృహ వ్యర్థాల సేకరణ కోసం, వ్యర్థాలను సేకరించేవారు (ఎక్కువగా అనధికారిక రంగం నుండి వచ్చిన చదువురాని వారు) ఎస్ఏటీలను (యాజమాన్యం, ఆపరేషను, నిర్వహణ వారిదే) నడపడం ద్వారా ప్రాథమిక సేకరణ చేస్తూ వినియోగదారు రుసుములను వసూలు చేస్తున్నారు. గృహాలు, మురికివాడల నుండి వ్యర్థాల సేకరణకు ఈ వినియోగదారు రుసుములు వ్యర్థాలను ఉత్పత్తి చేసేవారు, వ్యర్థాలను సేకరించేవారి మధ్య అవగాహన ఆధారంగా ప్రాంతం నుండి ప్రాంతానికి మారుతూ ఉంటాయి. గృహాల నుండి సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని క్రమబద్ధంగా అమర్చడం / వేరుచేయడం ద్వారా పునరుపయోగిందగిన వాటిని విక్రయించడానికి వ్యర్థాల సేకరణకర్తలను ప్రోత్సహించడం జరిగింది.

బ్యాంకుల నుండి రుణాల ద్వారా కొనుగోలు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్లకు నెలవారీ వాయిదాలను (ఈఎమ్ఐలు) జీహెచ్ఎమ్‌సీ (ఎస్ఏటీల ధరలో 90 శాతం) భరిస్తుంది, మిగిలిన 10 శాతం లబ్ధిదారులు (వ్యర్థాల సేకరణ కర్త) భరించాలి.

2023 మార్చి 31 నాటికి 1,876 మంది వ్యర్థాల భారీ ఉత్పత్తిదారులను (బీడబ్ల్యూజీలు) గుర్తించడమైందని, జీహెచ్ఎమ్‌సీ వాహనాల ద్వారా ఆ భారీ వ్యర్థాలను సేకరించి ద్వితీయ సేకరణ తరలింపు స్థానాలకు (ఎస్‌సీటీపీ) / బదిలీ కేంద్రాలు (టీఎస్) వరకు తరలించడమైందని హైదరాబాదు మహానగర పాలక సంస్థ తెలియజేసింది. బీడబ్ల్యూజీలు ఉత్పత్తి చేసిన వ్యర్థాలకు సంబంధించి స్వీయ ప్రకటనను తీసుకున్నామని, ఇంకా వ్యర్థాలు ఎక్కడయితే ఉత్పత్తి అవుతున్నాయో ఆ సంబంధిత సర్కిల్‌లోని పారిశుద్ధ్య సిబ్బంది దీనిని ధ్రువీకరించడమైందని తెలిపింది.

సర్కిల్‌లోని పారిశుద్ధ్య విభాగం ఇన్‌చార్జి వినియోగదారు చార్జీలను డిమాండ్ డ్రాఫ్టు/చెక్ ద్వారా వసూలు చేసి, దానిని జీహెచ్ఎమ్‌సీ సాధారణ నిధికి జమ చేస్తారు. బీడబ్ల్యూజీల నుండి 2017-22లో ₹4.23 కోట్ల మొత్తాన్ని విధించి, వసూలు చేసినట్లుగా జీహెచ్ఎమ్‌సీ తెలియజేసింది.

టోకు (హోల్ సేల్) ధరల సూచి ఆధారంగా వార్షిక పెరుగుదలతో గృహ సంబంధ ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ కోసం వినియోగదారు చార్జీలను కాలానుగుణంగా సవరించడం, గరిష్టంగా విధించే వినియోగదారు చార్జీల రేటు, ప్రాంతాల వారీగా రేట్లను జీహెచ్ఎమ్‌సీ ప్రకటించలేదని ఆడిట్ గమనించింది. వ్యర్థాల ఉత్పత్తిదారుల వర్గం ఆధారంగా కూడా, మాన్యువల్ నిబంధనలకు అనుగుణంగా వివిధ రేట్లను జీహెచ్ఎమ్‌సీ ప్రకటించింది. ప్రకటించిన రేట్ల కంటే ఎక్కువ లేదా తక్కువ వినియోగదారు చార్జీలను వసూలు చేసే విచక్షణను వ్యర్థాలను సేకరించేవారికి వదిలివేసింది.

అంతేకాక, భారీ వ్యర్థాల ఉత్పత్తిదారులు కంపోస్టింగ్ లేదా బయో-మెథనేషన్‌ను ఏర్పాటు చేయనందున వినియోగదారు ఛార్జీల మినహాయింపునకు సంబంధించిన ఎటువంటి ప్రోత్సాహకాలు లేవు. తద్వారా జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంపై భారం పెరిగింది. బీడబ్ల్యూజీల నుంచి ఉత్పత్తయ్యే వ్యర్థాలకు స్వీయ ప్రకటనను పొందామని జీహెచ్ఎమ్‌సీ పేర్కొన్నప్పటికీ, దీనికి సంబంధించిన ఎటువంటి ఆధార పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు. బీడబ్ల్యూజీలు నివేదించిన వ్యర్థాల ఖచ్చితత్వాన్ని లేదా ఇతరత్రా స్వీయ ప్రకటనను ధ్రువీకరించడానికి జీహెచ్ఎమ్‌సీ ఏర్పాటు చేసిన యంత్రాంగానికి సంబంధించిన వివరాలను కూడా ఆడిట్‌కు సమర్పించలేదు.

[97] ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని నియమం 3(8) ప్రకారం-"వ్యర్థాల భారీ ఉత్పత్తదారు" అనగా కేంద్ర ప్రభుత్వ శాఖలు లేదా సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు లేదా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు లేదా ప్రైవేట్ కంపెనీలు, ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థలు, వసతి గృహాలు, హోటళ్లు, వాణిజ్య సంస్థలు, మార్కెట్‌లు, ప్రార్థనా స్థలాలు, స్టేడియంలు, క్రీడా సముదాయాలను కలిగిన భవనాలు సగటున రోజుకు 100 కిలోలకు మించి వ్యర్థాల ఉత్పత్తి రేటును కలిగి ఉంటాయి.

గృహ సంబంధ ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణపై వినియోగదారు ఛార్జీల సవరణ కోసం జీహెచ్ఎమ్‌సీ ప్రతిపాదనలను స్థాయీ సంఘానికి సమర్పించిందని (2023 జనవరి), ఇంకా ఆమోదం పొందవలసి ఉందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు). వ్యర్థాల భారీ ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకాలు అందించే విషయం జీహెచ్ఎమ్‌సీ పరిశీలిస్తుందని సమాధానం ఇచ్చింది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలలో గృహాలు, మురికివాడల నుండి డంపు స్థలాలకు ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ, తరలింపు ఇంకా వినియోగదారు చార్జీల వసూలు కింది విధంగా ఉంది:

ఎ. చందూరు, హాలియా, ఖానాపూర్, కల్వకుర్తి, కొత్తగూడెం, మంచిర్యాల, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి యూఎల్‌బీలు తమ సొంత వాహనాలలో పారిశుధ్య కార్మికుల ద్వారా వినియోగదారు చార్జీలు వసూలు చేయకుండా ఎమ్ఎస్‌డబ్ల్యూని సేకరించడం, తరలించడం జరుగుతుంది.

బి. బొల్లారం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగారం, పీర్జాదిగూడ, జహీరాబాదు యూఎల్‌బీలలో వ్యర్థాలను సేకరించేవారు నిర్వహించే స్వచ్ఛ ఆటో టిప్పర్ల[98] (వాహనాలను ఆపరేట్ చేయడంతోపాటు వాటి నిర్వహణను చూస్తారు) ద్వారా ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ, తరలింపుతోపాటుగా యూఎల్‌బీ నిర్ణయించిన నెలవారీ ధరల[99] ప్రకారం వినియోగదారు చార్జీలను వసూలు చేస్తారు.

ఖమ్మం యూఎల్‌బీ తన స్వంత వాహనాలలో పారిశుధ్య కార్మికుల ద్వారా, స్వచ్ఛ ఆటో టిప్పర్లలను (ఎస్ఏటీ) నిర్వహించే వ్యర్థాల సేకరణ కర్తల ద్వారా కూడా గృహాల నుండి ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణను చేయడం జరుగుతోంది. ఖమ్మం యూఎల్‌బీ ప్రకటించిన ధరల ప్రకారం వ్యర్థాల సేకరణ కర్తలు వినియోగదారు చార్జీలను వసూలు చేస్తారు. అయితే, యూఎల్‌బీ తన స్వంత వాహనాలతో పారిశుధ్య కార్మికుల ద్వారా చేసిన వ్యర్థాల సేకరణకు గృహాల నుండి ఎటువంటి వినియోగదారు చార్జీలు వసూలు చేయలేదు.

2017-22 మధ్య కాలంలో 14 యూఎల్‌బీలలో వ్యర్థాల భారీ ఉత్పత్తిదారుల (బీడబ్ల్యూజీలు) వివరాలు, వారి నుండి ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణకు సంబంధించిన యంత్రాంగం, అట్టి సేకరణ కోసం నిర్ణయించిన వినియోగదారు చార్జీలు, సేకరించిన మొత్తం వివరాలను ఆడిట్ కోరినప్పటికీ సమర్పించలేదు.

అయితే, ఖమ్మం యూఎల్‌బీలో, 2021 అక్టోబరు నుండి యూఎల్‌బీ ప్రకటించిన వినియోగదారు చార్జీల ప్రకారం వ్యర్థాల భారీ ఉత్పత్తిదారులు (బీడబ్ల్యూజీలు) / వాణిజ్య సంస్థల నుండి ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ కోసం ఎకోటెక్ ఎన్విరాన్‌మెంట్ సొల్యూషన్స్ అనే ప్రైవేట్ సంస్థని నియమించడమైంది. మూడు సంవత్సరాల పాటు ప్రైవేట్ సంస్థతో (2021 అక్టోబరు) కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, ఖమ్మం యూఎల్‌బీ ప్రైవేట్ సంస్థకి ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ, ప్రాసెస్ చేయడం కోసం అంగీకరించిన రేటు (నెలకు ₹10.49 లక్షలు) చెల్లించాలి (ప్రైవేట్ సంస్థ ద్వారా తడి చెత్తను కంపోస్ట్ చేయడం, డీఆర్‌సీసీల వద్ద పునర్వినియోగపరచదగిన పొడి వ్యర్థాలను వేరుచేయడం).

ప్రైవేటు సంస్థ, వినియోగదారు చార్జీల వసూలు, కంపోస్ట్ అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయంలో నెలకు ₹ఒక లక్ష చొప్పున స్థిర మొత్తాన్ని ఖమ్మం యూఎల్‌బీకి చెల్లించాల్సి ఉంది. 2023 ఫిబ్రవరి నాటికి సంస్థకి ఎలాంటి చెల్లింపులు జరగలేదు.

## 3.4 రైల్వే సంస్థల నుండి వినియోగదారు చార్జీలను తక్కువగా వసూలు చేయడం

పారిశ్రామిక బస్తీలు, భారతీయ రైల్వేలు, విమానాశ్రయాలు, సైనిక విమాన స్థావరాలు, ఓడరేవులు, నౌకాశ్రయాలు, రక్షణ సంస్థలు, ప్రత్యేక ఆర్థిక మండళ్ళు మొదలైన వాటి నియంత్రణలో ఉన్న ప్రాంతాలకు కూడా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 వర్తిస్తాయని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షన్ 2.2.1.5 నిర్దేశిస్తుంది. దీని ప్రకారం, ఆ సంస్థల నుండి వినియోగదారు చార్జీలను వసూలు చేయాలి.

---

[98] మహబూబ్‌నగర్ మినహా 13 యూఎల్‌బీలలో, యూఎల్‌బీలు తమ స్వంత నిధుల నుండి స్వచ్ఛ ఆటో టిప్పర్లను (ఎస్ఏటీ) కొనుగోలు చేసాయి. మహబూబ్‌నగర్‌లో, బ్యాంకు రుణాల ద్వారా కొనుగోలు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్లకు (ఎస్ఏటీ) ఈఎమ్ఐలను యూఎల్‌బీ చెల్లిస్తుంది

[99] బొల్లారం-₹50, ఖమ్మం-₹30, మహబూబ్‌నగర్-₹40, నాగారం-₹50 నుంచి 100, పీర్జాదిగూడ-₹100, జహీరాబాదు-₹60

అంతేకాక, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకారం, వ్యర్థాల ఉత్పత్తిదారు అంటే ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేసే ప్రతి వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం, ప్రతి నివాస ప్రాంగణాలు, భారతీయ రైల్వేలు, రక్షణ సంస్థలతో సహా నివాసేతర సంస్థలు ఇందులో ఉన్నాయి.

**జీహెచ్ఎమ్‌సీలో:** జీహెచ్ఎమ్‌సీ పరిధిలో బహు-విధ రవాణా వ్యవస్థ (ఎమ్ఎమ్‌టీఎస్), మెట్రో స్టేషన్‌లతో పాటు ప్రధాన రైల్వే స్టేషన్‌లు సికింద్రాబాదు, నాంపల్లి, కాచిగూడ, ఇతర చిన్న రైల్వే స్టేషన్‌లు కూడా ఉన్నాయి. అయితే, జీహెచ్ఎమ్‌సీ వినియోగదారు చార్జీల అంచనా, వసూళ్లకు సంబంధించి సరైన యంత్రాంగాన్ని రూపొందించలేదని ఆడిట్‌లో గమనించడమైంది. అంతేకాక, 2017-22 మధ్యకాలంలో సికింద్రాబాదు, నాంపల్లి రైల్వే స్టేషన్ల నుండి 1,350 మెట్రిక్ టన్నుల మునిసిపల్ ఘన వ్యర్థాలను సేకరించడం జరిగింది. ఆ కాలానికి వినియోగదారు చార్జీల రూపంలో ₹8.78 లక్షలు వసూలు చేయడమైంది.

రెండు రైల్వే స్టేషన్ల ద్వారా రోజుకు సగటున 739 కిలోల[100] ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి అవుతుందని, అందువల్ల వారిని వ్యర్థాల భారీ ఉత్పత్తిదారులుగా (బీడబ్ల్యూజీలు) వర్గీకరించాలని ఆడిట్ విశ్లేషణలో జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం ఆధారంగా వెల్లడయ్యింది. వ్యర్థాల భారీ ఉత్పత్తిదారుల (బీడబ్ల్యూజీలు) కోసం, వినియోగదారు చార్జీలు కిలోకు ₹2.25గా నిర్ణయించడమైంది. తదనుగుణంగా, రైల్వే సంస్థలు చెల్లించాల్సిన వినియోగదారు చార్జీలు 1,350 ఎమ్‌టీలకు ₹30.37 లక్షలు అవుతుంది. దీని ఫలితంగా, ₹21.59 లక్షల తక్కువ వసూలుకు దారితీసింది.

తక్కువగా వసూలు చేసిన మొత్తాన్ని వసూలు చేయడానికి హైదరాబాదు మహానగర పాలక సంస్థ తగిన చర్యలు తీసుకోవాలి.

రైల్వే స్టేషన్‌ల నుండి వసూలు చేసిన వినియోగదారు చార్జీల డేటాను సమన్వయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర14 యూఎల్‌బీలలో:** ఖమ్మం, కొత్తగూడెం మహబూబ్‌నగర్, మంచిర్యాల, జహీరాబాదు యూఎల్‌బీలలో మునిసిపల్ పరిధిలో రైల్వే స్టేషన్లు ఉన్నప్పటికీ సంబంధిత రైల్వే సంస్థల నుండి ఎలాంటి వినియోగదారు చార్జీలను వసూలు చేయడం లేదని ఆయా యూఎల్‌బీలు తెలిపాయి. రైల్వే స్టేషన్ల నుండి వినియోగదారు చార్జీలను అంచనా వేయడానికి, వసూలు చేయడానికి ఎటువంటి యంత్రాంగం లేదు.

మంచిర్యాల, జహీరాబాదు యూఎల్‌బీలలోని రైల్వే స్టేషన్లు బీడబ్ల్యూజీ వర్గం కిందికి వస్తాయని, అందువల్ల బీడబ్ల్యూజీలు ఎస్‌డబ్ల్యూఎమ్‌కు బాధ్యత వహిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది (2023 నవంబరు).

ఈ సమాధానం ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్ (పేరా 1.4.5.6.3) లోని నిబంధనలకు విరుద్ధంగా ఉంది. ఇది సూచించిన విధంగా వినియోగదారు చార్జీలను యూఎల్‌బీలు విధించి, బీడబ్ల్యూజీల నుండి వసూలు చేయాలని నిర్దేశిస్తుంది.

ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ, ప్రాసెసింగ్ కోసం రైల్వే స్టేషన్ల నుండి వినియోగదారు చార్జీలను యూఎల్‌బీలు అంచనా వేయడానికి, వసూలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన యంత్రాంగాన్ని రూపొందించాలి.

## 3.5 టిప్పింగ్ రుసుము వసూలు చేయడంలో బకాయిలు

12 యూఎల్‌బీలు[101], రెండు గ్రామ పంచాయితీలలో[102] డంపు స్థలాలు, శుద్ధి కేంద్రాలు లేనందున వాటి పరిధుల్లో సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి వారి స్వంత ఖర్చుతో రవాణా చేయడానికి హైదరాబాదు మహానగర పాలక సంస్థ అనుమతినిచ్చింది. ఈ యూఎల్‌బీలు / గ్రామ పంచాయితీల నుండి అందుకున్న ఎమ్ఎస్‌డబ్ల్యూని ప్రాసెస్ చేసి నిర్మూలించడానికి, జీహెచ్ఎమ్‌సీ సంవత్సరానికి నిర్ణీత రేటుతో టిప్పింగ్ రుసుమును

---

100 ఐదు సంవత్సరాలలో ఉత్పత్తయిన మొత్తం ఎమ్ఎస్‌డబ్ల్యూ: 1,350 ఎమ్‌టీలు, అనగా 13,50,000 కిలోలు. ఒక సంవత్సరానికి: (13,50,000/5)=2,70,000 కిలోలు. ఒక రోజుకి సగటున: (2,70,000 కిలోలు/365 రోజులు)= 739 కిలోలు ఒక రోజుకి

101 **9 యూఎల్‌బీలు**: అమీన్‌పూర్, బండ్లగూడ, బోడుప్పల్, కొంపల్లి, మణికొండ, నార్సింగి, నిజాంపేట, పీర్జాదిగూడ, పోచారం; **టిప్పింగ్ ఫీజు చెల్లింపు నుండి మినహాయింపు పొందిన 3 ప్రభావిత యూఎల్‌బీలు**: దమ్మాయిగూడ, జవహర్‌నగర్, నాగారం

102 చీరియాల, పీరం చెరువు

(టీఎఫ్) వసూలు చేస్తుంది. అదనంగా, టిప్పింగ్ ఫీజుపై 20 శాతాన్ని పరిపాలన సంబంధ ఖర్చులకు గాను వసూలు చేస్తుంది. 12 యూఎల్‌బీలు, రెండు జీపీలలో, మూడు యూఎల్‌బీలు- దమ్మాయిగూడ, జవహర్‌నగర్, నాగారం, ఒక జీపీ-చీరియాలలు జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి సమీపంలో ఉన్నందున, ప్రభావిత యూఎల్‌బీలు/జీపీలుగా పరిగణించి, టిప్పింగ్ రుసుము చెల్లింపు నుండి మినహాయిస్తున్నట్లుగా జీహెచ్ఎమ్‌సీ తెలిపింది.

టిప్పింగ్ రుసుము బకాయిలకు సంబంధించిన రికార్డుల నుండి 2022 మార్చి 31 నాటికి మిగిలిన తొమ్మిది యూఎల్‌బీలు, ఒక గ్రామ పంచాయితీ నుండి ₹19.34 కోట్ల మొత్తం రావాల్సి ఉందని ఆడిట్‌లో గమనించడమైంది. వీటి వివరాలను **అనుబంధం-3.1**లో ఇవ్వడమైనది. 2023 సెప్టెంబరు నాటికి సికింద్రాబాదు కంటోన్మెంట్ బోర్డు (ఎస్‌సీబీ) నుండి ₹28.43 కోట్ల టిప్పింగ్ రుసుము బకాయిలు రావాల్సి ఉందని కూడా గమనించడమైనది. తొమ్మిది యూఎల్‌బీలు, ఒక గ్రామ పంచాయితీ, ఎస్‌సీబీ నుండి సంవత్సరాల వారీగా రావాల్సిన బకాయిలపై జీహెచ్ఎమ్‌సీ వద్ద ఎటువంటి డేటా లేదు.

తొమ్మిది యూఎల్‌బీలు, ఒక గ్రామ పంచాయితీ, ఎస్‌సీబీ నుండి అందుకున్న ఎమ్ఎస్‌డబ్ల్యూని ప్రాసెస్ చేసి నిర్మూలించినందుకు రావాల్సిన ₹47.77 కోట్ల[103] బకాయిలను జీహెచ్ఎమ్‌సీ రాబట్టకపోవడం వల్ల రాయితీ సంస్థకు చెల్లించాల్సిన టిప్పింగ్ రుసుముకు సంబంధించిన ఆర్థిక భారం దానిపై పడింది.

## 3.6 సారాంశం

మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలు ఘన వ్యర్థాల నిర్వహణ సేవల కోసం మూలధన పెట్టుబడులకు తగిన నిధులను కేటాయించలేదు. వారు ఎస్‌బీయమ్-యు కింద ఎస్‌డబ్ల్యూఎమ్ అంశం కోసం రాష్ట్రం కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించలేదు. 2022 మార్చి 31 నాటికి 37 శాతం నిధులు వినియోగించకుండా మిగిలపోయాయి. హైదరాబాదు మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎమ్‌సీ) టోకు ధరల సూచిక ఆధారంగా వార్షిక పెరుగుదలతో గృహ వ్యర్థాల సేకరణ కోసం వినియోగదారు చార్జీలను క్రమానుగతంగా సవరించలేదు. మాన్యువల్‌లో నిర్దేశించినప్పటికి, వ్యర్థాల ఉత్పత్తిదారుల వర్గం ఆధారంగా, మారే రేట్లను ప్రకటించలేదు. జీహెచ్ఎమ్‌సీ తన పరిధిలోని రైల్వే స్టేషన్‌లు, ఎంఎంటీఎస్, మెట్రో స్టేషనుల నుండి ఎమ్ఎస్‌డబ్ల్యూ కోసం వినియోగదారు చార్జీల సేకరణ విధానాన్ని సమీక్షించలేదు. రోజుకు 100 కిలోల కంటే ఎక్కువ ఎమ్ఎస్‌డబ్ల్యూని ఉత్పత్తి చేసే, భారీ వ్యర్థాల ఉత్పత్తిదారులుగా వర్గీకరించాల్సిన రైల్వే స్టేషనుల నుండి సేకరించిన వినియోగదారు చార్జీలను సరిపోల్చి చూడలేదు. తొమ్మిది పట్టణ స్థానిక సంస్థలు, ఒక జీపీ, సికింద్రాబాదు కంటోన్మెంట్ బోర్డు నుండి ₹47.77 కోట్ల టిప్పింగ్ రుసుమును వసూలు చేయడంలో జీహెచ్ఎమ్‌సీ విఫలమైంది.

## 3.7 సిఫార్సులు

*(i)* *ఘన వ్యర్థాల నిర్వహణ కోసం తగినంత బడ్జెటు కేటాయింపులు చేయాలని, తగిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ఘన వ్యర్థాల నిర్వహణ కోసం అందుకున్న ఎస్‌బీఎమ్-పట్టణ నిధులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.*

*(ii)* *గృహాల నుండి మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ కోసం కాలానుగుణంగా వినియోగదారు చార్జీల సవరణను చేపట్టేలా, వ్యర్థాల ఉత్పత్తిదారుల వర్గం ఆధారంగా ప్రాంతాల వారీగా రేట్లు, మారే రేట్లను తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎమ్‌సీని ఆదేశించాలి.*

*(iii)* *పట్టణ స్థానిక సంస్థలు బీడబ్ల్యూజీలను గుర్తించి, మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ కోసం సూచించిన వినియోగదారు చార్జీల రేట్లను వర్తింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలి.*

*(iv)* *కరదీపికలోని నిబంధనలకు అనుగుణంగా పట్టణ స్థానిక సంస్థల అధికార పరిధిలోని అన్ని రైల్వే స్టేషన్‌ల నుండి మునిసిపల్ ఘన వ్యర్థాల వినియోగదారు చార్జీల సేకరణ విధానాన్ని సమీక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.*

[103] తొమ్మిది యూఎల్‌బీలు, ఒక గ్రామ పంచాయితీ: ₹19.34 కోట్లు , ఎస్‌సీబీ: ₹28.43 కోట్లు

# అధ్యాయం IV
# మునిసిపల్ ఘన వ్యర్థాలను వేరుచేయడం, సేకరించడం, తరలించడం

## 4.1 వేరుచేయడం

వ్యవసాయం, పాడిపరిశ్రమ వ్యర్థాలతో సహా జీవఅధోకరణం చెందే వ్యర్థాలు, పునర్వినియోగపరచలేని వ్యర్థాలతో సహా జీవఅధోకరణం చెందని వ్యర్థాలు, పునర్వినియోగపరచలేని దహన వ్యర్థాలు, పారిశుద్ధ్య వ్యర్థాలు, పునర్వినియోగపరచలేని జడ వ్యర్థాలు, గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలు (డీహెచ్‌డబ్ల్యూ) వంటి ఘన వ్యర్థాల వివిధ అంశాలను విభజించి, ప్రత్యేకంగా నిల్వ చేయడాన్ని వేరుచేయడంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 నిర్వచిస్తుంది. సరైన ప్రాసెసింగ్‌కు భరోసా ఇవ్వడంతో పాటు వ్యర్థాలను తగ్గించడానికి, తుది నిర్మూలన కోసం నేలపూడిక స్థలాన్ని తగ్గించడాన్ని నిర్ధారించుకోడానికి వ్యర్థాలను పొడి పునర్వినియోగపరచదగినవి, జీవఅధోకరణం చెందే వ్యర్థాలు, ప్రమాదకర వ్యర్థాలు మొదలైనటువంటి వివిధ విభాగాలుగా విభజించడానికి, మూలం/గృహ స్థాయిలో; బదిలీ స్టేషన్లు (టీఎస్)[104] లేదా కేంద్రీకృత విభజన సౌకర్యంలో; ప్రాసెస్ చేసే స్థలం, నేలపూడిక స్థలం వంటి వివిధ స్థాయిలలో వేరుసేత జరుగుతుంది. వ్యర్థాల వేరుసేతపై మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో కింది అంశాలను ఆడిట్‌లో గమనించడమైంది.

### 4.1.1 మూలం/గృహ స్థాయిలో వ్యర్థాల వేరుసేత

మూలం వద్ద ఘన వ్యర్థాలను వేరుచేయడం వలన తక్కువ కలుషితమైన వ్యర్థాలను సేకరించి తదుపరి ప్రక్రియ కోసం తరలించడాన్ని నిర్ధారిస్తుంది. మూలం వద్ద వ్యర్థాలను వేరు చేయడానికి యూఎల్‌బీలు తప్పనిసరిగా అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్, మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షను 2.2.1.1 నిర్దేశిస్తుంది. పునర్వినియోగించగల వ్యర్థాలను, సేంద్రీయ వ్యర్థాలను ప్రాసెస్ కోసం వేరు చేయడానికి, అవశేష జడ పదార్థాలను నిర్మూలించడానికి ఘన వ్యర్థాలను వేరుచేయవలసిన అవసరం ఉంది.

#### *4.1.1.1 సేకరణ దశలోనే వేరుచేయుట కోసం డబ్బాల పంపిణీ*

గృహ స్థాయి, పొడి చెత్త, తడి చెత్త, గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలను[105] (డీహెచ్‌డబ్ల్యూ) తగిన పరిమాణము, రంగు[106] కలిగిన ప్రత్యేక చెత్త డబ్బాల్లో నిల్వ చేయాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షను 2.2.1.2.1 నిర్దేశిస్తుంది. భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఎస్ఎల్‌బీ కరదీపిక (పేరా *2.3.3*) ప్రకారం సేకరణ దశలో వేరుచేసిన వ్యర్థాలను కలపకుండా వేరు చేసిన పద్ధతిలోనే తరలించాలి.

**జీహెచ్ఎమ్‌సీలో:** సమగ్ర కుటుంబ సర్వే[107] ప్రకారం 19,57,585 కుటుంబాలకు గృహ స్థాయిలో తడి, పొడి వ్యర్థాల విభజన కోసం ఒక్కొక్కటి 12 లీటర్ల సామర్థ్యం గల 44,04,568 దేశీయ చెత్త డబ్బాల కొనుగోలుకు, అదనపు అవసరాల కోసం 12.5 శాతం డబ్బాలను కలిపి రాష్ట్ర ప్రభుత్వం ₹41.40 కోట్లకి పరిపాలనా అనుమతిని ఇచ్చింది (2015 జూలై)[108].

---

104 టీఎస్ అనేది అధిక ఎమ్ఎస్‌డబ్ల్యూ లోడ్‌ను నిర్వహించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలతో తగినంత భూభాగంలో శాశ్వతంగా ఏర్పాటు చేసిన కేంద్రీకృత ద్వితీయ సేకరణ కేంద్రం

105 గృహ స్థాయిలో ఉత్పత్తయిన తీసివేసిన పెయింట్ డ్రమ్ములు, పురుగుమందుల డబ్బాలు, సీఎఫ్ఎల్ బల్బులు, ట్యూబ్ లైట్లు, గడువు ముగిసిన మందులు, విరిగిన పాదరసం థర్మామీటర్‌లు, ఉపయోగించిన బ్యాటరీలు, ఉపయోగించిన సూదులు, సిరంజిలు, కలుషితమైన మాపకం మొదలైనవి గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలుగా ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు 2016లోని నియమం 3లోని 17వ ఉపనియమం నిర్వచించింది

106 ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకారం పొడి చెత్తకు నీలం, తడి చెత్తకు ఆకుపచ్చ, డీహెచ్‌డబ్ల్యూ కోసం నలుపు రంగులు

107 తెలంగాణలో 2014 ఆగష్టు 19న నిర్వహించిన ఒక సమగ్ర ఏకీకృత కుటుంబ సర్వే

108 ఎమ్ఏయూడీ (ఎఫ్1) శాఖ జీ.ఓ. ఎమ్ఎస్.నం.90 తేది 2015 జూలై 22

హైదరాబాదు మహానగర పాలక సంస్థ, ₹28.93 కోట్ల వ్యయంతో 19,57,585 గృహాలకు 12 లీటర్ల సామర్థ్యం గల 44,04,568 డబ్బాలను 2015-16లో సరఫరా చేసింది.

గృహాల నుండి వ్యర్థాల సేకరణ కర్తలు/చెత్త ఏరుకొనేవారి ద్వారా ఎమ్ఎస్‌డబ్ల్యూని ప్రాథమిక సేకరణ వాహనాలకు మిశ్రమ పద్ధతిలో బదిలీ చేస్తున్నారని, తర్వాత బదిలీ స్టేషన్లు (టీఎస్), ద్వితీయ సేకరణ తరలింపు కేంద్రాలు[109] (ఎస్‌సీటీపీ), తిరస్కృతులను కుదించే యంత్రంగల వాహనాలు[110] (ఆర్‌సీవీలు) వంటి మధ్యంతర నిల్వ సౌకర్యాలకు[111] తరలిస్తున్నారని ఆడిట్ గమనించింది. టీఎస్, ఎస్‌సీటీపీలు, ఆర్‌సీవీలలో పొడి, తడి ఎమ్ఎస్‌డబ్ల్యూని విడివిడిగా నిల్వ చేయడానికి సదుపాయం లేదు. అందువల్ల, మిశ్రమ వ్యర్థాలను జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించడం జరుగుతోంది.

ఎంపిక చేసిన జీహెచ్ఎమ్‌సీ జోన్లలోని టీఎస్, ఎస్‌సీటీపీలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో చేసిన సమగ్ర ఆడిట్ పరిశీలనలను పేరా *4.3.4.1*లో చర్చించడమైంది. ఇంకా గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాల (డీహెచ్‌డబ్ల్యూ) విభజనపై తదుపరి పేరాలలో చర్చించడం జరిగింది.

మూలం వద్ద విభజన కొంత మేరకు జరుగుతున్నప్పటికీ, ఎమ్ఎస్‌డబ్ల్యూని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి మిశ్రమ పద్ధతిలో తరలిస్తున్నట్లుగా హైదరాబాదు మహానగర పాలక సంస్థ తెలియజేసింది. అందువల్ల, టీఎస్, ఎస్‌సీటీపీ వద్ద ఎమ్ఎస్‌డబ్ల్యూ విభజన లేదని, మూలం వద్ద విభజనను కూడా పరిగణనలోకి తీసుకోలేదని పేర్కొంది. 2021-22 సంవత్సరానికి ఎస్‌డబ్ల్యూఎమ్‌పై టీఎస్‌పీసీబీ వార్షిక నివేదికలో, రాష్ట్రంలో కేవలం 63 *శాతం* కుటుంబాలు మాత్రమే మూలం వద్ద విభజనను పాటిస్తున్నాయని పేర్కొనడమైంది.

అందువలన, ఎమ్ఎస్‌డబ్ల్యూ మూలం వద్ద విభజన కోసం డబ్బాల కొనుగోలు, సరఫరాపై ₹28.93 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఆశించిన లక్ష్యాన్ని సాధించలేదు.

రెండు డబ్బాలను ఇవ్వడంలోని ఉద్దేశ్యం మూలం వద్ద విభజన పట్ల పౌరులను చైతన్యపరచడం, ప్రేరేపించడం. దీనిని కొంత మేరకు సాధించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** గృహాలలో ఎమ్ఎస్‌డబ్ల్యూ మూలం వద్ద విభజన కోసం డబ్బాల సరఫరా, ఎమ్ఎస్‌డబ్ల్యూని వేరు చేయడానికి వ్యూహాత్మక ప్రదేశాల వద్ద ఉంచడానికి సామాజిక/చెత్త డబ్బాల వివరాలను వరుసగా **అనుబంధం-4.1**, **అనుబంధం-4.2**లో ఇవ్వడమైనది.

మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీల డంపు స్థలాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో, ఘన వ్యర్థాలను వేరుచేయకుండా, మిశ్రమ పద్ధతిలో డంపు స్థలాలకు తరలించినట్లుగా (పేరా *5.3.3*, పట్టిక-*5.6*) ఆడిట్ గమనించింది. ఇంకా, ఖమ్మం (**చిత్రపటం సంఖ్య 1(ఏ)**), మహబూబ్‌నగర్ యూఎల్‌బీలలో (**చిత్రపటం సంఖ్య 1(బీ)**), (i) చెత్తను సేకరణకర్తల కోసం ఇంటి ముందు మిశ్రమ చెత్తను డబ్బాలలో ఉంచడం, (ii) తడి, పొడి చెత్తకు విడిగా కంపార్ట్‌మెంట్లు లేకపోవడంతో గృహస్థులు మిశ్రమ వ్యర్థాలను వాహనాల్లో వేయడం, (iii) వాహనాలపై పూడికతో పాటు మిశ్రమ వ్యర్థాలను డంపు స్థలానికి తరలించడాన్ని గమనించడమైంది.

అందువల్ల, మూలం వద్ద విభజన కోసం డబ్బాల పంపిణీ, వ్యూహాత్మక సేకరణ ప్రదేశాల వద్ద సామాజిక/చెత్త డబ్బాలను ఉంచడం వంటివి చేసినప్పటికీ, మూలం వద్ద విభజన లక్ష్యాన్ని సాధించలేదు. సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని వేరు చేయకుండా వాహనాల్లో మిశ్రమ పద్ధతిలో తరలించడం లేదా డంపు స్థలాలలో పడవేయడం జరిగింది. ఈ విధంగా,

---

[109] ఎస్‌సీటీపీ అనేది టీఎస్‌పై భారాన్ని తగ్గించడానికి వికేంద్రీకృత ద్వితీయ సేకరణ కోసం పరిమిత స్థలంలో ఏర్పాటు చేసిన ఒక చిన్న-టీఎస్. ఎస్‌సీటీపీల ప్లాట్‌ఫారమ్‌లలో కనీసం రెండు పోర్టబుల్ కాంపాక్టర్ క్యాబిన్‌లు (పీసీలు) ఉంటాయి. ప్రాథమిక సేకరణ వాహనాల నుండి పీసీలకు ఎమ్ఎస్‌డబ్ల్యూని బదిలీ చేస్తారు. ఎమ్ఎస్‌డబ్ల్యూతో నిండిన పీసీలను హుక్ మౌంటెడ్ వాహనం నేరుగా జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తీసుకెళ్తుంది

[110] తిరస్కృతులను కుదించే వాహనం అనేది టీఎస్, ఎస్‌సీటీపీలపై భారాన్ని తగ్గించడానికి అనువైన ప్రదేశాలలో ఉంచే మొబైల్ ద్వితీయ సేకరణ వాహనం. ప్రాథమిక సేకరణ వాహనాల నుండి ఆర్‌సీవీలకు బదిలీ చేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూని ఆర్‌సీవీలలో కుదించి నేరుగా జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి ఆర్‌సీవీల ద్వారా తరలిస్తారు

[111] ఘన వ్యర్థాలను సేకరించే ప్రాంతాల నుండి అందుకొని, కప్పి ఉంచిన వాహనాలు లేదా కంటైనర్‌లలో పెద్దమొత్తంలో తుది నిర్మూలన ప్రాంతానికి (డంపింగ్ యార్డు/నేలపూడిక స్థలం) తరలించడానికి ఏర్పాటు చేసిన సదుపాయం

ఎమ్ఎస్‌డబ్ల్యూని మూలం వద్ద విభజన చేయడానికి డబ్బాల కొనుగోలు, సరఫరాపై ₹3.37 కోట్లు[112] ఖర్చు చేసినప్పటికీ, ఆశించిన లక్ష్యాన్ని సాధించలేదు.

**చిత్రపటం సంఖ్య 1 (ఏ ), పేరా 4.1.1.1**



**ఖమ్మం యూఎల్‌బీ-మిశ్రమ వ్యర్థాలను వ్యర్థాలను సేకరణకర్తలు సేకరించేందుకు ఇళ్ల ముందు డబ్బాల్లో ఉంచారు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 20)**



**ఖమ్మం యూఎల్‌బీ - తడి, పొడి చెత్తను విభజించే సదుపాయం లేకపోవడంతో గృహస్థులు మిశ్రమ వ్యర్థాలను వాహనాల్లో ఉంచారు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 20)**



**ఖమ్మం యూఎల్‌బీ-వాహనాలు డంపు స్థలానికి పూడికతోపాటు మిశ్రమ వ్యర్థాలను తరలిస్తున్నాయి (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 20)**

[112] గృహాల వద్ద విభజన (**అనుబంధం-4.1**) కోసం డబ్బాల సేకరణకు ₹2.87 కోట్లు, ఎమ్ఎస్‌డబ్ల్యూని వేరు చేయడానికి సామాజిక/బహిరంగ ప్రదేశాలలో వ్యూహాత్మక పాయింట్ల వద్ద ఉంచడం కోసం డబ్బాల సేకరణకు ₹50.31 లక్షలు (**అనుబంధం-4.2**)

**చిత్రపటం సంఖ్య 1(బీ), పేరా 4.1.1.1**



| మహబూబ్‌నగర్ యూఎల్‌బీ - వ్యర్థాలను సేకరణకర్తలు సేకరించడానికి మిశ్రమ వ్యర్థాలను ఇళ్ల ముందు డబ్బాల్లో ఉంచారు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 24) | మహబూబ్‌నగర్ యూఎల్‌బీ - మిశ్రమ వ్యర్థాలతో ఓవర్‌లోడ్ చేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ వాహనాలు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 24) |
|---|---|

### *4.1.1.2 గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలను వేరు చేయకపోవడం, గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాల కోసం ప్రత్యేక నిక్షేపణ కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం*

యూఎల్‌బీలు డీహెచ్‌డబ్ల్యూ కోసం వ్యర్థాల నిక్షేపణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, డీహెచ్‌డబ్ల్యూ సురక్షిత నిర్మూలన కోసం దానిని నిక్షేపణ కేంద్రాల వద్ద డిపాజిట్ చేయమని వ్యర్థాల ఉత్పత్తిదారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు 2016లోని నియమం 15(ఐ), నిర్దేశిస్తుంది. ఇంకా, నియమం 15(జె), డీహెచ్‌డబ్ల్యూ సురక్షితమైన నిల్వకు, ప్రమాదకర వ్యర్థాలను నిర్మూలించే కేంద్రానికి తరలించడాన్ని యూఎల్‌బీలు చర్యలు తీసుకోవాలి లేదా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి లేదా కాలుష్య నియంత్రణ కమిటీ ఆదేశించినట్లుగా చేయాలని నిర్దేశిస్తుంది.

వినియోగదారులు సులభంగా నిక్షేపణ చేయడానికి యూఎల్‌బీలు ప్రతి వార్డుకు లేదా ఒక్కో జోనుకు కనీసం ఒక గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాల నిక్షేపణ కేంద్రంను ఏర్పాటు చేయాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షను 2.2.1.4 నిర్దేశిస్తుంది.

**జీహెచ్ఎమ్‌సీలో:** డీహెచ్‌డబ్ల్యూ పరిమాణం తక్కువగా ఉందని, గృహాల నుండి ఘన వ్యర్థాలతో పాటు సేకరిస్తున్నట్లుగా తెలిపింది. ప్రాథమిక సేకరణ వాహనాలలో డీహెచ్‌డబ్ల్యూ సేకరణ కోసం నలుపు రంగులో ప్రత్యేక సేకరణ డబ్బాలను అమర్చామని, ప్రస్తుతం ఉన్న జవహర్‌నగర్ నేలపూడిక స్థలంలోనే వేరుగా నిర్మూలించడం జరిగుతుందని కూడా తెలిపింది.

డీహెచ్‌డబ్ల్యూను నిర్మూలించేందుకు ప్రత్యేక నిక్షేపణ కేంద్రాలు లేవని, ప్రాథమిక సేకరణ వాహనాలకు నలుపు రంగు డబ్బాను జత చేయలేదని ఆడిట్‌లో గమనించడమైంది (**చిత్రపటం సంఖ్య** 1(సీ)).

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** పీర్జాదిగూడ యూఎల్‌బీ మినహా, గృహాల వద్ద డీహెచ్‌డబ్ల్యూ విభజన కోసం 13 యూఎల్‌బీలు డీహెచ్‌డబ్ల్యూ డబ్బాలను కొనుగోలు చేయలేదు (అనుబంధం-*4.1*). ఖమ్మం (**చిత్రపటం సంఖ్య** 1(డీ)), మహబూబ్‌నగర్ యూఎల్‌బీలు మినహా గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాల విభజనపై పౌరులకు అవగాహన కోసం ఐఈసీ కార్యకలాపాలను నిర్వహించినట్లుగా రుజు పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు. ఇంకా, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అన్నింటిలో ప్రతి వార్డుకి లేదా ఒక్కో జోన్‌కు గృహ సంబంధ

ప్రమాదకర వ్యర్థాల నిక్షేపణ కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు. ఖమ్మం యూఎల్‌బీలోని డంపు స్థలం ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో డీహెచ్‌డబ్ల్యూని ఎమ్ఎస్‌డబ్ల్యూతో కలిపి డంపు స్థలం (చిత్రపటం సంఖ్య 1(ఈ)) వద్ద పారవేయడాన్ని గమనించడం జరిగింది. డీహెచ్‌డబ్ల్యూ విభజన కోసం ప్రత్యేక డబ్బాల కొనుగోలు, సరఫరా ఉన్నప్పటికీ, పీర్జాదిగూడ యూఎల్‌బీ నుండి జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి మిశ్రమ వ్యర్థాలను తరలిస్తున్నారు.

ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకారం తప్పనిసరి అయినప్పటికీ, డీహెచ్‌డబ్ల్యూ నిల్వ, తరలింపు కోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్యం నియంత్రణ బోర్డు యూఎల్‌బీలకు అవసరమైన ఆదేశాలను జారీ చేయలేదు. అందువల్ల, మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలలో ప్రతి వార్డుకి లేదా ఒక్కో జోన్‌కు గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాల నిక్షేపణ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల డీహెచ్‌డబ్ల్యూ విభజనలో లోపముందని గుర్తించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం కింది విధంగా సమాధానమిచ్చింది (2023 నవంబరు)

- బొల్లారం యూఎల్‌బీలో, డీహెచ్‌డబ్ల్యూని ప్రాసెస్ చేయడానికి కావలసిన యంత్రాంగం ఉంది.
- చందూరు, హాలియా, ఖమ్మం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, జహీరాబాదులో డీహెచ్‌డబ్ల్యూ డబ్బాలను కొనుగోలు చేయడం జరుగుతుంది.

చిత్రపటం సంఖ్య 1(సీ), పేరా 4.1.1.2




జీహెచ్ఎమ్‌సీలోని పీపుల్స్ ప్లాజా ఎస్‌సీటీపీ స్టేషన్ - సేకరణ వాహనాలకు నలుపు రంగు డబ్బాలను జోడించినట్లుగా జీహెచ్ఎమ్‌సీ పేర్కొనప్పటికీ, డీహెచ్‌డబ్ల్యూని సేకరించడం కోసం ప్రాథమిక సేకరణ వాహనాలకు నలుపు రంగు డబ్బాలను ప్రత్యేకంగా జోడించలేదు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 డిసెంబరు 16)

చిత్రపటం సంఖ్య 1(డీ), పేరా.4.1.1.2




ఖమ్మం యూఎల్‌బీ - ఎమ్ఎస్‌డబ్ల్యూ విభజనపై అవగాహన కార్యక్రమం (ఖమ్మం యూఎల్‌బీ అందించిన ఆధారం)




ఖమ్మం యూఎల్‌బీ - ఎమ్ఎస్‌డబ్ల్యూ విభజనపై అవగాహన కార్యక్రమం (ఖమ్మం యూఎల్‌బీ అందించిన ఆధారం)

చిత్రపటం సంఖ్య 1(ఈ), పేరా 4.1.1.2



ఖమ్మం యూఎల్‌బీ- డీహెచ్‌డబ్ల్యూ (ట్యూబ్ లైట్లు) ఎమ్ఎస్‌డబ్ల్యూతో కలిపి డంపు స్థలంలో పారవేశారు
(ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 20)

### *4.1.1.3 పారిశుద్ధ్య వ్యర్థాలను వేరుచేయకపోవడం*

గృహాల ద్వారా ఉత్పత్తి అయిన పారిశుద్ధ్య వ్యర్థాలను[113] పాత వార్తాపత్రిక/తయారీదారులు అందించిన పౌచ్‌లలో చుట్టి, వ్యర్థాలను సేకరించేవారికి విడిగా అప్పగించాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షను 2.2.1.1 నిర్దేశిస్తుంది. విడిగా సేకరించిన తర్వాత, దానిని నేరుగా బయోమెడికల్ వ్యర్థాల దహన కేంద్రానికి లేదా మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎమ్ఆర్ఎఫ్)[114]కి పంపించాలి. నగరంలోని ఏర్పాట్ల ప్రకారం తగినంత పరిమాణంలో సేకరించినప్పుడు బయోమెడికల్ వ్యర్థాల దహన యంత్రానికి పంపించాలి.

యూఎల్‌బీల ద్వారా అమలు చేయడానికి మూలం వద్ద వేరుచేయవలసిన పారిశుద్ధ్య వ్యర్థాలుగా వర్గీకరించిన వస్తువుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేయలేదు, ప్రచారం చేయలేదు.

పారిశుద్ధ్య వ్యర్థాలను నిర్మూలించేందుకు దహన యంత్రాలతో కూడిన ప్రత్యేక సేకరణ కేంద్రాలను జీహెచ్ఎమ్‌సీతో సహా మచ్చుకు తనిఖీ చేసిన ఏ యూఎల్‌బీలోనూ ఏర్పాటు చేయలేదని, పారిశుద్ధ్య వ్యర్థాలను వేరుచేసే పద్ధతిని పాటించలేదని ఆడిట్ గమనించింది.

ఏడు యూఎల్‌బీలలో[115] పారిశుద్ధ్య వ్యర్థాలను వేరుచేసే పద్ధతి ప్రారంభించడమైందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 నవంబరు). కొత్తగూడెం యూఎల్‌బీలో సేకరించిన పారిశుద్ధ్య వ్యర్థాలను రిమిడియేషన్ ప్లాంట్‌లో దహన యంత్రాలతో నిర్మూలించినట్లు కూడా తెలిపింది. అయితే ఎటువంటి ఆధార పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు.

## 4.1.2 పునర్వినియోగించగల పదార్థాలను క్రమంలో పెట్టడానికి వ్యర్థాలను వేరుచేయడం

పునర్వినియోగించగల పదార్థాలను క్రమంలో పెట్టడానికి స్థానిక సంస్థలు ఎమ్ఆర్ఎఫ్‌లు లేదా ద్వితీయ స్థాయి నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని సెక్షన్ 15 (హెచ్) నిర్దేశిస్తుంది.

పొడి వనరుల సేకరణ కేంద్రాలు అనేవి ఎమ్ఆర్ఎఫ్‌లకు ఒక రూపం. ఇవి ఎమ్ఎస్‌డబ్ల్యూలోని వివిధ భాగాల నుండి

---

113 ఉపయోగించిన డైపర్‌లు, శానిటరీ టవల్‌లు లేదా నేప్‌కిన్‌లు, టాంపాన్‌లు, ఇన్‌కంటినెన్స్ షీట్‌లు, వంటి ఇతర వ్యర్థాలు.

114 ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 "మెటీరియల్స్ రికవరీ ఫెసిలిటీ"ని ఒక కేంద్రంగా నిర్వచిస్తుంది. వ్యర్థాలను పంపిణీ చేయడానికి ముందు లేదా దానిని ప్రాసెసింగ్ లేదా నిర్మూలన కోసం తీసుకోబోయే ముందుగా, అధీకృత అనధికారిక రంగానికి చెందిన వ్యర్థాలను సేకరించేవారు, అనధికారిక రీసైక్లర్లు లేదా స్థానిక సంస్థ లేదా ఈ ప్రయోజనానికై నిబంధనలలో పేర్కొన్న సంస్థ ద్వారా నిమగ్నమైన ఏదైనా ఇతర పని సిబ్బంది ద్వారా వ్యర్థాల వివిధ భాగాల నుండి పునర్వినియోగపరచదగిన వాటిని వేరు చేయడం, క్రమబద్ధంగా అమర్చడం, రికవరీని సులభతరం చేయడానికి స్థానిక సంస్థ లేదా నియమాలలో పేర్కొన్న ఏదైనా ఇతర సంస్థ లేదా వాటి ద్వారా అధికారం పొందిన ఏదైనా వ్యక్తి లేదా ఏజెన్సీ కంపోస్ట్ చేయతగని ఘన వ్యర్థాలను తాత్కాలికంగా ఇందులో నిల్వ చేయవచ్చు.

115 చందూరు, హాలియా, ఖమ్మం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, పీర్జాదిగూడ

పునర్వినియోగపరచదగిన[116] వాటిని వేరుచేయడం, క్రమంలో పెట్టడం, రికవరీ చేయడం వంటి వాటిని సులభతరం చేయడానికి యూఎల్‌బీలలో ఏర్పాటు చేయడమైంది. డీఆర్‌సీసీలపై ఆడిట్ పరిశీలనలు కింది విధంగా ఉన్నాయి:

**జీహెచ్ఎంసీలో:** టీఎస్/ఎస్‌సీటీపీ వద్ద పునర్వినియోగించగల పదార్థాల రికవరీ కోసం 14 డీఆర్‌సీసీలను ఏర్పాటు చేసినట్లు జీహెచ్ఎంసీ తెలియజేసింది (2023 జూన్).

జీహెచ్ఎంసీ ప్రాంతంలో, ప్రాథమిక సేకరణ వాహనాల నుండి ఎంఎస్‌డబ్ల్యూ సేకరణ కోసం 17 టీఎస్‌లు, 28 ఎస్‌సీటీపీలను మధ్యంతర నిల్వ సౌకర్యాలుగా స్థాపించడమైంది (పేరా *4.3.4*). జీహెచ్ఎంసీ పరిధిలో డీఆర్‌సీసీల ఏర్పాటుపై అందించిన డేటా నుండి 17 టీఎస్‌లు, 28 ఎస్‌సీటీపీలకు గాను *(అనుబంధం-4.6)* డీఆర్‌సీసీలను 13 టీఎస్‌లలో, ఆటో నగర్‌లోని ఒక ఎస్‌సీటీపీలో, 150 వార్డులకుగాను 89 వార్డులలో మాత్రమే స్థాపించారని ఆడిట్ గమనించింది.

61 వార్డుల పరిధిలోని మిగిలిన 4 టీఎస్‌లు, 27 ఎస్‌సీటీపీలలో డీఆర్‌సీసీలను ఏర్పాటు చేయకపోవడానికి గల కారణాలను కోరినప్పుడు, స్థల పరిమితుల కారణంగా ఇతర టీఎస్/ఎస్‌సీటీపీలలో డీఆర్‌సీసీలను ఏర్పాటు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది (2023 సెప్టెంబరు). అయితే, ఎస్ఏటీలను నిర్వహిస్తూ వ్యర్థాలను సేకరించేవారు ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించే సమయంలో రీసైక్లింగ్ చేయదగిన వాటిని రికవరీ చేసి సమీపంలోని డీఆర్‌సీసీ వద్ద జమ చేస్తున్నారు/ నేరుగా రీసైక్లర్‌లకు విక్రయిస్తున్నారని పేర్కొనడమైంది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** చందూరు, వర్ధన్నపేట మినహా పది యూఎల్‌బీలలో[117] డంపు స్థలాలలో డీఆర్‌సీసీలు స్థాపించారు. కాగా హాలియా యూఎల్‌బీలో డీఆర్‌సీసీ నిర్మాణం పురోగతిలో ఉంది (2022 నవంబరు). ఎల్లారెడ్డి యూఎల్‌బీలోని డంపు స్థలం ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో డీఆర్‌సీసీని ఉపయోగంలో పెట్టలేదని ఆడిట్ గమనించింది (2023 జనవరి), ఫలితంగా మిశ్రమ వ్యర్థాలను డంపు స్థలంలో జమ చేయడం జరిగింది (**చిత్రపటం సంఖ్య 2 (ఏ)**). బొల్లారం యూఎల్‌బీలో, అగ్ని ప్రమాదం కారణంగా ప్రస్తుత డీఆర్‌సీసీ పని చేయడం లేదు. డీఆర్‌సీసీని పునరుద్ధరించడానికి / పునర్నిర్మించడానికి యూఎల్‌బీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలోని పొడి వనరుల సేకరణ కేంద్రాలను ప్రస్తుతం ఉన్న డంపు స్థలాలలో ఎస్‌హెచ్‌జీలు[118], ప్రైవేట్ ఏజెన్సీల[119] (**చిత్రపటం సంఖ్య 2(బీ)**) ద్వారా రాబడేతర పంపకం ప్రాతిపదికన, యూఎల్‌బీలు కూడా తమకుతామే[120] నిర్వహిస్తున్నాయి. అయితే, యూఎల్‌బీల డంపు స్థలాలలో డీఆర్‌సీసీలను నిర్వహించడానికి ఈ ఎస్‌హెచ్‌జీలు, ప్రైవేట్ ఏజెన్సీలను అనుమతించే అధికారిక సర్క్యులర్/ఉత్తర్వులు ఆడిట్‌కు అందించలేదు. వ్యర్థాలను సేకరించేవారు/వ్యర్థాలను ఏరుకొనేవారు ఎంఎస్‌డబ్ల్యూ నుండి పునర్వినియోగించగల వస్తువులను (**చిత్రపటం సంఖ్య 2(సీ)**) వేరు చేసి/క్రమంలో పెట్టి, వాటిని డీఆర్‌సీసీల ఆపరేటర్‌లకు అందజేయడం జరుగుతుంది (**చిత్రపటం సంఖ్య 2(డీ)**). క్రమంలో పెట్టిన పునర్వినియోగించదగిన వస్తువులకు నిర్ణయించిన ధరల జాబితా ప్రకారం (**చిత్రపటం సంఖ్య 2(ఈ)**) మొత్తాన్ని వసూలు చేస్తారు.

వ్యర్థాలను సేకరించేవారు/వ్యర్థాలను ఏరుకొనేవారి నుండి సేకరించిన పునర్వినియోగించగల వస్తువులను ఎస్‌హెచ్‌జీలు / ప్రైవేట్ ఏజెన్సీలు / యూఎల్‌బీలు టోకు (హోల్‌సేల్) మార్కెట్ / తుక్కు డీలర్‌లకు విక్రయిస్తారు. డంపు స్థలాల వద్ద తుదిగా ఎంఎస్‌డబ్ల్యూ నిర్మూలన భారాన్ని కొంత మేరకు తగ్గించడానికి డీఆర్‌సీసీలలో పునర్వినియోగించగల పదార్థాలను వేరుచేయడం, క్రమబద్ధంగా అమర్చడం, రికవరీ అనేది వ్యర్థాల ప్రాసెసింగ్ పద్ధతుల్లో ఒకటి.

---

116 అట్ట పెట్టెలు, ప్లాస్టిక్ సీసాలు, గాజు సీసాలు, మిశ్రమ ప్లాస్టిక్, పుస్తకాలు, చిత్తు కాగితాలు, ఇనుము/లోహపు వస్తువులు, వాడిన చెప్పులు మొదలైనవి

117 బొల్లారం, కల్వకుర్తి, ఖమ్మం, ఖానాపూర్, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, పీర్జాదిగూడ, జహీరాబాదు యూఎల్‌బీలు

118 ఖమ్మం, మహబూబ్‌నగర్, జహీరాబాదు యూఎల్‌బీలలో

119 కొత్తగూడెం, నాగారం, పీర్జాదిగూడ యూఎల్‌బీలలో

120 కల్వకుర్తి, ఖానాపూర్, మంచిర్యా యూఎల్‌బీలలో

చిత్రపటాలు: పేరా.4.1.2



చిత్రపటం సంఖ్య 2(ఏ) ఎల్లారెడ్డి యూఎల్‌బీ - డీఆర్‌సీసీ ఉపయోగంలో లేదు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేది 2023 జనవరి 12)



చిత్రపటం సంఖ్య 2(ఏ) ఎల్లారెడ్డి యూఎల్‌బీ - డీఆర్‌సీసీ పనిచేయకపోవడం వల్ల డంపు స్థలంలో పారవేసిన మిశ్రమ వ్యర్థాలు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేది 2022 అక్టోబరు 18))

చిత్రపటాలు: పేరా.4.1.2




చిత్రపటం సంఖ్య 2(బీ): ప్రైవేట్ ఏజెన్సీ ఎకోటెక్ ఎన్విరో సొల్యూషన్స్ నిర్వహిస్తున్న ఖమ్మం డీఆర్‌సీసీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 20)





చిత్రపటం సంఖ్య 2(సీ): మహబూబ్‌నగర్ యూఎల్‌బీ - డంపు స్థలంలోని డీఆర్‌సీసీ వద్ద ఎమ్ఎస్‌డబ్ల్యూ నుండి ప్లాస్టిక్, గాజును వేరుచేయడం (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ 2023 మార్చి 24)



చిత్రపటం సంఖ్య 2(డీ): మహబూబ్‌నగర్ యూఎల్‌బీ - వ్యర్థాల సేకరణకర్తలు / చెత్త ఏరుకునేవారు వేరు చేసిన / క్రమబద్ధంగా అమర్చిన పునర్వినియోగించగల వస్తువులను డీఆర్‌సీసీలకు అప్పగించడం (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ 2023 మార్చి 24)



చిత్రపటం సంఖ్య 2(ఈ): మహబూబ్‌నగర్ యూఎల్‌బీ - డీఆర్‌సీసీలో ప్రదర్శించిన పునర్వినియోగపరచదగిన వస్తువుల ధరల పట్టిక బోర్డు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేది 2022 డిసెంబరు 13)

## 4.2 సేకరణ

ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్‌లో వేరు చేసిన మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ ఒక ముఖ్యమైన దశ అని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షన్ 2.3.2 నిర్దేశిస్తుంది. వ్యర్థాల సేకరణ సేవలలో అసమర్థత ప్రజారోగ్యంపై, పట్టణాలు, నగరాల అందమైన పరిసరాల స్వరూపంపై ప్రభావం చూపుతాయి. ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణలో ఆడిట్ కింది వాటిని గమనించింది.

### 4.2.1 ఉత్పత్తయిన వ్యర్థాల సేకరణలో అసంపూర్ణత

2017-18 నుండి 2021-22 మధ్య, రాష్ట్రంలో, జీహెచ్ఎమ్సీలో, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్బీలలో ఉత్పత్తయిన, సేకరించిన వ్యర్థాల పరిమాణం పట్టిక-4.1లో చూపడమైంది.

**పట్టిక-4.1: 2017-22 కాలంలో రాష్ట్రంలో, జీహెచ్ఎమ్సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్బీలలో ఉత్పత్తయిన, సేకరించిన వ్యర్థాల పరిమాణం స్థితిని చూపుతున్న వివరణ**

(రోజుకు టన్నులలో)

| సంవత్సరం | రాష్ట్రం | | | జీహెచ్ఎమ్సీ | | | మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్బీలు | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఉత్పత్తయినది | సేకరించినది | సేకరించనిది | ఉత్పత్తయినది | సేకరించినది | సేకరించనిది | ఉత్పత్తయినది | సేకరించినది | సేకరించనిది |
| 2017-18 | 7,871 | 7,814 | 57 | 4,864 | 4,864 | 0 | 337 | 308 | 29 |
| 2018-19 | 8,497 | 8,360 | 137 | 5,298 | 5,298 | 0 | 382 | 345 | 37 |
| 2019-20 | 9,285 | 9,270 | 15 | 5,799 | 5,799 | 0 | 437 | 414 | 23 |
| 2020-21 | 9,965 | 9,965 | 0 | 5,668 | 5,668 | 0 | 494 | 477 | 17 |
| 2021-22 | 11,057 | 11,057 | 0 | 6,166 | 6,166 | 0 | 538 | 525 | 13 |
| **మొత్తం** | **46,675** | **46,466** | **209** | **27,795** | **27,795** | **0** | **2,188** | **2,069** | **119** |

మూలం: ఎస్‌డబ్ల్యూఎమ్‌పై సీపీసీబీకి టీఎస్‌పీసీబీ సమర్పించిన వార్షిక నివేదికలు. జీహెచ్ఎమ్సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్బీలు అందించిన సమాచారం

2017-22 కాలంలో జీహెచ్ఎమ్సీలో ఉత్పత్తయిన వ్యర్థాల సేకరణ 100 శాతం జరిగిందని పట్టిక-4.1 నుండి గమనించవచ్చు. అయితే, అన్ని టీఎస్ / ఎస్‌సీటీపీల వద్ద తూనికలు లేకపోవడం వలన సేకరించిన వ్యర్థాల ఖచ్చిత పరిమాణాన్ని తెలుసుకోలేము.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్బీలలో:** ఆరు[121] యూఎల్బీలలో 2017-22 సంవత్సరాలలో ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తికి, సేకరణకి మధ్య అంతరాలు ఉన్నాయని, ఇది సేకరించని ఎమ్ఎస్‌డబ్ల్యూకి దారితీసిందని ఆడిట్ గమనించింది *(అనుబంధం-2.1)*. అంతేకాక, మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్బీలకుగాను, 12 యూఎల్బీలలో డంపుయార్డు వద్ద తూనికలను ఏర్పాటు చేయలేదు. తూనికలు లేకపోవడం వలన, సేకరించిన వ్యర్థాల ఖచ్చిత పరిమాణాన్ని, రికార్డులలో చూపిన వాటిని నిర్ధారించడం సాధ్యం కాదు.

ఎస్‌డబ్ల్యూఎమ్‌పై టీఎస్‌పీసీబీ వార్షిక నివేదికలలో చేర్చిన డేటా, మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్బీలు అందించిన 2019-20 నుండి 2021-22 సంవత్సరాలకి అందించిన డేటాలో సేకరించని ఎమ్ఎస్‌డబ్ల్యూకి సంబంధించిన డేటాలో వ్యత్యాసాలు ఉన్నాయని పైన పట్టిక-4.1 నుండి గమనించవచ్చు.

ఎస్‌డబ్ల్యూఎమ్‌పై వార్షిక నివేదికలో పొందుపరచడానికి ముందు, మున్సిపల్ ఘన వ్యర్థాలపై డేటాను యూఎల్బీల వద్ద అందుబాటులో ఉన్న గణాంకాలతో టీఎస్‌పీసీబీ సమన్వయం చేసుకోవాలని ఆడిట్ సిఫార్సు చేసింది.

మహబూబ్‌నగర్, వర్ధన్నపేట యూఎల్బీలలో వాహనాల కొరత కారణంగా ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ తగినంతగా లేదని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది (2023 నవంబరు). ఇంకా, చందూరు, హాలియా యూఎల్బీలలో 100 శాతం ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ జరుగుతోందని బదులిచ్చింది. అయితే, 100 శాతం ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణకు సంబంధించిన ఆధార పత్రాలను జతచేసినట్లుగా పేర్కొనప్పటికీ, వాటిని వారి సమాధానంలో సమర్పించలేదు.

(ఎ) **వర్ధన్నపేట యూఎల్బీ వార్డులలో వ్యర్థాల ఇంటింటి సేకరణలో తగినంత విస్తృతి లేకపోవడం:** 2017-18 నుండి 2021-22 మధ్యకాలంలో ఇంటింటి చెత్త సేకరణకు సంబంధించి మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్బీలు అందించిన సమాచారం ప్రకారం వర్ధన్నపేట యూఎల్బీలో (2018 ఆగస్టులో ఏర్పాటు చేయడమైంది) పట్టిక-4.2లో వివరించిన విధంగా 2018-22 సంవత్సరాలలో వార్డులలో ఇంటింటి చెత్త సేకరణ అసంపూర్తిగా జరిగిందని గమనించడమైంది.

---

[121] చందూరు, హాలియా, కల్వకుర్తి, ఖమ్మం, మహబూబ్‌నగర్, వర్ధన్నపేట

పట్టిక-4.2: వర్ధన్నపేటలో ఇంటింటి చెత్త సేకరణలో వార్డుల విస్తృతి అసంపూర్తి

| సంవత్సరం | యూఎల్‌బీలోని వార్డుల సంఖ్య | ఎమ్ఎస్‌డబ్ల్యూ ఇంటింటి సేకరణని వాస్తవంగా అమలు చేసిన వార్డుల సంఖ్య | ఎమ్ఎస్‌డబ్ల్యూ ఇంటింటి సేకరణని అమలు చేయని వార్డుల సంఖ్య |
|---|---|---|---|
| 2018-19 | 12 | 3 | 9 |
| 2019-20 | 12 | 6 | 6 |
| 2020-21 | 12 | 9 | 3 |
| 2021-22 | 12 | 10 | 2 |

మూలం: వర్ధన్నపేట యూఎల్‌బీ అందించిన సమాచారం

(బి) **బొల్లారం, ఎల్లారెడ్డి యూఎల్‌బీలలో ఎమ్ఎస్‌డబ్ల్యూ ఇంటింటి సేకరణలో హోటళ్ళు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన వాటికి విస్తృతి తగినంతగాలేదు:** పట్టిక-4.3లో వివరించిన విధంగా 2019-22 మధ్యకాలంలో రెండు యూఎల్‌బీలలో (బొల్లారం, ఎల్లారెడ్డి) హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన వాటి నుండి కూడా చెత్త సేకరణల విస్తృతి తగినంతగా లేదని ఆడిట్ గమనించింది.

పట్టిక-4.3: బొల్లారం, ఎల్లారెడ్డిలలో ఇంటింటి చెత్త సేకరణలో హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన వాటికి తగినంతగాలేని విస్తృతి

| వివరణ | బొల్లారం | | | ఎల్లారెడ్డి | | |
|---|---|---|---|---|---|---|
| | 2019-20 | 2020-21 | 2021-22 | 2019-20 | 2020-21 | 2021-22 |
| యూఎల్‌బీలోని హోటల్‌లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైనవాటి సంఖ్య | 182 | 196 | 215 | 252 | 252 | 252 |
| వాస్తవంగా సేకరణ చేసిన హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన వాటి సంఖ్య | 15 | 22 | 29 | 203 | 203 | 203 |
| సేకరణ చేయని హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన వాటి సంఖ్య | 167 | 174 | 186 | 49 | 49 | 49 |

మూలం: బొల్లారం, ఎల్లారెడ్డి యూఎల్‌బీలు అందించిన సమాచారం

(సి) **వాహనాల ఆవశ్యకత అంచనా:** ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II) లోని సెక్షను 2.3.5, నగరంలోని వ్యర్థాల ఉత్పత్తి అంచనాల ఆధారంగా (కనీసం రాబోయే 5 సంవత్సరాలకు) పరికరాలు లేదా వాహనాల కోసం నిర్దిష్ట ఆవశ్యకతలను లెక్కించాలని నిర్దేశిస్తుంది. మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలలో అందుబాటులో ఉన్న వాహనాల వివరాలు **అనుబంధం-4.3**లో ఉన్నాయి. 2017-22 మధ్యకాలంలో ఎమ్ఎస్‌డబ్ల్యూ ఇంటింటి సేకరణ తగినంతగా లేని మూడు యూఎల్‌బీలలో (బొల్లారం, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి) అందుబాటులో ఉన్న వాహనాల వివరాలను పట్టిక-4.4లో ఇవ్వడమైనది.

పట్టిక-4.4: 2017-18 నుండి 2021-22 మధ్యకాలంలో మచ్చుకు తనిఖీ చేసిన మూడు యూఎల్‌బీల ద్వారా ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణతోపాటు ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం వినియోగించిన వాహనాల వివరాలు.

| క్రమ సంఖ్య | యూఎల్‌బీ పేరు | 2017-22 మధ్యకాలంలో సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ (మెట్రిక్ టన్నులలో) | అందుబాటులో ఉన్న వాహనాల రకం | ప్రాథమిక సేకరణ కోసం అందుబాటులో ఉన్న వాహనాల సంఖ్య (ఆటోలు, ట్రాక్టర్లు) |
|---|---|---|---|---|
| 1. | బొల్లారం | 17,520 | ట్రాక్టర్లు-2,<br>సీవర్-కమ్-జెట్టింగ్ మెషిన్-1,<br>ఆటోలు-12, జేసీబీ-1<br>స్వీపింగ్ మెషిన్-1 | 14 |
| 2. | వర్ధన్నపేట | 20,750 | ఆటోలు-4, ట్రాక్టర్లు-1 | 5 |
| 3. | ఎల్లారెడ్డి | 4,549 | ఆటోలు-5, ట్రాక్టర్లు-2 | 7 |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన మూడు యూఎల్‌బీలు అందించిన సమాచారం

పైన పేర్కొన్న వాటి నుండి, వాహనాల అవసరాన్ని అంచనా వేయడానికి ఏకరీతి విధానాన్ని అనుసరించలేదని గమనించడం జరిగింది. ఘన వ్యర్థాల నిర్వహణకు వాహనాల అవసరాన్ని యూఎల్‌బీలు అంచనా వేయాలి.

### 4.2.2 వీధులు ఊడ్చడం/వీధులు శుభ్రపరచడం

పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణ పరిస్థితులను నిర్ధారించడానికి పురపాలక సంస్థలు అందించే ప్రాథమిక సేవల్లో వీధులు శుభ్రపరచడం ఒకటి. తగినంత సిబ్బంది, సామగ్రితో సహా వీధులు ఊడ్చేందుకు చక్కటి ప్రణాళికాబద్ధమైన, నిర్ణీతకాల రోజువారీ వ్యవస్థను కలిగి ఉండాలని ఎమ్ఎస్డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షను 2.4.2 నిర్దేశిస్తుంది.

**జీహెచ్ఎమ్సీలో:** 30 సర్కిళ్లలో 150 వార్డుల్లో మొత్తం 9,013 కిలోమీటర్ల పొడవునా రోడ్డును రోజూ ఊడుస్తున్నట్లుగా జీహెచ్ఎమ్సీ తెలిపింది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్బీలలో:** ఒక యూఎల్బీ (ఎల్లారెడ్డి) వీధులు ఊడ్చడానికి సంబంధించిన డేటాను ఆడిట్కు సమర్పించలేదు. మిగిలిన మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 13 యూఎల్బీలలో 2,685.9 కి.మీ. రహదారికిగాను, యూఎల్బీలు రోజువారీ వీధులు ఊడ్చడంలో భాగంగా 1,019 కి.మీల రహదారిని ఊడ్చాయని, 1,666.9 కి.మీకు (62 శాతం) రోజువారీగా వీధులు ఊడ్చడం నిర్వహించలేదని ఆడిట్ గమనించింది (**అనుబంధం-4.4**). ఏడు యూఎల్బీలలో[122], రోజువారీగా ఊడ్చని రహదారుల విస్తృతి 50 శాతం కంటే ఎక్కువగా ఉంది.

### 4.2.3 వ్యక్తిగత రక్షణ పరికరాలు

ఘన వ్యర్థాలను నిర్వహించే కార్మికులందరికీ యూనిఫాంలు, ఫ్లోరోసెంట్ జాకెట్లు, హ్యాండ్ గ్లోవ్లు, రెయిన్కోట్లు, తగిన పాదరక్షలు, మాస్కులతో సహా వ్యక్తిగత రక్షణ పరికరాలను (పీపీఈ) సదుపాయాల నిర్వాహకులు అందించేలా యూఎల్బీలు నిర్ధారించాలని, వాటిని కార్మిక సిబ్బంది ఉపయోగించాలని, ఎస్డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని నియమం 15 (జెడ్డి), నిర్దేశిస్తుంది. మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్బీలలో పీపీఈ కిట్ల వినియోగంపై ఆడిట్ కింది అంశాలను గమనించింది:

**జీహెచ్ఎమ్సీలో:** 2021-22లో ఎమ్ఎస్డబ్ల్యూ నిర్వహణలో ఉన్న 20,775 మంది కార్మికులకు యూనిఫాంలు మినహాయించి పీపీఈ కిట్లను అందించినట్లుగా జీహెచ్ఎమ్సీ అందించిన డేటా నుండి గమనించడం జరిగింది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్బీలలో:** మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్బీలు వ్యర్థాల నిర్వహణలో నిమగ్నమైన కార్మికశక్తికి పీపీఈ కిట్లను అందించినట్లుగా పేర్కొంటూ ఆడిట్కు సమాచారాన్ని అందించాయి. అయితే, హాలియా, ఖమ్మం, మహబూబ్నగర్ యూఎల్బీలలో ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో కార్మికులు పీపీఈ కిట్లను ధరించకుండా మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణను, వాహనాల్లో తరలించడాన్ని (**చిత్రపటం సంఖ్య 3**) ఆడిట్ గమనించింది. ఇంకా, ఆరు యూఎల్బీలలోని[123] డంపు స్థలాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో, కార్మికులు పీపీఈ కిట్లు ధరించకుండా ఎమ్ఎస్డబ్ల్యూని నిర్వహిస్తున్నట్లుగా ఆడిట్లో లేవనెత్తడం జరిగింది.

ఎమ్ఎస్డబ్ల్యూని నిర్వహించే కార్మిక సిబ్బందికి పీపీఈ కిట్లు అందించారని, వారిలో కొందరు వాటిని ధరించడం లేదని పట్టణ స్థానిక సంస్థలు బదులిచ్చాయి. ఇక నుంచి కార్మిక సిబ్బంది పీపీఈ కిట్లను ధరించేలా చూస్తామని యూఎల్బీలు పేర్కొన్నాయి.

పీపీఈ కిట్లని ఉపయోగించకపోవడం ప్రమాదకరం, తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, యూఎల్బీలు కార్మిక సిబ్బంది ద్వారా పీపీఈ కిట్ల వినియోగాన్ని నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

ఇంకా, ఎమ్ఎస్డబ్ల్యూని నిర్వహించడంలో పాల్గొన్న ఎస్ఏటీ డ్రైవర్లు ఆరోగ్య ప్రమాదాలకు గురవుతారు. నివారిత వ్యాధులకు వారికి ఆరోగ్య పరీక్షలు, టీకాలు అందించాల్సిన అవసరం ఉంది.

---

[122] ఖమ్మం, ఖానాపూర్, కొత్తగూడెం, మంచిర్యాల, నాగారం, వర్ధన్నపేట, జహీరాబాదు

[123] చందూరు, ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాల, నాగారం, పీర్జాదిగూడ

ఎస్ఏటీ డ్రైవర్లకు కొవిడ్-19 టీకా మినహా ఎలాంటి టీకాలు అందించలేదని, ఎటువంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించలేదని హైదరాబాదు మహానగర పాలక సంస్థ బదులిచ్చింది (2023 మే).

**చిత్రపటం సంఖ్య 3, పేరా 4.2.3**
**పీపీఈ కిట్లు లేకుండా కార్మిక సిబ్బంది ఎమ్ఎస్‌డబ్ల్యూని నిర్వహించడం**



హాలియా యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 జనవరి 10)



మహబూబ్‌నగర్ యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 24)



ఖమ్మం యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 20)



ఖమ్మం యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 20)

## 4.2.4 ఘన వ్యర్థాల నిర్వహణలో అనధికారిక వ్యర్థాల కార్మికులను ఏకీకృతం చేయకపోవడం

ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని నిబంధన 11(సి) ప్రకారం, ఎస్‌డబ్ల్యూఎమ్ వ్యవస్థతో చెత్తను ఏరుకునేవారు లేదా అనధికారికంగా వ్యర్థాలను సేకరించేవారి ఏకీకరణకు సంబంధించి విస్తృత మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం అందించాలి. నిబంధన 15(సి) ప్రకారం, అనధికారిక వ్యర్థాల సేకరణదారుల సంస్థలను గుర్తించే వ్యవస్థను ఏర్పాటు చేయడం, ఇంటింటికి చెత్త సేకరణతోపాటు ఎస్‌డబ్ల్యూఎమ్‌లో వారి భాగస్వామ్యాన్ని సులభతరం చేసే వ్యవస్థను ఏర్పాటు చేయడం యూఎల్‌బీల విధి. ఇంకా, యూఎల్‌బీలు ఎస్‌హెచ్‌జీల ఏర్పాటును సులభతరం చేయాలి, గుర్తింపు కార్డులను అందించాలి, ఆ తర్వాత ఎస్‌డబ్ల్యూఎమ్‌లో సమన్వయంతోపాటు వ్యర్థాల ఇంటింటి సేకరణని ప్రోత్సహించాలి. అన్ని యూఎల్‌బీలు చెత్త ఏరుకునేవారు, వ్యర్థాల డీలర్ల నమోదు కోసం ఒక పథకాన్ని కలిగి ఉండాలని రాష్ట్ర విధానం (పేరా 6.6) నిర్దేశిస్తుంది.

**జీహెచ్ఎమ్‌సీలో:** ఆడిట్‌కు అందించిన సమాచారం నుండి గమనించినట్లుగా స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీలు), వ్యర్థాల సేకరణదారుల సంస్థలను అనుసంధానం చేయలేదు.

ప్రస్తుత ఎస్ఏటీ వాహన డ్రైవర్లు, వారి సహాయకులు ఒకప్పుడు అనధికారిక వ్యర్థాల సేకరణదారులు, వారికి ఎస్ఏటీలు అందించి వ్యర్థాల సేకరణ వ్యవస్థలో అనుసంధానం చేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

రాష్ట్ర ప్రభుత్వం ఇంకా విస్తృత మార్గదర్శకాలను రూపొందించాల్సి ఉంది. ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకారం, సంస్థల గుర్తింపు కోసం, అనధికారిక వ్యర్థాల సేకరణదారుల కోసం స్థిరమైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** మహబూబ్‌నగర్ యూఎల్‌బీలో, నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలలో (2018, 2020, 2021) అనధికారిక వ్యర్థ కార్మికులను గుర్తించడం జరిగింది. 27 అనధికారిక చెత్త ఏరుకునేవారిని గుర్తించి, ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలను చేపట్టడానికి వార్డులను కేటాయించడమైంది. మిగిలిన 13 మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో ఎస్‌హెచ్‌జీలకు, చెత్తను ఏరుకునేవారికి అటువంటి అనుసంధానం జరగలేదు.

చెత్తను ఏరుకునేవారి ప్రమేయం కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేయలేదని, చెత్తను ఏరుకునేవారు, వ్యర్థాల డీలర్ల నమోదుకు ఎటువంటి పథకం లేదని ఆడిట్ గమనించింది. అధికారిక మార్గదర్శకాలు లేదా పథకం లేనందున, అనధికారిక రంగం సేవలను సమర్థవంతంగా వినియోగించుకోలేక పోయారు.

ఆడిట్ పరిశీలనలను గుర్తించామని, రాష్ట్ర విధానంలో అవసరమైన మార్గదర్శకాలను పొందుపరచడానికి రాష్ట్ర స్థాయి ఎస్‌డబ్ల్యూఎమ్ కమిటీ ముందు ఈ అంశాన్ని ఉంచుతామని పురపాలక పరిపాలన కమీషనరు, సంచాలకులు సమాధానం ఇచ్చారు (2023 ఫిబ్రవరి). తరువాత, 12,273 చెత్తను ఏరుకునేవారిని యూఎల్‌బీలు గుర్తించాయని, ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలతో అనుసంధానించామని పేర్కొన్నారు (2023 జూన్). అయితే ఎలాంటి ఆధార పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు.

## 4.3 ఘన వ్యర్థాల తరలింపు

దుర్వాసన, చెత్తాచెదారం, అసహ్యకరమైన పరిస్థితులను నివారించడానికి ప్రత్యేకంగా రూపొందించిన, కప్పి ఉంచిన రవాణా వ్యవస్థ ద్వారా పర్యావరణపరంగా మంచి పద్ధతిలో శుద్ధి చేసిన, పాక్షికంగా శుద్ధి చేసిన లేదా శుద్ధి చేయని ఘన వ్యర్థాలను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తీసుకొనిపోవడాన్ని ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 "తరలింపు"గా నిర్వచిస్తుంది.

### 4.3.1 బహిరంగ వాహనాల్లో ఘన వ్యర్థాల తరలింపు

చెత్తను తరిలించడానికి ఉపయోగించే వాహనాలలోని వ్యర్థాలను ప్రజలకు కనిపించకుండా కప్పి ఉంచాలని, వ్యర్థాలు బయటకు చిందకుండా నిరోధించే సౌకర్యాన్ని కలిగి ఉండాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016లోని సెక్షను 2.3.2 నిర్దేశిస్తుంది. దీని కోసం, ఎమ్ఎస్‌డబ్ల్యూ వాహనాలను కప్పి ఉంచి, రెండు వేర్వేరు కంటైనర్లు లేదా సమర్థవంతమైన విభజనతో ఒకే కంటైనర్‌తో అందించాలి.

**జీహెచ్ఎమ్‌సీలో:** 2021 జనవరిలో బదిలీ స్టేషన్ల (టీఎస్) నిర్వహణని కూడా రాయితీ సంస్థకు జీహెచ్ఎమ్‌సీ అప్పగించింది. బదిలీ స్టేషను ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో ఆడిట్ గమనించిన ప్రకారం, ప్రాథమిక సేకరణ వాహనాల్లో బదిలీ స్టేషనుకు తీసుకువచ్చిన ఎమ్ఎస్‌డబ్ల్యూని ఒక టిప్ కార్ట్‌లోకి దించుతారు. దాని నుండి కుదించడం కోసం గాలి చొరబడకుండా మూయబడిన కుదించే యంత్రంలోకి బదిలీ చేస్తారు. తరలించే సమయంలో లీకేజీ లేకుండా హుక్కును కలిగిన వాహనంలో జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి సురక్షితంగా బదిలీ చేస్తారు. బదిలీ స్టేషనును రాయితీ సంస్థకు అప్పగించడానికి ముందు, ఎమ్ఎస్‌డబ్ల్యూని జీహెచ్ఎమ్‌సీ తన స్వంత వాహనాలలో జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించడం జరిగింది. అప్పగించడానికి ముందు, ఆ తర్వాత అనుసరించిన పద్ధతిని చూపే తులనాత్మక చిత్రాన్ని **చిత్రపటం సంఖ్యలు 4, 5** లలో ఇవ్వడమైంది. జీహెచ్ఎమ్‌సీలో, బదిలీ స్టేషను నిర్వహణను రాయితీ సంస్థకు అప్పగించడానికి ముందు, ఎమ్ఎస్‌డబ్ల్యూను బహిరంగ వాహనాల్లో జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తీసుకెళ్లడం జరిగింది.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** ఐదు యూఎల్‌బీల[124] డంపు స్థలాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో ఎమ్ఎస్‌డబ్ల్యూని కప్పి ఉంచకుండా డంపు స్థలాలకు తరలించినట్లుగా ఆడిట్ గమనించింది (**చిత్ర పటం సంఖ్య 6**). ఈ కప్పి ఉంచని వాహనాలు తరలింపు సమయంలో దుర్వాసన వెదజల్లుతాయి. వ్యర్థాలను వెదజల్లడంతోపాటు ప్రజలకు

[124] ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, జహీరాబాదు

అసౌకర్యాన్ని కలిగిస్తాయి. అలాగే ఘన వ్యర్థాలను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి పరిశుభ్రంగా బదిలీ చేసే లక్ష్యాన్ని దెబ్బతీస్తుంది.

ఎమ్ఎస్‌డబ్ల్యూని తరలించే వాహనాలకు రక్షణ కవచం ఉండేలా చర్యలు తీసుకుంటామని పట్టణ స్థానిక సంస్థలు సమాధానమిచ్చాయి.

కప్పి ఉంచిన వాహనాల ద్వారా ఘన వ్యర్థాలను తరలిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 నవంబరు). అయితే ఎలాంటి ఆధార పత్రాలను అందించలేదు.

**చిత్రపటం సంఖ్య 4, పేరా 4.3.1**

**బదిలీ స్టేషను నిర్వహణను రాయితీ సంస్థకు అప్పగించడానికి ముందు జీహెచ్ఎమ్‌సీలో కప్పి ఉంచకుండా బహిరంగ వాహనాల్లో ఎమ్ఎస్‌డబ్ల్యూ తరలింపు**



మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన ఫోటోలు

చిత్రపటం సంఖ్య 5, పేరా 4.3.1

జీహెచ్ఎమ్‌సీ బదిలీ స్టేషను నిర్వహణను అప్పగించిన తర్వాత రాయితీ సంస్థ ద్వారా మూసి ఉంచిన వాహనాలలో ఎమ్ఎస్‌డబ్ల్యూ తరలింపు




మూలం: 2022 అక్టోబర్ 28, 2023 జనవరి 18న నిర్వహించిన ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ

చిత్రపటం సంఖ్య 6, పేరా 4.3.1

కప్పి ఉంచని వాహనాల్లో ఎమ్ఎస్‌డబ్ల్యూ తరలింపు



ఖమ్మం యూఎల్‌బీ
(ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 20)



ఖమ్మం యూఎల్‌బీ
(ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 24)

చిత్రపటం సంఖ్య 6, పేరా 4.3.1

కప్పి ఉంచని వాహనాల్లో ఎమ్ఎస్‌డబ్ల్యూ తరలింపు







| | |
|---|---|
| కొత్తగూడెం యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 డిసెంబరు 20) | మహబూబ్‌నగర్ యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 మార్చి 24) |






| | |
|---|---|
| మంచిర్యాల యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 నవంబరు 03) | జహీరాబాదు యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2023 జనవరి 12) |

## 4.3.2 అనుమతి లేకుండా రవాణా వాహనాల వినియోగం

మోటారు వాహనాల (ఎమ్‌వీ) చట్టం 1988లోని సెక్షను 39, 55, 56 ప్రకారం, చట్టం, దాని కింద రూపొందించిన నియమాలలోని అన్ని ఆవశ్యకతలకు అనుగుణంగా వాహనం పనిచేస్తుందని నిర్దిష్ట సంస్థ జారీ చేసిన చోదన స్థితి ధ్రువపత్రాన్ని కలిగి ఉండకపోతే, ఎమ్‌వీ చట్టం, 1988లోని సెక్షను 39 ప్రయోజనం కోసం రవాణా వాహనం నమోదు చెల్లుబాటు అవ్వదు.

**జీహెచ్ఎమ్‌సీలో:** 2021 జనవరిలో బదిలీ స్టేషన్ నిర్వహణను జీహెచ్ఎమ్‌సీ రాయితీ సంస్థకు అప్పగించడమైంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు[125] అనుగుణంగా, ప్రాసెసింగ్ కేంద్రాలకు ఎమ్ఎస్‌డబ్ల్యూని రవాణా చేసే పనితో సహా మొత్తం జీహెచ్ఎమ్‌సీ ప్రాంతంలోని (మొత్తం 30 సర్కిళ్ళు) ఎమ్ఎస్‌డబ్ల్యూ ద్వితీయ సేకరణను జీహెచ్ఎమ్‌సీ 2022 జూన్‌లో రాయితీ సంస్థకి అప్పగించింది. మొత్తం 30 సర్కిళ్ళలో ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాథమిక సేకరణని ఇప్పటికీ జీహెచ్ఎమ్‌సీ నిర్వహిస్తోంది.

[125] ఎమ్ఏయూడీ (జీహెచ్ఎమ్‌సీ.II) శాఖ వారి జీ.ఓ.ఆర్‌టీ.నం.173 తేదీ 2022 మార్చి 16

చెల్లుబాటు అయ్యే అనుమతి లేకుండా ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం రవాణా వాహనాలను నడిపిన సందర్భాలను జీహెచ్ఎమ్‌సీలో ఆడిట్ గుర్తించలేదు.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర14 యూఎల్‌బీలలో:** వాహనాల నమోదు ధ్రువపత్రం (ఆర్‌సీ), చెల్లుబాటు అయ్యే వాహన చోదన స్థితి ధ్రువపత్రం (వీఎఫ్‌సీ), వాహన బీమా పత్రం (వీఐసీ) వివరాలతో పాటు ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు ఉపయోగించిన వాహనాల వివరాలు **అనుబంధం-4.5**లో ఉన్నాయి.

చందూరు యూఎల్‌బీలో ఆర్‌సీ, వీఎఫ్‌సీ, వీఐసీ లేకుండానే నాలుగు వాహనాలనూ నడుపుతున్నట్లుగా ఆడిట్ గమనించింది. వర్ధన్నపేట యూఎల్‌బీలో, మొత్తం ఐదు వాహనాలు వీఎఫ్‌సీ, వీఐసీ లేకుండానే నడుపుతున్నారు. జహీరాబాదు యూఎల్‌బీలో, మొత్తం 47 వాహనాలు వీఎఫ్‌సీ లేకుండానే నడుపుతున్నారు. ఇంకా, కింది అంశాలను గమనించడమైనది

i. 428 వాహనాలకుగాను, 42 వాహనాలకు నమోదు ధ్రువపత్రం లేదు (9.8 శాతం).

ii. 249 వాహనాలకుగానూ, 198 వాహనాలకు వీఎఫ్‌సీ లేదు (79.5 శాతం). మిగిలిన 179 వాహనాలకు సంబంధించి సమాచారం అందించలేదు.

iii. 259 వాహనాలకుగానూ, 187 వాహనాలకు వీఐసీ లేదు (72.2 శాతం). మిగిలిన 169 వాహనాలకు సంబంధించి సమాచారం అందించలేదు.

ఈ లోపాలు, రవాణా వాహనాల నిర్వహణలో రహదారి భద్రత, జవాబుదారీతనం, ప్రమాద నిర్వహణను నిర్ధారించడానికి సంబంధించిన శాసనపరమైన ఉద్దేశాన్ని దెబ్బతీసాయి. యూఎల్‌బీలలో అంతర్గత నియంత్రణ యంత్రాంగం లేకపోవడాన్ని ఇది సూచిస్తుంది.

### 4.3.3 వ్యర్థాల తరలింపు కోసం సమాచార నిర్వహణ వ్యవస్థ

ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేసే మూలం నుండి అధీకృత గమ్యస్థానానికి తరలించడం దాని సరైన నిర్మూలనని నిర్ధారించడానికి ముఖ్యమైనది. ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షను 2.3.12.1, ఎస్‌డబ్ల్యూఎమ్ వ్యవస్థను పర్యవేక్షించడంలో భాగంగా భూగోళ స్థానీయ వ్యవస్థ (జీపీఎస్), భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) వంటి సమాచార సాంకేతికతలను అనుసంధానం చేయాలని నిర్దేశిస్తుంది. వ్యర్థాల రవాణా వాహనాలను పర్యవేక్షించడానికి, జాడ తెలుసుకోవడానికి, వ్యర్థాల తరలింపులో ఏవైనా అక్రమాలను గుర్తించడానికి జీఐఎస్‌తో జీపీఎస్‌ను సమకాలీకరించాలి.

**జీహెచ్ఎమ్‌సీలో:** జీహెచ్ఎమ్‌సీ ప్రాంతంలోని 30 సర్కిళ్ళలో మున్సిపల్ ఘన వ్యర్థాల ఇంటింటి సేకరణ కోసం వ్యర్థాల సేకరణ వారికి సరఫరా చేసిన 4,500 ఎస్ఏటీలకు గానూ, కేవలం 4,274 మాత్రమే పని చేస్తున్నాయి. 30 సర్కిళ్ళలో 226 ఎస్ఏటీలు పనిచేయకపోవడానికి గల కారణాలను ఆడిట్‌కు సమర్పించలేదు. పనిచేస్తున్న 4,274 ఎస్ఏటీలలో 4,146 ఎస్ఏటీలకు జీపీఎస్ పరికరం అమర్చడమైంది. మిగిలిన 128 ఎస్ఏటీలకు త్వరలో జీపీఎస్ పరికరం అమర్చనున్నట్లు జీహెచ్ఎమ్‌సీ తెలిపింది (2023 మే). ప్రత్యేక ఎస్ఏటీ కంట్రోల్ రూమ్ (**చిత్రపటం సంఖ్య 7**) నుండి జీపీఎస్ వ్యవస్థ/ పోర్టల్ ద్వారా ఎస్ఏటీలను పర్యవేక్షించడం జరుగుతోంది.

**చిత్రపటం సంఖ్య 7, పేరా 4.3.3**
**జీహెచ్ఎంసీలో ఎస్ఏటీల జీపీఎస్ ట్రాకింగ్**

**TS09UD4096 (కూకట్‌పల్లి సర్కిల్)**




**TS09UB1560 (మూసాపేట సర్కిల్)**




మూలం: జీహెచ్ఎంసీ అందించిన స్క్రీన్‌షాట్‌లు

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో 428 వాహనాలు ఉన్నాయి. మచ్చుకు తనిఖీ చేసిన ఏడు యూఎల్‌బీలకు చెందిన 193 వాహనాలకు సంబంధించి ఆడిట్‌కు అందించిన జీపీఎస్ పరికరాల సమాచారం ప్రకారం, 65 వాహనాల్లో[126] జీపీఎస్ పరికరాలు అమర్చలేదు.

అందువల్ల, జీహెచ్ఎంసీలోని 128 ఎస్ఏటీలకు, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలోని 65 వాహనాలకు జీపీఎస్ సదుపాయాన్ని ఏర్పాటు చేయకపోవడం వలన ఎమ్ఎస్‌డబ్ల్యూ తరలింపు వాహనాలపై పర్యవేక్షణ లోపాన్ని, ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి సరిపోని ట్రాకింగ్ వ్యవస్థని సూచించింది.

చందూరు, హాలియా, కొత్తగూడెం, నాగారం యూఎల్‌బీలలో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అమర్చారని, కానీ అది పని చేయడం లేదని, వాటిని సరిచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 నవంబరు). అయితే, వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమర్చలేదని, ఈ నాలుగు యూఎల్‌బీలు ఆడిట్‌కు అందించిన సమాచారానికి ఈ సమాధానం విరుద్ధంగా ఉంది.

[126] చందూరు (4), హాలియా (8), కల్వకుర్తి (15), ఖమ్మం (19), కొత్తగూడెం (2), నాగారం (12), వర్ధన్నపేట (5)

ఖమ్మం యూఎల్‌బీలో, అన్ని ఎస్‌డబ్ల్యూఎమ్ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్‌ను అమర్చడం జరిగిందని, వర్ధన్నపేట యూఎల్‌బీలో ఇటీవలే జీపీఎస్ ట్రాకింగ్ అమర్చడమైందని కూడా రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 నవంబరు). అయితే, జీపీఎస్ ట్రాకింగ్ సదుపాయం అమర్చడానికి సంబంధించి రుజువుగా ఎలాంటి ఆధార పత్రాలను ఆడిట్‌కు అందించలేదు.

### 4.3.4 హైదరాబాదు మహానగర పాలక సంస్థలో బదిలీ స్టేషన్ల నిర్వహణ

ఘన వ్యర్థాల ప్రాథమిక తరలింపులో మూలం వద్ద ఉత్పత్తి నుండి మధ్యంతర నిల్వ కేంద్రాలకు (టీఎస్, ఎస్‌సీటీపీలు, ఆర్‌సీవీలు) తరలింపును కలిగి ఉంటుంది. ద్వితీయ స్థాయి తరలింపులో వ్యర్థాలను మధ్యంతర నిల్వ కేంద్రాల నుండి ప్రాసెసింగ్, నిర్మూలన సదుపాయాలకు తరలించడం జరుగుతుంది. తూకం వేసే సదుపాయాలతో వ్యర్థాలను వేరు చేసేందుకు సరిపడా స్థలంలో బదిలీ స్టేషన్ని ఏర్పాటు చేయాలి.

రాయితీ ఒప్పందంలోని అధికరణం 2.1 (డి), (ఇ) ప్రకారం, రాయితీ సంస్థ ప్రస్తుతం ఉన్న మూడు[127] బదిలీ స్టేషనుల స్థాయిని పెంచాలి[128], వాటిని నిర్వహించాలి. ఇంకా ఐదు[129] కొత్త బదిలీ స్టేషన్‌లను అభివృద్ధి చేయాలి. కొత్త బదిలీ స్టేషన్‌ల నిర్మాణానికి అవసరమైన భూమిని జీహెచ్‌ఎమ్‌సీ సమకూర్చాలి.

రాయితీ సంస్థ 17 బదిలీ స్టేషన్‌లను అభివృద్ధి చేసి, నిర్వహించిందని, అదనంగా 28 ఎస్‌సీటీపీలను ఏర్పాటు చేసి, 66 తిరస్కృతులను కుదించే వాహనాలను (ఆర్‌సీవీలు-మొబైల్ ఎస్‌సీటీపీలు) మోహరించిందని జీహెచ్‌ఎమ్‌సీ అందించిన సమాచారం నుండి ఆడిట్ గమనించింది. జీహెచ్‌ఎమ్‌సీ ప్రాంతంలో ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం బదిలీ స్టేషన్‌లు, ఎస్‌సీటీపీలు, ఆర్‌సీవీల వివరాలు **అనుబంధం-4.6**లో ఇవ్వడమైంది. బదిలీ స్టేషనుల ఏర్పాటు కోసం భూనిర్వహణపై ఆడిట్ పరిశీలనలు తదుపరి పేరాల్లో ఉన్నాయి.

ప్రారంభంలో 2009 సంవత్సరంలో జీహెచ్‌ఎమ్‌సీలో ఎనిమిది బదిలీ స్టేషన్‌లను నిర్వహించేవారు, తరువాత ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి, సేకరణ పెరుగడం వలన బదిలీ స్టేషన్‌ల సంఖ్యను పెంచామని హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానమిచ్చింది (2023 ఏప్రిల్). ఇంకా, సంబంధిత అవసరాలను తీర్చడానికి రాయితీ ఒప్పందంలో చెప్పిన ఐదు స్థానాలకు బదులుగా కొత్త ప్రదేశాలలో[130] టీఎస్/ఎస్‌సీటీపీలను స్థాపించడం జరిగింది. అన్ని ఎస్‌సీటీపీలు జీహెచ్‌ఎమ్‌సీ స్థలంలోనే పనిచేస్తున్నాయని కూడా జీహెచ్‌ఎమ్‌సీ తెలిపింది.

#### *4.3.4.1 ఎంపిక చేసిన హైదరాబాదు మహానగర పాలక సంస్థ జోన్‌లలో బదిలీ స్టేషన్‌లు, ద్వితీయ సేకరణ బదిలీ కేంద్రాలు, తిరస్కృతులను కుదించే వాహనాలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు*

బదిలీ స్టేషన్‌లు (టీఎస్), ద్వితీయ సేకరణ బదిలీ కేంద్రాలు (ఎస్‌సీటీపీలు), తిరస్కృతులను కుదించే వాహనాల (ఆర్‌సీవీ)పై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీని ఆడిట్ నిర్వహించింది. పరిశీలనలను పట్టిక-4.5లో వివరించడమైనది.

---

127 ఇమ్లీబన్, లోయర్ ట్యాంక్ బండ్, యూసఫ్‌గూడ

128 లేఅవుట్, నిర్మాణ సంబంధ వివరాలు మొదలైనవాటితోపాటు బదిలీ స్టేషను కోసం డ్రాయింగ్‌ల తయారీ, తూనిక యంత్రాల ఏర్పాటు, కంప్యూటరీకరించిన బిల్లింగ్ వ్యవస్థ, వాహన కదలికలను జాడ తెలుసుకోవడం, వేరు చేయడానికి సదుపాయాలు

129 ఫతుల్లాగూడ, గంధంగూడ, క్రాప్రా, శేరిలింగంపల్లి, షంషీగూడ

130 ఫతుల్లాగూడ స్థానంలో నాగోల్ వద్ద టీఎస్, గంధంగూడ స్థానంలో కాటేదాన్ వద్ద టీఎస్, క్రాప్రా స్థానంలో సాకేత్ వద్ద టీఎస్, శేరిలింగంపల్లి, జగద్గిరిగుట్ట టీఎస్ స్థానంలో ఖాజాగూడ, నెహ్రూనగర్ ఎస్‌సీటీపీలు, షంషీగూడ స్థానంలో ఎల్లమ్మబండ ఎస్‌సీటీపీ

పట్టిక-4.5: మచ్చుకు తనిఖీ చేసిన సర్కిళ్లలో టీఎస్, ఎస్‌సీటీపీ, ఆర్‌సీపీలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు

| క్రమ సంఖ్య | జోను పేరు | టీఎస్ / ఎస్‌సీటీపీ, ఆర్ఎఫ్‌సీల స్థానం | ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ (జేపీవీ) ఆడిట్ పరిశీలనలు |
|---|---|---|---|
| 1. | కూకట్‌పల్లి | ఫతేనగర్- ఎస్‌సీటీపీ | ➢ ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాథమిక సేకరణ ఎస్ఏటీల ద్వారా జరుగుతుంది. పొడి, తడి చెత్తను వేరు చేయకుండా ఈ ఎస్‌సీటీపీకి తరలించడం జరిగింది (చిత్రపటం సంఖ్య 8 (ఏ)).<br>➢ తూకం కాటా, ప్రహరీ గోడ, హరిత హారం లేవు.<br>➢ ఎస్‌సీటీపీ ప్రక్కనే మురుగు నీరు ప్రవహించే నాలా ఉంది. |
| 2. | | ఖైత్లాపూర్-టీఎస్ | ➢ ఈ బదిలీ స్టేషన్ మొదటి అంతస్తులో ఉంచిన, హెచ్ఎస్‌సీలకు అనుసంధానించిన హాప్పర్ల ద్వారా ఎమ్ఎస్‌డబ్ల్యూను స్వీకరించడానికి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంచిన హెవా ప్లాటిక్ కంటైనర్లతో (హెచ్ఎస్‌సీలు) రెండు అంతస్తుల ఆర్‌సీసీ నిర్మాణాన్ని కలిగి ఉంది. ఎస్ఏటీలు చెత్తను తీసుకొచ్చి హెచ్ఎస్‌సీలలో కుదించడానికి హాప్పర్‌లలో డంపు చేస్తాయి. కుదించిన కంటైనర్‌లు రవాణా సమయంలో లీకేజీ లేకుండా హుక్ మౌంటెడ్ వాహనంలో సురక్షితంగా జవహర్‌నగర్ టీ అండ్ డీ కేంద్రానికి (చిత్రపటం సంఖ్య 8 (బీ)) బదిలీ చేస్తారు.<br>➢ తడి, పొడి చెత్తను వేరుచేయడం లేదు. మిశ్రమ పద్ధతిలో వచ్చిన మొత్తం చెత్తను హెచ్ఎస్‌సీలలో డంపు చేస్తున్నారు.<br>➢ తూకం కాటా ప్లాట్‌ఫారమ్‌ను నిర్మించారు కానీ ఉపయోగించడం లేదు.<br>➢ హరిత హారం, ప్రహరీ గోడ లేదు |
| 3. | | మచ్చబొల్లారం-టీఎస్ | ➢ తడి, పొడి చెత్తను వేరుచేయడం లేదు. మొత్తం చెత్తను మిశ్రమంగా అందుకోవడమైంది (చిత్రపటం సంఖ్య 8 (సీ i)).<br>➢ బదిలీ స్టేషను పైభాగంలో సరైన కప్పు లేకుండా బహిరంగ స్థలంలో పనిచేస్తోంది (చిత్రపటం సంఖ్య 8 (సీ ii)).<br>➢ తూకం కాటా ఏర్పాటు చేయలేదు.<br>➢ టీఎస్ ఏర్పాటు చేసిన భూమి యాజమాన్యంపై వివాదం నెలకొంది. |
| 4. | | కూకట్‌పల్లి మెట్రో రైలు - ఎస్‌సీటీపీ | ➢ తడి, పొడి చెత్తను వేరుచేయడం లేదు. మొత్తం చెత్తను మిశ్రమ పద్ధతిలో అందుకోవడమైంది.<br>➢ తూకం కాటా, ప్రహరీ గోడ, హరిత హారం లేవు. |
| 5. | ఖైరతాబాదు | పీపుల్స్ ప్లాజా - ఎస్‌సీటీపీ | ➢ తడి, పొడి చెత్తను వేరుచేయడం లేదు. మొత్తం చెత్తను మిశ్రమ పద్ధతిలో అందుకోవడమైంది.<br>➢ తూకం కాటా, ప్రహరీ గోడ, హరిత హారం లేవు. |
| 6. | | జేవీఆర్ పార్కు-ఎస్‌సీటీపీ | ➢ తూకం కాటా, ప్రహరీ గోడ లేవు.<br>➢ షెడ్ పైకప్పు లేకుండా బహిరంగ ప్రదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. తద్వారా కాలుష్యాన్ని, ప్రక్కనే ఉన్న పార్కును సందర్శించే పౌరులకు అసౌకర్యాన్ని కూడా కలిగిస్తున్నది (చిత్రపటం సంఖ్య 8 (డీ)). |
| 7. | | యూసఫ్‌గూడ-టీఎస్ | ➢ అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినప్పటికీ బదిలీ స్టేషను వినియోగంలోకి తీసుకురాలేదు (చిత్రపటం సంఖ్య 8(ఈ i)).<br>➢ ఎస్ఏటీలలో తీసుకువచ్చిన ఎమ్ఎస్‌డబ్ల్యూని బదిలీ స్టేషనుకి (చిత్రపటం సంఖ్య 8(ఈ ii)) చేరుకునే రహదారిపై పడవేయడం జరిగింది. జేసీబీల ద్వారా ఎత్తి, రాయితీ సంస్థకు చెందిన టిప్పర్ వాహనాల్లో ఉంచడమైంది. ఈ మిశ్రమ ఎమ్ఎస్‌డబ్ల్యూని తర్వాత జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి కప్పి ఉంచి తరలించడం జరిగింది. |
| 8. | చార్మినార్ | కాటేదాన్-టీఎస్ | ➢ తడి, పొడి చెత్తను వేరుచేయడం లేదు. మొత్తం చెత్తను మిశ్రమ పద్ధతిలో అందుకోవడమైంది.<br>➢ తూకం కాటా, హరిత హారం లేవు .<br>➢ పైకప్పు ఉన్న షెడ్‌లలో టీఎస్ పనిచేస్తోంది. రక్షణగా ప్రహరీ గోడ ఉంది. |
| 9. | | కాటేదాన్ - ఎస్‌సీటీపీ | ➢ పెట్ సీసాలు, గాజు, పేపర్లు, ఇనుము మొదలైన పొడి వ్యర్థాలను వేరు చేయడానికి డీఆర్‌సీసీ పనిచేస్తోంది.<br>➢ తూకం కాటా, హరిత హారం లేవు. |
| 10. | | సింగరేణి కాలనీ-ఆర్‌సీపీ | ➢ ఇది సేకరించిన వ్యర్థాలను కుదించే కదిలే వాహనం. ఎస్ఏటీలలో తీసుకొచ్చిన ఎమ్ఎస్‌డబ్ల్యూని కాంపాక్టర్ వాహనంలోకి దించిన తర్వాత స్వయంగా కుదించివేస్తుంది. లోడ్ చేసిన కాంపాక్టర్ వాహనం ఎమ్ఎస్‌డబ్ల్యూని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలిస్తుంది (చిత్రపటం సంఖ్య.8 (ఎఫ్)). |

ఇంకా, రాయితీ ఒప్పందంలోని అధికరణ 2.1 (ఇ) ప్రకారం, రాయితీ సంస్థ అభివృద్ధి చేయవలసిన మూడు బదిలీ స్టేషనుల వద్ద ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీని నిర్వహించడమైంది. యూసుఫ్‌గూడ వద్దనున్న ఒక బదిలీ స్టేషనుపై పరిశీలనలను **పట్టిక-4.5**లోని **క్రమ సంఖ్య.7**లో ఇవ్వడమైంది. ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో మిగిలిన రెండు బదిలీ స్టేషనులపై పరిశీలనలు కింది విధంగా ఉన్నాయి:

(i) లోయర్ ట్యాంక్ బండ్ వద్ద బదిలీ స్టేషన్ని అవసరమైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసినప్పటికీ, అది ఉపయోగంలోకి రాలేదు (2023 జనవరి) (**చిత్రపటం సంఖ్య 9 (ఏ)**). తరువాత, లోయర్ ట్యాంక్ బండ్ వద్దనున్న బదిలీ స్టేషన్‌ను 2023 మార్చిలో ఉపయోగంలోనికి తెచ్చినట్లుగా జీహెచ్ఎమ్‌సీ తెలిపింది (2023 ఏప్రిల్).

(ii) ఇమ్లీబన్ వద్ద ఉన్న బదిలీ స్టేషన్‌లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించలేదు (మొదటి అంతస్తులో ఉంచాల్సిన, హెచ్ఎస్‌సీలకు అనుసంధానించిన హాప్పర్ల ద్వారా ఎమ్ఎస్‌డబ్ల్యూను స్వీకరించడానికి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంచిన హివా స్టాటిక్ కంటైనర్లతో (హెచ్ఎస్‌సీలు)). ప్రస్తుతం సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూతో ఎస్ఏటీలు మొదటి అంతస్తు వరకు ర్యాంప్ ద్వారా వెళ్లి ఎమ్ఎస్‌డబ్ల్యూని నేరుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంచిన టిప్పర్ లారీలలోకి ఒక మార్గం ద్వారా వదలుతున్నారు. టిప్పర్ లారీలు నేరుగా ఎమ్ఎస్‌డబ్ల్యూని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలిస్తాయి (**చిత్రపటం సంఖ్య 9 (బీ)**).

రాయితీ ఒప్పందంలోని అధికరణం 5 (షెడ్యూల్-2) బదిలీ స్టేషను వద్ద రెండు తూకం కాటాల (ప్రవేశం వద్ద, నిష్క్రమణ వద్ద) ఏర్పాటును నిర్దేశిస్తుంది. అయితే, బదిలీ స్టేషనులోని ప్రవేశం, నిష్క్రమణ పాయింట్ల వద్ద తూకం కాటాలు లేవని ఆడిట్ గమనించింది. ఎస్‌సీటీపీలలో కూడా తూకం కాటాలు లేని కారణంగా, జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించడానికి ముందు జీహెచ్ఎమ్‌సీలో ఉత్పత్తయిన/సేకరించిన వాస్తవ వ్యర్థాల పరిమాణాన్ని అంచనా వేయడానికి ఎటువంటి యంత్రాంగం లేదు. అందువల్ల, జీహెచ్ఎమ్‌సీలో సేకరిస్తున్న వ్యర్థాల ఖచ్చిత పరిమాణం తెలియడం లేదు.

ఇమ్లీబన్ వద్ద బదిలీ స్టేషను ఆధునీకరణలో సివిల్ పనులు పూర్తయ్యాయని, పనిచేయడానికి స్థలం అందుబాటులో లేకపోవడంతో యంత్ర సంబంధ ఏర్పాట్లు పెండింగ్‌లో ఉన్నాయని, అందువల్ల ప్రస్తుతానికి బహిరంగ కార్యకలాపాలు చేపట్టామని హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇచ్చింది (2023 ఏప్రిల్). యూసఫ్‌గూడ బదిలీ స్టేషనుకు సంబంధించి, ఎస్ఏటీ వాహన కార్మికులు, జీహెచ్ఎమ్‌సీ టిప్పర్ డ్రైవర్ల సంఘాల సమస్యల కారణంగా యాంత్రీకరించిన కార్యకలాపాల ప్రారంభం ఆలస్యమైందని, వాటిని పరిష్కరించడం జరిగిందని, యాంత్రిక కార్యకలాపాలు 2023 మార్చి నుండి ప్రారంభమయ్యాయని తెలిపింది.

స్థల సమస్య కారణంగా బదిలీ స్టేషన్‌లు, ఎస్‌సీటీపీలలో తూకం కాటాలు ఏర్పాటు చేయలేదని హైదరాబాదు మహానగర పాలక సంస్థ తెలిపింది. అయితే, ఎమ్ఎస్‌డబ్ల్యూని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో తూకం వేస్తున్నారని తెలిపింది.

ఆ విధంగా, రాయితీ ఒప్పందం ప్రకారం రాయితీ సంస్థ మూడు బదిలీ స్టేషనులలో స్థాయిని పెంచి, నిర్వహించవలసి ఉండగా, ఇమ్లీబన్‌లోని ఒక బదిలీ స్టేషనుకు తగిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయలేదు. అంతేకాకుండా, ఎమ్ఎస్‌డబ్ల్యూ లోడ్ పెరుగుదలకు అనుగుణంగా సాకేత్, మచ్చబొల్లారం, నేరేడ్‌మెట్‌లలో రాయితీ సంస్థ స్థాపించిన, రాయితీ ఒప్పందంలో లేని మరో మూడు బదిలీ స్టేషన్‌లను వివాదాలు/స్థానిక సమస్యలు/కోర్టు కేసుల కారణంగా ఆధునీకరించడం జరుగలేదు.

చిత్రపటాలు: పేరా 4.3.4.1/పట్టిక-4.5

జీహెచ్ఎమ్‌సీలో ఎంపిక చేసిన జోన్‌లలో టీఎస్, ఎస్‌సీటీపీలు, ఆర్‌సీవీలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు



చిత్రపటం సంఖ్య 8(ఏ): ఫతేనగర్ ఎస్‌సీటీపీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 అక్టోబరు 27): పొడి, తడి చెత్తను వేరు చేయకుండా ఎస్ఏటీల ద్వారా ఎమ్ఎస్‌డబ్ల్యూ తరలింపు



చిత్రపటం సంఖ్య 8(బీ): ఖైత్లాపూర్ టీఎస్ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 అక్టోబరు 26): ఎమ్ఎస్‌డబ్ల్యూని హెవా స్టాటిక్ కంటైనర్‌లలోకి బదిలీ చేయడాన్ని చూపించే యంత్రాంగం




చిత్రపటం సంఖ్య 8(సీ i): మచ్చుబొల్లారం టీఎస్ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 అక్టోబరు 21): జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించడానికి హుక్ మౌంటెడ్ వాహనంలో హెవా స్టాటిక్ కంటైనర్‌ల బదిలీని చూపుతున్న యంత్రాంగం



చిత్రపటం సంఖ్య 8(సీ ii): మచ్చుబొల్లారం టీఎస్ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 అక్టోబరు 21): టీఎస్ పైభాగంలో సరైన కప్పు లేకుండా బహిరంగ ప్రదేశంలో పనిచేయడం







చిత్రపటం సంఖ్య 8(డీ): జేవీఆర్ పార్కు ఎస్‌సీటీపీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 డిసెంబరు 16): పరిసరాల సౌందర్య రూపాన్ని ప్రభావితం చేసే, పార్కును సందర్శించే పౌరులకు అసౌకర్యాన్ని కలిగించే కార్యకలాపాలు బహిరంగ ప్రదేశంలో జరగటం.

## చిత్రపటాలు: పేరా 4.3.4/పట్టిక-4.5

## జీహెచ్ఎమ్సీలో ఎంపిక చేసిన జోన్‌లలో టీఎస్, ఎస్సీటీపీలు, ఆర్సీవీలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు







చిత్రపటం 8(ఈ i) యూసఫ్‌గూడ టీఎస్ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 డిసెంబరు 16): అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినప్పటికీ బదిలీ స్టేషన్‌ని ఉపయోగంలోకి తీసుకురాలేదు






చిత్రపటం సంఖ్య 8(ఈ ii) యూసుఫ్‌గూడ టీఎస్ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 డిసెంబరు 16): ఎస్ఏటీలలో తీసుకువచ్చిన ఎమ్ఎస్‌డబ్ల్యూని టీఎస్‌కి చేరుకునే రహదారిపై పడవేయడం







చిత్రపటం సంఖ్య 8(ఎఫ్) సింగరేణి కాలనీ ఆర్సీవీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ 2022 నవంబరు 02): ఎస్ఏటీలలో తీసుకువచ్చిన ఎమ్ఎస్‌డబ్ల్యూను కాంపాక్టర్ వాహనంలోకి దింపి, ఆపై స్వయంగా కుదించినది. లోడ్ చేసిన కాంపాక్టర్ వాహనం ఎమ్ఎస్‌డబ్ల్యూని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలిస్తుంది

**చిత్రపటం సంఖ్య 9(ఏ), పేరా 4.3.4.1**

**లోయర్ ట్యాంక్ బండ్ వద్ద రాయితీ సంస్థ అభివృద్ధి చేసిన బదిలీ స్టేషన్‌ను ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేదీ (2023 జనవరి 18) నాటికి ఉపయోగంలోకి తీసుకురాలేదు**

| | |
|---|---|
|  |  |
| కొత్త బదిలీ స్టేషన్ పైకప్పుతో కప్పబడినది | గ్రౌండ్ ఫ్లోర్‌లోని హాప్పర్‌లకు అనుసంధానించిన హివా స్టాటిక్ కంటైనర్లు |
|  |  |
| మొదటి అంతస్తులో నిలువు హాప్పర్లు | ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో ప్రస్తుత బహిరంగ స్థలంలో నిర్వహిస్తున్న ఎమ్ఎస్‌డబ్ల్యూ బదిలీ కార్యకలాపాలు |

చిత్రపటం సంఖ్య 9(బీ), పేరా 4.3.4.1

ఇఫ్లీబన్‌లోని బదిలీ స్టేషన్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చలేదు (2022 అక్టోబర్ 31న ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ)









సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూతో ఎస్‌ఏటీలు ర్యాంప్ ద్వారా మొదటి అంతస్తుకు వెళ్లి, ఎమ్ఎస్‌డబ్ల్యూని నేరుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంచిన టిప్పర్ లారీలలోకి ఒక మార్గం ద్వారా వదులుతాయి.




ఉపయోగంలో లేని తూకం కాటా




ఇఫ్లీబన్‌లో మౌలిక వసతులు లేని బదిలీ స్టేషను

### 4.3.4.2 హైదరాబాదు మహానగర పాలక సంస్థలో బదిలీ స్టేషనుల ఏర్పాటులో స్థల నిర్వహణ

స్మశాన వాటికలోని ఒక బదిలీ స్టేషనుతో సహా ప్రైవేటు సొసైటీ/రక్షణ శాఖ/వివాదాస్పద భూముల్లో నాలుగు[131] బదిలీ స్టేషనులను ఏర్పాటు చేసినట్లుగా వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన (అనుబంధం-4.6) 17 బదిలీ స్టేషన్లపై జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం నుండి ఆడిట్ గమనించింది. ఇంకా, జియాగూడ వద్ద మూసీ నది ఒడ్డున ఒక బదిలీ స్టేషన్ని ఏర్పాటు చేసారు. ఇది బదిలీ స్టేషన్‌ల స్థాపన కోసం స్థలాల సరికాని ఎంపికని, పర్యావరణ ప్రమాదాలు, చుట్టుపక్కల ప్రాంతాలలో గాలి, నీరు కాలుష్యానికి గురయ్యే ప్రమాదాలను సూచిస్తుంది.

ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేనందున, అందుబాటులో ఉన్న స్థలాలను బదిలీ స్టేషన్లుగా అభివృద్ధి చేశామని, ఎస్‌సీటీపీలను చిన్న బదిలీ కేంద్రాలుగా అభివృద్ధి చేశామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

[131] దీప్తిశ్రీ నగర్, మచ్చబొల్లారం, నేరేడ్‌మెట్-మల్కాజిగిరి, సాకేత్

## 4.3.5 ఇతర ఆడిట్ పరిశీలనలు - నిష్క్రియంగా ఉన్న ఈ-ఆటోలు

ప్రాథమిక సేకరణ వాహనాలు స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉండాలని ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-II) సెక్షన్ 2.3.4 నిర్దేశిస్తుంది. ప్రాథమిక సేకరణ కోసం వాహనాన్ని ఎంచుకునే ముందు, ఉత్పత్తయ్యే వ్యర్థాల పరిమాణం, స్థానిక వాతావరణ పరిస్థితులు, ప్రాంతం యొక్క స్థలాకృతి, వాహనాల మరమ్మతు, నిర్వహణ కోసం అందుబాటులో ఉన్న సౌకర్యాలను అంచనా వేయడం మంచిది.

చెత్తను ఎత్తడానికి, తరలించడం కోసం హాలియా యూఎల్‌బీ నాలుగు ఈ-ఆటోలను మొత్తం ₹6.67 లక్షలతో కొనుగోలు (2019 నవంబరు) చేసింది. ఈ-ఆటోలు ఉద్దేశించిన ప్రయోజనం కోసం ఉపయోగించటం లేదని, యూఎల్‌బీ కార్యాలయ సముదాయం వద్ద నిష్క్రియంగా పడి ఉన్నాయని (2022 నవంబరు) ఆడిట్ గమనించింది (**చిత్రపటం సంఖ్య** 10).

వాహనాలు తక్కువ సామర్థ్యం కలవని, ఏటవాలు రహదారుల్లో సరిగ్గా కదలలేవని, తద్వారా ఇంటింటికీ వెళ్ళి చెత్త సేకరణ చాలా సమయం పడుతుందని గుర్తించినందున 2020 అక్టోబరు నుండి వాహనాలను నిష్క్రియంగా ఉంచామని, హాలియా పురపాలక కమీషనరు తెలియచేసారు (2022 నవంబరు). అందువల్ల, వాహనాలను కాలానుగుణ నిర్వహణ చేయకుండా నిష్క్రియంగా ఉంచడమైందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది. వాటిని వాడుతున్న సమయంలో, ఈ రకమైన వాహనాలు ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ, నిర్వహణ సేవలకు తగినవి కావని తెలిసిందని సమాధానం ఇచ్చింది (2023 నవంబరు).

దిగువ **చిత్రపటం సంఖ్య** 10లో చూపిన విధంగా, పీర్జాదిగూడ యూఎల్‌బీలో ఐదు ఈ-ఆటోలు నిష్క్రియంగా ఉన్నాయని గమనించడమైంది. మరిన్ని వివరాలను యూఎల్‌బీ అందించలేదు.

రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను అంగీకరించింది. ఈ ఐదు ఈ-ఆటోలు 2016కి ముందు, కొత్త చొరవగా, కొనుగోలు చేయడమైందని, కానీ వాడకం సమయంలో ఇది ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణకు తగినవి (ఆచరణీయమైనవి) కాదని తేలిందని సమాధానం ఇచ్చింది (2023 నవంబరు). ఈ ఐదు ఈ-ఆటోలు ఇప్పుడు అందంగా కనిపించేలా ముస్తాబు చేశామని, 3ఆర్ చొరవలో భాగంగా పార్కులో సెల్ఫీ పాయింటుగా ఉపయోగించడం జరుగుతోందని తెలిపింది.

ఈ విధంగా, ఉత్పత్తి అయ్యే వ్యర్థాల పరిమాణం, వాహన సామర్థ్యం, ఆ ప్రాంతం స్థలాకృతిని బట్టి వాహన అవసరాన్ని సరిగ్గా అంచనా వేయకపోవడంతో కొనుగోలు చేసిన వాహనాలను ఉద్దేశించిన ప్రయోజనానికి వాడనందున ₹6.67 లక్షల వ్యయం నిష్ఫలంగా ఉండిపోయింది.

**చిత్రపటం సంఖ్య 10, పేరా 4.3.5**




**హాలియా మునిసిపాలిటీ: పనిలేకుండా పడి ఉన్న చెత్తను ఎత్తే, తరలించే ఈ-ఆటోలు (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ 2022 నవంబరు 25)**




**పీర్జాదిగూడ యూఎల్‌బీ (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేది 2022 అక్టోబరు 04): డంపు స్థలం వద్ద పనిలేకుండా పడి ఉన్న ఐదు మినీ ఆటోలు**

## 4.4 రాయితీ సంస్థతో ఒప్పంద నిర్వహణ

### 4.4.1 ఎస్క్రో ఖాతాని నిర్వహించకపోవడం

రాయితీ ఒప్పందంలోని అధికరణం 7.2 (బి) (ii) ప్రకారం రాయితీ సంస్థకు చెల్లించాల్సిన శుద్ధి, నిర్మూలన టిప్పింగ్ ఫీజు మొత్తంలో 10 శాతాన్ని జీహెచ్ఎమ్సీ తగ్గించాలి/నిలిపి ఉంచాలి. ఈ మొత్తాన్ని ఒప్పందం ముగింపు తర్వాత బాధ్యతల[132] కోసం జాతీయ బ్యాంక్‌లోని ఎస్క్రో ఖాతాలో[133] ఉంచాలి. ముగింపు తర్వాతి కాలంలో సమానమైన త్రైమాసిక వాయిదాలలో ఈ మొత్తాన్ని రాయితీ సంస్థకు విడుదల చేయాలి. బ్యాంకర్లతో ఎస్క్రో ఒప్పందంలో దీనిని వివరంగా తెలియజేయాలి. ఏదైనా కారణాల వల్ల రద్దయిన సందర్భంలో, ఎస్క్రో ఖాతాలోని మొత్తాలను ముగింపు తర్వాతి బాధ్యతల కోసం ఉపయోగించేందుకు జీహెచ్ఎమ్సీ కేటాయిస్తుంది.

2012 ఫిబ్రవరి నుండి 2022 మార్చి వరకు తగ్గించిన మొత్తాన్ని తప్పనిసరి ఎస్క్రో ఖాతాకు బదులుగా భారతీయ స్టేట్ బ్యాంకు (బ్యాంకర్), లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాదు శాఖలో జీహెచ్ఎమ్సీ ప్రత్యేక కరెంటు ఖాతాలో జమ చేసినట్లుగా జీహెచ్ఎమ్సీ అందించిన సమాచారం నుండి ఆడిట్ గమనించింది. ఇంకా, టిప్పింగ్ ఫీజు బిల్లుల నుండి మినహాయించిన[134] ₹114.32 కోట్లలో, ₹105.27 కోట్ల మొత్తాన్ని కరెంటు ఖాతాకు జమ చేసి, మిగిలిన ₹9.05 కోట్ల మొత్తాన్ని 2022 మార్చి నాటికి ఈ ఖాతాకు జీహెచ్ఎమ్సీ జమ చేయాల్సి ఉంది. మిగిలిన మొత్తాన్ని జమ చేయకపోవడానికి గల కారణాలను ఆడిట్‌కు అందించలేదు.

జీహెచ్ఎమ్సీ, బ్యాంకరు, రాయితీ సంస్థ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు, ప్రస్తుత కరెంటు బ్యాంకు ఖాతాని ఎస్క్రో ఖాతాగా మార్చడం జరుగుతుందని హైదరాబాదు మహానగర పాలక సంస్థ తెలిపింది (2023 మే).

### 4.4.2 రాయితీ సంస్థకు శుద్ధి, నిర్మూలన అంశానికి సంబంధించి టిప్పింగ్ రుసుము సక్రమంగా చెల్లించకపోవడం

పనులలోని మూడు అంశాలను కలిపి చేసిన ఒప్పందం కింద సేవలను అందించినందుకు జీహెచ్ఎమ్సీ రాయితీ సంస్థకు టిప్పింగ్ రుసుము చెల్లించడం జరుగుతుందని, రాయితీ ఒప్పందంలోని అధికరణం 7.1(బి) నిర్దేశిస్తుంది. ఇందులో టిప్పింగ్ రుసుములో 40 శాతం శుద్ధి, నిర్మూలన అంశం కోసం చెల్లించాలి. జవహర్‌నగర్‌లో శుద్ధి, నిర్మూలన కేంద్రం కోసం వాణిజ్య కార్యకలాపాల తేదిని (సీఓడీ) 2012 ఫిబ్రవరి 18న ప్రకటించడం జరిగింది. జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో వ్యర్థాలను ప్రాసెస్ చేసే సదుపాయాల ఏర్పాటు, నిర్వహణ వివరాలను పట్టిక-4.6లో ఇవ్వడమైంది.

**పట్టిక-4.6: జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటు, నిర్వహణ వివరాలు**

| క్రమ సంఖ్య | వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయం పేరు | టీఎస్‌పీసీబీ ద్వారా స్థాపనకు సమ్మతి | కార్యకలాపాలకు టీఎస్‌పీసీబీ అందించిన సమ్మతి | జీహెచ్ఎమ్సీ చెప్పినట్లుగా సదుపాయం కార్యకలాపాల ప్రారంభ తేదీ |
|---|---|---|---|---|
| 1. | కంపోస్టు కేంద్రం | 19.12.2012 | 28.02.2015 | 2012 ఫిబ్రవరి |
| 2. | బయో-మెథనేషన్ ప్లాంటు | | | 2018 జులై |
| 3. | రీసైక్లింగ్ కాంప్లెక్స్ | | | 2015 ఏప్రిల్ |
| 4. | ఆర్‌డీఎఫ్ ప్లాంటు | | | 2015 ఫిబ్రవరి |
| 5. | కలుషిత ద్రావణి సేకరణ, శుద్ధి వ్యవస్థతో నేలపూడిక | | | 2013 ఏప్రిల్ |
| 6. | డబ్ల్యూటీఈఫ్ ప్లాంటు | 23.09.2017 | 15.07.2020 | 2020 ఆగస్టు |

మూలం: జీహెచ్ఎమ్సీ అందించిన సమాచారం, టీఎస్‌పీసీబీ ఆదేశాలు

---

[132] ఏదైనా కారణం వల్ల రద్దు చేసుకుంటే, ఎస్క్రో ఖాతాలోని నిధులను ముగింపు తర్వాత బాధ్యతల కోసం జీహెచ్ఎమ్సీ కేటాయిస్తుంది

[133] ఎస్క్రో ఖాతా అనేది ఒక తాత్కాలిక పద్దు. రెండు వర్గాల మధ్య లావాదేవీ కొనసాగుతున్నంత కాలం ఇది మూడవ పక్షం ఆధీనంలో ఉంటుంది

[134] శుద్ధి, నిర్మూలన అంశం కోసం 40 శాతం టిప్పింగ్ రుసుములో 10 శాతం, అనగా 4 శాతం

రాయితీ సంస్థ పొడి చెత్తను ప్రాసెస్ చేయనప్పటికీ, 2012 ఫిబ్రవరి 18 నుండి 2015 ఫిబ్రవరి 28 వరకు, 2015 మార్చి 1 నుండి 2020 జూలై 14 వరకు, శుద్ధి, నిర్మూలనకి సంబంధించి రాయితీ సంస్థకు వరుసగా ₹178.26 కోట్లు, ₹662.05 కోట్లు టిప్పింగ్ రుసుమును పూర్తిగా చెల్లించిందని జీహెచ్ఎమ్సీ అందించిన సమాచారం నుండి ఆడిట్ గమనించింది.

ఉన్న పరిస్థితుల దృష్ట్యా శుద్ధి, నిర్మూలన సదుపాయాన్ని ప్రారంభించాలన్న గౌరవ హైకోర్టు ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకుని 2012 ఫిబ్రవరి 18 నుండి ప్రీ-సార్టింగ్, కంపోస్టు కార్యకలాపాలతో శుద్ధి, నిర్మూలన క్రియలు జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో ప్రారంభమయ్యాయని హైదరాబాదు మహానగర పాలక సంస్థ తన సమాధానంలో తెలియచేసింది (2023 మే). ఇంకా, రాయితీ సంస్థ తడి, పొడి చెత్తను వేరు చేసి, తడి వ్యర్థాలను సక్రమంగా కంపోస్టు చేసి కలుషిత ద్రావణిని శుద్ధి చేసి నిర్మూలించినట్లుగా తెలిపింది. పొడి వ్యర్థాలను సాధ్యమైనంత వరకు సిమెంటు పరిశ్రమ, రీసైక్లింగ్ పరిశ్రమ ద్వారా నిర్మూలించడం జరిగింది. మిగిలిన వ్యర్థాలను డబ్ల్యూటీఈ ప్లాంటు ద్వారా భవిష్యత్తులో నిర్మూలించడానికి నిల్వ చేయడమైంది.

డబ్ల్యూటీఈ ప్లాంటు కార్యకలాపాలు 2020 ఆగష్టులో ప్రారంభమైనందున, రాయితీ సంస్థ 2012 ఫిబ్రవరి నుండి 2020 జూలై వరకు కేవలం తడి వ్యర్థాల ప్రాసెసింగ్‌ను మాత్రమే నిర్వహించింది, పొడి వ్యర్థాలను ప్రాసెస్ చేయలేదు. రాయితీ సంస్థతో ఒప్పందంలో ప్రాజెక్టు పరిధి కింద అధికరణం 2.1(జి) ప్రకారం, "ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాసెసింగ్, శుద్ధి" అనగా "ఎమ్ఎస్‌డబ్ల్యూ నియమాలు, ఇతర నిబంధనల ప్రకారం ఎమ్ఎస్‌డబ్ల్యూని ప్రాసెస్ చేయడం, అవశేష జడ పదార్థాలను నేలపూడిక స్థలానికి తరలించడం, నిర్మూలించడం". తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం టిప్పింగ్ రుసుమును విడివిడిగా రాయితీ ఒప్పందంలో నిర్వచించలేదు.

2012 ఫిబ్రవరి 18 నుండి 2020 జూలై 31 వరకు జీహెచ్ఎమ్సీ అందించిన మొత్తం వ్యర్థాలపై[135] (2023 సెప్టెంబరు) డేటాను ఆడిట్ విశ్లేషించింది. రాయితీ సంస్థ పొడి చెత్తను ప్రాసెస్ చేయనప్పటికీ, 44.16 లక్షల మెట్రిక్ టన్నుల పొడి వ్యర్థాల శుద్ధి, నిర్మూలన కోసం రాయితీ సంస్థకి ₹313.20 కోట్లు[136] చెల్లించినట్లుగా ఆడిట్ కనుగొంది.

రాయితీ ఒప్పందంలోని అధికరణం 5.21 (బి) ప్రకారం, తిరస్కరించిన వ్యర్థాల నుండి ఉత్పన్నమైన ఇంధనం (ఆర్‌డీఎఫ్) (డబ్ల్యూటీఈ ప్లాంటు/సిమెంట్ ప్లాంటుల ద్వారా తీసుకోవడానికి భవిష్యత్తులో ఉపయోగం కోసం దానిని సక్రమంగా నిల్వ చేయడం) ఉత్పత్తి చేసినప్పుడు లేదా నిర్మూలించేటప్పుడు డిమాండు (లేదా సిమెంట్ ప్లాంటుల ద్వారా తీసుకోవడం మొదలైనవి) ఉన్నట్లయితే విక్రయించడానికి రాయితీ సంస్థకి స్వేచ్ఛ ఉన్నందున, తిరస్కరించిన వ్యర్థాల నుండి ఉత్పన్నమైన ఇంధనాన్ని (పొడి వ్యర్థాల నుండి ఉపఉత్పత్తి) నిర్మూలించడానికి, ఇంకా శుద్ధి, నిర్మూలన కోసం చెల్లింపుకు ఎటువంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాసెసింగ్‌కు ముందు లేదా ఆ తర్వాత రికవరీ చేసిన రీసైకిల్ చేయగలిగినవి, కంపోస్టు లేదా సేంద్రీయ ఎరువు, ఇంధనం (విద్యుత్తు), ఇతర సామాగ్రిని విక్రయించడానికి లేదా నిర్మూలించడానికి మాత్రమే రాయితీ ఒప్పందంలోని అధికరణం 5.21(బి) అనుమతిస్తుందనే వాస్తవంతో ఈ సమాధానం ఏకీభవించడం లేదు. అయితే, తరలించిన పొడి వ్యర్థాలను విక్రయించడం ద్వారా లేదా మరేవిధంగానైన నిర్మూలించడానికి అధికరణం అనుమతించదు. రాయితీ సంస్థ వాస్తవంగా ప్రాసెస్ చేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ పరిమాణం శుద్ధి, నిర్మూలన కోసం టిప్పింగ్ రుసుమును చెల్లించాలి. అయితే, ప్రస్తుత సందర్భంలో, పొడి చెత్తను రాయితీ సంస్థ ప్రాసెస్ చేయలేదు, కానీ మొత్తం వ్యర్థాలకు చెల్లింపు జరిగింది. ఇది నియమ విరుద్ధంగా ఉంది. దీని ఫలితంగా రాయితీ సంస్థకు ₹313.20 కోట్ల అనుచిత లబ్ధి చేకూరింది.

---

135 2012 ఫిబ్రవరి 18 నుండి 2020 జూలై 31 వరకు జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో శుద్ధిచేసి నిర్మూలించడం కోసం అందుకున్న తడి చెత్త (83,85,963 ఎమ్‌టీలు), పొడి చెత్త (44,15,823 ఎమ్‌టీలు) పై జీహెచ్ఎమ్సీ అందించిన డేటా

136 2012 ఫిబ్రవరి నుండి 2013 మార్చి వరకు, 2013-14 నుండి 2020-21 వరకు జీహెచ్ఎమ్సీ అందించిన టిప్పింగ్ రుసుము రేట్ల ఆధారంగా (రాయితీ ఒప్పందం ప్రకారం శుద్ధి, నిర్మూలన (టీ&డీ) చెల్లింపుల కోసం మొత్తం టిప్పింగ్ రుసుములో 40 శాతం తీసుకోవడమైంది)

## 4.5 సారాంశం

మచ్చుకు తనిఖీ చేసిన అన్ని పట్టణ స్థానిక సంస్థలలో, వివిధ స్థాయిలలో వ్యర్థాలను వేరుచేయడం లేదు లేదా పాక్షికంగా జరుగుతోంది. గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలు, పారిశుద్ధ్య వ్యర్థాలుగా వస్తువులను వర్గీకరించడానికి రాష్ట్రం / పట్టణ స్థానిక సంస్థలు తెలియజేయలేదు. తత్ఫలితంగా, వాటిని విడిగా వేరు చేయవలసిన అవసరాన్ని ఐఈసీ కార్యకలాపాల ద్వారా నొక్కి చెప్పలేదు. అందువల్ల, మిశ్రమ వ్యర్థాలను జీహెచ్ఎంసీలోని జవహర్ నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో డంపు ప్రదేశాలకు తరలించడం జరిగింది. ఘన వ్యర్థాల నిర్వహణపై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వార్షిక నివేదికలలోని డేటా మరియు 2019-20 నుండి 2021-22 సంవత్సరాలకు మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల డేటాల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి. వ్యర్థాల సేకరణకర్తలు/చెత్త ఏరుకునేవారి ప్రమేయం మరియు సామాజిక భాగస్వామ్యానికి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేయలేదు. అలాగే, చెత్త ఏరుకునేవారు, వ్యర్థాల డీలర్ల నమోదు కోసం పథకం లేదు. రాయితీసంస్థ పొడి వ్యర్థాలను ప్రాసెస్ చేయకపోయినప్పటికీ 2012 ఫిబ్రవరి నుండి 2020 జూలై మధ్య కాలంలో 44.16 లక్షల మెట్రిక్ టన్నుల పొడి వ్యర్థాల శుద్ధి, నిర్మూలన చార్జీలకుగానూ రాయితీ సంస్థకు హైదరాబాదు మహానగర పాలక సంస్థ ₹ 313.2 కోట్లు చెల్లించింది.

## 4.6 సిఫార్సులు

*(i)* *100 శాతం సేకరణ, గృహాల వద్దే మునిసిపల్ ఘన వ్యర్థాలను వేరుచేయడం, వేరుచేసిన వ్యర్థాలను శుద్ధి, నిర్మూలన కేంద్రాలకు తరలించేలా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.*

*(ii)* *గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలు, పారిశుద్ధ్య వ్యర్థాలుగా వర్గీకరించిన పదార్థాలను తెలియజేయడం, మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్ నిబంధనలకు అనుగుణంగా వాటి నిర్మూలన కోసం ప్రభావవంతమైన పద్ధతులను, తగిన వ్యూహాలను ప్రచారం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.*

*(iii)* *ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలుపై వార్షిక నివేదికలో పొందుపరచడానికి ముందు మున్సిపల్ ఘన వ్యర్థాలపై డేటాను పట్టణ స్థానిక సంస్థల వద్ద అందుబాటులో ఉన్న గణాంకాలతో సమన్వయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించాలి.*

*(iv)* *ఘన వ్యర్థాల నిర్వహణలో అనధికారిక రంగానికి చెందిన వ్యర్థాల సేకరణకర్తలు, చెత్తను ఏరుకునేవారి ప్రమేయం, సామాజిక భాగస్వామ్యం కోసం మార్గదర్శకాలనూ, రాష్ట్ర విధానంలో నిర్దేశించిన విధంగా వ్యర్థాల సేకరణకర్తలు, వ్యర్థాల డీలర్ల నమోదు కోసం ఒక పథకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలి.*

# అధ్యాయం V
# మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడం, నిర్మూలించడం

## 5.1 మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడం

"ప్రాసెసింగ్" అనేది ఏదైనా శాస్త్రీయపరమైన ప్రక్రియగా, దీని ద్వారా వేరు చేసిన ఘన వ్యర్థాలను పునర్వినియోగం, రీసైక్లింగ్ లేదా కొత్త ఉత్పత్తులుగా మార్చడం కోసం నిర్వహించడం జరుగుతుందని ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లో నిర్వచించడమైంది. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఎంత మేరకు ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడమైందని కింద చర్చించడం జరిగింది.

### 5.1.1 మునిసిపల్ ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడంలో స్థితి

2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో జీహెచ్ఎమ్‌సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో సేకరించి, ప్రాసెస్ చేసిన వ్యర్థాల స్థితి పట్టిక-5.1లో ఇవ్వడమైంది.

**పట్టిక-5.1: జీహెచ్ఎమ్‌సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో వ్యర్థాలను ప్రాసెస్ చేయడంలోని స్థితి**

(గణాంకాలు టీపీడీల్లో)

| సంవత్సరం | జీహెచ్ఎమ్‌సీ | | | మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు | | |
|---|---|---|---|---|---|---|
| | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | ప్రాసెస్ చేసినది* | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూలో ప్రాసెస్ చేసిన శాతం | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | ప్రాసెస్ చేసినది | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూలో ప్రాసెస్ చేసిన శాతం |
| **2017-18** | 4,864 | 4,279 | *88* | 308 | 79 | *26* |
| **2018-19** | 5,298 | 4,610 | *87* | 345 | 106 | *31* |
| **2019-20** | 5,799 | 5,177 | *89* | 414 | 143 | *35* |
| **2020-21** | 5,668 | 4,958 | *87* | 477 | 181 | *38* |
| **2021-22** | 6,166 | 5,633 | *91* | 525 | 252 | *48* |

మూలం: జీహెచ్ఎమ్‌సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

* జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంకు జీహెచ్ఎమ్‌సీ అనుమతితో ఇతర యూఎల్‌బీలు తరలించిన ఎమ్ఎస్‌డబ్ల్యూను కలుపుకొని

2017-22 మధ్యకాలంలో జీహెచ్ఎమ్‌సీలో ప్రాసెస్ చేసిన దాదాపు 90 శాతం వ్యర్థాలతో పోలిస్తే, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ప్రాసెస్ చేసిన వ్యర్థాల శాతం 50 శాతం కంటే తక్కువగా ఉందని పట్టిక-5.1 నుండి గమనించవచ్చును. మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఘన వ్యర్థాలలోని ఎక్కువ భాగం సంబంధిత డంపు స్థలాలలో కుప్పగా పోయడం జరిగింది. మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో వ్యర్థాల ప్రాసెసింగ్ తక్కువగా ఉండటం, సరిపోని మౌలిక సదుపాయాలు/వ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యాలను, ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం తగిన వ్యూహాలు లేకపోవడాన్ని సూచిస్తున్నాయి.

### 5.1.2 జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం (హైదరాబాదు నగరం కోసం సమగ్ర మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ)

జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం 2012 ఫిబ్రవరి 18 నుండి కార్యకలాపాలు ప్రారంభించింది. జీహెచ్ఎమ్‌సీ, కొన్ని పరిసర నగర పాలక సంస్థలు, పురపాలికలు, గ్రామ పంచాయితీలు, ఇతర ప్రాధికార సంస్థల నుండి సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని *(పేరా 3.5)* ఈ కేంద్రం వద్ద ప్రాసెస్ చేయడం, నిర్మూలించడం జరిగింది. ఈ కేంద్రం ప్రారంభంలో 2012లో 2,000 టీపీడీ శుద్ధి సామర్థ్యంతో ప్రారంభమైంది. ఈ కేంద్రంకు చేరుతున్న ఎమ్ఎస్‌డబ్ల్యూ పెరిగిన పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎప్పటికప్పుడు సామర్థ్యాన్ని పెంచుతూ, 2022 నాటికి 8,000 టీపీడీకి పెంచడమైంది. ఈ ప్రాజెక్టును హైదరాబాదులోని పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ (ఈపీటీఆర్ఐ) స్వతంత్ర ఇంజనీరుగా (ఐఈ) పర్యవేక్షిస్తోంది.

జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలోని వివిధ వ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యాల సంక్షిప్త సమాచారం కింద విధంగా ఉంది:

ఎ. **బయో మిథేనేషన్ ప్లాంటు:** 3 టీపీడీ సామర్థ్యంతో 2018 జూలైలో స్థాపించడమైంది. 2020-21 నుండి నిర్వహణలో లేదు.

బి. **కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంటు:** 5 టీపీడీల సామర్థ్యంతో 2021 అక్టోబరులో స్థాపించబడింది. మూతపెట్టిన స్థలం నుండి ఉత్పత్తి చేసిన ల్యాండ్‌ఫిల్ గ్యాస్‌ను సాధారణ హెడర్ లైన్ ఉపయోగించి సీబీజీ కేంద్రానికి రవాణా చేయడమవుతుంది. ప్రాసెస్ చేసిన తర్వాత, దానిని బాటిల్ చేసి భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌కు విక్రయించడం జరుగుతుంది.

సి. **కలుషిత ద్రావణి (లీచేట్) శుద్ధి ప్లాంటు:** రోజుకు 1,100 కిలో లీటర్ల (కేఎల్‌డీ) సామర్థ్యంతో 2013 ఏప్రిల్‌లో స్థాపించడం జరిగింది. వ్యర్థాల శుద్ధి ప్రక్రియలో, అంటే టిప్పింగ్ ఫ్లోర్, ప్రీ-సార్టింగ్ ప్రాంతం, కంపోస్టు ప్రాంత్రం, ఆర్‌డీఎఫ్ నిల్వ, పారిశుద్ధ్యనేలపూడిక (శానిటరీ ల్యాండ్‌ఫిల్), వ్యర్థాల నుండి విద్యుత్తుకు (డబ్ల్యూటీఈ) సంబంధించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ గుంత మొదలైన వాటి నుండి ఉత్పన్నమయ్యే కలుషిత ద్రావణిని, ఉమ్మడి కలుషిత ద్రావణి సేకరణ సంపుల వద్ద సేకరిస్తారు. కేంద్రం స్థలంలో ఏర్పాటు చేసిన రోజుకు 1,000 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన కేంద్రంలో కలుషిత ద్రావణిని ముందస్తు శుద్ధి చేస్తారు. ముందస్తు శుద్ధి చేసిన కలుషిత ద్రావణిని రివర్స్ ఆస్మోసిస్ (ఆర్ఓ) వ్యవస్థలో శుద్ధి చేస్తారు. ఆర్ఓ వ్యవస్థ నుండి వచ్చే పారగమ్యతను కేంద్రం స్థలంలో పచ్చదనాన్ని నిర్వహించడానికి ఉపయోగించడమవుతోంది. ఘన రూపంలో ఉన్న తిరస్కరణలను శాస్త్రీయమైన నేలపూడికలో పారవేయడానకి బదులుగా ఆర్‌డీఎఫ్‌తో కలిపి డబ్ల్యూటీఈ కేంద్రంలో ఇంధనంగా ఉపయోగించడమైంది. అయితే, జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ (2023 జనవరి) సమయంలో గమనించినట్లుగా కలుషిత ద్రావణి సమస్యను పూర్తిగా పరిష్కరించడం జరుగలేదు.

డి. **వ్యర్థాల నుండి తీసే ఇంధన ప్లాంటు:** గంటకు 150 టన్నుల సామర్థ్యంతో 2015 ఫిబ్రవరిలో దీనిని స్థాపించడమైంది. ముందస్తు వేరుసేత నుండి పొందిన ఆర్‌డీఎఫ్‌ని కేంద్రంలో పనిచేస్తున్న డబ్ల్యూటీఈ ప్లాంటుకు పంపడం జరుగుతుంది. సిమెంట్ పరిశ్రమల వంటి ఆర్‌డీఎఫ్ ఇతర వినియోగదారుల నుండి ఆవశ్యకత ఆధారంగా, ముందస్తు వేరుచేత విభాగం నుండి ఆర్‌డీఎఫ్‌ను అయస్కాంత వేరుసేత యంత్రము (మాగ్నెటిక్ సెపరేటర్) ద్వారా పంపడం జరుగుతుంది. ఆ తర్వాత దానిని 15 మిమీ పరిమాణానికి తగ్గించడానికి ముక్కలు చేసే యంత్రం (ష్రెడర్) ద్వారా పంపడమవుతుంది. ఇంకా, ఇసుక/సిల్ట్‌ను తొలగించడానికి ఇది జల్లెడ గుండా వెళుతుంది. తుది ఉత్పత్తిని తుది వినియోగదారులకు రవాణా చేయడానికి బ్రికెట్‌లుగా మార్చడం జరుగుతుంది.

ఇ. **ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్లాంటు:** దీనిని 20 టీపీడీ సామర్థ్యంతో 2015 ఏప్రిల్‌లో స్థాపించడం జరిగింది. పునర్వినియోగించదగిన ప్లాస్టిక్‌లను వేరు చేసి, కడుగుతారు. వాటిని వ్యర్థాలను పారవేసే సంచులుగా ప్రాసెస్ చేస్తారు.

ఎఫ్. **వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీ ప్లాంటు:** దీనిని 24 మెగా వాట్ల (ఎమ్‌డబ్ల్యూ) సామర్థ్యంతో 2020 ఆగస్టులో స్థాపించడం జరిగింది. విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి కేంద్రంలో ఏర్పాటు చేసిన డబ్ల్యూటీఈ ప్లాంటులో సుమారు 1,350 టీపీడీల వేరు చేసిన కర్బనేతర భాగాలను (వ్యర్థాల నుండి తీసిన ఇంధనం - ఆర్‌డీఎఫ్) ఇంధనంగా ఉపయోగించడం జరుగుతుంది.

జి. **పంక్తులలో ఎరువుల తయారీ:** 2012 ఫిబ్రవరిలో 2,040 టీపీడీల సామర్థ్యంతో దీనిని స్థాపించడం జరిగింది. 2021-22లో సామర్థ్యాన్ని 7,000 టీపీడీలకి పెంచడం జరిగింది. వేరు చేసిన సేంద్రీయ భాగాలను పంక్తులు అని పిలువబడే ట్రెపీజియం ఆకారంలో కుప్పలుగా పునర్వ్యవస్థీకరించడం జరుగుతుంది. పంక్తులను

ఉపయుక్తమైన సూక్ష్మజీవుల సంవర్ధనంతో పిచికారి చేయడం జరుగుతుంది. సేంద్రీయ ఎమ్ఎస్‌డబ్ల్యూను కుళ్ళించి ఎరువుగా మార్చడంలో సహాయపడటానికి వారానికొకసారి ఎమ్ఎస్‌డబ్ల్యూను పైకి కిందకు తిప్పే పనులను (వాయు ప్రసరణ కోసం) చేయడం జరుగుతుంది.

ఇంటి నుండి జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వరకు తరలించే పురపాలిక ఘన వ్యర్థాల నిర్వహణ ప్రక్రియను వర్ణించే ఫ్లో చార్టును (జీహెచ్ఎమ్‌సీ అందించినది) **అనుబంధం-5.1**లో చూపడమైంది. జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్ద ఎమ్ఎస్‌డబ్ల్యూ సేకరణ, శుద్ధి, నిర్మూలన (టీ అండ్ డీ) ప్రక్రియను వివరించే ఫ్లో చార్టును (రాయితీ సంస్థ అందించినది) **అనుబంధం-5.2**లో చూపడమైంది.

రాయితీ సంస్థకు అప్పగించడానికి ముందు జవహర్‌నగర్ డంపు స్థలం స్థితి, జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం ప్రస్తుత స్థితి తులనాత్మక చిత్రాలను కింద **చిత్రపటం సంఖ్యలు 11, 12** లలో చూపడమైంది.

**చిత్రపటం సంఖ్య 11, పేరా 5.1.2**

**రాయితీ సంస్థకు అప్పగించడానికి ముందు జవహర్‌నగర్ డంపు స్థలం**



ఎరువుల కేంద్రం ప్రాంతం వద్ద చెత్త కుప్పలు



కలుషితమైన నీటి వనరులు



వ్యర్థాలను తగులబెట్టడం



నియంత్రణ లేని కలుషిత ద్రావణి ప్రవాహం

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన చిత్రాలు

చిత్రపటం సంఖ్య 12, పేరా 5.1.2

రాయితీ సంస్థకు అప్పగించిన తర్వాత జవహర్‌నగర్ డంపు స్థలం





మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన చిత్రాలు

## 5.2 వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయడం, శుద్ధి చేసే సాంకేతికత

ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం-I) లోని సెక్షన్ 4.1 ప్రకారం, ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాసెసింగ్ సాంకేతికతల ఎంపిక, పాటించడం అనేవి నిర్వచించిన ఎంపిక ప్రమాణాలు, ఆధారపడి సంబంధిత పట్టణ స్థానిక సంస్థ ప్రస్తుత పరిస్థితులకు సాంకేతికత సముచితత్వాన్ని నిర్ధారించే సమగ్ర శ్రద్ధతో కూడిన అధ్యయనానికి లోబడి ఉండాలి.

తెలంగాణ ప్రభుత్వ ఘన వ్యర్థాల నిర్వహణ విధానం, వ్యూహం (పేరా 8) కింద చూపిన విధంగా ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి, శుద్ధి చేయడానికి కొన్ని సాంకేతిక విధానాలను తప్పనిసరి చేసింది:

- సేంద్రీయ ఎరువుల తయారీ
- బయోమిథేనేషన్
- వ్యర్థాల నుండి తీసిన ఇంధనం
- సామగ్రి రాబట్టే సౌకర్యం
- వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీ
- సామగ్రి రాబట్టే సౌకర్యం, సేంద్రీయ ఎరువుల తయారీ /బయోమిథేనేషన్/వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీ వంటి సమగ్ర కేంద్రాల ఏర్పాటు

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు - 2016 లోని నియమం 15(వి) - ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాల నిర్మాణం, అమలు, నిర్వహణను సులభతరం చేయాలని, రవాణా ఖర్చులు తగ్గించేందుకు, బయోమీథనేషన్, మైక్రో కంపోస్టింగ్, వర్మీ కంపోస్టింగ్, వాయురహిత జీర్ణక్రియ లేదా బయో-డిగ్రేడబుల్ వ్యర్థాల బయో-స్టెబిలైజేషన్ కోసం ఏదైనా ఇతర తగిన ప్రాసెసింగ్ వంటి పర్యావరణ ప్రభావాలను తగ్గించడానికి పట్టణ స్థానిక సంస్థలు వికేంద్రీకృత ప్రాసెసింగ్‌కు ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్దేశిస్తుంది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటు, నిర్వహణపై ఆడిట్‌లో కింది అంశాలను గమనించమైంది:

### 5.2.1 కంపోస్టింగ్

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లో, "కంపోస్టింగ్" అనేది సేంద్రియ పదార్థాలు సూక్ష్మజీవులతో కుళ్ళిపోవడం వంటి నియంత్రిత ప్రక్రియగా నిర్వచించడమైంది. ఇంకా, వ్యర్థాల ఉత్పత్తిదారుల[137]కు విధులను ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 4, నిర్దేశిస్తుంది. ఇందులో స్థానిక సంస్థల భాగస్వామ్యంతో బయో-డిగ్రేడబుల్ వ్యర్థాలను కంపోస్ట్ చేయడం కూడా ఉంది. బయో-డిగ్రేడబుల్ వ్యర్థాలను కంపోస్టింగ్ లేదా బయో-మిథేనేషన్ ద్వారా ప్రాసెస్ చేయాలి, శుద్ధి చేయాలి, నిర్మూలించాలి. స్థానిక సంస్థ నిర్దేశించిన విధంగా అవశేష వ్యర్థాలను చెత్త సేకరించేవారికి లేదా ఏజెన్సీకి ఇవ్వాలి.

ఇంకా, ఘన వ్యర్థాల నిర్వహణ నియమావళి 2016లోని నియమాలు 3(15), 11(హెచ్) ప్రకారం, బయో-డిగ్రేడబుల్ వ్యర్థాల ప్రాసెస్ చేయడాన్ని పెంచడానికి, ప్రాసెసింగ్, నిర్మూలన కోసం వ్యర్థాల రవాణాను తగ్గించేందుకు పునర్వినియోగించదగిన సామాగ్రిని రికవరీ చేయడానికి, 200 నివాసాలకు మించిన గృహ సముదాయాలు లేదా వాణిజ్య సంబంధ, సంస్థాగత లేదా ఏదైనా ఇతర నివాసేతర సముదాయాలు లేదా ప్లాటు విస్తీర్ణం 5,000 చదరపు మీటర్ల (చ.మీ.) కంటే ఎక్కువ ఉన్న అభివృద్ధి ప్రణాళికలో ప్రత్యేక స్థలాన్ని గుర్తించడం ద్వారా వికేంద్రీకృత ప్రాసెసింగ్ కోసం పలుచోట్ల సౌకర్యాల ఏర్పాటు జరగాలి.

[137] (i) అన్ని నివాస సంక్షేమ, మార్కెట్ సంఘాలు, (ii) 5,000 చ.మీ. కంటే ఎక్కువ విస్తీర్ణం కలిగిన అన్ని గేటెడ్ కమ్యూనిటీలు, సంస్థలు (iii) అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు

**జీహెచ్ఎమ్సీలో:**

**(i) బయో-డిగ్రేడబుల్ వ్యర్థాలను కంపోస్ట్ చేయడానికి వికేంద్రీకృత ప్రాసెసింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయకపోవడం**

హైదరాబాదు మహానగర పాలక సంస్థ వికేంద్రీకృత ప్రాసెసింగ్ సదుపాయాలను కలిగి ఉన్న 142 బీడబ్ల్యూజీల[138] జాబితాను అందించింది. అయితే, బయో-డిగ్రేడబుల్ వ్యర్థాల కంపోస్ట్ పరిమాణాన్ని ఆడిట్‌కు అందించలేదు. ఇంకా, 200 కంటే ఎక్కువ నివాసాలతో 168 గృహ సముదాయాలు (జీహెచ్‌లు), నివాసేతర సముదాయాలు (ఎన్ఆర్సీలు) ఉన్నాయని, ఇంకా 385 జీహెచ్‌లు, ఎన్ఆర్సీలు 5,000 చ.మీ. కంటే ఎక్కువ ప్లాటు విస్తీర్ణం కలిగి ఉన్నాయని, వీటిలో వ్యర్థాల నిర్వహణ (వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్) కోసం ప్రత్యేక స్థలాన్ని గుర్తించడం జరిగిందని జీహెచ్ఎమ్సీ తెలిపింది. అయితే, బయో-డిగ్రేడబుల్ వ్యర్థాలను కంపోస్ట్ చేయడానికి వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయలేదని ఈ జీహెచ్‌లు, ఎన్ఆర్సీలపై జీహెచ్ఎమ్సీ ఆడిట్‌కు అందించిన డేటా నుండి గమనించడమైంది.

ఇంకా, ఈ జీహెచ్‌లు, ఎన్ఆర్సీల ద్వారా ఉత్పత్తయిన ఎమ్ఎస్‌డబ్ల్యూని జీహెచ్ఎమ్సీ లెక్కించలేదు. 2017-22 మధ్యకాలంలో వ్యర్థాల ప్రాసెసింగ్ వికేంద్రీకృతంగా జరుగలేదు. ఇది జీహెచ్ఎమ్సీ పర్యవేక్షణ లోపాన్ని సూచించింది. దీని ఫలితంగా ప్రాసెస్ చేయని ఎమ్ఎస్‌డబ్ల్యూ లోడుని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి రవాణా చేయడం జరిగింది.

ఐఈసీ కార్యకలాపాల ద్వారా చైతన్యం కోసం, పైన తెలిపిన వర్గాల వ్యర్థాల ఉత్పత్తిదారులు ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ను అనుసరించడం కోసం, జీహెచ్ఎమ్సీ అన్ని ప్రయత్నాలను చేస్తోందని, అది త్వరలోనే ఫలితాలను చూపవచ్చని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2023 సెప్టెంబరు).

వ్యర్థాల నిర్వహణలో వికేంద్రీకృత ప్రాసెసింగ్ కోసం ప్రత్యేక స్థలం గుర్తించినందున, జీహెచ్‌లు, ఎన్ఆర్సీలు దానిని నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఇది ఈ జీహెచ్‌లు, ఎన్ఆర్సీల నుండి టీఎస్/ఎస్సీటీపీలకు, దాని నుండి జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి రవాణా చేసే ప్రాసెస్ చేయని వ్యర్థాల పరిమాణాన్ని తగ్గించడానికి దారి తీస్తుంది. దీని వల్ల ఆ మేరకు రాయితీ సంస్థకు టిప్పింగ్ రుసుము చెల్లింపులో ఆదా అవుతుంది.

**(ii) ఎమ్ఎస్‌డబ్ల్యూ కలవడం వల్ల కంపోస్ట్ పరిమాణంలో తగ్గుదల**

హెచ్ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎల్ రూపొందించిన ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రాజెక్టు డీపీఆర్‌లో, సుమారు 47 శాతం వ్యర్థాలు తడి సేంద్రీయ స్వభావం కలిగి ఉన్నాయని పేర్కొన్నారు (పేరా 4.2). అందువల్ల 47 శాతం తడి సేంద్రీయ వ్యర్థాల నుండి 25 శాతం కంపోస్ట్ అధిక ఉత్పత్తి రేటును అంచనా వేయడమైంది (డీపీఆర్‌లో పేరా 4.3.1).

2017-22 మధ్యకాలంలో ప్రాసెస్ చేసిన 1,06,68,049 ఎమ్‌టీల ఎమ్ఎస్‌డబ్ల్యూలో, 50,13,983 ఎమ్‌టీ (*47 శాతం*) కంపోస్టింగ్ కోసం తీసుకోవచ్చని, డీపీఆర్ అంచనాల ప్రకారం, 12,53,495 ఎమ్‌టీల (50,13,982 ఎమ్‌టీలలో 25 శాతం) వరకు కంపోస్టు తయారు చేయవచ్చని ఆడిట్‌లో గమనించడమైంది. ఆడిట్‌కు సమర్పించిన ఉత్పత్తి చేసిన కంపోస్ట్ పరిమాణం 2,63,179 ఎమ్‌టీలు. ఇది అంచనా వేసిన 25 శాతానికి ప్రతిగా కేవలం 5.2 శాతం కంపోస్ట్ ఉత్పత్తిని మాత్రమే కలిగి ఉంది.

మూలం వద్ద విభజన జరిగినప్పటికీ, జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించిన మిశ్రమ ఎమ్ఎస్‌డబ్ల్యూ కారణంగా ఊహించిన కంపోస్ట్ ఉత్పత్తిని సాధించలేకపోయామని హైదరాబాదు మహానగర పాలక సంస్థ తెలిపింది.

మూలం వద్ద విభజన జరిగినప్పటికీ, ఎమ్ఎస్‌డబ్ల్యూను కలిపివేసి జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించడం జరిగిందని, ఫలితంగా కంపోస్ట్ పరిమాణం తగ్గిందన్న వాస్తవాన్ని ఈ సమాధానం నిర్ధారిస్తుంది.

---

[138] హోటళ్ళు, వివాహ మండపాలు, ఫంక్షన్ హాళ్ళు, మార్కెట్‌లు మొదలైనవి

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:**

**(i) కంపోస్టింగ్ కోసం వికేంద్రీకృత ప్రాసెసింగ్ సదుపాయాలు:** మచ్చుకు తనిఖీ చేసిన 14 పట్టణ స్థానిక సంస్థలు సమర్పించిన వికేంద్రీకృత ప్రాసెసింగ్ సౌకర్యాల డేటా ప్రకారం, మూడు పట్టణ స్థానిక సంస్థలు (ఖమ్మం, మంచిర్యాల, పీర్జాదిగూడ) మినహా, మిగిలిన 11 మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, వ్యర్థాల నిర్వహణ (వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్) కోసం ప్రత్యేక స్థలాన్ని గుర్తించాల్సిన అవసరం ఉన్న 200 కంటే ఎక్కువ నివాసాలు కలిగిన గృహ సముదాయాలు (జీహెచ్‌లు), నివాసేతర సముదాయాలు (ఎన్ఆర్‌సీ), 5,000 చ.మీ. కంటే ఎక్కువ ప్లాటు విస్తీర్ణం కలిగిన జీహెచ్‌లు, ఎన్ఆర్‌సీలు లేవని ఆడిట్ గమనించింది.

మూడు యూఎల్‌బీలలో జీహెచ్‌లు, ఎన్ఆర్‌సీలు ఉన్నాయి (ఖమ్మం- ఒక్కోటి 5 చొప్పున, మంచిర్యాల- ఒక్కోటి 6 చొప్పున, పీర్జాదిగూడ- ఒక్కోటి 5 చొప్పున). వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం వాటికి ప్రత్యేక స్థలం గుర్తించడం జరిగింది. అయితే, 2017-22 మధ్యకాలంలో వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్ జరగలేదు.

(ii) కంపోస్టింగ్ సదుపాయాలు, కంపోస్టు వినియోగం: వ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యాల ఏర్పాటుపై మచ్చుకు తనిఖీ చేసిన తొమ్మిది యూఎల్‌బీలు అందించిన డేటాను డంపు స్థలాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో పరిశీలించడం జరిగింది. ఆడిట్ పరిశీలనలను పట్టిక-5.2లో ఇవ్వడమైంది. మిగిలిన ఐదు యూఎల్‌బీలు[139] కంపోస్టును తయారు చేయడానికి వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలు లేవని తెలిపాయి.

**పట్టిక-5.2: ఆడిట్‌కు అందించిన సమాచారానికి సంబంధించి మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో కంపోస్టింగ్ సదుపాయాలకు సంబంధించిన ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు**

| క్రమ సంఖ్య | యూఎల్‌బీ పేరు | వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలకు సంబంధించి యూఎల్‌బీ ఆడిట్‌కు సమర్పించిన సమాచారం | ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు |
|---|---|---|---|
| 1. | కల్వకుర్తి | 20 ఎమ్‌టీల సామర్థ్యంతో విండ్రో కంపోస్టింగ్ సదుపాయం ఏర్పాటు చేసారు. | కంపోస్ట్ కేంద్రం సౌకర్యం లేదు. తడి వ్యర్థాలను ప్రాసెస్ చేసినట్లుగా పేర్కొన్నప్పటికీ, ఆడిట్‌కు అందించిన డేటాలో ఉత్పత్తి చేసిన కంపోస్ట్ వివరాలను సున్నగా చూపడమైంది. |
| 2. | ఖానాపూర్ | 6 ఎమ్‌టీల సామర్థ్యంతో విండ్రో కంపోస్టింగ్ సదుపాయం ఏర్పాటు చేసారు. | కంపోస్ట్ కేంద్రం సదుపాయం లేదు. కంపోస్టింగ్ యార్డు నిర్మాణంలో ఉంది (చిత్రపటం సంఖ్య 13 (ఏ)). |
| 3. | కొత్తగూడెం | 200 ఎమ్‌టీల సామర్థ్యంతో వర్మీ కంపోస్టింగ్ సదుపాయాలను ఏర్పాటు చేసారు. | ఈ కేంద్రంలో కంపోస్ట్ చేస్తూ, ఆ కంపోస్టును మున్సిపల్ పార్కుల కోసం ఉపయోగిస్తున్నారు (చిత్రపటం సంఖ్య 13 (బీ)). |
| 4. | మహబూబ్‌నగర్ | 320 ఎమ్‌టీల సామర్థ్యంతో విండ్రో కంపోస్టింగ్ సదుపాయాన్ని, 600 ఎమ్‌టీల సామర్థ్యంతో వర్మీ కంపోస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసారు. | రెండు సదుపాయాలు ఉన్నాయి, పనిచేస్తున్నాయి. ఉత్పత్తి చేసిన కంపోస్ట్‌ను యూఎల్‌బీ తన సొంత తోటలు/పార్కులు/మీడియన్‌లు ఇతర హరితహారం కార్యకలాపాల కోసం ఉపయోగించుకుంది (చిత్రపటం సంఖ్య 13 (సీ)). |
| 5. | మంచిర్యాల | 30 ఎమ్‌టీల సామర్థ్యంతో వర్మీ కంపోస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసారు. | కేంద్రంలో కంపోస్టింగ్ జరిగింది. ఆ కంపోస్టును పురపాలక పార్కుల కోసం వినియోగించడమైంది. |
| 6. | నాగారం | 60 ఎమ్‌టీల సామర్థ్యంతో వర్మీ కంపోస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసారు. | కంపోస్టింగ్ కేంద్రం/ప్లాంటుని ఏర్పాటు చేయలేదు. గృహాల నుండి సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూను కంపోస్ట్ చేయడం లేదు. కేవలం కూరగాయల మార్కెట్ల నుండి మాత్రమే సేకరించిన మిగిలిన కూరగాయల వ్యర్థాలతో బహిరంగ మైదానంలో కంపోస్ట్‌ను తయారు చేసారు (చిత్రపటం సంఖ్య 13 (డీ)). మిశ్రమ ఎమ్ఎస్‌డబ్ల్యూను ప్రాసెసింగ్, శుద్ధి కోసం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి (జీహెచ్ఎమ్‌సీ కిందనున్న) బదిలీ చేయడం జరిగింది. |

[139] బొల్లారం, చందూరు, హాలియా, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి

| క్రమ సంఖ్య | యూఎల్‌బీ పేరు | వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలకు సంబంధించి యూఎల్‌బీ ఆడిట్‌కు సమర్పించిన సమాచారం | ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు |
|---|---|---|---|
| 7. | ఫీర్జాదిగూడ | 100 ఎమ్‌టీల సామర్థ్యంతో వర్మీ కంపోస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసారు. | ప్రాసెసింగ్, శుద్ధి కోసం ఎమ్‌ఎస్‌డబ్ల్యూను జవహర్‌నగర్ కేంద్రానికి (జీహెచ్ఎమ్‌సీ కింద) బదిలీ చేయడమైంది. అందువల్ల, యూఎల్‌బీలో ఎమ్‌ఎస్‌డబ్ల్యూ కంపోస్టింగ్ కార్యకలాపాలు లేవు. అయినప్పటికీ, కూరగాయల మార్కెట్ల నుండి మిగిలిపోయిన కూరగాయల వ్యర్థాలను సేకరించి, కంపోస్ట్‌ను ఈ సదుపాయంలో తయారు చేశారు. దీనిని హరితహారం కార్యకలాపాలకు ఉపయోగించారు (చిత్రపటం సంఖ్య 13 (ఈ)). |
| 8. | జహీరాబాదు | 12 ఎమ్‌టీల సామర్థ్యంతో వర్మీ కంపోస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడమైంది. | ఈ కేంద్రంలో కంపోస్టును తయారుచేయడం జరిగింది. ఆ కంపోస్టును పురపాలక పార్కుల కోసం వినియోగించడమైంది (చిత్రపటం సంఖ్య13 (ఎఫ్)). |
| 9. | ఖమ్మం | 45 ఎమ్‌టీల సామర్థ్యంతో వర్మీ కంపోస్టింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడమైంది. | ఏర్పాటు చేసిన కంపోస్టు కేంద్రాన్ని వినియోగించడం లేదు (చిత్రపటం సంఖ్య 13 (జీ)). |

2021-22 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాలపై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి సమర్పించిన (2022 జూలై) వార్షిక నివేదికలో, రాష్ట్రంలోని 141 యూఎల్‌బీలలో మొత్తం 1,120 టీపీడీల సామర్థ్యంతో 229 వ్యర్థాల నుండి కంపోస్ట్ తయారు చేసే సదుపాయాలను ఏర్పాటు చేసినట్లుగాపేర్కొన్నారు. అయితే, 14 యూఎల్‌బీలలోని డంపు స్థలాల మచ్చుకు తనిఖీ సమయంలో ఎనిమిది యూఎల్‌బీలలో[140] కంపోస్టింగ్ సదుపాయాలు లేవని, హాలియా యూఎల్‌బీలో డంపు స్థలంలో కంపోస్ట్ తయారీ కోసం నిర్మించిన షెడ్ నిష్క్రియంగా ఉందని ఆడిట్‌లో గమనించడమైంది **(చిత్రపటం సంఖ్య 13(హెచ్))**. ఇంకా, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఏ ఇతర వ్యర్థ ప్రాసెసింగ్ సదుపాయాలను (తిరస్కరణల నుండి ఉత్పన్నమైన ఇంధనం, బయో-మీథేనేషన్, వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీ, బయోగ్యాస్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లు) ఏర్పాటు చేయలేదు.

బొల్లారం, చందూరు, కల్వకుర్తి, ఖమ్మం, ఖానాపూర్ యూఎల్‌బీలలో కంపోస్టింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడమైందని, అవి నిర్వహణలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2023 నవంబరు). అయితే, మద్దతుగా ఎలాంటి లిఖిత పూర్వక పత్రాలు/చిత్రాలను ఆడిట్‌కు అందించలేదు. వర్ధన్నపేట, ఎల్లారెడ్డి యూఎల్‌బీలలో కంపోస్టింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది (2023 నవంబరు).

ఎమ్‌ఎస్‌డబ్ల్యూ ప్రాసెసింగ్ కోసం తగిన మౌలిక సదుపాయాలను అందించడానికి వ్యూహం, ప్రణాళిక లేకపోవడం వలన బహిరంగ డంపు స్థలాలలో ప్రాసెస్ చేయని మిశ్రమ ఎమ్‌ఎస్‌డబ్ల్యూను అధికంగా పారవేయడం పెరిగింది (*పేరా 5.3, పట్టిక-5.5, అనుబంధం-2.1*). ఇది పర్యావరణ కాలుష్యానికి దారితీసి, ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది.

[140] బొల్లారం, చందూరు, కల్వకుర్తి, ఖమ్మం, ఖానాపూర్, నాగారం, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి

**చిత్రపటాలు: పేరా 5.2.1/పట్టిక-5.2**

**మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో కంపోస్టింగ్ సదుపాయాలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు**




చిత్రపటం సంఖ్య 13(ఏ): ఖానాపూర్ యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 29): నిర్మాణంలో ఉన్న కంపోస్టింగ్ యార్డు




చిత్రపటం సంఖ్య 13(బీ): కొత్తగూడెం యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 డిసెంబరు 20): కంపోస్టింగ్ సదుపాయం

**చిత్రపటాలు: పేరా 5.2.1/పట్టిక-5.2**

**మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో కంపోస్టింగ్ సదుపాయాలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు**



చిత్రపటం సంఖ్య 13(సీ): మహబూబ్‌నగర్ యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 డిసెంబరు 13): కంపోస్టింగ్ సదుపాయం



చిత్రపటం సంఖ్య 13(డీ): నాగారం యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 15): కూరగాయల మార్కెట్ నుండి మిగిలిన కూరగాయల వ్యర్థాలను సేకరించి, బహిరంగ ప్రదేశంలో కంపోస్టు తయారుచేశారు.




చిత్రపటం సంఖ్య 13(ఈ): ఫీర్జాదిగూడ యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 అక్టోబరు 04): కూరగాయల మార్కెటుల నుండి మిగిలిన కూరగాయల వ్యర్థాలను సేకరించి, సదుపాయంలో కంపోస్టును తయారుచేయడమైంది




చిత్రపటం సంఖ్య 13(ఎఫ్): జహీరాబాదు యూఎల్‌బీ (జేపీవీ తేది 2023 జనవరి 12): కంపోస్టింగ్ సదుపాయం

| | |
|---|---|
|  |  |
| చిత్రపటం సంఖ్య 13(జీ): ఖమ్మం యూఎల్‌బీ (జేపీవీ తేది 2023 మార్చి 20): కంపోస్టు గుంతలను మిశ్రమ వ్యర్థాలతో నింపి, ఉపయోగంలోకి తేలేదు | చిత్రపటం సంఖ్య 13(హెచ్): హాలియా యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 18): డంపు స్థలంలో కంపోస్టు తయారీ కోసం నిర్మించిన షెడ్డు నిరుపయోగంగా ఉంది |

## 5.2.2 వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీ కేంద్రాలు

ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (భాగం II) లోని సెక్షన్ 3.3, వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీని తెలుపుతుంది. ఇది ఎమ్ఎస్‌డబ్ల్యూ నుండి వేడి లేదా విద్యుత్తు రూపంలో శక్తిని ఉత్పత్తి చేసే ప్రక్రియను సూచిస్తుంది. ఎమ్ఎస్‌డబ్ల్యూ నుండి విద్యుత్తును దీని ద్వారా పొందవచ్చు-

- ఆర్‌డీఎఫ్ భస్మీకరణ లేదా దహనం వంటి ఉష్ణ ప్రక్రియలు; ఇంకా
- బయో-మిథేనేషన్ వంటి జీవ ప్రక్రియలు ఇంకా విద్యుత్ శక్తి లేదా ఆటోమోటివ్ ఇంధనం (కంప్రెస్డ్ బయోగ్యాస్) గా మార్చడం.

### *5.2.2.1 హైదరాబాదు మహానగర పాలక సంస్థలో వ్యర్థాల నుండి ఇంధన తయారీ కేంద్రం-ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయకపోవడం*

ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ డీపీఆర్ (పేరా 5.1) లో, 600 టీపీడీ ఎమ్ఎస్‌డబ్ల్యూ దహన యంత్రాలు మొత్తం 4 యూనిట్లను దశ-I, దశ-IIలలో ఒక్కొక్కటి 24 మెగావాట్లు (ఎమ్‌డబ్ల్యూ) చొప్పున మొత్తం 48 మెగావాట్ల శక్తి సామర్థ్యంతో నెలకొల్పాలని ప్రతిపాదించారు. రాయితీ సంస్థ మొదట, 2012 జూన్‌లో రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ (ఎస్ఈఐఏఏ) నుండి పర్యావరణ అనుమతులను (ఈసీ), 2014 సెప్టెంబరులో టీఎస్‌పీసీబీ నుండి స్థాపన కోసం సమ్మతిని (సీఎఫ్ఈ) పొంది, వ్యర్థాల నుండి తీసే 19.8 ఎమ్‌డబ్ల్యూ విద్యుత్తు ప్లాంటుని స్థాపించడం జరిగింది. అది 2020 ఆగస్టు నుండి నిర్వహణలో ఉంది. ఆ తర్వాత ఆర్‌డీఎఫ్ ఆధారిత డబ్ల్యూటిఈ కేంద్రాన్ని 19.8 ఎమ్‌డబ్ల్యూ నుండి 48 ఎమ్‌డబ్ల్యూ (2 యూనిట్లు ఒక్కొక్కటి 24 ఎమ్‌డబ్ల్యూ) కి విస్తరించడానికి 2021 డిసెంబరులో పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఈఎఫ్‌సీసీ), భారత ప్రభుత్వం నుండి రాయితీ సంస్థ, పర్యావరణ అనుమతిని (ఈసీ) పొందింది. ప్రస్తుతం 24 ఎమ్‌డబ్ల్యూ డబ్ల్యూటిఈ ప్లాంటు ఒకటి పనిచేస్తోందని, 24 ఎమ్‌డబ్ల్యూ రెండో ప్లాంటు నిర్మాణంలో ఉందని జీహెచ్ఎమ్‌సీ తెలిపింది (2023 ఏప్రిల్).

2012 జూన్‌లో ఎస్ఈఐఏఏ పర్యావరణ అనుమతిని (ఈసీ) ఇస్తున్నప్పుడు, ₹34 కోట్ల మూలధన వ్యయం, సంవత్సరానికి ₹12 లక్షల పునరావృత వ్యయంతో పర్యావరణ పరిరక్షణ చర్యల కోసం రాయితీ సంస్థ నిధిని నిర్వహించాలి అనేది నిర్దేశించిన షరతుల్లో {షరతు (xi)} ఒకటి. ఇంకా, ₹60 లక్షలను సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కేటాయించాలి. ఈ నిధులను ప్రత్యేక ఖాతాలో ఉంచాలి, ఇతర ప్రయోజనాల కోసం దారి మళ్లించకూడదు. సంవత్సరాల వారీగా ఖర్చులను ఎస్ఈఐఏఏ, ఎమ్ఓఈఎఫ్‌సీసీ, భారత ప్రభుత్వానికి ఇంకా బెంగుళూరులో ఉన్న దాని ప్రాంతీయ కార్యాలయానికి నివేదిస్తారు.

ఆడిట్ విచారణకి స్పందిస్తూ, రాయితీ సంస్థ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయలేదని, 2013 సెప్టెంబరు నుండి 2021 మార్చి వరకు ₹47.85 కోట్లు[141] ఖర్చు చేసిందని జీహెచ్ఎమ్సీ తెలిపింది (2023 ఏప్రిల్).

ఎస్ఈఐఏఏ సమర్పించిన ఈసీ ప్రకారం, పర్యావరణ పరిరక్షణ చర్యలకు సంబంధించిన వ్యయాల అంశాలను నిర్వచించలేదని, సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం రాయితీ సంస్థ ఎటువంటి ఖర్చు చేయలేదని ఆడిట్‌లో గమనించడమైంది. ఎస్ఈఐఏఏ, ఎమ్ఓఈఎఫ్సీసీ, భారత ప్రభుత్వం, బెంగుళూరులోని ప్రాంతీయ కార్యాలయాలకు తప్పనిసరిగా రాయితీ సంస్థ సమర్పించవలసిన సంవత్సరాల వారీ నివేదికలను ఆడిట్‌కు అందించలేదు.

### *5.2.2.2 హైదరాబాదు మహానగర పాలక సంస్థ చేపట్టిన ఇతర వ్యర్థాల నుండి ఇంధన తయారీ ప్లాంటు స్థితి*

జవహర్‌నగర్‌లో ప్రస్తుతం ఉన్న 24 ఎమ్‌డబ్ల్యూ డబ్ల్యూటిఈ కేంద్రానికి అదనంగా బీబీనగర్‌లో డబ్ల్యూటిఈ కేంద్రాన్ని జీహెచ్ఎమ్సీ ప్రతిపాదించింది. ఈ కేంద్రం స్థితి కింది విధంగా ఉంది:

**బీబీనగర్ డబ్ల్యూటిఈ కేంద్రం:** మొత్తం ప్రాజెక్టు వ్యయం ₹82.50 కోట్లతో 11 ఎమ్‌డబ్ల్యూ సామర్థ్యం గల డబ్ల్యూటిఈ కేంద్రాన్ని నెలకొల్పడానికి ఆర్‌డీఎఫ్ పవర్ ప్రాజెక్టు సంస్థ (ఆర్‌డీఎఫ్‌పీపీఎల్) (కంపెనీ)తో జీహెచ్ఎమ్సీ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది (2000 మే). కంపెనీ, జీహెచ్ఎమ్సీ మధ్య ఋణం ఈక్విటీ నిష్పత్తి వరుసగా 70:30గా ఉంది. అవగాహనా ఒప్పందం ప్రకారం, బీబీనగర్‌లోని చిన్నరావులపల్లి (గ్రామం)లో కంపెనీ తన సొంత స్థలంలో డబ్ల్యూటిఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.

ఈ డబ్ల్యూటిఈ ప్రాజెక్టులో 2008 మార్చి నుండి 2011 సెప్టెంబరు వరకు కంపెనీ నుండి ఒక్కో షేరుకు ₹10 చొప్పున 37,50,000 షేర్లను కొనుగోలు చేయడం ద్వారా జీహెచ్ఎమ్సీ ఈక్విటీ షేర్‌గా ₹3.75 కోట్లు పెట్టుబడి పెట్టింది. విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ముడిసరుకుగా దాదాపు 700 టీపీడీల ఎమ్ఎస్‌డబ్ల్యూ అవసరం కాగా, జీహెచ్ఎమ్సీ 630 టీపీడీలను సరఫరా చేయాలి, మిగిలిన 70 టీపీడీలను కంపెనీ స్వంతంగా రవాణా చేస్తుంది. అయితే, సాంకేతిక కారణాల వల్ల కేంద్రాన్ని ప్రారంభించలేదు.

బీబీనగర్‌లో ప్రతిపాదిత డబ్ల్యూటిఈ కేంద్రం అవగాహనా ఒప్పందం కుదిరి 22 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం గడిచినప్పటికీ ప్రారంభం కాలేదు. జీహెచ్ఎమ్సీ పెట్టుబడిగా పెట్టిన ₹3.75 కోట్ల మొత్తం నిష్ఫలంగా ఉండిపోయింది.

ప్రస్తుతం కొనసాగుతున్న చట్టపరమైన సమస్యలు పరిష్కారమైన తర్వాత డబ్ల్యూటిఈ కేంద్రాన్ని ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2023 సెప్టెంబరు).

### *5.2.2.3 రాష్ట్రంలో ఇతర పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల నుండి విద్యుత్తు తయారి ప్లాంట్లు*

ఎన్‌జీటీ ఉత్తర్వులకు (2016 మే, ఆగస్టు) అనుగుణంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి సాంకేతికతల ఎంపిక ప్రమాణాలను జారీ చేసింది. ఇందులో, 500 టీపీడీ అంతకంటే ఎక్కువ వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి డబ్ల్యూటిఈ ప్లాంట్లు, తక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా సూచించడమైంది.

మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో డబ్ల్యూటిఈ కేంద్రాలు లేవని ఆడిట్ గమనించింది.

ఇతర 141 పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తి అయిన ఎమ్ఎస్‌డబ్ల్యూ 500 టీపీడీల కంటే తక్కువగా ఉందని, అందువల్ల డబ్ల్యూటిఈ కేంద్రాలను స్థాపించలేదని పురపాలక పరిపాలన కమీషనరు, సంచాలకులు తెలిపారు (2023 మే).

[141] (i) హరిత హారం: ₹2.63 కోట్లు, (ii) కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ద్వారా నేలపూడిక గ్యాసు: ₹12.89 కోట్లు, (iii) టీ అండ్ డీ కేంద్రంలో ముఖ్యమైన ప్రాంతాల చుట్టూ దుర్గంధం నిర్వహణ: ₹0.56 కోట్లు, (iv) ఒక మెవా సోలార్: ₹2.04 కోట్లు (v) వృధా నీరు, కలుషిత ద్రావణి: ₹29.73 కోట్లు

టీఎస్‌పీసీబీ 2020-21, 2021-22ల వార్షిక నివేదికలలో ప్రతిపాదించిన/ఏర్పాటు చేసిన మూడు డబ్ల్యూటీఈ[142] కేంద్రాల ప్రస్తావన ఉన్నదనే వాస్తవంతో ఈ సమాధానం ఏకీభవించటం లేదు. పైన పేర్కొన్న మూడు డబ్ల్యూటీఈ కేంద్రాల స్థాపన, నిర్వహణపై మరింత పురోగతిని ఆడిట్‌కు అందించలేదు.

## 5.2.3 బయోగ్యాస్ సదుపాయం

బయోగ్యాస్ అనేది వ్యవసాయ వ్యర్థాలు, పేడ, మునిసిపల్ వ్యర్థాలు, మొక్కలకు చెందిన పదార్థాలు, మురుగునీరు, ఆకుపచ్చ వ్యర్థాలు, వృధానీరు ఇంకా ఆహార వ్యర్థాలు వంటి ముడి పదార్థాల నుండి ఉత్పత్తి అయ్యే ఒక వాయు పునరుత్పాదక శక్తి వనరు. వాయురహిత డైజెస్టర్, బయోడైజెస్టర్ లేదా బయోరియాక్టర్ లోపల వాయురహిత జీవులు లేదా మెథనోజెన్‌లతో వాయురహిత జీర్ణక్రియ ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది.

బయోగ్యాస్ ప్లాంట్ అనేది వాయురహిత జీర్ణక్రియ సంభవించే ఆక్సిజన్ లేని పరిస్థితులను అందించే సదుపాయం. ఇది పర్యావరణంపై సానుకూల ప్రభావాలతో వ్యర్థాలను స్థిరమైన శక్తి, ఎరువులుగా మార్చగల కృత్రిమ వ్యవస్థ.

### *5.2.3.1 హైదరాబాదు మహానగర పాలక సంస్థలో బయోగ్యాస్ సదుపాయం*

జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో 5 టీపీడీల సామర్థ్యంతో కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్‌ను 2021 అక్టోబరులో స్థాపించారు. మూతపెట్టిన స్థలం నుండి ఉత్పత్తి అయిన గ్యాస్‌ని సాధారణ హెడర్ లైన్ సహాయంతో సీబీజీ కేంద్రానికి రవాణా చేస్తారు. ప్రాసెస్ చేసిన తర్వాత, సిలిండర్లలో నింపి భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌కు విక్రయిస్తారు.

### *5.2.3.2 రాష్ట్రంలో ఇతర పట్టణ స్థానిక సంస్థలలో బయోగ్యాస్ సదుపాయం*

మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో బయోగ్యాస్ ప్లాంట్లు లేవని ఆడిట్‌లో గమనించడమైంది.

ఎస్‌డబ్ల్యూఎమ్‌పై సీపీసీబీకి 2021-22 సంవత్సరానికి టీఎస్‌పీసీబీ సమర్పించిన వార్షిక నివేదికలో, 21 టీపీడీల (7) సామర్థ్యంతో బయోగ్యాస్ సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు, ఐదు పట్టణ స్థానిక సంస్థలలో[143] అవి పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

బయోగ్యాస్ సదుపాయాలు, వాటి ఉత్పత్తి, రాబడి, ఉత్పత్తి చేసిన బయోగ్యాస్ వినియోగంపై స్థితిని ఆడిట్ కోరింది (2023 మార్చి). ప్రతిస్పందనగా, ఈ కింది విధంగా సీడీఎమ్ఏ (2023 జూన్) బదులిచ్చింది -

- వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎమ్‌సీ)లో 2.5 టీపీడీల బయోగ్యాస్ ప్లాంట్‌ను స్థాపించి, ఉత్పత్తి చేసిన బయోగ్యాస్‌ను విద్యుత్తుగా మార్చి, జీడబ్ల్యూఎమ్‌సీ కార్యాలయ భవన ప్రాంగణంలో ఇంకా బాలసముద్రం పిల్లల పార్కులో వినియోగిస్తున్నారు.
- సిద్దిపేట పట్టణ స్థానిక సంస్థలో 10 టీపీడీల బయోగ్యాస్ ప్లాంట్‌ను స్థాపించి, ఉత్పత్తి చేసిన బయోగ్యాస్‌ను జీవ సంపీడన సహజ వాయువుగా మార్చి ఏజెన్సీలకు విక్రయిస్తున్నారు.
- కొంపల్లి, సిరిసిల్ల పట్టణ స్థానిక సంస్థలలో, ఒక్కొక్క టీపీడీ సామర్థ్యంతో స్థాపించిన బయోగ్యాస్ ప్లాంట్లను నిర్వహణలోకి తేలేదు.

---

[142] సూర్యాపేట మున్సిపాలిటీ, నల్గొండ జిల్లా (12.6 ఎమ్‌డబ్ల్యూ), సుల్తానాబాద్ (మండలం), కరీంనగర్ జిల్లా (12 ఎమ్‌డబ్ల్యూ) వద్ద స్థాపించిన డబ్ల్యూటీఈ ప్లాంట్లు నిర్వహణలో లేవు; ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని యాచారం వద్ద 12 మెగావాట్ల డబ్ల్యూటీఈ ప్లాంట్‌ను ప్రతిపాదించారు

[143] జీహెచ్ఎమ్‌సీ, జీడబ్ల్యూఎమ్‌సీ, కొంపల్లి, సిద్దిపేట, సిరిసిల్ల

### 5.2.4 రాయితీ ఒప్పందం ప్రకారం హైదరాబాదు మహానగర పాలక సంస్థలో అదనపు ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటు

పీపీపీ ప్రాజెక్టులో భాగంగా రాయితీ సంస్థ, రెండు ప్రదేశాలు నల్గొండ జిల్లాలోని చౌటుప్పల్, మెదక్ జిల్లాలోని లక్డారంలలో, ఇంతేకాక జీహెచ్ఎమ్‌సీ గుర్తించిన ఇతర ప్రదేశాలలో కొత్త ప్రాసెసింగ్, నిర్మూలన సదుపాయాలను ఏర్పాటు చేయాలి (షరతు 2.1(హెచ్)). ఇందుకు అవసరమైన భూమిని జీహెచ్ఎమ్‌సీ సమకూర్చాలి.

అయితే, లక్డారం (గ్రామం)లో ఉన్న సర్వే నెం.738లో 100 ఎకరాల భూమి బదలాయింపుకు సంబంధించిన ప్రతిపాదనలను సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు జీహెచ్ఎమ్‌సీ సమర్పించినట్లుగా (2018 జూన్) ఆడిట్‌లో గమనించడమైంది. అయితే, ఆ భూమిని రాజీవ్ స్వగృహ సంస్థకు బదలాయించినందున, ప్రతిపాదనలను వాయిదా వేశారు. ఈ వ్యవహారం జీహెచ్ఎమ్‌సీ పరిశీలనలో ఉంది. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల ప్రతిఘటనతో చౌటుప్పల్ పరిసర ప్రాంతాల్లో భూ కేటాయింపులు జరగలేదు.

ఎమ్ఎస్‌డబ్ల్యూ నిర్వహణలో వివిధ ప్రయోజనాల కోసం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో జరిగిన భూ వినియోగం వివరాలు **అనుబంధం-5.3**లో చూపడమైంది. అందుబాటులో ఉన్న 339.01 ఎకరాల భూమిని ఎమ్ఎస్‌డబ్ల్యూ నిర్వహణలో వివిధ అవసరాల కోసం వినియోగించారు. 12.2 ఎకరాలు భూ వివాదంలో ఉన్నట్లుగా పేర్కొంది. వినియోగించని భూమి అంటూ ఏది లేదు. 2021-22 సంవత్సరానికి సంబంధించి రాయితీ సంస్థ వార్షిక నివేదికలో, జవహర్‌నగర్‌లో వ్యర్థాల నిర్మూలనకు 14.5 ఎకరాల భూమిని వినియోగిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

ప్రాసెసింగ్ వ్యర్థాలు, డబ్ల్యూటీఈ కేంద్రాల నుండి వచ్చే బూడిద కోసం ఇప్పటికే ఉన్న కేంద్రాలలో మరిన్ని నేలపూడిక అరలను అభివృద్ధి చేయడంలో ఉన్న భూమి కొరతకు సంబంధించి రాయితీ సంస్థ జీహెచ్ఎమ్‌సీతో ప్రస్తావించింది (2021 ఆగస్టు). ఇంతేకాక సమీప భవిష్యత్తులో ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రాజెక్టు నిర్వహణ కోసం అదనపు భూమిని సేకరించాల్సిన అవసరాన్ని కూడా నొక్కిచెప్పినట్లుగా ఆడిట్‌లో గమనించడమైనది.

ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించడానికి తీసుకున్న చర్యల గురించి ఆడిట్ ఆరా తీసింది. ప్యారానగర్‌లో ఒక స్థలాన్ని గుర్తించి, 152 ఎకరాల భూమిని రెవెన్యూ శాఖ జీహెచ్ఎమ్‌సీకి అప్పగించినట్లుగా జీహెచ్ఎమ్‌సీ తెలిపింది (2023 ఫిబ్రవరి). ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు భూమిని 2022 డిసెంబరు 13న రాయితీ సంస్థకు అప్పగించినట్లు, ఈ స్థలంలో ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రం ఏర్పాటుపై టీఎస్‌పీసీబీ తన సమ్మతిని (సీఎఫ్ఈ) తెలియజేసినట్లు, పని ఆరు నెలల్లో పూర్తవుతుందని తెలిపింది (2023 ఆగస్టు).

ప్రతిపాదించిన అటవీ భూమి మళ్లింపుపై అటవీ శాఖ చర్యలు చేపడుతోందని, ప్యారానగర్ స్థలంలో అప్రోచ్ రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2023 సెప్టెంబరు). అయితే, జీహెచ్ఎమ్‌సీ ప్యారానగర్‌లో అదనపు శుద్ధి, నిర్మూలన కేంద్రాన్ని కూడా ఇంకా ఏర్పాటు చేయలేదని, నామమాత్రంగా సమస్యలు అపరిష్కృతంగా ఉండటంతో ముందుగా గుర్తించిన లక్డారం, చౌటుప్పల్‌లో ఏర్పాటు చేయలేకపోయారనేది వాస్తవం.

## 5.3 మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్మూలన

భూగర్భ జలాలు, ఉపరితలంపై ఉండే నీరు, పరిసర గాలి కలుషితం కాకుండా, జంతువులు లేదా పక్షులు ఆకట్టుకోకుండా, ఉపరితల కాలువల నుండి వచ్చే పూడికను, వీధులను ఊడ్చినపుడు వచ్చే జడ వ్యర్థాలు, ప్రాసెస్ చేసిన తర్వాత మిగిలిన అవశేష ఘన వ్యర్థాలను, చివరిగా, సురక్షిత పద్ధతిలో నిర్మూలించడాన్ని "నిర్మూలన" అని ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016, నిర్వచిస్తుంది. పునర్వినియోగం/రీసైకిల్ చేయడం/ప్రాసెస్ చేయడం సాధ్యం కాని వ్యర్థాలన్నీ ఘనవ్యర్థాల అంతిమ గమ్యస్థానమైన నేలపూడికలకు[144] చేరుకుంటాయి. 2017-22 మధ్యకాలంలో రాష్ట్రంలో,

---

144 పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించే లక్ష్యంతో రూపొందించిన, నిర్మించిన ఇంకా ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 (ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్, మాన్యువల్, 2016, విభాగం-IIలో సెక్షను 4.4) ప్రకారం పారిశుద్ధ్య నేలపూడిక అనే పదాన్ని భూమిపై 'మునిసిపల్ ఘనవ్యర్థాలను' తుదిగా నిర్మూలించడం కోసం నిర్వహణలో ఉన్న యూనిట్‌గా నిర్వచించడం జరిగింది

జీహెచ్ఎమ్సీలో, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తయిన ఘన వ్యర్థాలు, తుదకు నేలపూడిక/డంపు స్థలాలకు[145] తరలించిన వ్యర్థాలకు సంబంధించిన వివరాలను పట్టిక-5.3, పట్టిక-5.4, పట్టిక-5.5 లలో ఇవ్వడమైంది.

**పట్టిక-5.3: 2017-22 మధ్యకాలంలో రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తయిన ఘన వ్యర్థాలు, వ్యర్థాలను చివరిగా నేలపూడిక /డంపు స్థలాలకు తరలించిన వివరాలు (గణాంకాలు టీపీడీలో)**

| వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| ఉత్పత్తయిన వ్యర్థాలు | 7,871 | 8,497 | 9,285 | 9,965 | 11,057 |
| సేకరించినవి | 7,814 | 8,360 | 9,270 | 9,965 | 11,057 |
| సేకరించనిది | 57 | 137 | 15 | 0 | 0 |
| ప్రాసెస్ చేసినది* | 4,895 | 5,747 | 6,070 | 7,530 | 8,611 |
| జీహెచ్ఎమ్సీలో మాత్రమే పారిశుద్ధ్య నేలపూడిక చేసినది (జడ వ్యర్థాలు / తిరస్కరణలు) | 593 | 869 | 593 | 991 | 1,011 |
| డంపు స్థలానికి వ్యర్థాల తరలింపు | 2,326 | 1,744 | 2,607 | 1,444 | 1,435 |
| సేకరించిన వ్యర్థాలలో డంపు స్థలానికి తరలించిన వ్యర్థాల శాతం | *29.77* | *20.86* | *28.12* | *14.49* | *12.98* |

మూలం: టీఎస్పీసీబీ ఎస్డబ్ల్యూఎమ్ పై సీపీసీబీకి సమర్పించిన వార్షిక నివేదికలు

* జీహెచ్ఎమ్సీ సమీపంలోని పట్టణ స్థానిక సంస్థల నుండి జవహర్నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంకు రవాణా చేసిన ఎమ్ఎస్డబ్ల్యూని కలిగి ఉంది

**పట్టిక-5.4: 2017-22 మధ్యకాలంలో జీహెచ్ఎమ్సీలో ఉత్పత్తయిన ఘన వ్యర్థాలు, వ్యర్థాలను చివరిగా నేలపూడికకు తరలించిన వివరాలు (గణాంకాలు టీపీడీలో)**

| వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| ఉత్పత్తయిన వ్యర్థాలు | 4,864 | 5,298 | 5,799 | 5,668 | 6,166 |
| సేకరించినవి | 4,864 | 5,298 | 5,799 | 5,668 | 6,166 |
| సేకరించనిది | 0 | 0 | 0 | 0 | 0 |
| ప్రాసెస్ చేసినది* | 4,279 | 4,610 | 5,177 | 4,958 | 5,633 |
| పారిశుద్ధ్య నేలపూడిక (జడ వ్యర్థాలు/ తిరస్కరణలు) చేసినది | 728 | 870 | 916 | 1,050 | 1,007 |
| సేకరించిన వ్యర్థాలలో నేలపూడిక చేసిన వ్యర్థాల శాతం | *15* | *16* | *16* | *19* | *16* |

మూలం: జీహెచ్ఎమ్సీ అందించిన సమాచారం

* జీహెచ్ఎమ్సీ సమీపంలోని పట్టణ స్థానిక సంస్థల నుండి జవహర్నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి రవాణా చేసిన ఎమ్ఎస్డబ్ల్యూని కలిగి ఉంది

**పట్టిక-5.5: 2017-22 మధ్యకాలంలో మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో ఉత్పత్తి చేసిన ఘన వ్యర్థాలు, వ్యర్థాలను చివరిగా డంపు స్థలాలకు తరలించిన వివరాలు (గణాంకాలు టీపీడీలో)**

| వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| ఉత్పత్తయిన వ్యర్థాలు | 337 | 382 | 437 | 494 | 538 |
| సేకరించినవి | 308 | 345 | 414 | 477 | 525 |
| సేకరించనిది | 29 | 37 | 23 | 17 | 13 |
| ప్రాసెస్ చేసినది | 79 | 106 | 143 | 181 | 252 |
| పారిశుద్ధ్య నేలపూడిక (జడ వ్యర్థాలు / తిరస్కరణలు) చేసినది | 0 | 0 | 0 | 0 | 0 |
| డంపు స్థలాలకు వ్యర్థాల తరలింపు (సేకరించిన వ్యర్థాల నుండి ప్రాసెస్ చేసిన వ్యర్థాలు తీసివేయగా) | *229* | *239* | *271* | *296* | *273* |
| సేకరించిన వ్యర్థాల నుండి డంపు స్థలానికి తరలించిన వ్యర్థాల శాతం | *74* | *69* | *65* | *62* | *52* |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానికసంస్థలు అందించిన సమాచారం

ఎమ్ఎస్డబ్ల్యూ ప్రాసెసింగ్, నిర్మూలన జీహెచ్ఎమ్సీలో మాత్రమే సమర్థవంతంగా జరుగుతోందని పై పట్టిక-5.4 నుండి

145 ఎస్డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకారం, 'డంపు స్థలాలు' అంటే పారిశుద్ధ్య నేలపూడికకు సంబంధించిన సూత్రాలను పాటించకుండా ఘన వ్యర్థాలను పారవేయడానికి స్థానిక సంస్థ ఉపయోగించే భూమి

చూడవచ్చు. మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో 50 శాతం కంటే తక్కువ వ్యర్థాలను ప్రాసెస్ చేయడం జరిగింది. మిగిలిన ఘన వ్యర్థాలలో ఎక్కువ భాగం డంపు స్థలాల వద్ద కుప్పగా పోయడం జరిగింది (పట్టిక-5.5). వ్యర్థాలను అరికట్టడం ద్వారా పర్యావరణంపై వ్యర్థాల ప్రభావాన్ని తగ్గించడానికి నేలపూడికలను రూపొందించడం జరిగింది. అయితే, 14 పట్టణ స్థానిక సంస్థలలో తగిన శుద్ధి/ప్రాసెసింగ్ సదుపాయాలు లేనందున, ప్రాసెస్ చేయని ఎమ్ఎస్‌డబ్ల్యూలో 50 శాతానికి పైగా బహిరంగ డంపు స్థలాలకు తరలించడమైంది. తద్వారా ఈ ప్రాంతంలో ఆరోగ్యానికి, పర్యావరణానికి ఇవి హాని కలిగిస్తాయి.

ఇంకా, రాష్ట్ర వార్షిక నివేదికలు, ఆడిట్‌కు అందించిన జీహెచ్ఎమ్‌సీ గణాంకాల మధ్య పారిశుధ్య నేలపూడిక (జడ వ్యర్థాలు/తిరస్కరణలు) డేటాలో వ్యత్యాసాలు ఉన్నాయి (పట్టిక-5.3, పట్టిక-5.4). వార్షిక నివేదికలలో చేర్చి వాటిని సీపీసీబీకి సమర్పించడానికి ముందు జీహెచ్ఎమ్‌సీతో టీఎస్‌పీసీబీ గణాంకాలను సరిచూసుకోలేదని ఇది సూచించింది.

## 5.3.1 నేలపూడిక స్థలాల ఏర్పాటు కోసం భూ కేటాయింపులో వైఫల్యం

నిబంధనలు ప్రకటించిన తేదీ నుండి ఒక సంవత్సరంలోపు, ఘన వ్యర్థాల ప్రాసెసింగ్, నిర్మూలన సదుపాయాలను ఏర్పాటు చేయడానికి, స్థానిక అధికారులకు, రాష్ట్ర, జిల్లా అధికారులు అనువైన భూమిని గుర్తించి, కేటాయించాలని, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని నియమం 11 (ఎఫ్) ఇంకా 12 (ఎ) నిబంధనలు నిర్దేశిస్తున్నాయి.

141 పట్టణ స్థానిక సంస్థలలో నేలపూడిక కోసం స్థలాలను గుర్తించినట్లు ఎస్‌డబ్ల్యూఎమ్‌పై సీపీసీబీకి సమర్పించిన 2020-21, 2021-2022 వార్షిక నివేదికలలో టీఎస్‌పీసీబీ పేర్కొనడం జరిగింది. అయితే, ఎమ్ఎస్‌డబ్ల్యూ శాస్త్రీయ నిర్మూలన కోసం నేలపూడికలను నిర్మించలేదు. మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలోని డంపు స్థలాలలో ప్రాసెస్ చేయని ఎమ్ఎస్‌డబ్ల్యూ మొత్తం 50 శాతానికి పైగా ఉంది. మిశ్రమ మునిసిపల్ ఘన వ్యర్థాల అపరిశుభ్రమైన పారవేత ఫలితంగా, ఆ ప్రాంతంలో ఆరోగ్యం, పర్యావరణానికి హాని కలుగుతుంది (పట్టిక-*5.5*, పేరా *5.3*).

పట్టణ స్థానిక సంస్థలకు నేలపూడిక స్థలాల ఏర్పాటుకు అనువైన భూమిని కేటాయించకపోవడం రాష్ట్ర/జిల్లా స్థాయి అధికారుల సమర్థవంతమైన చర్యల లేమిని సూచించింది. అందువల్ల, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకటన జారీ చేసి ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రాలను ఏర్పాటు చేయడం సాధ్యం కాలేదు.

## 5.3.2 జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో బఫర్ జోన్ ప్రకటించకపోవడం

"బఫర్ జోన్" అనే దానిని 5 టీపీడీల ప్రతిష్ఠాపిత సామర్థ్యానికి మించిన ఘనవ్యర్థాల ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రం చుట్టూ అభివృద్ధికి వీలు లేని ప్రాంతంగా ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని నియమం 3(7) నిర్వచించింది. ఘనవ్యర్థాల ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రం కోసం కేటాయించిన మొత్తం ప్రాంతంలో దీనిని నిర్వహిస్తారు.

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలితో సంప్రదించి ఐదు కంటే ఎక్కువ టీపీడీల ఘనవ్యర్థాల ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రాల కోసం రాష్ట్రాలలోని పట్టణాభివృద్ధి ఇన్-ఛార్జి కార్యదర్శి బఫర్ జోన్‌ను ప్రకటించాలని ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని నియమం 11(l) నిర్దేశిస్తుంది. ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని షెడ్యూల్ I ఏ(ix) ప్రకారం సంబంధిత రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలితో సంప్రదించి స్థానిక సంస్థ బఫర్ జోన్‌ని కేసుల వారీగా నిర్దేశించాలి.

**జీహెచ్ఎమ్‌సీలో:** జవహర్‌నగర్ ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రంలో బఫర్ జోన్ అభివృద్ధి గురించి ఆడిట్ విచారించినపుడు, కేంద్రం చుట్టుపక్కల బఫర్ జోన్ ప్రకటన కోసం హైదరాబాదు మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎమ్‌డీఏ)కి ఒక ప్రతిపాదన పంపామని (2021 ఏప్రిల్), అది హెచ్ఎమ్‌డీఏ పరిశీలనలో ఉందని జీహెచ్ఎమ్‌సీ తెలిపింది (2022 నవంబరు).

జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం కార్యకలాపాలు 2012లో ప్రారంభించి 10 ఏళ్లు గడుస్తున్నప్పటికీ, మునిసిపల్

పరిపాలన-పట్టణాభివృద్ధి (ఎమ్ఏయూడీ) శాఖ టీఎస్‌పీసీబీతో సంప్రదించి బఫర్ జోన్‌ను ప్రకటించలేదని, ఇది ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 (పేరా *7.2* (సి)) కి విరుద్ధంగా ఉందన్న వాస్తవాన్ని ఈ సమాధానం నొక్కి చెబుతుంది.

### 5.3.3 మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల నిర్మూలన, డంపు స్థలాల నిర్వహణ

మచ్చుకు తనిఖీ చేసిన 14 పట్టణ స్థానిక సంస్థలలో నేలపూడికలు లేవని, ఎమ్ఎస్‌డబ్ల్యూను బహిరంగ డంపు స్థలాలలో కుప్పగా పోయడం జరిగిందని ఆడిట్‌లో గమనించడమైంది. అయినప్పటికీ, డంపు స్థలాలను నియమిత ప్రదేశాలలో నిర్వహించడం జరిగింది. రెవెన్యూ అధికారుల నుండి అందుకున్న ఆమోదాలకు సంబంధించి ఆధార పత్రాలను ఎనిమిది పట్టణ స్థానిక సంస్థలు[146] మాత్రమే సమర్పించాయి. డంపు స్థలాలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు పట్టిక-5.6లో వివరించడమైనది.

**పట్టిక-5.6: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర పట్టణ స్థానిక సంస్థలలో డంపు స్థలాలపై ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు**

| క్రమ సంఖ్య | పరిశీలన స్వభావం | గమనించిన యూఎల్‌బీ పేరు |
|---|---|---|
| 1. | వేరుచేయకుండా మిశ్రమ ఎమ్ఎస్‌డబ్ల్యూని కుప్పగా పోయడం (చిత్రపటం సంఖ్య 14). | ఖానాపూర్, మంచిర్యాల, ఫీర్జాదిగూడ, ఎల్లారెడ్డి, జహీరాబాదు, చందూరు, హాలియా, ఖమ్మం, మహబూబ్‌నగర్, వర్ధన్నపేట |
| 2. | డంపు స్థలం నుండి వెలువడే మంటలు/ఎమ్ఎస్‌డబ్ల్యూ డంపు స్థలంలో కాలిపోవడం వల్ల వాయు కాలుష్యం/కుప్పగా పోసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ నుండి వెలువడుతున్న పొగ (చిత్రపటం సంఖ్య 15) | ఖానాపూర్, నాగారం, మంచిర్యాల, మహబూబ్‌నగర్ |
| 3. | డంపు స్థలం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలకు ఆనుకుని ఉండడంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉంది.<br>డంపు స్థలానికి ఆనుకుని వరద నీటి కాలువ ఉంది. ఇది భారీ వర్షాల సమయంలో వరద నీటితో డంపు స్థలంలోని వ్యర్థాలు కలవడానికి దారితీయవచ్చు. నీటి ప్రవాహాన్ని కూడా కలుషితం చేయవచ్చు (చిత్రపటం సంఖ్య 16 (ఏ)). | హాలియా |
| 4. | డంపు స్థలానికి ఆనుకుని ఒక కాలువ ఉంది. దీని వలన కాలువలో మిశ్రమ వ్యర్థాలు, వర్షపు నీరు కలిసిపోయే అవకాశం ఉంది, తద్వారా నీటిని కలుషితం చేస్తుంది (చిత్రపటం సంఖ్య 16 (బీ)). | కొత్తగూడెం |
| 5. | డంపు స్థలం వ్యవసాయ పొలాలకు ఆనుకుని ఉండి మిశ్రమ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు పొలాలలో వ్యాపించి ఉన్నాయి. దీని వలన దుర్వాసన వస్తూ, చుట్టుపక్కల వ్యవసాయ పొలాల్లోని రైతులకు అసౌకర్యం కలిగిస్తున్నది (చిత్రపటం సంఖ్య 16 (సీ)). | చందూరు |
| 6. | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని, గుర్తించిన డంపు స్థలానికి వెళ్లే రోడ్డు/రోడ్డు అనుసంధానం లేకపోవడంతో, ఎల్లారెడ్డి యూఎల్‌బీలోని సర్వే నెం.1406లోని సోమర్‌పేట గ్రామం వైపు రోడ్డు పక్కన బతుకమ్మ కుంట (ఒక నీటి వనరు) వద్ద కుప్పగా పోస్తున్నారు. బతుకమ్మ కుంటలోని నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లుతోంది (చిత్రపటం సంఖ్య 16 (డీ)). | ఎల్లారెడ్డి |
| 7. | జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి (జీహెచ్ఎమ్‌సీ కింద) వ్యర్థాలను బదిలీ చేస్తున్నందున ప్రస్తుతం ఉన్న డంపు స్థలం సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ కోసం తాత్కాలికంగా నిల్వచేసే చోటు మాత్రమే. | నాగారం, ఫీర్జాదిగూడ |

వరద నీటి కాలువలు, వ్యవసాయ భూములకు సమీపంలో ఉన్న డంపు స్థలాలు చుట్టుపక్కల పర్యావరణానికి హాని కారకంగా మారి, నీటి ప్రవాహాలు ఇంకా నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని పై పట్టిక-5.6 నుండి గమనించవచ్చు. సమయము గడిచినకొద్దీ ఈ మురికినీరు భూమి లోపలకు ఇంకిపోయే అవకాశము ఉన్నది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ కింది విధంగా సమాధానమిచ్చింది (2023 నవంబరు)

[146] బొల్లారం, చందూరు, హాలియా, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నాగారం, పీర్జాదిగూడ, వర్ధన్నపేట,

i. కొత్తగూడెం పట్టణ స్థానిక సంస్థలో, పరిష్కార చర్యలు తీసుకోవడమైందని, మిశ్రమ వ్యర్థాలు, వర్షపు నీరు కాలువలో కలిసిపోయి నీటి ప్రవాహాన్ని కలుషితం చేయడాన్ని నిరోధించడానికి, ఎమ్ఎస్‌డబ్ల్యూను రామవరం వద్దనున్న ప్రాథమిక డంపింగ్ యార్డుకు తరలించడం జరుగుతుంది.

ii. ఎల్లారెడ్డి పట్టణ స్థానిక సంస్థలో, ఎమ్ఎస్‌డబ్ల్యూను బతుకమ్మ కుంట (నీటి వనరు) వద్ద సోమర్‌పేట (గ్రామం) గ్రామ పంచాయితీ పారవేసిందని, యూఎల్‌బీ కాదని తెలిపింది.

ఎల్లారెడ్డి పట్టణ స్థానిక సంస్థ పరిధిలో ఎమ్ఎస్‌డబ్ల్యూ అనధికార డంపింగ్‌కు సంబంధించి పర్యవేక్షణ లేకపోవడాన్ని ఈ సమాధానం సూచిస్తుంది.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థల 14 డంపు స్థలాలలో అందుబాటులో ఉన్న ప్రాథమిక సదుపాయాల స్థితిని **చార్టు-5.1**లో చూపడం జరిగింది.

**చార్టు 5.1: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలోని డంపు స్థలాలలో ప్రాథమిక సౌకర్యాల లభ్యత స్థితి**




మూలం: మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

పై **చార్టు-5.1**లో చూపిన విధంగా, 12 డంపు స్థలాలలో తూనిక పరికరాలు, అగ్నిమాపక పరికరాలు, కార్యాలయ సౌకర్యం, వరద నీటి కాలువలు అందుబాటులో లేవని గమనించవచ్చు. ఇంకా, తొమ్మిది పట్టణ స్థానిక సంస్థల[147] డంపు స్థలాలలో ప్రహరీ గోడ, గేటు ఏర్పాటు చేసారు (చిత్రపటం సంఖ్య 16(ఈ)), ఐదు పట్టణ స్థానిక సంస్థల[148] డంపు స్థలాలలో ఏర్పాటుచేయలేదు (చిత్రపటం సంఖ్య 16(ఎఫ్)). తాగునీరు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు వరుసగా[149] 9, 11 డంపు స్థలాలలో అందుబాటులో లేవు. డంపు స్థలాలను సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ సౌకర్యాలు అవసరం.

[147] కల్వకుర్తి, ఖమ్మం, ఖానాపూర్, కొత్తగూడెం, మహబూబ్ నగర్, మంచిర్యాల, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి, జహీరాబాదు

[148] బొల్లారం, చందూరు, హాలియా, నాగారం, వర్ధన్నపేట

[149] **తాగునీరు**: బొల్లారం, చందూరు, హాలియా, ఖమ్మం, ఖానాపూర్, మహబూబ్‌నగర్, నాగారం, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి. **మరుగుదొడ్లు**: బొల్లారం, చందూరు, హాలియా, కల్వకుర్తి, ఖమ్మం, ఖానాపూర్, మంచిర్యాల, నాగారం, వర్ధన్నపేట, ఎల్లారెడ్డి, జహీరాబాదు

ఘన వ్యర్థాలను కాల్చడం అనేది ఎస్‌డబ్ల్యూఎమ్ నిబంధనలను ఉల్లంఘించడమే కాక తీవ్రమైన పర్యావరణ, ఆరోగ్య విపత్తులతో కూడి ఉంది. జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) పట్టణ స్థానిక సంస్థలను నేలపూడిక స్థలాలతో సహా భూమిపై బహిరంగంగా తగులబెట్టడంపై పూర్తి నిషేధాన్ని అమలు చేయాలని, అట్టి దహనానికి బాధ్యత వహించే పట్టణ స్థానిక సంస్థలతో సహా ఉల్లంఘించిన వారికి సాధారణ దహనానికి ₹5,000, పెద్దమొత్తంలో వ్యర్థాలను కాల్చిన సందర్భాల్లో ₹25,000 పర్యావరణ పరిహారంగా జరిమానా విధించాలని ఆదేశించింది (2016 డిసెంబరు).

ఎన్‌జీటీ ఆదేశాలకు అనుగుణంగా, రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి ఉత్తర్వులు (2017 జూలై)[150] జారీ చేసింది. అయితే, పట్టిక-5.6లోని ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ పరిశీలనలు, నాలుగు పట్టణ స్థానిక సంస్థలు (ఖానాపూర్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం) ఎన్‌జీటీ ఆదేశాలను, ఎమ్ఎస్‌డబ్ల్యూని కాల్చడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పాటించడంలో విఫలమయ్యాయని సూచిస్తున్నాయి.

**చిత్రపటం సంఖ్య 14, పేరా 5.3.3/పట్టిక-5.6**
**డంపు స్థలాలలో మిశ్రమ వ్యర్థాలను పారవేయడం**

| | |
|---|---|
|  |  |
| చందూరు యూఎల్‌బీ (జేపీవీ తేదీ 2023 జనవరి 10): తడి, పొడి ఇంకా ప్రమాదకర వ్యర్థాలను వేరు చేయకుండా పారవేయడమైంది. ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయకపోవడంతో అవి పెద్ద మొత్తంలో విస్తరించడం జరిగింది | హాలియా యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 18): తడి, పొడి ఇంకా ప్రమాదకర వ్యర్థాలను వేరుచేరుకుండా పారవేయడం జరిగింది |
|  |  |
| ఖమ్మం యూఎల్‌బీ (జేపీవీ తేది 2023 మార్చి 20): తడి, పొడి వ్యర్థాలను వేరుచేయకుండా పారవేయడం జరిగింది | ఖానాపూర్ యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 29): డంపు స్థలంలో మిశ్రమ వ్యర్థాలను పారవేయడం జరిగింది |

150 పర్యావరణం, అటవీ, శాస్త్ర, సాంకేతిక (ఫారెస్ట్.III) శాఖ జీ.ఓ.ఎమ్ఎస్.నం.27 తేది 2017 జూలై 10

**చిత్రపటం సంఖ్య 14, పేరా 5.3.3/పట్టిక-5.6**

**డంపు స్థలాలలో మిశ్రమ వ్యర్థాలను పారవేయడం**



మంచిర్యాల యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 03): సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని వేరుచేయకుండా డంపు స్థలంలో పారవేయడం జరిగింది




ఫీర్జాదిగూడ యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 అక్టోబరు 04): సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని వేరుచేయకుండా డంపు స్థలంలో పారవేయడం జరిగింది



వర్ధన్నపేట యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 అక్టోబరు 26): సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని వేరుచేయకుండా డంపు స్థలంలో పారవేయడం జరిగింది



జహీరాబాదు యూఎల్‌బీ (జేపీవీ తేది 2023 జనవరి 12): సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూని వేరుచేయకుండా డంపు స్థలంలో పారవేయడం జరిగింది



మహబూబ్‌నగర్ యూఎల్‌బీ (జేపీవీ తేది 2023 మార్చి 24): మిశ్రమ వ్యర్థాలని వేరుచేయకుండా డంపు స్థలంలో పారవేయడం జరిగింది



ఎల్లారెడ్డి యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 అక్టోబరు 19): మిశ్రమ వ్యర్థాలని వేరుచేయకుండా డంపు స్థలంలో పారవేయడం జరిగింది

చిత్రపటం సంఖ్య 15, పేరా 5.3.3/పట్టిక-5.6
డంపు స్థలాలలోని ఎమ్ఎస్‌డబ్ల్యూ నుండి వెలువడుతున్న మంటలు




ఖానాపూర్ యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 29): డంపు స్థలం నుండి వెలువడుతున్న మంటలు



మహబూబ్‌నగర్ యూఎల్‌బీ (జేపీవీ తేది 2023 మార్చి 24): పారవేసిన మిశ్రమ వ్యర్థాలు ఇంకా చెత్త కుప్పల నుండి వెలువడుతున్న పొగ



నాగారం యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 15): డంపు స్థలం నుండి వెలువడుతున్న పొగ



మంచిర్యాల యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 03): స్థలంలో ఎమ్ఎస్‌డబ్ల్యూ కాలిపోవడం వల్ల పొగలు వచ్చి వాయు కాలుష్యానికి దారితీశాయి

చిత్రపటాలు: పేరా 5.3.3/పట్టిక-5.6
వరద నీటి కాలువ, వ్యవసాయ క్షేత్రాలకు ఆనుకొని ఉన్న డంపు స్థలాల ప్రదేశం



చిత్రపటం సంఖ్య 16(ఏ): హాలియా యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 నవంబరు 18): డంపు స్థలానికి ఆనుకొని ఉన్న ఒక వరద నీటి కాలువ




చిత్రపటం సంఖ్య 16(బీ): కొత్తగూడెం యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 డిసెంబరు 20): డంపు స్థలానికి ఆనుకొని ఉన్న ఒక కాలువ

చిత్రపటాలు: పేరా 5.3.3/పట్టిక-5.6

వరద నీటి కాలువ, వ్యవసాయ క్షేత్రాలకు ఆనుకొని ఉన్న డంపు స్థలాల ప్రదేశం





చిత్రపటం సంఖ్య 16(సీ): చందూరు యూఎల్‌బీ (జేపీవీ తేది 2023 జనవరి 10): పొలాలకు విస్తరిస్తున్న మిశ్రమ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో వ్యవసాయ భూములకు ఆనుకొని ఉన్న డంపు స్థలం

చిత్రపటం సంఖ్య 16(డీ), పేరా 5.3.3/పట్టిక-5.6

నీటి వనరులలో ఎమ్ఎస్‌డబ్ల్యూను పారవేయడం






ఎల్లారెడ్డి యూఎల్‌బీ (జేపీవీ తేది 2022 అక్టోబరు 18): బతుకమ్మ కుంట (ఒక నీటి వనరు) వద్ద సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూను పారవేయడం

చిత్రపటం సంఖ్య 16(ఈ), పేరా 5.3.3







ప్రహరీ గోడలతో కూడిన మంచిర్యాల యూఎల్‌బీ డంపు స్థలం (తేదీ 2024 సెప్టెంబరు 27)

మూలం: మంచిర్యాల యూఎల్‌బీ అందించింది

చిత్రపటం సంఖ్య 16(ఈ), పేరా 5.3.3






ప్రహరీ గోడలతో కూడిన ఖానాపూర్ యూఎల్‌బీ డంపు స్థలం (తేదీ 2024 సెప్టెంబరు 27). మూలం: ఖానాపూర్ యూఎల్‌బీ అందించింది

చిత్రపటం సంఖ్య 16(ఎఫ్), పేరా 5.3.3







| ప్రహరీ గోడలు లేని నాగారం యూఎల్‌బీ డంపు స్థలం జేవీపీ తేదీ 2022 నవంబరు 15 | ప్రహరీ గోడలు లేని బొల్లారం యూఎల్‌బీ డంపు స్థలం జేవీపీ తేదీ 2022 డిసెంబర్15 |
|---|---|

## 5.3.4 ఘనవ్యర్థాల డంపు స్థలాల పునరుద్ధరణ, కప్పడం

ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్, మాన్యువల్, 2016 (భాగం-II) లోని సెక్షన్ 4.5.7, ఇంజనీరింగ్ లైనర్ వ్యవస్థ, కలుషిత ద్రవాల సేకరణ వ్యవస్థ (ఎల్‌సీఎస్) లేదా తగిన విధంగా రూపొందించిన కప్పివేసే వ్యవస్థ లేని డంపు స్థలాలను[151] భూమి, భూగర్భ జలాలు, ఉపరితల నీటి నాణ్యత ఇంకా డంపు స్థలం పరిసరాల్లోని గాలి నాణ్యతపై వాటి ప్రభావాన్ని తగ్గించడానికి వెంటనే మూసి వేయాలని నిర్దేశిస్తుంది.

ఇంకా, ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016లోని నియమం 15(జెడ్‌జే) ఆదేశాల ప్రకారం, బయో-మైనింగ్[152],

---

151 పారిశుద్ధ్య నేలపూడిక సూత్రాలను పాటించకుండా ఘన వ్యర్థాల పారబోతకి స్థానిక సంస్థ ఉపయోగించే భూమి

152 బయో-మైనింగ్ (దీనిని ల్యాండ్‌ఫిల్ మైనింగ్ అని కూడా పిలుస్తారు) అనేది ఒక నేలపూడిక (బహిరంగ డంపు స్థలం) నుండి గతంలో పారవేసిన/నిర్మూలించిన పదార్థాలను త్రవ్వి, ప్రబలమైన వ్యర్థాలను వేర్వేరు భాగాలుగా మార్చడం ద్వారా లోహం, ప్లాస్టిక్, గాజు, మండే పదార్థాలు, మట్టి, ఇతర సూక్ష్మ పదార్థాలను తిరిగి పొందడం, బయోడిగ్రేడబుల్ భాగాన్ని కంపోస్ట్, మీథేన్ గ్యాస్ లేదా బయో-డీజిల్‌గా మార్చడం ఇంకా మిగిలిన పునర్వినియోగపరచలేని ప్లాస్టిక్‌ను వ్యర్థాల నుండి ఉత్పన్న ఇంధనాలుగా మార్చే ప్రక్రియగా సూచిస్తుంది. ఇది పరిశ్రమలలో ప్రత్యామ్నాయ ఇంధనంగా ఉపయోగించడమవుతుంది

బయోరిమిడియేషన్[153] సంభావ్యత కోసం స్థానిక అధికారులు అన్ని పాత బహిరంగ డంపు స్థలాలు ఇంకా ఇప్పటికే నిర్వహణలో ఉన్న డంపు స్థలాలను పరిశోధించి, విశ్లేషించాలి. సాధ్యమైన చోట స్థలాలను బయో-మైన్ లేదా బయోరిమిడియేట్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

**జీహెచ్ఎమ్సీలో:** రాయితీ ఒప్పందం {నిబంధన 2.1(i)} ప్రకారం, రాయితీ సంస్థ నాలుగు డంపు స్థలాలను[154] పునరుద్ధరించాలి. ఫతుల్లాగూడ, జవహర్‌నగర్‌లోని రెండు స్థలాలలో మాత్రమే పునరుద్ధరణ జరిగిందని ఆడిట్ గమనించింది (*పేరా 2.1.1, పట్టిక-2.1, క్రమ సంఖ్య 11*). గంధంగూడ, షంషీగూడలోని మిగిలిన రెండు స్థలాలను భూ-హక్కు వివాదాల కారణంగా పునరుద్ధరించలేకపోయింది. ఆ విధంగా, రాయితీ ఒప్పందం చేసుకుని 13 సంవత్సరాలు దాటిన తర్వాత కూడా, మిగిలిన రెండు డంపు స్థలాల పునరుద్ధరణ లక్ష్యం సాధించలేకపోయింది.

చట్టపరమైన అడ్డంకుల కారణంగా గంధంగూడ డంపు స్థలం పునరుద్ధరణ చేపట్టలేదని, అయితే షంషీగూడలో ఇప్పటికే భూమిని స్వాధీనం చేసుకున్నామని, అదే స్థలంలో జంతు సంరక్షణ కేంద్రాన్ని అభివృద్ధి చేశారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2023 సెప్టెంబరు). అయితే, షంషీగూడ స్థలం పూర్తి పునరుద్ధరణకు సంబంధించిన ఆధార పత్రాలను ఆడిట్‌కు అందించలేదు.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టన స్థానిక సంస్థలలో:** మూడు పట్టన స్థానిక సంస్థలలో (కల్వకుర్తి, ఖమ్మం, కొత్తగూడెం) పాత డంపు స్థలాలు ఉన్నాయని ఆడిట్ గమనించింది. మూడు పట్టన స్థానిక సంస్థల డంపు స్థలాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో ఈ కింది అంశాలను గమనించడమైంది:

- ఖమ్మం పట్టన స్థానిక సంస్థ కార్యాలయం నుండి 14 కి. మీ దూరంలో ఉన్న మల్లెమడుగు గ్రామంలోని పాత డంప్ స్థలంలో 2021 వరకు నాలుగు సంవత్సరాల పాటు ఎమ్ఎస్‌డబ్ల్యూని డంపు చేయడం జరిగింది. కానీ, పేరుకుపోయిన పాత వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదిలేయడమైంది (**చిత్రపటం సంఖ్య 17 (ఏ)**).
- కొత్తగూడెంలోని గరిమలపాడు గ్రామం వద్ద ఉన్న పాత డంపు స్థలం గ్రామస్తుల ప్రతిఘటన కారణంగా 2021 డిసెంబరు లో మూసివేయడం జరిగింది. పేరుకుపోయిన వ్యర్థాలు పక్కనున్న ప్రాంతాలు, రోడ్లపైకి వ్యాపించాయి. ఇంకా, చెత్త కుప్పల నుండి వచ్చే దుమ్ము, దుర్వాసనతో చుట్టుపక్కల ప్రాంతాలన్నీ కలుషితమవుతున్నాయి (**చిత్రపటం సంఖ్య 17 (బీ)**).
- కల్వకుర్తిలోని రఘుపతిపేట రోడ్డులో ఉన్న పాత డంపు స్థలాన్ని వదిలివేయడమైనది (**చిత్రపటం సంఖ్య 17 (సీ)**).

కల్వకుర్తి, ఖమ్మం పట్టణ స్థానిక సంస్థలలో, పాత డంపు స్థలాలలోని పేరుకుపోయిన వ్యర్థాలను బయోరిమిడియేషన్ కోసం తీసుకున్నట్లుగానూ, 2024 డిసెంబరు నాటికి పూర్తవుతాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2023 నవంబరు). కొత్తగూడెం పట్టణ స్థానిక సంస్థలోని పాత డంపు స్థలాన్ని మూసివేసి, బయోరిమిడియేషన్ కోసం తీసుకోవడమైంది.

మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థ జూలై 2020లో పేరుకుపోయిన పాత వ్యర్థాల బయో-మైనింగ్ పనులను చేపట్టింది. ఆడిట్‌కు అందించిన మేరకు రికార్డుల[155] పరిశీలనలో, ఒప్పందం ప్రకారం 24 నెలల్లో 1.5 నుండి 2 లక్షల టన్నుల పేరుకుపోయిన పాత వ్యర్థాలను బయో మైనింగ్ చేయడానికి ప్రతిగా ఏజెన్సీ 19 నెలల్లో కేవలం 2,000 టన్నుల పేరుకుపోయిన పాత వ్యర్థాలను మాత్రమే ప్రాసెస్ చేసినట్లుగా వెల్లడైనది. ఇది మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థ లో పేరుకుపోయిన పాత వ్యర్థాల బయో మైనింగ్‌లో మందగమనాన్ని సూచిస్తుంది. ఇంకా, పనులలో మందకొడి పురోగతికి సంబంధించి ఒప్పందంలో ఎటువంటి జరిమానా నిబంధనలు చేర్చలేదు.

రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది. విద్యుత్ సరఫరా, యంత్ర సామాగ్రి స్థాపనలో ఆలస్యం, అననుకూల కాలానుగుణ పరిస్థితులు, కోవిడ్-19 మహమ్మారి కారణంగా పేరుకుపోయిన వ్యర్థాల బయో-మైనింగ్‌లో జాప్యం జరిగిందని తెలిపింది (2023 నవంబరు).

---

153 బయోరిమిడియేషన్ అనేది జీవసాంకేతిక ప్రక్రియ. ఇది కాలుష్యాన్ని తగ్గిస్తుంది లేదా శుభ్రపరుస్తుంది. ఇది ఒక రకమైన వ్యర్థాల నిర్వహణ సాంకేతికత, ఇది కలుషిత ప్రాంతం నుండి కాలుష్య కారకాలను తొలగించడానికి లేదా ఉపయోగించుకోవడానికి జీవులను ఉపయోగించడాన్ని కలిగి ఉంటుంది

154 ఫతుల్లాగూడ, గంధంగూడ, జవహర్‌నగర్, షంషీగూడ

155 (i) ఒప్పందం తేది 2020 జూలై 02, (ii) 2022 జూలై వరకు ఏజెన్సీ సమర్పించిన ₹15,51,269 బిల్లుల చెల్లింపు కోసం నోట్ తేది 2022 జూలై 23, (iii) బయో-మైనింగ్ పని కోసం ఏజెన్సీకి జారీ చేసిన పని ఉత్తర్వు తేది 2019 మార్చి 11

చిత్రపటాలు: పేరా 5.3.4

మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో పాత డంపు స్థలాలపై జేపీవీ పరిశీలనలు



చిత్రపటం సంఖ్య 17(ఏ): ఖమ్మం యూఎల్‌బీ (జేపీవీ తేది 2023 మార్చి 20): ఖమ్మం యూఎల్‌బీ కార్యాలయం నుండి సుమారు 14 కిమీ దూరంలో మల్లెమడుగు గ్రామం వద్ద ఉన్న పాత డంపు స్థలం. అందులో 2021 వరకు దాదాపు నాలుగు సంవత్సరాల పాటు ఎమ్ఎస్‌డబ్ల్యూను కుప్పగా పోయడం జరిగింది



చిత్రపటం సంఖ్య 17(బీ): కొత్తగూడెం యూఎల్‌బీ (జేపీవీ తేదీ 2022 డిసెంబర్ 20): గ్రామస్తుల ప్రతిఘటన కారణంగా పాత డంపు స్థలాన్ని 2021 డిసెంబరులో మూసివేశారు



చిత్రపటం సంఖ్య 17(సీ) కల్వకుర్తి యూఎల్‌బీలో వదిలివేసిన పాత డంపు స్థలం (జేపీవీ తేది 2022 అక్టోబరు 21)

## 5.4 గమనించిన మంచి నిర్వహణ పద్ధతులు

జీహెచ్ఎమ్‌సీలోని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో గమనించిన మంచి నిర్వహణ పద్దతులను కింద బాక్సు సంఖ్య 1లో ఇవ్వడమైంది.

**బాక్సు సంఖ్య 1**

**జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో గమనించిన మంచి నిర్వహణ పద్ధతులు**

హైదరాబాదు సమీకృత మునిసిపల్ వ్యర్థాల సంస్థ (హెచ్ఐఎమ్ఎస్‌డబ్ల్యూ) నిర్వహించే జవహర్‌నగర్ శుద్ధి నిర్మూలన కేంద్రానికి సంబంధించి ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీని (జేపీవీ) 18.01.2023న నిర్వహించడం జరిగింది. ఇది రామ్‌కీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ (ఇప్పుడు రీ-సస్టేనబిలిటీ లిమిటెడ్‌గా పేరు మార్చడమైంది) ప్రత్యేక వాహక సంస్థ (ఎస్‌పీవీ), జీహెచ్ఎమ్‌సీ ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రాజెక్టు కోసం రాయితీ సంస్థ. ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో ఈ కింది అంశాలను గమనించడమైంది:

- వాహనం ప్రవేశించే, నిష్క్రమించే సమయంలో రెండు సార్లు ఎమ్ఎస్‌డబ్ల్యూ బరువును తూకం వేయడానికి శద్ధి, నిర్మూలన కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద వేబ్రిడ్జీలను ఏర్పాటు చేయడమైంది. ఎమ్ఎస్‌డబ్ల్యూని టిప్పింగ్ నేలపై కుప్పగా పోస్తారు. అందులో ఒక భాగం కంపోస్ట్ యార్డ్‌కు వెళుతుంది. మరొక భాగం వ్యర్థాల నుండి విద్యుత్తు తయారి ప్లాంట్‌కు ఉపయోగిస్తారు. మిగిలినవి అంటే జడ వ్యర్థాలు నేలపూడికకు బదిలీ చేయడం జరుగుతుంది.

- పేరుకుపోయిన పాత వ్యర్థాలను కప్పివేయడం జరిగింది. కలుషిత ద్రావణి సేకరణ, దాని శుద్ధి రాయితీ సంస్థ ద్వారా జరిగింది. ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాసెసింగ్ కోసం ఇతర సదుపాయాలు అంటే, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్, బయోగ్యాస్ ప్లాంట్, తిరస్కరణల నుండి తీసిన ఇంధనం (ఆర్డీఎఫ్) యూనిట్, కంపోస్ట్ యార్డ్ ఇంకా వ్యర్థాల నుండి విద్యుత్తు తయారి ప్లాంట్‌లను నిర్వహించడం, కొనసాగించడం జరుగుతుంది (చిత్రపటం సంఖ్యలు 18, 19).

- ప్రాజెక్టు ప్రాంతమంతా మొక్కలు, పచ్చదనంతో నిండిపోయింది. ఎమ్ఎస్‌డబ్ల్యూను నిర్వహించడానికి తక్కువ మానవ ప్రమేయంతో అవసరమైన చోట జేసీబీలు, యంత్రాలను ఉపయోగించడం జరిగింది. వ్యర్థాలను వేరుచేయడం కూడా యంత్రాల ద్వారా మాత్రమే జరిగింది. దుర్వాసనను తగ్గించడానికి, పరిమళ మాస్కింట్‌లను మిస్టింగ్ లైన్‌లు, డ్రోన్‌ల ద్వారా స్ప్రే చేస్తారు. మొత్తం శుద్ధి, నిర్మూలన సదుపాయం అంతర్గత రోడ్లను కలిగి ఉంది.

- జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాసెసింగ్ కోసం ఏర్పాటు చేసిన వివిధ సదుపాయాలు ఎమ్ఎస్‌డబ్ల్యూ ప్రాసెసింగ్, నిర్మూలన కోసం జీహెచ్ఎమ్‌సీలో అనుసరించిన మంచి పద్ధతులను సూచించాయి.

**చిత్రపటం సంఖ్య 18, బాక్సు సంఖ్య 1, పేరా 5.4**

**జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో ఎమ్ఎస్‌డబ్ల్యూను ప్రాసెస్ చేయడానికి సదుపాయాలు**

| | | |
|---|---|---|
|  ఎమ్ఎస్‌డబ్ల్యూ స్వీకరణ, బరువు తూచడం |  ముందుగా వేరుచేయడం, వర్గీకరణ |  విండ్రో కంపోస్టింగ్ |
|  ముతుకగా వేరుచేయడం |  శుద్ధీకరణ విభాగము |  ఆర్‌డీఎఫ్ |
|  ప్రయోగశాల (వ్యర్థాల స్వభావచిత్రణ, కంపోస్టు నాణ్యత మొదలైనవి) |  ప్లాస్టిక్ రీసైక్లింగ్ |  కలుషిత ద్రావణి శుద్ధి కేంద్రం |
|  బయోమీథేనేషన్ కేంద్రం |  సీబీజీ కేంద్రం |  డబ్ల్యూటీఈ కేంద్రం |

మూలం: 2023 జనవరి 18 నాడు నిర్వహించిన జేపీవీ సమయంలో జీహెచ్ఎమ్‌సీ అందించిన ఫోటోలు

**చిత్రపటం సంఖ్య 19, బాక్సు సంఖ్య 1, పేరా 5.4**
**జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం జేపీవీ (2023 జనవరి 18)**




పచ్చని ఆవరణతో పరిపాలనా భవనం




పచ్చని ఆవరణ, అంతర్గత రహదారులు, కప్పిపెట్టిన పేరుకుపోయిన ఎమ్ఎస్‌డబ్ల్యూ




24 ఎమ్‌డబ్ల్యూ డబ్ల్యూటీఈ విద్యుత్తు కేంద్రం వద్ద నిజ సమయ పర్యవేక్షణ వ్యవస్థ




ఎమ్ఎస్‌డబ్ల్యూను వేరుచేయడం




నిజ సమయ పర్యవేక్షణ వ్యవస్థపై పనిచేస్తున్న ప్రస్తుత వే బ్రిడ్జి



కంప్రెస్డ్ బయో గ్యాస్ గది



24 మెగావాట్ల టర్బైన్



24 మెగావాట్ల డబ్ల్యూటీఈ కేంద్రం

మూలం: 2023 జనవరి 18 నాడు నిర్వహించిన జేపీవీలో తీసిన చిత్రాలు

## 5.5 సారాంశం

వ్యర్థాల నుండి విద్యుత్తు ప్లాంటుకు ఎస్ఈఐఏఏ ఇచ్చిన పర్యావరణ అనుమతులలో నిర్దేశించిన షరతుల ప్రకారం, రాయితీ సంస్థ ₹34 కోట్ల మూలధన వ్యయం, సంవత్సరానికి ₹12 లక్షల పునరావృత వ్యయంతో పర్యావరణ పరిరక్షణ చర్యల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయలేదు. ఎస్డబ్ల్యూఎం నిబంధనలు, 2016 ప్రకటించి ఐదేళ్ళకు పైగా గడిచినప్పటికీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో నేలపూడిక స్థలాలను స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన భూములను కేటాయించలేదు.

## 5.6 సిఫార్సు

- *పారిశుధ్య నేలపూడిక స్థలాలను ఏర్పాటుచేయడానికి, అవసరమైన మౌలిక సదుపాయాలతో మునిసిపల్ ఘన వ్యర్థాల శుద్ధి, నిర్మూలన కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడానికి పట్టణ స్థానిక సంస్థలకు అనువైన భూములను కేటాయించడం కోసం కార్యాచరణ ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలి.*

# అధ్యాయం VI
# నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016ను భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది (2016 మార్చి). ఈ నిబంధనలు, నిర్మాణం, కూల్చివేత (సీ అండ్ డీ) వ్యర్థాలను ఏదైనా పౌర కట్టడానికి సంబంధించిన నిర్మాణం, పునర్నిర్మాణం, మరమ్మత్తు, కూల్చివేత పర్యవసానంగా సంభవించే నిర్మాణ సామాగ్రి, శిథిలాలు, రాళ్లతో కూడిన వ్యర్థాలుగా నిర్వచించాయి.

## 6.1 నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కొరకు రాష్ట్ర విధానం

ఈ నియమాల తుది ప్రకటన తేదీ నుండి ఒక సంవత్సరంలోపు అంటే 2017 మార్చి 29 నాటికి, రాష్ట్ర ప్రభుత్వంలో అభివృద్ధికి బాధ్యతవహిస్తున్న కార్యదర్శి ఈ నియమాలలోని నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణకు సంబంధించి తమ విధాన పత్రాన్ని సిద్ధం చేయాలని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016[156] లోని నిబంధన 9(1) నిర్దేశిస్తోంది.

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కోసం తగిన నిబంధనలను రూపొందించడానికి హైదరాబాదు మహానగర పాలక సంస్థ చట్టం, 1955 (1956లోని చట్టం II) ని సవరించడం జరుగలేదు.

ఇతర 141 పట్టణ స్థానిక సంస్థలకు వర్తించే తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షను 132 (1) నుండి (4), నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణను పట్టణ స్థానిక సంస్థలు తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశిస్తుంది. ఇందులో (i) నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి, నిర్మూలించడానికి అనువైన స్థలాల గుర్తింపు, అమలులో ఉన్న నిబంధనలకు అనుగుణంగా ప్రైవేట్ ఆపరేటర్ నియామకం, (ii) నగర పాలక సంస్థ /మున్సిపాలిటీకి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ఉత్పత్తిదారు ద్వారా నిర్దేశించిన పద్ధతిలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిర్మూలించడానికి అయ్యే ఖర్చు చెల్లింపు (iii) నిర్దేశించిన ప్రదేశాలలో కాకుండా ఇతర ప్రదేశాలలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను అసురక్షితంగా, అనుచితంగా, అనధికారికంగా కుప్పగా పోయడానికి కారణమైన లేదా కారణభూతులైన వ్యక్తులు లేదా సంస్థల నుండి నగర పాలక సంస్థ/మున్సిపాలిటీ నిర్దేశించిన రేటులో జరిమానా ఛార్జీలను విధించి, వసూలు చేసే అధికారాలు ఉన్నాయి.

ఎమ్ఏయూడీ శాఖ 2023 సెప్టెంబరు నాటికి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం రాష్ట్ర విధానాన్ని ప్రకటించలేదని ఆడిట్ గమనించింది. రాష్ట్ర విధానం లేనందున, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016కు సంబంధించిన ప్రకటన వెలువడి ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ సమయం గడిచినా ఎమ్ఏయూడీ శాఖ ఎటువంటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించలేదు. ఇంకా, జీహెచ్ఎమ్సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై ఆడిట్ పరిశీలనలను తదుపరి పేరాలలో చర్చించడమైంది.

రాష్ట్ర ప్రభుత్వం, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణకు సంబంధించి ఎలాంటి విధానాన్ని రూపొందించలేదని పురపాలక పరిపాలన కమీషనరు, సంచాలకులు, హైదరాబాదు ధ్రువీకరించారు (2022 సెప్టెంబరు).

## 6.2 నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ఉత్పత్తి స్థితి

2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో రాష్ట్రంలో ఉత్పత్తి జరిగి, ప్రాసెస్ చేసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల పరిమాణాన్ని సీడీఎమ్ఏ, హైదరాబాదు ఆడిట్‌కు సమర్పించలేదు. జీహెచ్ఎమ్సీలో, 2017-18 వరకు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ లేనందున, 2017-18 సంవత్సరానికి సంబంధించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల డేటా లేదు. ఇంకా, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో ఆడిట్ కాలానికి సంబంధించి వాటి పరిధిలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ఉత్పత్తికి సంబంధించిన డేటాను కలిగి లేవు. జీహెచ్ఎమ్సీ ప్రాంతంలో 2018-19 నుండి 2021-22 సంవత్సరాలలో ఉత్పత్తి జరిగి, ప్రాసెస్ చేసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల వివరాలను పట్టిక-6.1లో

[156] భారత ప్రభుత్వం, ఎమ్ఓఈఎఫ్సీసీ 2016 మార్చి 29న ప్రకటించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016

చూపడమైంది.

**పట్టిక-6.1: 2018-19 నుండి 2021-22 మధ్యకాలంలో జీహెచ్ఎమ్‌సీలో ఉత్పత్తై, ప్రాసెస్ చేసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు**

(గణాంకాలు ఎమ్‌టీలలో)

| సంవత్సరం | ఉత్పత్తైనది | సేకరించినది | ప్రాసెస్ చేయకుండా కుప్పగా పోసినది | ప్రాసెస్ చేసినది | ప్రాసెస్ చేయాల్సినది |
|---|---|---|---|---|---|
| 2018-19 | 4,51,702 | 4,51,702 | 3,48,343 | 0 | 1,03,359 |
| 2019-20 | 4,69,862 | 4,69,862 | 2,79,534 | 0 | 1,90,328 |
| 2020-21 | 6,44,168 | 6,44,168 | 0 | 1,34,351 | 5,09,817 |
| 2021-22 | 4,40,827 | 4,40,827 | 0 | 1,81,843 | 2,58,984 |
| మొత్తం | 20,06,559 | 20,06,559 | 6,27,877 | 3,16,194 | 10,62,488 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం, జీహెచ్ఎమ్‌సీ నియమించిన ఎర్నెస్ట్ అండ్ యంగ్ ఎల్ఎల్‌పీ కన్సల్టెంట్ డయాగ్నోస్టిక్ అంచనా నివేదిక

పైన పేర్కొన్న నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ఉత్పత్తి గణాంకాలలో 2018-19 సమయంలో జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన స్థలం (72,067 ఎమ్‌టీ) ఇంకా కొత్వాల్‌గూడలో (4,996 ఎమ్‌టీ) ప్రత్యేక స్థలంలో ప్రాసెస్ చేయకుండా కుప్పలుగా పోసిన వ్యర్థాలు ఉన్నాయి. అంతేకాకుండా, 2018-20 మధ్యకాలంలో జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సేకరించి, రవాణా చేసిన మొత్తం 5,50,814 ఎమ్‌టీల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రస్తుతం ఉన్న వదిలివేసిన క్వారీని పూరించడానికి, స్థలాన్ని చదును చేయడానికి ఉపయోగించారు.

జీహెచ్ఎమ్‌సీ ప్రాంతాన్ని నాలుగు సేకరణ కేంద్రాలుగా విభజించడం ద్వారా ఫతుల్లాగూడ, జీడిమెట్ల, కొత్వాల్‌గూడ, మల్లాపూర్ ప్రదేశాలలో నాలుగు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని మొదట జీహెచ్ఎమ్‌సీ ప్రణాళిక చేసింది. అయితే, రెవెన్యూ శాఖ కొత్వాల్‌గూడ, మల్లాపూర్‌లో సాధ్యమయ్యే భూములను గుర్తించకపోవడం/అప్పగించకపోవడంతో, ఈ రెండు ప్రదేశాలలో జీహెచ్ఎమ్‌సీ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయలేకపోయిందని జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం నుండి ఆడిట్ గమనించింది.

స్వచ్ఛ సర్వేక్షణ్ దృష్ట్యా, రెవెన్యూ శాఖ చూపిన విధంగా కొత్వాల్‌గూడ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతంలో 4,996 మెట్రిక్ టన్నుల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిక్షిప్తం చేసినట్లు హైదరాబాదు మహానగర పాలక సంస్థ తెలిపింది (2023 ఏప్రిల్). ఆ తర్వాత, రెవెన్యూ శాఖ జీహెచ్ఎమ్‌సీకి అనువైన భూమిని కేటాయించకపోవడంతో, కొత్వాల్‌గూడ స్థలంలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు వేయలేదు. 72,067 మెట్రిక్ టన్నుల సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను స్థలాన్ని చదును చేసేందుకు జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించడమైంది.

ప్రస్తుతం, జీడిమెట్ల, ఫతుల్లాగూడలో రెండు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ప్రాసెస్ చేయకుండా నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను కుప్పగా పోయడం, ఈ రెండు ప్లాంట్ల నిర్వహణపై ఆడిట్ పరిశీలనలు తదుపరి పేరాల్లో చర్చించడమైనది.

## 6.3 నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కొరకు స్థలాన్ని గుర్తించడం, ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటు

భూమికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంలోని సంబంధిత విభాగం నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కోసం నిల్వ, ప్రాసెసింగ్, రీసైక్లింగ్ సదుపాయాల ఏర్పాటుకు తగిన స్థలాలను అందించడానికి బాధ్యత వహించాలని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నిబంధన 9(2) నిర్దేశిస్తుంది.

**జీహెచ్ఎమ్‌సీలో:** జీహెచ్ఎమ్‌సీ ప్రాంతంలో, ప్రారంభంలో జీహెచ్ఎమ్‌సీలోని 30 సర్కిళ్లకు గాను, జీడిమెట్ల, ఫతుల్లాగూడ ప్రదేశాలలో వరుసగా 2018 మే, 2020 మే లలో టీఎస్‌పీసీబీ అనుమతితో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో ఒక్కొక్కటి 500 టీపీడీల నిర్వహణ సామర్థ్యంతో రెండు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్

కేంద్రాలను ఏర్పాటు చేసారు. తర్వాత, లైసెన్సింగ్ విధానంలో[157] శంషాబాద్ (ఎనిమిది సర్కిళ్ల[158] విస్తృతి), తూముకుంట (ఏడు సర్కిళ్ల[159] విస్తృతి) వద్ద రెండు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల యూనిట్ల ఏర్పాటు కోసం జీహెచ్ఎమ్‌సీ ఒక లైసెన్స్‌దారుతో ఒప్పందం కుదుర్చుకుంది (2022 అక్టోబరు). 2022 నవంబరు నుండి ఈ రెండు కొత్త యూనిట్లలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సేకరణ, తరలింపు మాత్రమే ప్రారంభమైంది **(చిత్రపటం సంఖ్య 20)**. జీడిమెట్ల, ఫతుల్లాగూడలోని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలు ఇప్పుడు వరుసగా ఎనిమిది[160], ఏడు[161] సర్కిళ్లకు సేవలందిస్తున్నాయి.

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో:** పట్టణ స్థానిక సంస్థలు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిర్వహించవచ్చని, వాటి నిర్మూలనకి, ప్రాసెసింగ్ కోసం తగిన స్థలాలను గుర్తించాలని తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షను 132(1), ఆదేశిస్తుంది. మచ్చుకు తనిఖీ చేసిన 14 పట్టణ స్థానిక సంస్థలలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి, నిర్మూలించడానికి ఎటువంటి స్థలాలను గుర్తించలేదని ఆడిట్‌లో గమనించడమైంది. మచ్చుకు తనిఖీ చేసిన 14 పట్టణ స్థానిక సంస్థల ఎమ్ఎస్‌డబ్ల్యూ డంప్ స్థలాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్మూలనకు సంబంధించి కింది అంశాలను గమనించడమైంది.

ఎ. వాటి తదుపరి వినియోగం కోసం, సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ఘనవ్యర్థాల డంపు స్థలాలలో ఒక మూలన కుప్పగా పోశారు (ఖానాపూర్, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి, జహీరాబాదు పట్టణ స్థానిక సంస్థలు).

బి. సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు డంపు స్థలంలోని ఎమ్ఎస్‌డబ్ల్యూతో కలిసిపోయింది (చందూరు యూఎల్‌బీ).

సి. ఖమ్మం, మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థలు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కోసం డంపు స్థలంలో ప్రత్యేక స్థలాలను కేటాయించాయి. అయితే, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కోసం ప్రాసెసింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయలేదు.

లోతట్టు ప్రాంతాలను నింపడానికి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను వినియోగిస్తున్నట్లు ఎనిమిది పట్టణ స్థానిక సంస్థలు (బొల్లారం, ఖానాపూర్, ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాల, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి, జహీరాబాదు) పేర్కొన్నాయి. అవసరమైనప్పుడు కాలనీలు, గ్రామీణ ప్రాంతాల్లోని రహదారుల ప్రక్కన ఉండే కాలిబాటల దిగువ వరసలకు వినియోగిస్తున్నట్లుగా కల్వకుర్తి పట్టణ స్థానిక సంస్థ పేర్కొంది.

తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019 ప్రకారం తప్పనిసరి అయినప్పటికీ, మచ్చుకు తనిఖీ చేసిన 14 పట్టణ స్థానిక సంస్థలు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్మూలనకు అనువైన స్థలాలను గుర్తించలేదని, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటు కోసం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయలేదని కూడా ఆడిట్ గమనించింది. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కోసం ప్రత్యేకంగా శిథిలాలను పారవేసే స్థలం లేనందున, ఇది పట్టణ స్థానిక సంస్థల సౌలభ్యం, అవసరాలకు అనుగుణంగా డంపు చేయడం/వినియోగించడం జరుగుతోంది.

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రాసెస్ చేసే కేంద్రాల ఏర్పాటుకు అనువైన భూమిని ఇంకా గుర్తించలేదని హైదరాబాదు మున్సిపల్ పరిపాలన కమీషనరు, సంచాలకులు ధ్రువీకరించారు (2022 సెప్టెంబరు).

---

157 ఎంపిక చేసిన ఏజెన్సీ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్లాంట్‌ను స్థాపించడానికి భూమిని లీజు ప్రాతిపదికన సేకరించాలి/సొంత చేసుకోవాలి/పొందాలి

158 చంద్రాయణగుట్ట, చార్మినార్, ఫలక్‌నుమా, గోషామహల్, జూబిలీ హిల్స్, కార్వాన్, మెహదీపట్నం, రాజేంద్రనగర్

159 ఆల్వాల్, బేగంపేట, కాప్రా, ఖైరతాబాదు, ముషిరాబాదు, మల్కాజిగిరి, సికందరాబాదు

160 చందానగర్, గాజులరామారం, 24-కూకట్‌పల్లి, మూసాపేట, కుత్బుల్లాపూర్, ఆర్‌సీ పురం, శేరిలింగంపల్లి, యూసఫ్‌గూడ

161 అంబర్‌పేట, హయత్‌నగర్, ఎల్‌బీ నగర్, మలక్‌పేట్, సంతోష్‌నగర్, సరూర్‌నగర్, ఉప్పల్

**చిత్రపటం సంఖ్య 20, పేరా 6.3**

జీహెచ్ఎమ్‌సీ ప్రాంతంలో శంషాబాద్ (ఎనిమిది సర్కిళ్ల విస్తృతి), తూముకుంట (ఏడు సర్కిళ్ల విస్తృతి) వద్ద రెండు కొత్త నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల యూనిట్లను ఏర్పాటు చేసారు. ఇక్కడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సేకరణ, తరలింపు మాత్రమే ప్రారంభమైనది







తూముకుంట నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కేంద్రం (తేది 2023 ఏప్రిల్ 29) నిర్మాణంలో ఉంది. మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించింది







శంషాబాదు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కేంద్రం (తేది 2023 ఏప్రిల్ 18). మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించింది

## 6.4 నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంటులు పూర్తి సామర్థ్యంతో పనిచేయకపోవడం- హైదరాబాదు మహానగర పాలక సంస్థలో ప్రాసెస్ చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిల్వలు పేరుకుపోవడం

ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో (పీపీపీ)-నిర్మించి, నిర్వహించి, బదిలీచేసే (బీఓటీ) ప్రాతిపదికన 25 సంవత్సరాల పాటు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సేకరణ, తరలింపు, ప్రాసెసింగ్, నిర్వహణ, సురక్షిత నిర్మూలనను చేపట్టడానికి హైదరాబాదు మహానగర పాలక సంస్థ రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ (ఆర్ఈఈఎల్) [తరువాత హైదరాబాదు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రైవేట్ లిమిటెడ్‌గా పేరు మార్చడమైంది (హెచ్‌సీడీడబ్ల్యూఎల్, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ)] తో రాయితీ ఒప్పందాన్ని (సీఏ) కుదుర్చుకుంది. వరుసగా 2018 ఫిబ్రవరి, 2019 డిసెంబరులో జీడిమెట్ల, ఫతుల్లాగూడలో రెండు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ల కోసం ఒప్పందాలు జరిగాయి.

జీడిమెట్ల వద్ద నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్లాంట్ పని చేసే విధానాన్ని చూపించే ప్రక్రియ ఫ్లో-చార్టును **అనుబంధం-6.1**లో ఉదాహరణగా ఇవ్వడమైనది. ఈ రెండు ప్లాంట్ల వివరాలను **చార్టు 6.1**లో ఇవ్వడమైంది.

**చార్టు-6.1: జీహెచ్ఎమ్‌సీలో నిర్వహణలో ఉన్న నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ల వివరాలు**

**జీడిమెట్ల**

టీఎస్‌పీసీబీ నుండి స్థాపన కోసం అనుమతి: 2018 మే

టీఎస్‌పీసీబీ నుండి నిర్వహణ కోసం అనుమతి: 2019 సెప్టెంబరు

మంజూరుచేసిన ప్లాంట్ ప్రాసెసింగ్ సామర్థ్యం: 750 టీపీడీలు

ప్లాంటు ప్రతిష్ఠాపిత సామర్థ్యం: 500 టీపీడీలు

వాణిజ్య కార్యకలాపాలు: 2020 ఏప్రిల్

**ఫతుల్లాగూడ**

టీఎస్‌పీసీబీ నుండి స్థాపన కోసం అనుమతి: 2020 మే

టీఎస్‌పీసీబీ నుండి నిర్వహణ కోసం అనుమతి: 2021 మే

మంజూరుచేసిన ప్లాంట్ ప్రాసెసింగ్ సామర్థ్యం: 750 టీపీడీలు

ప్లాంటు ప్రతిష్ఠాపిత సామర్థ్యం: 500 టీపీడీలు

వాణిజ్య కార్యకలాపాలు: 2021 మే

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

రెండు ప్రాసెసింగ్ ప్లాంటుల సంబంధిత రాయితీ ఒప్పందాలలోని (సీఏ) నిబంధన 3.6 (సి), నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కోసం రాయితీ సంస్థ ప్రతి సంవత్సరం తగిన విధంగా అదనపు వ్యర్థాలను నిర్వహించడానికి ప్రణాళిక చేయాలని, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్ర సామర్థ్యాన్ని రాయితీ కాలంలో (25 సంవత్సరాలు) ప్రతి సంవత్సరం 5 శాతం రేటుతో పెంచడానికి ప్రణాళిక చేయాలని నిర్దేశిస్తుంది. రెండు ప్లాంట్లలో అందుకొన్న, ప్రాసెస్ చేసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల వివరాలు పట్టిక-6.2లో ఇవ్వడమైంది.

పట్టిక-6.2: జీడిమెట్ల, ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌లలో 2018-19 నుండి 2021-22 మధ్యకాలంలో అందుకొన్న, ప్రాసెస్ చేసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు

(గణాంకాలు మెట్రిక్ టన్నులలో)

| సంవత్సరం | జీడిమెట్ల | | | | ఫతుల్లాగూడ | | |
|---|---|---|---|---|---|---|---|
| | సేకరించినది | ప్రాసెస్ చేసినది | ప్రాసెస్ చేయకుండా కుప్పగా పోసినది# | ప్రాసెస్ చేయనిది | సేకరించినది | ప్రాసెస్ చేసినది | ప్రాసెస్ చేయనిది |
| **2018-19** | 2,71,280 | 0 | 2,71,280 | 0 | 1,03,358 | 0 | 1,03,358 |
| **2019-20** | 2,79,534 | 0 | 2,79,534 | 0 | 1,90,328 | 0 | 1,90,328 |
| **2020-21** | 3,99,927* | 1,34,351 | 0 | 2,65,576 | 2,44,241 | 0 | 2,44,241 |
| **2021-22** | 2,16,856 | 1,31,246 | 0 | 85,610 | 2,23,970 | 50,597 | 1,73,373 |
| **మొత్తం** | 11,67,597 | 2,65,597 | 5,50,814 | 3,51,186 | 7,61,897 | 50,597 | 7,11,300 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం, జీహెచ్ఎమ్‌సీ నియమించిన సలహాదారు, ఎర్నెస్ట్ అండ్ యంగ్ ఎల్‌ఎల్‌పీ డయాగ్నోస్టిక్ అంచనా నివేదిక

* రాష్ట్ర సచివాలయాన్ని కూల్చివేయగా వచ్చిన *1,46,054.43* ఎమ్‌టీల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు ఇందులో ఉన్నాయి

# జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత ప్రాసెసింగ్ స్థలంలో ఉన్న క్వారీని నింపడానికి ఉపయోగించడమైంది

వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత, జీడిమెట్ల ప్లాంట్‌లో 2020-22 మధ్యకాలంలో వచ్చిన మొత్తం 6,16,783 ఎమ్‌టీల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలలో 2,65,597 ఎమ్‌టీలు (43 శాతం) మాత్రమే ప్రాసెస్ చేయగలిగారని **పట్టిక-6.2** నుండి తెలుస్తోంది. అలాగే, ఫతుల్లాగూడ ప్లాంట్‌లో 2021-22 మధ్యకాలంలో వచ్చిన 2,23,970 ఎమ్‌టీలలో 50,597 ఎమ్‌టీలు (22.6 శాతం) మాత్రమే ప్రాసెస్ చేయగలిగారు.

రాయితీ కాలానికి ఏ సమయంలోనైనా అధికారులు నిర్ణయించిన విధంగా మునుపటి మూడు నెలల నిర్మాణం, కూల్చివేత

వ్యర్థాల మొత్తం సేకరణకు సమానమైన ప్రాసెస్ చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిల్వ చేయడానికి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థకు అనుమతించడం జరుగదని రాయితీ ఒప్పందంలోని నిబంధన 3.2(క్యూ)(ii) నిర్దేశిస్తోంది. అయితే, జీడిమెట్ల, ఫతుల్లాగూడ ప్లాంట్‌లలో సీఓడీ తర్వాత, **అనుబంధం-6.2**లో వివరించిన విధంగా మునుపటి మూడు నెలల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల మొత్తం సేకరణ కంటే ప్రాసెస్ చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల మొత్తం పరిమాణం ఎక్కువగా ఉందని ఆడిట్‌లో గమనించడమైంది. రాయితీ ఒప్పందంలోని నిబంధన 3.2(క్యూ) (ii)కి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ కట్టుబడి ఉండని సందర్భంలో నివారక చర్యగా నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిల్వ చేయడానికి జరిమానా నిబంధనను జీహెచ్‌ఎమ్‌సీ ఒప్పందంలో చేర్చలేదు.

ఈ విధంగా, పూర్తి సామర్థ్యంతో ప్లాంట్‌లను నిర్వహించడంలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ వైఫల్యం ఫలితంగా 2022 మార్చి 31 నాటికి జీడిమెట్ల ప్లాంట్‌లో 3,51,186 ఎమ్‌టీలు, ఫతుల్లాగూడ ప్లాంట్‌లో 7,11,300 ఎమ్‌టీల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు పేరుకుపోయాయి. పేరుకుపోయిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి ప్లాంట్ సామర్థ్యాన్ని పెంపొందించడం రాయితీ సంస్థకు చాలా అవసరం.

రెండు ప్లాంట్‌లకు తరలించే నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలలో ఎక్కువ భాగం మట్టిని కలిగి ఉంటాయని, అందువల్ల, రాయితీ సంస్థ 2022 ఆగష్టులో మట్టిని వేరుచేసే వ్యవస్థను ఏర్పాటు చేసిందని హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇచ్చింది (2023 ఫిబ్రవరి). ఇంకా, ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి అదనపు క్రషర్‌ల ఏర్పాటు కోసం రాయితీ సంస్థ ప్రణాళిక చేస్తోందని తెలిపింది. శంషాబాద్, తూముకుంటలలో 15 సర్కిళ్ల పరిధిలో కొత్తగా రెండు ప్లాంట్లు ఖరారు కావడంతో జీడిమెట్ల, ఫతుల్లాగూడ ప్లాంట్‌లపై నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల భారం తగ్గుతుందని కూడా తెలిపింది.

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ ప్లాంట్‌లను 500 టీపీడీల ప్రతిష్ఠాపిత సామర్థ్యానికి నిర్వహించలేదని, అదనపు వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి ఒప్పందాలలోని నిబంధన 3.6 (సి) నిర్దేశం ప్రకారం ప్లాంట్‌ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో విఫలమైందనే వాస్తవంతో ఈ సమాధానం ఏకీభవించడం లేదు.

## 6.5 అసమర్థ పర్యవేక్షణ, అమలు కారణంగా క్లెయిము చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలలో పెరుగుదల

జీడిమెట్ల, ఫతుల్లాగూడలోని రెండు ప్లాంట్ల రాయితీ ఒప్పందాలలో భాగంగా నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ రెండు రకాల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు - క్లెయిమ్ చేసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు[162], క్లెయిమ్ చేయని కూల్చివేత వ్యర్థాల[163] సేకరణ, తరలింపు, ప్రాసెసింగ్, నిర్మూలనను చేపడుతుంది. 2018-19 నుండి 2021-22 మధ్య కాలంలో జీడిమెట్ల, ఫతుల్లాగూడ ప్లాంట్‌లకు క్లెయిము చేసిన, క్లెయిము చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను సేకరించి తరలించిన వివరాలు **పట్టిక-6.3**లో ఇవ్వడమైనది.

---

[162] క్లెయిము చేసిన వ్యర్థాలు అంటే నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు, ఇది వ్యక్తిగత లేదా అధిక సంఖ్యాక ఉత్పాదకదార్ల ద్వారా ఉత్పత్తి జరుగుతుంది. దీనిలో వ్యర్థాల ఉత్పాదకదారును రాయితీ సంస్థ లేదా స్థానిక సంస్థ గుర్తించడం జరుగుతుంది. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల సేకరణ, తరలింపు, ప్రాసెసింగ్ కోసం జీహెచ్‌ఎమ్‌సీ నిర్దేశించిన ధరల ప్రకారం రాయితీ సంస్థ విధించిన వినియోగదారుల రుసుమును నిర్మాణ, కూల్చివేత ఉత్పాదకదారుల నుండి సేకరించవచ్చు

[163] క్లెయిము చేయని వ్యర్థాలు అంటే నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు. దీనిలో ఉత్పాదకదారును స్థానిక సంస్థ లేదా రాయితీ సంస్థ గుర్తించలేరు. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల సేకరణ, తరలింపు, ప్రాసెసింగ్ కోసం టిప్పింగ్ రుసుమును జీహెచ్‌ఎమ్‌సీ నిర్దేశించిన ధరల ప్రకారం రాయితీ సంస్థకు జీహెచ్‌ఎమ్‌సీ చెల్లించడం జరుగుతుంది

పట్టిక-6.3: 2018-22 మధ్య కాలంలో జీడిమెట్ల, ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్లకు సేకరించి తరలించిన క్లెయిము చేసిన, క్లెయిము చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల వివరాలు

(గణాంకాలు మెట్రిక్ టన్నులలో)

| సంవత్సరం | జీడిమెట్ల-సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు | | | ఫతుల్లాగూడ-సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు | | |
|---|---|---|---|---|---|---|
| | క్లెయిము చేసినవి (సేకరించిన మొత్తం వ్యర్థాలలో శాతం) | క్లెయిము చేయనివి (సేకరించిన మొత్తం వ్యర్థాలలో శాతం) | మొత్తం | క్లెయిము చేసినవి (సేకరించిన మొత్తం వ్యర్థాలలో శాతం) | క్లెయిము చేయనివి (సేకరించిన మొత్తం వ్యర్థాలలో శాతం) | మొత్తం |
| **2018-19** | 3,127 (1.15) | 2,68,154 (98.85) | 2,71,281 | | 1,03,358 (100) | 1,03,358 |
| **2019-20** | 3,159 (1.13) | 2,76,375 (98.87) | 2,79,534 | 439 (0.23) | 1,89,889 (99.77) | 1,90,328 |
| **2020-21** | 1,47,385 * (36.85) | 2,52,541 (63.15) | 3,99,926 | 164 (0.07) | 2,44,076 (99.93) | 2,44,240 |
| **2021-22** | 18,581 (8.57) | 1,98,276 (91.43) | 2,16,857 | 2,530 (1.13) | 2,21,441 (98.87) | 2,23,971 |
| **మొత్తం** | 1,72,252 *(14.75)* | 9,95,346 *(85.25)* | 11,67,598 | 3,133 *(0.42)* | 7,58,764 *(99.58)* | 7,61,897 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

* రాష్ట్ర సచివాలయాన్ని కూల్చివేయగా వచ్చిన 1,46,054 ఎమ్‌టీల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు ఇందులో ఉన్నాయి

నైపుణ్య సంస్థలు, పౌర సంఘాల సహకారంతో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సమాచారం, శిక్షణ, సూచన కోసం నిరంతర వ్యవస్థను స్థానిక సంస్థ రూపొందించాలని, వారి స్వంత వెబ్‌సైట్ ద్వారా కూడా ప్రచారం చేయాలని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 6(10) నిర్దేశిస్తోంది.

హైదరాబాదు మహానగర పాలక సంస్థ అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ కూడా నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ఉత్పత్తిదార్ల సేవలను ఆ వ్యర్థాల సేకరణకు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించిందని తెలిపింది. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలపై పౌరులకు అవగాహన కల్పించే కరపత్రాల రూపంలో ఆధార పత్రాలను ఆడిట్‌కు అందించడం జరిగింది.

అయితే, జీడిమెట్ల, ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌లలో అందిన క్లెయిమ్ చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల శాతం అందిన మొత్తం నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలలో 80 శాతానికి కంటే ఎక్కువగా ఉందని పట్టిక-6.3 నుండి చూడవచ్చు. రాయితీ సంస్థ, జీహెచ్ఎమ్‌సీ అవగాహన కార్యక్రమాలు లేదా ఐఈసీ కార్యకలాపాలను నిర్వహించినప్పటికీ, క్లెయిమ్ చేయని వ్యర్థాల విషయంలో, వ్యర్థాల ఉత్పత్తిదారును గుర్తించలేకపోవడం వల్ల ఇది అనధికారంగా పారబోయడమౌతుంది.

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను అనధికారికంగా పారబోయడం అనేది పౌరుల ప్రవర్తనలో మార్పులతో ముడిపడి ఉందని, ఇది మారడానికి సమయం పడుతుందని, ఇంకా పౌరులు, బిల్డర్లు మొదలైన వారి కోసం సర్కిల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉన్నప్పటికీ, క్లెయిమ్ చేయని వ్యర్థాలు పెరిగాయని హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇచ్చింది (2023 మార్చి). ఇంకా, ప్రజా పనుల నుండి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు ఎక్కువగా క్లెయిమ్ చేయని వ్యర్థాలకు దోహదపడుతున్నాయని, అందువల్ల ప్రజా పనుల నుండి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్లకు పంపడానికి మార్గదర్శకాలను రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లుగా తెలిపింది.

ప్రజా పనుల విషయంలో వ్యర్థాల ఉత్పాదకదారులు తెలిసినందున, ప్రజా పనుల ద్వారా క్లెయిమ్ చేయని వ్యర్థాల పెరుగుదలలో దోహదానికి సంబంధించి జీహెచ్ఎమ్‌సీ సమాధానం వాస్తవానికి విరుద్ధంగా ఉంది. అందువల్ల దానిని క్లెయిము చేయని వ్యర్థాలుగా పేర్కొనలేము. జీహెచ్ఎమ్‌సీ ఇంకా నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ రెండింటి ద్వారా మరింత ప్రభావవంతంగా, మరిన్ని అవగాహన/ఐఈసీ కార్యకలాపాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్న వాస్తవాన్ని కూడా ఈ సమాధానం ధ్రువీకరిస్తోంది. జీహెచ్ఎమ్‌సీ కూడా అమలు చేసే కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా జరిగేలా నిర్ధారించుకోవాలి.

## 6.6 ప్రాసెస్ చేయకుండా, హైదరాబాదు మహానగర పాలక సంస్థ అనుమతి లేకుండా స్థల అభివృద్ధి కోసం సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను రాయితీ సంస్థ వినియోగించుకోవడం

జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ కోసం రాయితీ ఒప్పందంలోని అధికరణం 2.2 "రాయితీ మంజూరి ద్వారా సంక్రమించిన హక్కులు", అధికరణం 3 "పనుల పరిధి", అధికరణం 3.3 "స్థల అభివృద్ధి", సేకరించిన, తరలించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్లాంటులోని స్థలం అభివృద్ధి కోసం నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ వినియోగించుకోవడానికి అనుమతించదు.

జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ స్థలంలోని పాడుబడిన క్వారీని నింపడానికి, స్థలాన్ని చదును చేయడానికి 2018-19, 2019-20 సంవత్సరాల్లో సేకరించిన 5,50,814 మెట్రిక్ టన్నుల మొత్తం నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ వినియోగించినట్లు ఆడిట్ గమనించింది. ఈ పారబోసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలకు జీహెచ్ఎమ్సీ ప్రాసెసింగ్ రుసుమును చెల్లించనప్పటికీ, ఒప్పందం షరతులను ఉల్లంఘిస్తూ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ స్థల అభివృద్ధి కోసం దానిని వినియోగించింది. సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను అనధికారికంగా వినియోగించినందుకు జరిమానా విధించే నిబంధన రాయితీ ఒప్పందాలలో లేదు.

వదిలేసిన క్వారీని నింపడానికి, జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ స్థలాన్ని చదును చేయడానికి సేకరించిన 5.5 లక్షల మెట్రిక్ టన్నుల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల మొత్తం పరిమాణాన్ని వినియోగించడానికి నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థకు ఎలాంటి వ్రాతపూర్వక అనుమతి ఇవ్వలేదని హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇచ్చింది (2023 ఏప్రిల్). జీహెచ్ఎమ్సీ, టీఎస్పీసీబీలకు తెలిపే నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ ఆ పనిని చేసిందని తెలిపింది.

సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ ప్రాసెస్ చేయలేదని, జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సంబంధించిన రాయితీ ఒప్పందంలోని నిబంధన 3.3ని ఉల్లంఘిస్తూ, జీహెచ్ఎమ్సీ నుండి సరైన అనుమతి లేకుండా స్థల అభివృద్ధి కోసం వినియోగించిదని సమాధానం నిర్ధారిస్తోంది. ఇంకా, జీహెచ్ఎమ్సీ, టీఎస్పీసీబీకి తెలిసే నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థ ఈ పని చేశారన్న వివరణకు రికార్డులు కానీ, ఆధార పత్రాలు కానీ లేవు.

ఒప్పందంలోని నిబంధన 3.2(జే)లో చేసిన నిబంధన ప్రకారం, పరస్పర అవగాహనపై, ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి భూమి పునరుద్దరణ కోసం జీడిమెట్ల స్థలంలో లోతట్టు ప్రాంతాన్ని పూరించడానికై సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను వినియోగించామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు). ఇది స్థలం వద్ద రికార్డు చేయడమైంది, ఆ మేరకు ప్రాసెసింగ్ ఛార్జీలను విధించలేదు.

ప్రాసెసింగ్ సదుపాయానికి సీఓడీ వచ్చేంత వరకు, అధికార సంస్థ ద్వారా ఏదైనా ప్రత్యేక అభ్యర్థన మేరకు రాయితీ సంస్థ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను సేకరించినట్లయితే, పర్యావరణానికి హాని కలిగించని విధంగా లేదా ఏదైనా ఇతర ఆమోదించిన నిబంధనల మేరకు ప్లాంట్ స్థలంలో నిల్వ చేయవచ్చు లేదా పరస్పరం అంగీకరించిన ప్రదేశంలో పారవేయవచ్చని నిబంధన 3.2(జే) నిర్దేశిస్తోంది.

ప్రస్తుత సందర్భంలో, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను జీహెచ్ఎమ్సీ ప్రత్యేక అభ్యర్థనపై సేకరించినట్లు, పారబోతకు స్థలం వద్ద రికార్డ్ చేసిన ఎటువంటి ఆధార పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు. సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రాసెస్ చేయకుండానే పారబోయడం జరిగింది.

## 6.7 నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల అనధికారిక/ప్రమాదకరమైన తరలింపు, పారబోసినందుకు విధించిన జరిమానాలు

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల అనధికారిక/ప్రమాదకర తరలింపు, పారబోతపై జరిమానాలు విధించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు[164] జారీ చేసింది (2019 సెప్టెంబరు). మొదటి నేరానికి ₹25,000, రెండవసారి ₹50,000, మూడవ నేరానికి ₹1 లక్ష, వినియోగించిన వాహనాన్ని జప్తు చేయడం చేస్తారు. అంతేకాక, ఏదైతే సంస్థ తరఫున నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను అనధికారికంగా/ప్రమాదకరమైన రీతిలో తరలించిడం/పారబోస్తారో ఆ సంస్థపై ప్రతి నేరానికి ₹50,000 జరిమానా విధిస్తారు. ప్రభుత్వం జరిమానా రేట్లను మురికివాడల్లో తప్ప ఇతర వ్యక్తిగత గృహాల విషయంలో ₹5,000, భవన నిర్మాతలు/పనుల గుత్తేదారులు, సంస్థలు, వాణిజ్య సంస్థలు మొదలైన భారీ ఉత్పాదకదారుల విషయంలో ₹25,000గా సవరించింది (2021 నవంబరు)[165].

### 6.7.1 తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి సమర్పించిన వార్షిక నివేదికలలోని గణాంకాలు, హైదరాబాదు మహానగర పాలక సంస్థ విధించిన, వసూలు చేసిన జరిమానాల గణాంకాల మధ్య వ్యత్యాసాలు

2019-22 మధ్య కాలంలో జీహెచ్ఎమ్‌సీ విధించిన, వసూలు చేసిన జరిమానాలకు సంబంధించి ఆడిట్‌కు అందించిన వివరాలను నిర్మాణం, కూల్చివేత నిర్వహణ నియమాలు, 2016 అమలుపై జీహెచ్ఎమ్‌సీ, టీఎస్‌పీసీబీకి సమర్పించిన 2018-19 నుండి 2021-22 వార్షిక నివేదికలలో పేర్కొన్న గణాంకాలతో పోల్చడం జరిగింది. 2018-19కి ముందు వార్షిక నివేదికలు లేవు. పట్టిక-6.4లో సూచించిన విధంగా గణాంకాలలో తేడాలు ఉన్నట్లుగా గమనించడమైంది.

**పట్టిక-6.4: 2018-22 సంవత్సరాల్లో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలపై ఆడిట్‌కు అందించిన సమాచారం, వార్షిక నివేదికల ప్రకారం విధించిన, వసూలు చేసిన జరిమానాల వివరాలు**

(₹ లక్షల్లో)

| సంవత్సరం | వార్షిక నివేదికల ప్రకారం (2018-22) | | | | జీహెచ్ఎమ్‌సీ ఆడిట్‌కు అందించిన సమాచారం ప్రకారం | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | నేరాల సంఖ్య | విధించిన జరిమానా మొత్తం | వసూలు చేసిన జరిమానా మొత్తం | వసూలు చేయాల్సిన జరిమానా మొత్తం | నేరాల సంఖ్య | విధించిన జరిమానా మొత్తం | వసూలు చేసిన జరిమానా మొత్తం | వసూలు చేయాల్సిన జరిమానా మొత్తం |
| **2018-19*** | 2,451 | 40.26 | ఏమీ లేదు | 40.26 | జరిమానాల విధింపుపై జీ.ఓ. 2019 సెప్టెంబరులో జారీ చేసినందున ఈవీ, డీఎమ్‌ల ద్వారా ఎటువంటి జరిమానాల విధింపు, వసూలు జరుగలేదు | | | |
| **2019-20** | 4,333 | 1,260.84 | 290.09 | 970.75 | 3,296 | 824 | 77.75 | 746.25 |
| **2020-21** | ఏమీ లేదు | ఏమీ లేదు | ఏమీ లేదు | ఏమీ లేదు | 73 | 18.25 | 2.5 | 15.75 |
| **2021-22** | 412 | 12.2 | ఏమీ లేదు | 12.2 | 12 | 3.00 | 0.75 | 2.25 |
| **మొత్తం** | **7,196** | **1,313.3** | **290.09** | **1023.21** | **3,381** | **845.25** | **81.00** | **764.25** |

*మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం, టీఎస్‌పీసీబీకి 2018-20 సంవత్సరాలకు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలపై జీహెచ్ఎమ్‌సీ సమర్పించిన వార్షిక నివేదికలు*

* 2018-19 వార్షిక నివేదికలో పేర్కొన్న వాటిలో 2017-18 గణాంకాలు కలిసి ఉన్నాయి.

వార్షిక నివేదికలలోని గణాంకాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్, విపత్తు యాజమాన్యం (ఈవీ-డీఎమ్) విభాగం విధించిన జరిమానాలు, పారిశుద్ధ్య సిబ్బంది సర్కిల్ స్థాయిలో విధించిన జరిమానాలు కూడా కలిసి ఉన్నాయని, అయితే ఆడిట్‌కు అందించిన గణాంకాలు ఈవీ-డీఎమ్ విభాగం విధించిన జరిమానాలకు మాత్రమే చెందినవని హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇచ్చింది (2023 ఏప్రిల్).

---

[164] ఎమ్ఏయూడీ (జీహెచ్ఎమ్‌సీ-II) శాఖ జీ.ఓ.ఆర్‌టి.నం. 632 తేది 2019 సెప్టెంబరు 23

[165] ఎమ్ఏయూడీ (జీహెచ్ఎమ్‌సీ-II) శాఖ జీ.ఓ.ఆర్‌టీ.నం. 854 తేది 2021 నవంబరు 27

హైదరాబాదు మహానగర పాలక సంస్థ వివరణ ప్రకారం వార్షిక నివేదికలలోని గణాంకాలలో ఈవీడీఎమ్ ఇంకా సర్కిల్ స్థాయిలో విధించిన జరిమానాలు కలిసి ఉన్నందున, 2020-21 సంవత్సరానికి ఈవీడీఎమ్ విధించిన జరిమానాలకు సంబంధించిన గణాంకాలు, సర్కిల్ స్థాయి నుండి గణాంకాలు అందడంలో జాప్యం జరిగినప్పటికీ, సున్న అంకెలుగా చూపే బదులు కనీసం ఆ సంవత్సరంలో ప్రతిబింబించి ఉండాలి కనుక జీహెచ్ఎమ్‌సీ సమాధానం దీనితో ఏకీభవించడం లేదు. అదేవిధంగా, 2021-22 సంవత్సరంలో వసూలు చేసిన జరిమానా ఈవీడీఎమ్ గణాంకాల ప్రకారం ₹0.75 లక్షలు (ఆడిట్‌కు అందించిన గణాంకాలు), అయితే సంబంధిత సంఖ్యను 2021-22 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలో సున్నగా చూపారు.

టీఎస్‌పీసీబీ, జీహెచ్ఎమ్‌సీ వార్షిక నివేదికల మధ్య బకాయిగా ఉన్న జరిమానా మొత్తంలో వ్యత్యాసాలను సమన్వయం చేయలేదు.

### 6.7.2 బకాయిలో ఉన్న జరిమానా మొత్తాలను తిరిగి రాబట్టుకోకపోవడం

2022 మార్చి 31 (పట్టిక-6.4) నాటికి బకాయిలో ఉన్న ₹7.64 కోట్ల జరిమానా మొత్తాలను తిరిగి రాబట్టుకోవడానికి తీసుకున్న చర్యల గురించి ఆడిట్ ఆరా తీసింది. రోడ్డు పక్కన భవనాల యజమానులచే భవన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల అడ్డదిడ్డమైన పారబోతకు సంబంధించి ఈవీడీఎమ్ విభాగం ద్వారా జరిమానాలు విధించే వ్యవస్థ నిలుపుదలను ఆదేశిస్తూ 2020 ఫిబ్రవరి 8న సర్వ సభ్య తీర్మానాన్ని ఆమోదించినట్లుగా జీహెచ్ఎమ్‌సీ సమాధానం ఇచ్చింది (2023 ఏప్రిల్). అయితే, ప్రమాదకర రీతిలో భవన నిర్మాణం, కూల్చివేతల వ్యర్థాలు, బండరాళ్లను తరలించే వాహనాలపై జరిమానాలు విధించే విధానం కొనసాగుతోందని, దీంతో తర్వాతి సంవత్సరాల్లో జరిమానా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందని పేర్కొన్నారు.

ఇప్పటికే విధించిన, బకాయిలో ఉన్న జరిమానాలను వసూలు చేయడాన్ని తీర్మానం నిరోధించడం లేదు కావున సమాధానం వాస్తవానికి అనుగుణంగా లేదు. ఈ విధంగా, బకాయిలో ఉన్న జరిమానాలను వసూలు చేసేందుకు జీహెచ్ఎమ్‌సీ సమర్థవంతమైన చర్యలు చేపట్టలేదు. తిరిగి రాబట్టుకోవలసిన వాస్తవ జరిమాన మొత్తాలను లెక్కించడానికి, 2022 మార్చి 31 చివరి నాటికి సర్కిల్ స్థాయిలో, ఈవీడీఎమ్ విధించిన జరిమాన మొత్తాలను సరిపోల్చిచూడటంగాని, ఏకీకృతం చేయడంగాని జరుగలేదు (పేరా *6.7.1*).

### 6.7.3 జరిమానాలు విధించే ప్రక్రియను క్రమబద్ధం చేయడానికి కమిటీని ఏర్పాటు చేయకపోవడం

నిర్మాణం, కూల్చివేతల వ్యర్థాలను అస్తవ్యస్తంగా పారబోయడాన్ని అరికట్టడానికి, జరిమానాలు విధించే ప్రక్రియను క్రమబద్ధం చేయడానికి తప్పనిసరిగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని జీహెచ్ఎమ్‌సీ మండలి తీర్మానించింది (2020 ఫిబ్రవరి). అనంతరం, ఏర్పాటైన కమిటీ ప్రతిపాదన/నివేదికను పరిశీలన కోసం జీహెచ్ఎమ్‌సీ స్థాయీ సంఘం ముందు ఉంచాలి.

ఆడిట్ విచారణకి సమాధానంగా, కమిటీని ఏర్పాటు చేయలేదని జీహెచ్ఎమ్‌సీ తెలిపింది (2023 మే).

2019 సెప్టెంబరు, 2021 నవంబరు (పేరా *6.7*) లలో జరిమానాల విధింపుపై ఇప్పటికే జారీ చేసిన ఉత్తర్వుల దృష్ట్యా కమిటీ ఏర్పాటు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

ఉత్తర్వులు ఉన్నప్పటికీ, క్లెయిము చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు పెరగడం, తిరిగి రాబట్టుకోని జరిమానాల మొత్తం ₹7.64 కోట్లు (పేరాలు *6.5, 6.7.2*) అనే వాస్తవానికి సమాధానం అనుగుణంగా లేదు.

జరిమానా విధించే ప్రక్రియను క్రమబద్ధం చేయాలని చేసిన తీర్మానం, కమిటీ ఏర్పాటు ద్వారా అమలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ చేయలేదు. ఈ విధంగా, జరిమానాలు విధించే ప్రక్రియను క్రమబద్ధం చేయడానికి, కమిటీని రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం గడిచిన తర్వాత కూడా జీహెచ్ఎమ్‌సీ ఏర్పాటు చేయకపోవడం, అసమర్థమైన అమలుకు దారితీసింది, ఫలితంగా క్లెయిము చేయని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల పారబోత పెరిగింది (పేరా *6.5*).

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో:** తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 132 (3) ప్రకారం, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సేకరణ జరిగేలా చూసే బాధ్యత ఉత్పత్తి చేసే వ్యక్తిపై ఉంటుంది. అటువంటి వ్యక్తి నిర్దేశించిన పద్ధతిలో మున్సిపాలిటీకి దాని పారబోతకి అయ్యే ఖర్చును చెల్లించాలి. అంతేకాక, సెక్షన్ 132 (4) ప్రకారం, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను అసురక్షితంగా, అక్రమంగా, అనధికారికంగా నిర్దేశించిన ప్రదేశాలలో కాకుండా ఇతర ప్రదేశాలలో పారబోసినా లేదా పారబోయడానికి కారణమయిన వ్యక్తులు లేదా సంస్థల నుండి సూచించిన ధరల ప్రకారం జరిమానా ఛార్జీలు విధించి, వసూలు చేసే అధికారాలు మున్సిపాలిటీకి ఉంటాయి.

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను సేకరించేందుకు కేవలం నాగారం పట్టణ స్థానిక సంస్థ మాత్రమే ₹1,000 రేటును ప్రకటన చేసినట్లుగా ఆడిట్‌లో గమనించడమైంది (2021 సెప్టెంబరు). ఖమ్మం పట్టణ స్థానిక సంస్థలో, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సేకరణ, నిర్మూలన కోసం ప్రత్యేక బృందాలను నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేసారు (2021 ఫిబ్రవరి). అంతేకాక, ఆరు పట్టణ స్థానిక సంస్థలు[166] నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల అనధికారిక పారబోతకు జరిమానా విధించడానికి రేట్లను ప్రకటించాయి. అయితే, అనధికారిక పారబోతకు జరిమానా విధించేందుకు ఈ పట్టణ స్థానిక సంస్థలు ఎటువంటి ప్రభావవంతమైన చర్యలు తీసుకోలేదు.

## 6.8 నిర్మాణ పనులకు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను వినియోగించకపోవడం

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నిబంధన 9(4) ప్రకారం నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నుండి తయారైన సామాగ్రిని, ఖచ్చితమైన నాణ్యత నియంత్రణకు లోబడి, నిర్దిష్ట శాతం (10-20 శాతం) మేరకు కొనుగోలును పురపాలక, ప్రభుత్వ ఒప్పందాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది.

ప్రాసెస్ చేసిన రీసైకిల్ వ్యర్థాలను (కంకర, ఇసుక మొదలైనవి) (**చిత్రపటం సంఖ్య 21**) సిమెంటు ఇటుకలు, పేవర్ బ్లాక్స్, టైల్స్, కర్బ్ స్టోన్స్ మొదలైన విస్తృత శ్రేణి నిర్మాణ సామగ్రిని ఉత్పత్తి చేయడంలో ముడిసరుకుగా ఉపయోగించడానికి, అంతర్గత ఉత్పత్తి కేంద్రం అభివృద్ధి చేసినట్లుగా, జీడిమెట్ల, ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీలో (2023 ఫిబ్రవరి) ఆడిట్ గమనించింది. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలకు సంబంధించిన రాయితీ సంస్థ ఈ నిర్మాణ సామగ్రిని విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందుతోంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం పురపాలక, ప్రభుత్వ ఒప్పందాలలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలతో తయారు చేసిన సామాగ్రి వినియోగాన్ని తప్పనిసరి చేయలేదు.

రీసైకిల్ చేసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సామాగ్రి వినియోగానికి మార్గదర్శకాలు, సిఫార్సులను జారీ చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలనే అభ్యర్థనతో ఎమ్ఏయూడీ శాఖని కోరినట్లుగా (2022 ఆగష్టు) హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇచ్చింది (2022 సెప్టెంబరు). దానికి స్పందిస్తూ, ఎమ్ఏయూడీ శాఖ దీని కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసింది (2022 డిసెంబరు). 2023 సెప్టెంబరు నాటికి కమిటీ మార్గదర్శకాలు, సిఫార్సులు ఇంకా రావాల్సి ఉంది.

[166] కల్వకుర్తి, ఖానాపూర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగారం, జహీరాబాదు

చిత్రపటం సంఖ్య 21, పేరా 6.8

2023 ఫిబ్రవరి 03వ తేదీన జీడిమెట్ల, ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నుండి రీసైకిల్ చేసిన, పునర్వినియోగించదగిన సామాగ్రి




రీసైకిల్ చేసిన ఇసుక




రీసైకిల్ చేసిన కంకర




రీసైకిల్ చేసిన కంకర




ప్రాసెస్ చేసిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నుండి తయారయిన పునరుపయోగించదగిన పేవర్ బ్లాకులు

## 6.9 నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలును తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షించకపోవడం

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నిబంధన 13, ఈ నిబంధనల అమలు కోసం, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్ళ (ఎస్‌పీసీబీలు) ద్వారా పర్యవేక్షణకు కాలపరిమితిని[167] నిర్దేశించింది.

జీహెచ్ఎమ్‌సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చేసిన పర్యవేక్షణకు సంబంధించి ఎలాంటి పత్రాన్ని రుజువుగా ఆడిట్‌కు సమర్పించలేదు.

[167] 10 లక్షలు, అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో సంవత్సరానికి మూడు సార్లు, 10 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న నగరాల్లో సంవత్సరానికి రెండు సార్లు

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల రాయితీ సంస్థకు సీఎఫ్ఓ, సీఎఫ్ఈని మంజూరు చేసేటప్పుడు, టీఎస్‌పీసీబీ నిర్దేశించిన ప్రమాణాలు లేదా సౌకర్యాలను (షెడ్యూల్-బి) జీడిమెట్ల, ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలలో పాటించలేదని ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో ఆడిట్ గమనించింది (2023 ఫిబ్రవరి). పాటించని వివరాలను కింద చూపించడమైంది:

ఎ. తాత్కాలిక ఉద్గారాలను నివారించడానికి రోడ్లపై క్రమం తప్పకుండా నీటిని చిలకరించే సౌకర్యాన్ని కేంద్రంలో కల్పించలేదు.

బి. ప్రాసెసింగ్ ప్రాంతం సరిహద్దు చుట్టూ 40 మీటర్ల మేర బఫర్ జోన్‌ను కేటాయించలేదు.

సి. ప్రాసెసింగ్ ప్రాంతంలో ఉత్పన్నమయ్యే తాత్కాలిక ఉద్గారాలను సంగ్రహించేందుకు, సరైన గొట్టాలతో కూడిన దుమ్ము సంగ్రహణ వ్యవస్థను రాయితీ సంస్థ స్థాపించలేదు.

డి. కణరూప ద్రవ్యాన్ని కొలిచేందుకు, టీఎస్‌పీసీబీ సర్వర్ అనుసంధానంతో నిరంతర పరిసర గాలి నాణ్యత కేంద్రాన్ని స్థాపించలేదు.

ఇ. రాయితీ సంస్థతో కుదుర్చుకున్న రాయితీ ఒప్పందంలోని అధికరణం 3.3(డి)లో తప్పనిసరి చేసినప్పటికీ, నిర్మాణ స్థలం చుట్టూ గాలి నుండి పరిరక్షించే గోడలను నిర్మించలేదు.

అంతేకాక, ఫతుల్లాగూడలోని నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రంలో కింది ప్రమాణాలు పాటించలేదు:

ఎ. ప్రాసెసింగ్ కేంద్రం కార్యకలాపాలను మూసివేసిన షెడ్‌లలో కాకుండా పాక్షికంగా మూసివేసిన పద్ధతిలో నిర్వహించడం జరిగింది (చిత్రపటం సంఖ్య 22).

బి. ప్రాథమిక క్రషర్, ద్వితీయ క్రషర్, కన్వేయర్ బెల్ట్‌లు , అన్ని తరలింపు కేంద్రాల వద్ద నీటిని చిమ్మే పరికరాలను సమకూర్చలేదు.

జీహెచ్‌ఎమ్‌సీలోని రెండు కేంద్రాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో చేసిన పై పరిశీలనలు, టీఎస్‌పీసీబీ సమర్థవంతమైన పర్యవేక్షణ చేయలేదని సూచిస్తున్నాయి.

అందువల్ల, టీఎస్‌పీసీబీ నిర్దేశించిన ప్రమాణాలు, సౌకర్యాలను నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలకు సంబంధించిన రాయితీ సంస్థ రెండు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలలో ఏకరీతిగా నిర్వహించేలా నిర్ధారించడానికి జీహెచ్‌ఎమ్‌సీ తగిన చర్యలు తీసుకోలేదు.

## 6.10 గమనించిన మంచి నిర్వహణ పద్ధతులు

*బాక్సు సంఖ్య 2లో వివరించిన విధంగా కొన్ని అవసరమైన సౌకర్యాలను నిర్వహించడం ద్వారా ఈ రెండు కేంద్రాల నిర్వహణలో ఆచరించిన మంచి పద్ధతులు*

*బాక్సు సంఖ్య 2*

***ఫతుల్లాగూడ, జీడిమెట్ల నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలలో ఆచరించిన మంచి పద్ధతులు***

2023 ఫిబ్రవరి 03న ఫతుల్లాగూడ, జీడిమెట్ల నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల కేంద్రాల ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ సమయంలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలకు సంబంధించిన రాయితీ సంస్థ, కేంద్రాలలో (i) వేబ్రిడ్జి, (ii) పచ్చదనం, (iii) అప్రోచ్ రోడ్లు, (iv) నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను నిర్వహించే సిబ్బందికి పీపీఈ కిట్‌లను అందించినట్లు ఆడిట్‌లో గమనించడమైంది (చిత్రపటం సంఖ్య 23, చిత్రపటం సంఖ్య 24).

**చిత్రపటం సంఖ్య 22, పేరా 6.9**

**పాక్షికంగా మూసి ఉంచిన షెడ్డులో నిర్వహిస్తున్న ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రం**



### చిత్రపటం సంఖ్య 23, పేరా 6.10
### జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రం




వే బ్రిడ్జి




కేంద్రం ఆవరణలో అప్రోచ్ రోడ్లతో పాటు పచ్చదనం




కేంద్రం ఆవరణలో పచ్చదనం




పీపీఈ కిట్‌తో ఉన్న సిబ్బంది నిర్మాణం , కూల్చివేత వ్యర్థాలను చేతితో క్రమబద్ధంగా అమర్చడం

చిత్రపటం సంఖ్య 24, పేరా 6.10

ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రం



వే బ్రిడ్జి



పీపీఈ కిట్‌లతో ఉన్న సిబ్బంది నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను చేతితో క్రమబద్ధంగా అమర్చడం



కేంద్రం ఆవరణలో పచ్చదనం



కేంద్రం ఆవరణలో పచ్చదనంతో అప్రోచ్ రోడ్లు

## 6.11 నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలకు సంబంధించి రాయితీ సంస్థ పనితీరును అంచనా వేయడానికి సామాజిక తనిఖీని నిర్వహించకపోవడం

రాయితీ ఒప్పందంలోని అధికరణం 3.8.5 ప్రకారం, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సేకరణ, తరలింపులో రాయితీ సంస్థ పనితీరును అంచనా వేయడానికి ప్రతి సంవత్సరం జీహెచ్ఎంసీ సామాజిక తనిఖీని నిర్వహించాలి. ప్రాజెక్టు పనితీరును మెరుగుపరచడం కోసం కనుగొన్న అంశాలను పరిగణించాలి.

నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలకు సంబంధించి రాయితీ సంస్థ పనితీరును అంచనా వేయడానికి జీహెచ్ఎంసీ సామాజిక తనిఖీని నిర్వహించలేదని ఆడిట్‌లో గమనించడమైంది. సామాజిక తనిఖీని నిర్వహిస్తామని జీహెచ్ఎంసీ సమాధానం ఇచ్చింది.

## 6.12 నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సుస్థిరమైన, సమర్థవంతమైన నిర్వహణ కోసం ప్రణాళికలో కన్సల్టింగ్ సంస్థ సిఫార్సుల అమలు

హైదరాబాదు మహానగర పాలక సంస్థ పరిధిలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం వ్యూహం, అమలుపై కన్సల్టెన్సీ సేవల కోసం ఎర్నెస్ట్ అండ్ యంగ్ ఎల్ఎల్‌పిని జీహెచ్ఎంసీ నియమించి, ఆరు నెలల కాలానికి ఒప్పందం కుదుర్చుకుంది (2020 జూలై). జీహెచ్ఎంసీ ప్రాంతంలో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల సుస్థిరమైన, సమర్థవంతమైన నిర్వహణ కోసం, ఒప్పందంలో భాగంగా, సిఫార్సులతోపాటు అమలు ప్రణాళిక నివేదికను, కన్సల్టెంట్ సంస్థ సమర్పించింది (2021 జనవరి).

ఎనిమిది పనులకు సంబంధించి[168] కన్సల్టెంట్ సంస్థ సిఫార్సులు, జీహెచ్ఎంసీ ద్వారా వాటి అమలు స్థితిని **అనుబంధం-6.3** లో వివరించడమైంది. కింద వివరించిన విధంగా ఎనిమిది పనులలో మూడింటికి[169] సంబంధించిన సిఫార్సులపై చర్య/నిర్ణయం ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి:

ఎ. **నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ:** పారిశ్రామిక ప్రాంతాలలో భూమిని కేటాయించడానికి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను రీసైక్లింగ్ పరిశ్రమగా పరిగణించడం. జీహెచ్ఎంసీ ఈ అంశాన్ని టీఎస్ఐఐసీతో సంప్రదించిందని రాష్ట్ర ప్రభుత్వం (2023 సెప్టెంబరు) సమాధానం ఇచ్చినప్పటికీ, దీనికి సంబంధించి జీహెచ్ఎంసీ, టీఎస్ఐఐసీతో సంప్రదింపు జరిపిందని రుజువుగా ఎలాంటి పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు.

బి. **హైదరాబాదు మహానగర పాలక సంస్థ చట్ట సవరణ:** నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ఛార్జీలు వసూలు చేయడానికి, చట్టపరమైన చిక్కులను నివారించడానికి జరిమానాలు విధించడం కోసం ఒక నిబంధనను రూపొందించడం కోసం జీహెచ్ఎంసీ చట్టానికి సవరణ.

సి. **వ్యర్థాల భారీ ఉత్పత్తిదార్లు:** ప్రతికూల పర్యావరణ ప్రభావాలను తగ్గించడం కోసం వ్యర్థాల భారీ ఉత్పత్తిదార్లు, అనధికారిక ప్రాసెసింగ్ యూనిట్లను క్రమబద్ధీకరించడం, నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ నియామాలు, 2016ను పాటించిన తర్వాత వాటిని అనుమతించడం చేయాలి. చట్టపరమైన సమస్యలు రావచ్చని జీహెచ్ఎంసీ ఈ అంశాన్ని చేపట్టలేదని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చినప్పటికీ (2023 సెప్టెంబరు), సిఫార్సును అమలు చేయకపోవడానికి నిర్దిష్ట కారణాలను ఆడిట్‌కు సమర్పించలేదు.

## 6.13 సారాంశం

2023 సెప్టెంబరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం రాష్ట్ర విధానాన్ని ప్రకటించలేదు. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలను జీహెచ్ఎంసీలో నాలుగు ప్రదేశాలలో ఏర్పాటు చేసినప్పటికీ, జీహెచ్ఎంసీ చట్టం, 1955 (1956లో చట్టం II) లో నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం తగిన నిబంధనలు చేయడానికి సవరించలేదు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019 ప్రకారం తప్పనిసరి అయినప్పటికీ, మచ్చుకు తనిఖీ చేసిన 14 యూఎల్‌బీలు నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్మూలనకు అనువైన స్థలాలను గుర్తించలేదు లేదా నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటు కోసం సమగ్ర ప్రణాళికనూ సిద్ధం చేయలేదు. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం పూర్తి సామర్థ్యంతో రాయితీ సంస్థ కేంద్రాన్ని నిర్వహించలేదు. దీని ఫలితంగా, 2022 మార్చి 31 నాటికి జీడిమెట్ల కేంద్రంలో 3,51,186

[168] (i) వినియోగదారు ఛార్జీలు, జరిమానాలు, (ii) నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ, (iii) జీహెచ్ఎంసీ చట్ట సవరణ, (iv) పనుల ఒప్పందం (ప్రజా పనులు), (v) కూల్చివేత అనుమతి, (vi) సాంకేతిక నవీకరణ, (vii) వ్యర్థాల భారీ ఉత్పత్తదారులు, (viii) అవగాహన, ఐఈసీ కార్యకలాపాలు

[169] (i) వినియోగదారు ఛార్జీలు, జరిమానాలు, (ii) పనుల ఒప్పందం (ప్రజా పనులు), (iii) కూల్చివేత అనుమతి

మెట్రిక్ టన్నులు, ఫతుల్లాగుడ కేంద్రంలో 7,11,300 మెట్రిక్ టన్నుల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలు పేరుకుపోయాయి.

## 6.14 సిఫార్సులు

*(i)* *రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం రాష్ట్ర విధానాన్ని తెలియజేయాలి. నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను సక్రమంగా నిర్మూలించడానికి యూఎల్‌బీలకు అనువైన స్థలాలను కేటాయించాలి.*

*(ii)* *నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం జీహెచ్ఎమ్‌సీ చట్టంలో తగిన నిబంధనలను ఏర్పాటుచేసేలా రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎమ్‌సీని ఆదేశించాలి.*

# అధ్యాయం VII
# పర్యవేక్షణ, మూల్యాంకనం

## 7.1 రాష్ట్ర స్థాయి సలహా సంఘం పర్యవేక్షణ

రాష్ట్ర స్థాయి సలహా సంఘం (ఎస్ఎల్ఏబీ) ప్రతి ఆరు నెలలకు కనీసం ఒకసారి సమావేశమై ఘన వ్యర్థాల నిర్వహణపై నియమాల అమలు, రాష్ట్ర విధానం, వ్యూహానికి సంబంధించిన విషయాల గురించి సమీక్షించి, ఈ నిబంధనలను త్వరితగతిన, సముచితంగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని, ఎస్‌డబ్ల్యూఎమ్ నిబంధనలు, 2016లోని నిబంధన 23(2), (3) నిర్దేశిస్తుంది. సమీక్ష నివేదిక ప్రతులను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి లేదా కాలుష్య నియంత్రణ కమిటీకి అవసరమైన చర్యల కోసం పంపడం జరుగుతుంది.

రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి సలహా సంఘాన్ని (ఎస్ఎల్ఏబీ) 2017 జూలైలో ఏర్పాటు చేశారు[170]. ఇది ప్రతి మూడు నెలలకు కనీసం ఒకసారి (ఆర్థిక సంవత్సరంలో నాలుగు సమావేశాలు) సమావేశం కావాలని నిర్దేశించడం జరిగింది.

ఎస్ఎల్ఏబీని ఏర్పాటు చేసిన తర్వాత, తప్పనిసరిగా నిర్వహించవలసిన 19 సమావేశాలకు గాను (2017-18లో 3 సమావేశాలు, 2018-19 నుండి 2021-22 వరకు ప్రతి సంవత్సరం 4 సమావేశాలు), 2017-22 మధ్యకాలంలో కేవలం రెండు సమావేశాలు (2017 అక్టోబరు, 2018 మార్చి) నిర్వహించినట్లు ఆడిట్ గమనించింది.

2018 మార్చిలో చివరి సమావేశం జరిగి ఐదేళ్లు గడిచిన తర్వాత కూడా, నియతకాలిక సమావేశాలను ఎస్ఎల్ఏబీ నిర్వహించకపోవడం, రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలపై ఎస్ఎల్ఏబీ పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తోంది.

## 7.2 తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణ

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 16(1), రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఎస్‌పీసీబీ) రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ద్వారా నియమాలు అమలు చేయాలని, సంబంధిత డైరెక్టరేటు లేదా మునిసిపల్ పాలన లేదా రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శిల పరస్పర సమన్వయంతో సంవత్సరంలో కనీసం రెండుసార్లు ఈ నియమాల అమలును సమీక్షించాలని నిర్దేశిస్తుంది.

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 24(3) ప్రకారం, ప్రతి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి లేదా కాలుష్య నియంత్రణ కమిటీ, ఏదైతే అది ఫారమ్-Vలో ప్రతి సంవత్సరం జూలై 31వ తేదీలోపు ఈ నియమాల అమలు, పాటించని స్థానిక సంస్థపై తీసుకున్న చర్యలకు సంబంధించి ఏకీకృత వార్షిక నివేదికను సిద్ధం చేసి కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు సమర్పించాలి.

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఘన వ్యర్థాల నియమాలు, 2016 అమలుపై వార్షిక నివేదికలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి 2017-22 మధ్యకాలంలో సమర్పించింది. 2021-22 సంవత్సరానికి సంబంధించిన తాజా నివేదికని 2022 జూలై 23న కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి సమర్పించింది.

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణపై ఆడిట్ కింది వాటిని గమనించింది:

ఎ. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని షెడ్యూల్-I, II లలో పేర్కొన్న ప్రమాణాల పాటింపుకు సంబంధించి జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ శుద్ధి, నిర్మూలన కేంద్రం పనితీరు పర్యవేక్షణను చేపట్టలేదు.

బి. పట్టణ స్థానిక సంస్థలు/గ్రామ పంచాయితీలు బహిరంగంగా జరిపే వ్యర్థాల కాల్చివేతపై, పర్యావరణ పరిహారాన్ని విధించే అధికారం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి ఉంది. నాలుగు పట్టణ స్థానిక సంస్థల (ఖానాపూర్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, పట్టిక-*5.6*, పేరా *5.3.3*) ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ

[170] ఎమ్ఏయూడీ శాఖ జీ.ఓ.ఆర్‌టీ.సంఖ్య.447 తేది 2017 జూలై 26

సమయంలో డంపు స్థలాలలో ఘన వ్యర్థాల దహనాన్ని గమనించడం జరిగింది. అయితే, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి విధించిన జరిమానాలు రికార్డులలో లేవు.

ఇంతేకాక, ఎల్లారెడ్డి యూఎల్‌బీ ఎమ్ఎస్‌డబ్ల్యూని నీటి వనరుల వద్ద డంపింగ్ చేయడం కూడా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణలోని అలసత్వాన్ని సూచిస్తుంది (పట్టిక-*5.6*/క్రమ సంఖ్య.*6*, పేరా *5.3.3*).

సి. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని షెడ్యూల్-I (ఏ)(vii) ప్రకారం, ఆవాసాలు నేలపూడిక స్థలం నుండి 200 మీటర్ల దూరంలో ఉండాలి. అయితే, జీహెచ్ఎమ్‌సీ అందించిన డేటా ప్రకారం, జవహర్‌నగర్ నేలపూడిక స్థలానికి ఆవాసాలు 100 మీటర్ల దూరంలోనే ఉన్నాయి.

2012లో జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం ఏర్పాటు చేసిన తర్వాత ఆక్రమణలు జరిగాయని, ఆ స్థలానికి సమీపంలో నివాసాలు వెలిశాయని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

రాష్ట్ర ప్రభుత్వం బఫర్ జోన్‌గా ప్రకటించడం ద్వారా ఆక్రమణలను నిరోధించి ఉండవచ్చనే వాస్తవాన్ని సమాధానం నొక్కి చెబుతోంది (పేరా *5.3.2*).

డి. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని షెడ్యూల్-I(ఈ)(i), నేలపూడిక స్థలంలో భూగర్భజలాల నాణ్యతను కలుషితం చేయకూడదని నిర్దేశిస్తుంది. 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో జవహర్‌నగర్ నేలపూడిక స్థలం నుండి సేకరించిన 798 నమూనాలపై భూగర్భ జల పరీక్షలను రాయితీ సంస్థ నిర్వహించింది. పరీక్షించిన నమూనాలు ఏవీ కూడా నిర్దేశించిన ప్రమాణాలను చేరుకోలేదు. ఆడిట్‌కు అందించిన తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి భూగర్భ జలాల నమూనా పరీక్ష నివేదికలలో[171] కూడా పరీక్ష ఫలితాలు నిర్దేశించిన ప్రమాణాలను చేరుకోలేదు.

2000 నుండి చాలా కాలం పాటు శుద్ధి, నిర్మూలన కేంద్రం స్థాపించడానికి ముందు ఈ స్థలంలో పారబోసిన లెగసీ వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు). 2012లో శుద్ధి, నిర్మూలన కేంద్రాన్ని ఏర్పాటు చేసిన తర్వాత, కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపింది.

2017-18 నుండి 2021-22 మధ్యకాలంలో సేకరించిన నమూనాలపై పరీక్షలు నిర్వహించడమైంది. కలుషిత ద్రావణి సేకరణ వ్యవస్థను ఏర్పాటు చేసి, లెగసీ వ్యర్థాలను కప్పి ఉంచినప్పటికీ పరీక్షించిన భూగర్భ నీటి నమూనాలు ఆమోదయోగ్యమైన ప్రమాణాలను అందుకోలేదు.

ఇ. జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో కంపోస్టింగ్ సదుపాయం, కలుషిత ద్రావణి సేకరణ, శుద్ధి వ్యవస్థ నిర్వహణకు సంబంధించి సమ్మతిని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి 2015 ఫిబ్రవరిలో ఇచ్చినప్పటికీ (పేరా *4.4.2*, పట్టిక-*4.6*), రెండు వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల కార్యకలాపాలను జీహెచ్ఎమ్‌సీ వరుసగా 2012 ఫిబ్రవరి, 2013 ఏప్రిల్‌లో ప్రారంభించింది. ఇది తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన అనుమతికి ఒక సంవత్సరం కంటే ముందు జరిగింది.

శుద్ధి, నిర్మూలన కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని 2011లో గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి నిర్వహణ కోసం సమ్మతిని వేచి చూడకుండా, దశలవారీగా స్థలాన్ని పునరుద్దరించి, జీహెచ్ఎమ్‌సీ ప్రాంతం నుండి వచ్చే తాజా వ్యర్థాల కోసం రాయితీ సంస్థ శుద్ధి, నిర్మూలన కేంద్రాన్ని ప్రారంభించిందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

పైన పేర్కొన్న గౌరవ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు, రాయితీ ఒప్పందం ద్వారా రాయితీ సంస్థకు జవహర్‌నగర్‌లోని శుద్ధి, నిర్మూలన కేంద్రం నిర్వహణ, పనులను అప్పగించినందుకు జీహెచ్ఎమ్‌సీకి వ్యతిరేకంగా హైదరాబాదు మహానగర మునిసిపల్ ఉద్యోగుల యూనియన్ దాఖలు చేసిన 2011నాటి రిట్ పిటీషన్

[171] 2019 జనవరి నుండి మార్చి (5 నమూనా నివేదికలు), 2019 మే నుండి సెప్టెంబరు (10 నమూనా నివేదికలు), 2021 జూన్ (3 నమూనా నివేదికలు), 2021 నవంబరు (3 నమూనా నివేదికలు)

సంఖ్య.2546కు సంబంధించినవనే వాస్తవానికి సమాధానం అనుగుణంగా లేదు. ఈ పిటిషన్‌ను గౌరవ హైకోర్టు కొట్టివేసింది.

అందువల్ల, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆమోదం/అనుమతి కంటే ముందు రాయితీ సంస్థ శుద్ధి, నిర్మూలన కేంద్రం కార్యకలాపాలను ప్రారంభించడం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తుంది.

ఎఫ్. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సరిగా పర్యవేక్షించని, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో మూసి ఉంచిన పద్ధతిలో కాకుండా బహిరంగ వాహనాల్లో ఎమ్ఎస్‌డబ్ల్యూ బదిలీ చేసిన సందర్భాలు ఉన్నాయి (పేరా *4.3.1*).

రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలుపై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణలో అలసత్వాన్ని, అసమర్థతను పై ఆడిట్ పరిశీలనలు స్పష్టంగా సూచించాయి.

## 7.3 తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ద్వారా పర్యావరణ పర్యవేక్షణ

మునిసిపల్ వ్యర్థాలను ప్రాసెస్ చేయడం, శుద్ధి చేయడం, నిర్మూలించడానికి సంబంధించిన సదుపాయం చుట్టూ నేల, నీరు, గాలి నాణ్యతను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 నిర్దేశిస్తున్నాయి. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 లోని షెడ్యూల్-I, II ప్రకారం, శుద్ధి చేయడం, ప్రాసెస్ చేయడం, నిర్మూలించడానికి సంబంధించిన సదుపాయాల కోసం పర్యావరణ నిబంధనలను నిర్దేశిస్తుంది. మునిసిపల్ ఘన వ్యర్థాలను శుద్ధి చేయడం, ప్రాసెస్ చేయడం, నిర్మూలించడానికి సంబంధించిన కేంద్రాల నిర్వహణదారులు ఈ ప్రమాణాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడానికి బాధ్యత వహిస్తారు. షెడ్యూలు-I, II కింద (మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ, మాన్యువల్, 2016, భాగం-II లోని సెక్షన్ 6.5.1) పేర్కొన్న విధంగా భూగర్భజలాలు, పరిసర గాలి, కలుషిత ద్రావణి, కంపోస్టు నాణ్యత, భస్మీకరణకు సంబంధించిన ప్రమాణాల పాటింపును రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షించాలి.

జవహర్‌నగర్ శుద్ధి, నిర్మలన కేంద్రం పర్యావరణ పర్యవేక్షణని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చేయలేదని ఆడిట్ గమనించింది. షెడ్యూల్-I, II కింద పేర్కొన్న విధంగా భూగర్భ జలాలు, పరిసర గాలి, కలుషిత ద్రావణి, కంపోస్టు నాణ్యత, భస్మీకరణ ప్రమాణాల పాటింపుపై తనిఖీ/పర్యవేక్షణ నివేదికలు లేవు. అంతేకాక, జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం సమీపంలోని మూడు పట్టణ స్థానిక సంస్థలు- దమ్మాయిగూడ, జవహర్‌నగర్, నాగారంలు ప్రభావితమైనవన్న జీహెచ్ఎమ్‌సీ సమాధానం, జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రాన్ని నిర్దేశించిన పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించలేదన్న వాస్తవాన్ని నొక్కి చెబుతోంది. ఇది తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తగిన పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం క్రమం తప్పకుండా తనిఖీ చేస్తోందని, భూగర్భ జలాల నమూనాలను సేకరిస్తోందని, భూగర్భ జలాలను పర్యవేక్షిస్తోందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణ, భూగర్భ జలాల నమూనాలను పరీక్షించేంత వరకే అని రాష్ట్ర ప్రభుత్వ సమాధానం ధ్రువీకరిస్తోంది. ఇది ఆడిట్‌కు సమర్పించిన పత్రాల నుండి కూడా తెలుస్తుంది. మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016, ఇంకా నియమాల కింద షెడ్యూల్-I, IIలో పేర్కొన్న అన్ని ప్రమాణాల పాటింపుకు సంబంధించి పర్యవేక్షణ జరగలేదు.

## 7.4 పట్టణ స్థానిక సంస్థలలో పర్యవేక్షణ, మూల్యాంకన వ్యవస్థ, వార్డు స్థాయి కమిటీలు

మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక సరైన అమలు కోసం, ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడంలో పురోగతిని అంచనా వేయడానికి సమగ్ర పర్యవేక్షణ, మూల్యాంకన (ఎమ్ఈ) వ్యవస్థను అవలంబించాలని, మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016 (భాగం-II) లోని సెక్షన్ 6.1 నిర్దేశిస్తోంది. పర్యవేక్షణ, మూల్యాంకనానికి

మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం అధిపతి బాధ్యత వహించాలి. విభిన్నమైన పాత్రలు, బాధ్యతలతో మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం సిబ్బంది నుండి అంకితమైన పర్యవేక్షణ, మూల్యాంకన బృందాన్ని ఏర్పాటు చేయాలి.

వ్యర్థాలను వేరుచేయడం, ప్రాసెస్ చేయడం, శుద్ధి, నిర్మూలనపై జిల్లా స్థాయిలో పట్టణ స్థానిక సంస్థల పనితీరును జిల్లా కలెక్టరు సమీక్షించాలని, సీడీఎంఏతో సంప్రదించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 12 నిర్దేశిస్తోంది. దీనికి సంబంధించిన ఆడిట్ పరిశీలనలు కింది విధంగా ఉన్నాయి.

**జీహెచ్ఎంసీలో:** జీహెచ్ఎంసీ ప్రత్యేక ఘన వ్యర్థాల నిర్వహణ శాఖని ఏర్పరచినప్పటికీ (పేరా *2.8*), ఘన వ్యర్థాల నిర్వహణ శాఖ నుండి ఒక అంకితమైన పర్యవేక్షణ, మూల్యాంకన బృందాన్ని ఏర్పాటు చేయలేదు. 2017-22 ఆడిట్ కాలానికి ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల పనితీరును సమీక్షించడానికి వార్డు స్థాయి కమిటీలు లేవు.

ఘన వ్యర్థాల నిర్వహణ పర్యవేక్షణ కోసం జీహెచ్ఎంసీ వార్డు స్థాయి కమిటీలను ఏర్పాటు చేసిందని (2023 మే) రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో:** 14 పట్టణ స్థానిక సంస్థలలో ప్రత్యేకంగా ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం లేదు. అందువల్ల ప్రత్యేక పర్యవేక్షణ, మూల్యాంకన బృందం లేదు. అంతేకాక, ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల పనితీరును సమీక్షించడానికి ప్రత్యేకమైన వార్డు స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా, జిల్లా కలెక్టర్లు నిర్వహించిన సమగ్ర సమీక్షలకు కూడా ఆధార పత్రాలను ఆడిట్‌కు సమర్పించలేదు.

అందువల్ల, ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో అంకితమైన పర్యవేక్షణ, మూల్యాంకన బృందం లేదు. ఇది పర్యవేక్షణ యంత్రాంగం లేదని సూచిస్తుంది.

## 7.5 పట్టణ స్థానిక సంస్థల ద్వారా వార్షిక నివేదికల సమర్పణ

ప్రతి సంవత్సరం జూన్ 30వ తేదీ లేదా అంతకంటే ముందుగా, మెట్రోపాలిటన్ నగరం విషయంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి లేదా కాలుష్య కమిటీకి, ఇంకా సంబంధిత రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన పట్టణాభివృద్ధి శాఖ ఇన్‌చార్జీ కార్యదర్శికి, రాష్ట్రంలోని అన్ని ఇతర స్థానిక సంస్థల విషయంలో మునిసిపల్ పాలన సంచాలకులు లేదా మునిసిపల్ పాలన కమీషనరు లేదా పట్టణ స్థానిక సంస్థల ఇన్‌ఛార్జీ అధికారికి, స్థానిక సంస్థ తన వార్షిక నివేదికను ఫారం-IVలో సమర్పించాలని ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 24(2) నిర్దేశిస్తోంది.

**జీహెచ్ఎంసీలో:** 2018-19 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక నివేదికలను జీహెచ్ఎంసీ ప్రతి తదుపరి సంవత్సరం జూలై నెలలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి సమర్పించింది. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి 2017-18 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సమర్పించడానికి ఆధార పత్రాన్ని, నివేదిక ప్రతిని ఆడిట్‌కు సమర్పించలేదు. అంతేకాక, 2018-19 నుండి 2021-22 సంవత్సరాలకి సంబంధించిన వార్షిక నివేదికల ప్రకారం తరలించిన, ప్రాసెస్ చేసిన, నిర్మూలించిన మునిసిపల్ ఘన వ్యర్థాల గణాంకాలు, ఆడిట్‌కు సమర్పించిన సంబంధిత డేటాతో పోల్చగా, పట్టిక-7.1లో వివరించిన విధంగా వ్యత్యాసాలు ఉన్నాయి.

పట్టిక-7.1: తరలించిన, ప్రాసెస్ చేసిన, నిర్మూలించిన మునిసిపల్ ఘన వ్యర్థాల గణాంకాలకు సంబంధించి ఘన వ్యర్థాల నిర్వహణపై 2018-22 సంవత్సరాలకు జీహెచ్ఎంసీ వార్షిక నివేదికలు, ఆడిట్‌కు సమర్పించిన సంబంధిత డేటా మధ్య వ్యత్యాసాలు చూపుతున్న వివరణ పట్టిక

(గణాంకాలు మెట్రిక్ టన్నులలో)

| సంవత్సరం | జీహెచ్ఎంసీ వార్షిక నివేదికల ప్రకారం | | ఆడిట్‌కు సమర్పించిన డేటా ప్రకారం | | మునిసిపల్ ఘన వ్యర్థాలలో వ్యత్యాసం [అధికం (+)/కొరత (-)] | |
|---|---|---|---|---|---|---|
| | తరలించి ప్రాసెస్ చేసినది* | నిర్మూలించినది | తరలించి ప్రాసెస్ చేసినది* | నిర్మూలించినది | తరలించి ప్రాసెస్ చేసినది* | నిర్మూలించినది |
| **2018-19** | 20,24,290 | 3,17,477 | 20,00,120 | 3,17,500 | 24,170 | (-)23 |
| **2019-20** | 21,06,050 | 3,17,915 | 22,23,793 | 3,34,370 | (-)1,17,743 | (-)16,455 |
| **2020-21** | 20,69,185 | 3,61,715 | 21,92,926 | 3,83,385 | (-)1,23,741 | (-) 21,670 |

| 2021-22 | 24,60,465 | 3,69,015 | 24,23,637 | 3,67,441 | 36,828 | 1,574 |
|---|---|---|---|---|---|---|

మూలం: ఘన వ్యర్థాల నిర్వహణపై 2018-22 సంవత్సరాలకు జీహెచ్ఎమ్‌సీ వార్షిక నివేదికలు, జీహెచ్ఎమ్‌సీ సమర్పించిన డేటా
* ప్రాసెసింగ్, నిర్మూలన కోసం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి జీహెచ్ఎమ్‌సీ అనుమతితో ఇతర పట్టణ స్థానిక సంస్థల నుండి రవాణా చేసిన మునిసిపల్ ఘన వ్యర్థాలు పై గణాంకాలలో ఉన్నాయి.

ఆడిట్ లేవనెత్తిన తేడాలకు హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇవ్వలేదు. అందువల్ల, ఆడిట్‌కు హైదరాబాదు మహానగర పాలక సంస్థ అందించిన డేటా ఖచ్చితత్వంపై లేదా ఇతరత్రా హామీ ఇవ్వడానికి వీలుకాలేదు.

**మచ్చుకు తనిఖీ చేసిన 14 ఇతర పట్టణ స్థానిక సంస్థలలో:** తొమ్మిది పట్టణ స్థానిక సంస్థలు[172] 2017-22 సంవత్సరాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి వార్షిక నివేదికలను సిద్ధం చేసి సమర్పించాయని తెలిపాయి. అయితే ఆడిట్‌కు లిఖితపూర్వక ఆధారాలను సమర్పించలేదు. మిగిలిన ఐదు పట్టణ స్థానిక సంస్థలు[173] 2017-22 సంవత్సరాలకు సంబంధించి వార్షిక నివేదికలను సిద్ధం చేయలేదని పేర్కొన్నాయి.

## 7.6 రాయితీ సంస్థ వార్షిక నివేదికల సమర్పణ

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీ లేదా అంతకంటే ముందుగా, కేంద్రం నిర్వాహకుడు[174] వార్షిక నివేదికను ఫారం-IIIలో స్థానిక సంస్థకు సమర్పించాలని ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016లోని నియమం 24(1) నిర్దేశిస్తోంది.

జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రాన్ని నిర్వహిస్తున్న రాయితీ సంస్థ 2017-18 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక నివేదికలను జీహెచ్ఎమ్‌సీకి సమర్పించింది. అయితే, 2018-19 నుండి 2021-22 సంవత్సరాలకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి జీహెచ్ఎమ్‌సీ సమర్పించిన వార్షిక నివేదికలలో జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించిన, ప్రాసెస్ చేసిన మునిసిపల్ ఘన వ్యర్థాల గణాంకాలకు, జీహెచ్ఎమ్‌సీకి రాయితీ సంస్థ సమర్పించిన వార్షిక నివేదికలలో పేర్కొన్న సంబంధిత గణాంకాలకు వ్యత్యాసాలు ఉన్నట్లుగా ఆడిట్ గమనించింది. వివరాలు **పట్టిక-7.2, పట్టిక-7.3**లో ఉన్నాయి.

**పట్టిక-7.2: 2018-22 సంవత్సరాలకు జీహెచ్ఎమ్‌సీ, రాయితీ సంస్థల వార్షిక నివేదికలలో తరలించిన మునిసిపల్ ఘన వ్యర్థాల గణాంకాలలో తేడాలు**

(గణాంకాలు మెట్రిక్ టన్నులలో)

| సంవత్సరం | తరలించిన మునిసిపల్ ఘన వ్యర్థాలు* | | మునిసిపల్ ఘన వ్యర్థాలలో వ్యత్యాసం [అధికం (+)/కొరత (-)] |
|---|---|---|---|
| | జీహెచ్ఎమ్‌సీ వార్షిక నివేదిక ప్రకారం | రాయితీ సంస్థ వార్షిక నివేదిక ప్రకారం | |
| 2018-19 | 20,24,290 | 20,24,254 | 36 |
| 2019-20 | 21,06,050 | 21,18,825 | (-)12,775 |
| 2020-21 | 20,69,185 | 21,92,920 | (-)1,23,735 |
| 2021-22 | 24,60,465 | 24,60,465 | శూన్యం |

మూలం: ఘన వ్యర్థాల నిర్వహణపై 2018-22 సంవత్సరాలకు జీహెచ్ఎమ్‌సీ, రాయితీ సంస్థల వార్షిక నివేదికలు
* ప్రాసెసింగ్, నిర్మూలన కోసం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించిన ఇతర పట్టణ స్థానిక సంస్థల మునిసిపల్ ఘన వ్యర్థాలు పై గణాంకాలలో కలిసి ఉన్నాయి

**పట్టిక-7.3: 2018-22 సంవత్సరాలకు, జీహెచ్ఎంసీ, రాయితీ సంస్థల వార్షిక నివేదికలతో పోలిస్తే మునిసిపల్ ఘన వ్యర్థాలు ప్రాసెస్ చేసిన గణాంకాలలో తేడాలు**

(గణాంకాలు మెట్రిక్ టన్నులలో)

| సంవత్సరం | ప్రాసెస్ చేసిన మునిసిపల్ ఘన వ్యర్థాలు* | | మునిసిపల్ ఘన వ్యర్థాలలో వ్యత్యాసం [అధికం (+)/కొరత (-)] |
|---|---|---|---|
| | జీహెచ్ఎమ్‌సీ వార్షిక నివేదిక ప్రకారం | రాయితీ సంస్థ వార్షిక నివేదిక ప్రకారం | |
| 2018-19 | 19,88,155 | 19,88,119 | 36 |

172 బొల్లారం, చందూరు, ఖానాపూర్, ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాలు, నాగారం, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి
173 హాలియా, కల్వకుర్తి, మహబూబ్‌నగర్, వర్ధన్నపేట, జహీరాబాదు
174 ఎస్‌డబ్ల్యూఎమ్ నియమాలు, 2016 ప్రకారం, 'కేంద్రాన్ని నిర్వహించే వ్యక్తి' అంటే ఘన వ్యర్థాల నిర్వహణ కోసం కేంద్రాన్ని కలిగి ఉన్న లేదా నిర్వహించే వ్యక్తి లేదా సంస్థ. ఇందులో స్థానిక సంస్థ ఇంకా స్థానిక సంస్థ నియమించిన ఏదైనా ఇతర సంస్థ లేదా ఏజెన్సీ ఉంటాయి.

| | | | |
|---|---|---|---|
| 2019-20 | 21,06,050 | 21,18,825 | (-)12,775 |
| 2020-21 | 20,69,185 | 21,71,020 | (-)1,01,835 |
| 2021-22 | 24,60,465 | 24,26,885 | 33,580 |

మూలం: ఘన వ్యర్థాల నిర్వహణపై 2018-22 సంవత్సరాలకు జీహెచ్ఎమ్‌సీ, రాయితీ సంస్థల వార్షిక నివేదికలు

* ప్రాసెసింగ్, నిర్మూలన కోసం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలించిన ఇతర పట్టణ స్థానిక సంస్థల మునిసిపల్ ఘన వ్యర్థాలు పై గణాంకాలలో కలిసి ఉన్నాయి

ఘన వ్యర్థాల నిర్వహణ, నియమాలు 2016 ప్రకారం, నిర్దేశిత నమూనా ఫారమ్-IVలో ప్రాసెస్ చేసిన పరిమాణాలు, తరలించిన పరిమాణాలకు సమానంగా ఉన్నాయని, కానీ జడ పదార్థాల పరిమాణాలను తీసివేసిన తర్వాత స్వతంత్ర ఇంజనీర్ (ఐఈ) ధ్రువీకరించిన పరిమాణాలపై టిప్పింగ్ రుసుము చెల్లింపు జరిగిందని హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇచ్చింది (2023 మే). వార్షిక నివేదికల్లో అందించిన గణాంకాలు స్వభావరీత్యా తాత్కాలికమేనని తెలిపింది.

ప్రతి సంవత్సరం స్వతంత్ర ఇంజనీర్ (ఐఈ) ధ్రువీకరించిన గణాంకాల ఆధారంగా వార్షిక నివేదికలను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి సమర్పించడం జరుగుతుందని, స్వతంత్ర ఇంజనీర్ (ఐఈ) ధ్రువీకరించిన గణాంకాలు అందుబాటులో లేని పరిస్థితి ఉన్నప్పుడల్లా మధ్య కాలాలకు రాయితీ సంస్థ నెలవారీ నివేదికను తీసుకోవడం జరుగుతుందని కూడా హైదరాబాదు మహానగర పాలక సంస్థ తెలిపింది (2023 జూన్).

ఆడిట్ లేవనెత్తిన తేడాలకు గల కారణాలకు సంబంధించి సమాధానం స్పష్టంగా లేదు. వార్షిక నివేదికలలో గణాంకాలను పొందుపరచడానికి ముందు స్వతంత్ర ఇంజనీరును, రాయితీ సంస్థను సంప్రదించి వార్షిక నివేదికలలో నివేదించిన గణాంకాలను జీహెచ్ఎమ్‌సీ సమన్వయం చేసుకోవాలి. న్యూఢిల్లీలోని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఘన వ్యర్థాల నిర్వహణ వార్షిక నివేదికలలో పొందుపరచడం కోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి గణాంకాలు నివేదించినందున, తాత్కాలిక గణాంకాలకు బదులుగా ధ్రువీకరించిన గణాంకాలను మాత్రమే స్వీకరించాలి.

జీహెచ్ఎమ్‌సీ, రాయితీ సంస్థల వార్షిక పద్దుల తయారీకి సంబంధించి, 2022-23 సంవత్సరానికి సంబంధించిన వార్షిక పద్దులలో స్వతంత్ర ఇంజనీరు (ఐఈ) ధ్రువీకరించిన గణాంకాలనే తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు).

2017-22 సంవత్సరాలకు సంబంధించిన మునుపటి వార్షిక పద్దులు స్వతంత్ర ఇంజనీరు (ఐఈ) ధ్రువీకరించిన గణాంకాలు కాకుండా, తాత్కాలిక గణాంకాల ఆధారంగా తయారు చేసిన వాస్తవాన్ని సమాధానం నిర్ధారిస్తోంది.

## 7.7 పట్టణ స్థానిక సంస్థలలో ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ సేవలకు సంబంధించి పౌరులు ఫిర్యాదులను, సమస్యలను వినిపించడానికి, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మాన్యువల్, 2016 (భాగం -II)లోని సెక్షను 6.4 అందిస్తుంది. పట్టణ స్థానిక సంస్థ స్థాయిలో సామర్థ్యాన్ని, పారదర్శకతను ప్రోత్సహించడంలో కూడా సహాయపడుతుంది. పౌరుల ఛార్టరును ప్రవేశపెట్టడం ద్వారా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ప్రభావవంతమైన మద్దతును పొందుతుంది. పౌరుల ఛార్టరు అనేది పట్టణ స్థానిక సంస్థ వ్రాతపూర్వక స్వచ్ఛంద ప్రకటన. నిర్ణీత కాల వ్యవధిలో పౌరులు ప్రజా సేవను పొందేందుకు అధికారం కల్పించడం దీని ప్రాథమిక లక్ష్యం.

**జీహెచ్ఎమ్‌సీలో:** సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బంది వారి వ్యక్తిగత లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్‌లతో పరిష్కరించడానికి, వివిధ ఫిర్యాదులు/సమస్యలను ట్రాక్ చేయడానికి కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జీహెచ్ఎమ్‌సీ తెలిపింది. (i) జీహెచ్ఎమ్‌సీ ట్విట్టర్ హ్యాండిల్, (ii) మై జీహెచ్ఎమ్ మొబైల్ యాప్, (iii) టోల్ ఫ్రీ నెం., (iv) జీహెచ్ఎమ్‌సీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా పౌరులు తమ ఫిర్యాదులు/అభ్యంతరాలను నమోదు చేసుకోవచ్చు. అంతేకాక, మొత్తం డేటా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉందని జీహెచ్ఎమ్‌సీ తెలిపింది.

భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఎస్ఎల్‌బీ కరదీపిక *(పేరా 2.7.1, క్రమ సంఖ్య.(బి))* లో నిర్దేశించిన ప్రకారం, ఫిర్యాదుల పరిష్కారం 24 గంటలలోపు కాకుండా, కనీస కాలం 48 గంటలలో జరిగిందని 2017-22 కాలానికి అందుకున్న ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన సంవత్సరాల వారీ డేటా నుండి ఆడిట్ గమనించింది.

ఆడిట్ పరిశీలనల ప్రకారం కనిష్టంగా 24 గంటలలోపు ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2023 సెప్టెంబరు).

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో:** వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థతకు సంబంధించి, డేటాను అందించిన 12 పట్టణ స్థానిక సంస్థలలో, ఏడు పట్టణ స్థానిక సంస్థలు[175] 51 నుండి 80 శాతం ఎస్ఎల్‌బీ సాధించినట్లుగా, నాలుగు పట్టణ స్థానిక సంస్థలు[176] 81 నుండి 100 శాతం వరకు ఎస్ఎల్‌బీ సాధించినట్లుగా, జహీరాబాదు పట్టణ స్థానిక సంస్థ సున్నా శాతం సాధించినట్లుగా ప్రకటించాయి. దీనిని ఎస్ఎల్‌బీ ప్రకటనలపై (2021-22) పేరా *2.7.1*, పట్టిక-*2.5*, అనుబంధం-*2.5* నుండి గమనించవచ్చు. అయితే, ఎస్ఎల్‌బీ సూచికకు ప్రతిగా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి, 24 గంటల్లో అందుకున్న మొత్తం ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ఫిర్యాదుల సంఖ్యకుగాను, పరిష్కరించిన మొత్తం ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ సంబంధిత ఫిర్యాదుల సంఖ్యకు సంబంధించిన లిఖితపూర్వక ఆధారం ఆడిట్‌కు అందుబాటులో ఉంచలేదు.

## 7.8 జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను పట్టణ స్థానిక సంస్థలు పాటించడం

పర్యావరణానికి సంబంధించిన ఏదైనా చట్టపరమైన హక్కును అమలు చేయడం, వ్యక్తులు, ఆస్తికి జరిగిన నష్టాలకు, దానికి సంబంధించిన విషయాలకు పరిహారం ఇవ్వడంతో సహా, పర్యావరణ పరిరక్షణ, అడవులు, ఇతర సహజ వనరుల పరిరక్షణకు సంబంధించిన కేసులను సమర్థవంతంగా, త్వరితగతిన పరిష్కరించడం కోసం జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ)ని 2010 అక్టోబరులో జాతీయ హరిత ట్రిబ్యునల్ చట్టం 2010 ప్రకారం స్థాపించడమైంది.

### 7.8.1 మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో కార్యాచరణ ప్రణాళిక అమలు

ఘన వ్యర్థాల నిర్వహణ అమలుపై గౌరవ ఎన్‌జీటీ ఇచ్చిన ఉత్తర్వులకు (2016 డిసెంబరు, 2017 ఫిబ్రవరి, 2017 మార్చి) అనుగుణంగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలికి ఘన వ్యర్థాల నిర్వహణ కోసం కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది.

2017 మార్చి లో కింది వ్యాఖ్యలు, సిఫార్సులను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి చేసింది:

- ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 లోని ప్రతి కార్యకలాపానికి కాలవ్యవధితో కూడిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి.
- కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేసేందుకు ఒక వివరణాత్మక ప్రణాళిక చూపలేదు.
- రాష్ట్ర విధానం/వ్యూహాన్ని ముందుగానే అవలంబించాల్సిన అవసరం ఉంది.
- వ్యర్థాల లక్షణాలను అంచనా వేయలేదు.

మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో, ఆడిట్‌లో గమనించిన విధంగా కార్యాచరణ ప్రణాళికల అమలు పరిధిని పట్టిక-7.4లో ఇవ్వడమైంది

**పట్టిక-7.4: ఎన్‌జీటీ ఉత్తర్వులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన కార్యాచరణ ప్రణాళిక అమలు పరిధి, పట్టణ స్థానిక సంస్థలలో స్థితి**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కార్యాచరణ ప్రణాళిక అంశం | ఆడిట్ సమయంలో జీహెచ్ఎమ్‌సీలో గమనించిన అమలు స్థితి | ఆడిట్ సమయంలో ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో గమనించిన అమలు స్థితి |
|---|---|---|---|
| 1. | 2017 మార్చి నాటికి ఐఈసీ, అవగాహన | ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 ప్రకారం సూచించిన ఐఈసీ కార్యకలాపాలను మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ, మాన్యువల్ 2016 (పేరా *7.10*)లోని లక్షిత వాటాదారుల విస్తృతితో పోల్చినప్పుడు జీహెచ్ఎమ్‌సీ, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలు నిర్వహించిన ఐఈసీ, అవగాహన కార్యకలాపాలు లోపభూయిష్టంగా ఉన్నట్లుగా కనుగొనడమైంది. | |

[175] చందూరు, హాలియా, ఖానాపూర్, ఖమ్మం, మంచిర్యాల, పీర్జాదిగూడ, ఎల్లారెడ్డి

[176] బొల్లారం, కల్వకుర్తి, మహబూబ్‌నగర్, నాగారం

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కార్యాచరణ ప్రణాళిక అంశం | ఆడిట్ సమయంలో జీహెచ్ఎంసీలో గమనించిన అమలు స్థితి | ఆడిట్ సమయంలో ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో గమనించిన అమలు స్థితి |
|---|---|---|---|
| 2. | 2017 మార్చి నాటికి వ్యర్థాల భారీ ఉత్పత్తిదారుల జాబితా | జీహెచ్ఎంసీ పరిధిలో 1,876 గుర్తించిన బీడబ్ల్యూజీలు ఉన్నాయి. వినియోగదారు చార్జీలు నిర్ణయించి, వసూలు చేసారు. (పేరా *3.3*) | ఆడిట్‌కు సమర్పించలేదు. |
| 3. | 2017 జూన్ నాటికి సలహా సంఘం | రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి సలహా సంఘం 2017 జూలైలో ఏర్పాటైంది (పేరా *7.1*). | |
| 4. | 2017 జూన్ నాటికి రాష్ట్ర విధానం/వ్యూహం | ఘన వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర విధానం, వ్యూహాన్ని 2018 సెప్టెంబరులో (పేరా *2.1*), 14 నెలలు జాప్యంతో జారీ చేసారు. | |
| 5. | 2018 మార్చి నాటికి నేలపూడిక స్థలాల గుర్తింపు | జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో మాత్రమే నేలపూడిక స్థలాలను ఏర్పాటు చేసారు. | మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో, నేలపూడిక స్థలాలను ఇంకా గుర్తించవలసి ఉంది (పేరా *5.3.1*).<br>ఎస్‌బీఎమ్ (పట్టణ)-2.0 కింద శాస్త్రీయ పద్ధతిలో నేలపూడిక స్థలాల ఏర్పాటును ప్రతిపాదించడమైందని సీడీఎమ్ఏ సమాధానం ఇచ్చింది (2023 జూన్). |
| 6. | 2017 జూన్ నాటికి 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ | జీహెచ్ఎంసీ అందించిన డేటా ప్రకారం సాధించారు. | మచ్చుకు తనిఖీ చేసిన మూడు పట్టణ స్థానిక సంస్థలలో వార్డులు, హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన వాటి నుండి ఇంటింటి వ్యర్థాల సేకరణ తగినంతగా లేదు (పేరా *4.2.1*). |
| 7. | 2017 జూన్ నాటికి ఉప-చట్టాలను రూపొందించడం | రాష్ట్ర ప్రభుత్వానికి ఉప-చట్టాలను జీహెచ్ఎంసీ సమర్పించింది (2019 డిసెంబరు), ఇది ప్రభుత్వ సమీక్ష / ఆమోదంలో ఉంది. | ఉప-చట్టాలను రూపొందించడానికి నమూనా ముసాయిదా ఉప-చట్టాలను అన్ని పట్టణ స్థానిక సంస్థలకు పంపడమైందని సీడీఎమ్ఏ సమాధానం ఇచ్చింది (2023 జూన్). |
| 8. | 2017 డిసెంబరు నాటికి సామాగ్రి రికవరీ చేసే సదుపాయం (ఎమ్ఆర్ఎఫ్) | జీహెచ్ఎంసీలో, 17 టీఎస్, 28 ఎస్‌సీటీపీలకుగాను 13 టీఎస్‌లలో, ఆటో నగర్‌లోని ఒక ఎస్‌సీటీపీలో డీఆర్‌సీసీలను ఏర్పాటు చేసారు (పేరా *4.1.2*). | 14 పట్టణ స్థానిక సంస్థలకుగాను, 10 సంస్థలలో పొడి వనరుల సేకరణ కేంద్రాలను (డీఆర్‌సీసీలు) ఏర్పాటు చేయడమైంది (పేరా *4.1.2*). |
| 9. | 2018 మార్చి నాటికి ఉద్యానవన వ్యర్థాలను ఆన్‌సైట్ కంపోస్టు చేయడం | 2021-22 వరకు 482 పార్కుల్లో పిట్ కంపోస్టింగ్‌ను ఏర్పాటు చేసినట్లు జీహెచ్ఎంసీ తెలిపింది.<br>జీహెచ్ఎంసీలోని ఆరు జోన్లలో ఏటా 573 మెట్రిక్ టన్నుల కంపోస్టు ఉత్పత్తి అవుతుంది. దానిని పార్కులలో ఉపయోగించడం జరుగుతుంది. | పార్కులతో సహా వ్యర్థాల భారీ ఉత్పత్తిదారులందరూ ఆన్‌సైట్ కంపోస్టింగ్‌ను అమలు చేస్తున్నాయని సీడీఎమ్ఏ తెలిపింది. అయితే, వ్యర్థాల భారీ ఉత్పత్తిదారుల జాబితాను ఆడిట్‌కు సమర్పించలేదు. |
| 10. | 2018 మార్చి నాటికి డీపీఆర్/ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రాలను అభివృద్ధి చేయడం | ప్రాసెసింగ్, నిర్మూలన కేంద్రం జవహర్ నగర్‌లో మాత్రమే ఏర్పాటైంది.<br>ఇప్పటి వరకు డీపీఆర్/అదనపు శుద్ధి, నిర్మూలన కేంద్రం ఏర్పాటు చేయలేదు (పేరా *5.2.4*). | ఎస్‌బీఎమ్-పట్టణ కింద ఎస్‌డబ్ల్యూఎమ్ కోసం డీపీఆర్‌లు తయారు చేయడమైందని, ఆదిబట్ల మునిసిపాలిటీకి సంబంధించిన ఒక డీపీఆర్ ప్రతిని ఆడిట్‌కు అందించినట్లు సీడీఎమ్ఏ తెలిపింది.<br>మచ్చుకు తనిఖీ చేసిన 14 పట్టణ స్థానిక సంస్థల డీపీఆర్‌ల ప్రతులు ఆడిట్‌కు సమర్పించలేదు. |
| 11. | 2019 మార్చి నాటికి పాత డంపు స్థలాల పునరుద్ధరణ / బయో మైనింగ్. | జవహర్‌నగర్, ఫతుల్లాగూడలలో రెండు చోట్ల పునరుద్ధరణ జరిగింది. టైటిల్ వివాదాల కారణంగా గంధంగూడ, పంషీగూడ స్థలాల పునరుద్ధరణ జరగలేదు (పేరా *2.1.1*, పట్టిక-*2.1*, క్రమ సంఖ్య.*11*). | లెగసీ వ్యర్థాల బయో-మైనింగ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంది. పునరుద్ధరణ / బయో మైనింగ్ ప్రక్రియ ఇంకా పూర్తి కావలసి ఉంది. |

అందువల్ల, మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం గడిచినా, మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళిక పూర్తిగా అమలు చేయలేదని పట్టిక-7.4 నుండి గమనించవచ్చు.

**పట్టిక-7.4లో చర్య తీసుకోదగిన క్రమ సంఖ్య.8కు** సంబంధించి, స్థలం ఆటంకాల కారణంగా జీహెచ్ఎంసీలోని ఇతర టీఎస్/ఎస్‌సీటీపీలలో డీఆర్‌సీసీలను ఏర్పాటు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 సెప్టెంబరు). అయితే, ఎస్ఏటీలను నిర్వహిస్తున్న చెత్త సేకరణదారులు ఇంటింటి చెత్తను సేకరించే సమయంలో సామాగ్రిని రికవరీ చేస్తున్నారని, రీసైక్లింగ్ చేయదగిన వాటిని సమీపంలోని డీఆర్‌సీసీ వద్ద జమ చేస్తున్నారని/నేరుగా రీసైకిల్ చేసేవారికి విక్రయిస్తున్నారని తెలిపింది.

## 7.8.2 ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలును పర్యవేక్షించడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

2019 జనవరి 16 నాటి ఎన్‌జీటీ ఉత్తర్వులకు అనుగుణంగా, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలును పర్యవేక్షించేందుకు జిల్లాల్లో కింది సభ్యులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు[177] జారీ చేసింది:

ఎ. జిల్లా కలెక్టరు

బి. పోలీసు సూపరింటెండెంట్

సి. ప్రాంతీయ అధికారి, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి

డి. జిల్లా న్యాయ సేవల అథారిటీ, చైర్‌పర్సన్ ద్వారా ఒక వ్యక్తిని నియమించాలి

ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, సంవత్సరాల వారీగా నిర్వహించిన సమావేశాల వివరాలు, చేసిన సిఫార్సులు, మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు తీసుకున్న తదుపరి చర్యల గురించి ఆడిట్ కోరడం జరిగింది.

అవసరమైన సమాచారం కోసం హైదరాబాదు మహానగర పాలక సంస్థ పరిధిలోని జిల్లా కలెక్టర్లకు లేఖలు పంపామని, సంబంధిత జిల్లా కలెక్టర్ల నుండి సమాచారం అందిన వెంటనే దానిని సమర్పిస్తామని హైదరాబాదు మహానగర పాలక సంస్థ సమాధానం ఇచ్చింది (2023 జూన్). 2024 మార్చి నాటికి సమాచారం రావలసి ఉంది.

మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థల విషయంలో, 2024 మార్చి నాటికి సీడీఎమ్ఏ, హైదరాబాదు నుండి సమాధానం రావలసి ఉంది.

జిల్లా కలెక్టరు/అదనపు జిల్లా కలెక్టరు (యూఎల్‌బీలు) నేతృత్వంలో ఏడు యూఎల్‌బీల[178] ప్రత్యేక టాస్క్ ఫోర్స్ యూఎల్‌బీల సంబంధిత జిల్లాలలో ఏర్పాటు చేయడమైందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 నవంబరు). ప్రత్యేక టాస్క్ ఫోర్స్ సంవత్సరాల వారీగా నిర్వహించిన సమావేశాలు, చేసిన సిఫార్సులు, పైన పేర్కొన్న యూఎల్‌బీలు తీసుకున్న తదుపరి చర్యల వివరాలు ఆడిట్‌కు సమర్పించలేదు.

## 7.9 తెలంగాణ రాష్ట్రంలో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు అందుకున్న స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలు

స్వచ్ఛ సర్వేక్షణ్ అనేది గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓహెచ్‌యూఏ) (గతంలో ఎంఓయూడీ) నిర్వహించే వార్షిక పరిశుభ్రత సర్వే. పెద్ద ఎత్తున పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, పట్టణాలు, నగరాలను నివసించడానికి మంచి ప్రదేశాలుగా తీర్చిదిద్దడానికి కలిసి పనిచేయడంలోని ప్రాముఖ్యత గురించి సమాజంలోని అన్ని వర్గాలకి అవగాహన కల్పించడం స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రాథమిక లక్ష్యం. ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తితో పట్టణ పారిశుధ్యం స్థితిని మెరుగుపరచడానికి, వాటి పౌరులకు ఉత్తమ సేవలను అందించడానికి స్వచ్ఛ సర్వేక్షణ్ నగరాలను ఉత్సాహపరిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులో సాధించిన విజయాలు దిగువ వివరించిన విధంగా ర్యాంకింగ్‌ను మెరుగుపరిచాయి.

ఎ. హైదరాబాదు మహానగర పాలక సంస్థ తన ర్యాంకింగ్‌ను 2017 సంవత్సరంలో 22 నుండి 2022 సంవత్సరంలో 10వ శ్రేణికి మెరుగుపరుచుకుంది.

బి. ఖమ్మం, మహబూబ్‌నగర్ నగరాలు కూడా తమ ర్యాంకులను 2017 సంవత్సరంలో 236, 249ల నుండి 2022 సంవత్సరంలో వరుసగా 156, 109లకు మెరుగుపరచుకున్నాయి.

---

[177] ఎంఏయూడీ (టీ.పీ-ఈ2) శాఖ జీ.ఓ.ఆర్‌టీ.సంఖ్య.223 తేదీ 2019 మార్చి 11

[178] బొల్లారం, చందూరు, హాలియా, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగారం, పీర్జాదిగూడ

2017-18 నుండి 2021-22 వరకు ఆడిట్ కాలానికి తెలంగాణ రాష్ట్రంలో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలు అందుకున్న స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల వివరాలు పట్టిక-7.5లో ఇవ్వడమైంది.

**పట్టిక-7.5: 2017 నుండి 2022 వరకు తెలంగాణలో మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలు**

| సంవత్సరం | భారతదేశంలో పాల్గొన్న నగరాల సంఖ్య | తెలంగాణకు వచ్చిన పురస్కారాల సంఖ్య | పట్టణ స్థానిక సంస్థ పేరు, ర్యాంకు | వ్యాఖ్యలు |
|---|---|---|---|---|
| **2017** | 434 | అందుబాటులో లేదు | హైదరాబాదు (జీహెచ్ఎమ్సీ) - 22 | -- |
| | | | మహబూబ్‌నగర్ -249 | |
| | | | ఖమ్మం -236 | |
| **2018** | 4,230 | 7 | జీహెచ్ఎమ్సీ -27 | 40 లక్షల కంటే ఎక్కువ జనాభాలో ఉత్తమ రాజధాని నగరం |
| | | | ఖమ్మం -302 | |
| | | | మహబూబ్‌నగర్ -161 | |
| | | | పీర్జాదిగూడ | ఆవిష్కరణలు, ఉత్తమ పద్ధతుల కోసం 25,000-50,000 జనాభా విభాగంలో దక్షిణ భారతదేశంలోని ఉత్తమ నగరం |
| **2019** | 4,237 | 8 | హైదరాబాదు (జీహెచ్ఎమ్సీ) -35 | -- |
| | | | ఖమ్మం -261 | |
| | | | మహబూబ్‌నగర్ -180 | |
| | | | పీర్జాదిగూడ | "సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌లో ఉత్తమ నగరం" కోసం 25,000-50,000 జనాభా విభాగంలో దక్షిణ భారతదేశంలోని ఉత్తమ నగరం |
| **2020** | 4,242 | 18 | జీహెచ్ఎమ్సీ - 23 | 40 లక్షల కంటే ఎక్కువ జనాభా విభాగంలో సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌లో ఉత్తమ మెగా సిటీ |
| | | | ఖమ్మం -329 | -- |
| | | | మహబూబ్‌నగర్ -200 | |
| | | | జహీరాబాదు | 50 వేలు - లక్ష జనాభా విభాగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం |
| **2021** | 4,320 | 10 | జీహెచ్ఎమ్సీ - 13 | 40 లక్షల కంటే ఎక్కువ జనాభా విభాగంలో అత్యుత్తమ స్వయం నిర్వహణీయ నగరం |
| | | | ఖమ్మం - 198 | --- |
| | | | మహబూబ్‌నగర్ -189 | |
| **2022** | 4,320 | 4 | జీహెచ్ఎమ్సీ -10 | |
| | | | ఖమ్మం -156 | |
| | | | మహబూబ్‌నగర్ -109 | |
| | | | చందూరు | వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం - దక్షిణ భారతదేశంలో 1వ ర్యాంకు |
| | | | వర్ధన్నపేట | వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం - దక్షిణ భారతదేశంలో 2వ ర్యాంకు |
| | | | పీర్జాదిగూడ | దక్షిణ భారతదేశంలో 25,000-50,000 జనాభా విభాగంలో స్వచ్ఛత లీగ్ పురస్కారం |

మూలం: సీడీఎమ్ఏ సమర్పించిన సమాచారం

## 7.10 సమాచార, విద్య, ప్రసార కార్యకలాపాల అమలు

సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రవర్తనా మార్పు చాలా ముఖ్యమైనది. సమాచారం, విద్య, ప్రసారం (ఐఈసీ) అనేది వ్యక్తులలో, సంఘాలలో ఆపదను-తగ్గించే ప్రవర్తనా మార్పును ప్రోత్సహించడానికి, కొనసాగించడానికి ఒక బహుళస్థాయి సాధనం. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 (నియమం 15 (జెడ్‌జీ)) నిబంధనలు; మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ, మాన్యువల్, 2016 (భాగం-II)లోని సెక్షను 1.4.5.13 ఐఈసీ కార్యకలాపాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ పూర్తి లక్ష్యాలను సాధించడానికి పట్టణ స్థానిక సంస్థలు ప్రజలకు, వ్యర్థాల ఉత్పత్తిదారులకు అవగాహన కల్పించాలి. ఐఈసీ కార్యకలాపాల కింద మునిసిపల్ ఘన

వ్యర్థాల నిర్వహణ సమస్యలు, లక్షిత సభ్యులు, లక్ష్యాన్ని **అనుబంధం-7.1**లో ఇవ్వడమైంది.

ఆడిట్ అడిగిన దానికి సమాధానంగా, ఈ కింది అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని జీహెచ్ఎమ్సీ సమాధానం ఇచ్చింది (2023 మే):

ఏ. పౌరులు, పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రతపై ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు.

బి. గృహ కంపోస్టింగ్‌పై నివాసితుల సంక్షేమ సంఘాలతో సమావేశం.

సి. 'వ్యర్థాలను కాల్చడం ఆపండి, స్వచ్ఛమైన గాలిని పొందండి'- స్వీపర్లు, ఎస్ఏటీ డ్రైవర్లు, పారిశుద్ధ్య క్షేత్ర సహాయకులకు.

డి. 'విభజన చేద్దాం'- పౌరులకు

ఇ. 'వ్యర్థాల తగ్గింపు'- పౌరులకు

అవగాహన కార్యకలాపాలను చూపుతున్న కొన్ని చిత్రాలను **చిత్రపటం సంఖ్య 25(ఏ)**లో చూపడమైంది.

**చిత్రపటం సంఖ్య 25(ఏ), పేరా 7.10**
**జీహెచ్ఎమ్సీ ఐఈసీ కార్యకలాపాలు**




పొడి, తడి వ్యర్థాల విభజనను ప్రోత్సహించే జీహెచ్ఎమ్సీ కుడ్య చిత్రం (జీహెచ్ఎమ్సీ అందించినది)




జీహెచ్ఎంసీ -వ్యర్థాల విభజనపై అవగాహన కల్పించే కరపత్రం (జీహెచ్ఎమ్సీ అందించినది)

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 పట్టణ స్థానిక సంస్థలలో:** కరపత్రాలు, బ్యానర్లు, స్టిక్కర్లు, కుడ్య చిత్రాలు, సామూహిక ప్రసారం మొదలైన వాటి ద్వారా ఐఈసీ కార్యకలాపాలను నిర్వహించినట్లు యూఎల్‌బీలు తెలిపాయి. 14 పట్టణ స్థానిక సంస్థలలో, ఐఈసీ కార్యకలాపాల నిర్వహణకు సంబంధించిన పత్రాలను రుజువుగా కింద పేర్కొన్న విధంగా ఐదు పట్టణ స్థానిక సంస్థలు అందించాయి:

- బొల్లారం పట్టణ స్థానిక సంస్థ, స్వచ్ఛ సర్వేక్షణ్ 2022లో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ఐఈసీ ప్రచారాలను నిర్వహించింది.
- చందూరు పట్టణ స్థానిక సంస్థ - పొడి, తడి వ్యర్థాల విభజనను ప్రోత్సహించే కుడ్య చిత్రం (**చిత్రపటం సంఖ్య 25 (బీ)**).
- ఖమ్మం పట్టణ స్థానిక సంస్థ – పొడి, తడి చెత్త విభజనపై అవగాహన కల్పిస్తూ గృహాలు, సంస్థలకు కరపత్రాల పంపిణీ (**చిత్రపటం సంఖ్య 25 (సీ)**).
- మూలం వద్ద విభజనపై ఐఈసీ ప్రచారాలను ఖానాపూర్ పట్టణ స్థానిక సంస్థ నిర్వహించింది.
- మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థ - వివిధ డబ్బాలలో పొడి, తడి, ప్రమాదకర వ్యర్థాలను మూలం వద్ద వేరుచేయడం ప్రాముఖ్యతను ప్రచారం చేసే కరపత్రం (**చిత్రపటం సంఖ్య 25 (డీ)**).

అంతేకాక, ఖమ్మం పట్టణ స్థానిక సంస్థ (i) సోషల్ మీడియా-ట్విట్టర్ ద్వారా (**చిత్రపటం సంఖ్య 25 (ఈ)**), (ii) వీధుల్లో,

(iii) మహిళా సమూహాలలో, (iv) వీధుల్లో రంగోలి ద్వారా (చిత్రపటం సంఖ్య 25 (ఎఫ్)), (v) సమావేశాలలో, స్వచ్ఛ సర్వేక్షణ్ కింద పొడి, తడి, గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాల విభజనపై నిర్వహించిన అవగాహన ప్రచారానికి సంబంధించి రుజువుగా పత్రాలను కూడా అందించింది.

అయితే, మూలం వద్ద విభజన, గృహాల కవరేజి, మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ, తరలింపు, డంపు స్థలాలలో మునిసిపల్ ఘన వ్యర్థాల పారబోతలో లోపాలు ఉన్నాయని ఆడిట్ గమనించింది. అందువల్ల, పట్టణ స్థానిక సంస్థలు ఎక్కువ ఐఈసీ కార్యకలాపాలను సమర్థవంతమైన రీతిలో నిర్వహించాల్సిన అవసరం ఉంది.

**చిత్రపటాలు: పేరా 7.10/ మచ్చుకు తనిఖీ చేసిన ఇతర పట్టణ స్థానిక సంస్థల ఐఈసీ కార్యకలాపాలు**






చిత్రపటం సంఖ్య 25(బి): పొడి, తడి వ్యర్థాల విభజనను ప్రోత్సహించే చందూరు పట్టణ స్థానిక సంస్థ-కుడ్య చిత్రం (ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ తేది 2023 జనవరి 11)






చిత్రపటం సంఖ్య 25(సి): ఖమ్మం పట్టణ స్థానిక సంస్థ - పొడి, తడి చెత్త విభజనపై అవగాహన కల్పించే కరపత్రాల పంపిణీ (తేదీ 2021 డిసెంబరు 11)

మూలం: ఖమ్మం పట్టణ స్థానిక సంస్థ అందించింది

చిత్రపటాలు: పేరా 7.10/ మచ్చుకు తనిఖీ చేసిన ఇతర పట్టణ స్థానిక సంస్థల ఐఈసీ కార్యకలాపాలు




చిత్రపటం సంఖ్య 25(డీ): పొడి, తడి చెత్త విభజన ప్రాముఖ్యతను ప్రచారం చేసే కరపత్రం
మూలం: మహబూబ్‌నగర్ పట్టణ స్థానిక సంస్థ అందించింది




చిత్రపటం సంఖ్య 25(ఈ): సోషల్ మీడియా-ట్విట్టర్ ద్వారా ఎమ్ఎస్‌డబ్ల్యూ అవగాహన కార్యక్రమం (తేది 2022 డిసెంబరు 03)
మూలం: ఖమ్మం పట్టణ స్థానిక సంస్థ అందించింది







చిత్రపటం సంఖ్య 25(ఎఫ్)
ఖమ్మం పట్టణ స్థానిక సంస్థ - రంగోలి కళ ద్వారా ఎమ్ఎస్‌డబ్ల్యూ అవగాహన కార్యక్రమం (తేది 2021 జనవరి 13)
మూలం: ఖమ్మం పట్టణ స్థానిక సంస్థ అందించింది

## 7.11 సారాంశం

రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలుపై తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణలో అలసత్వం, ప్రభావవంతంగా లేదని సూచిస్తోంది. నియమాలలో నిర్దేశించిన ప్రమాణాలలో సూచించిన పరామితుల అమలుకు సంబంధించి జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలో పర్యవేక్షణ కూడా లేదు. ఆడిట్ కాలానికి ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల పనితీరును సమీక్షించడానికి మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో వార్డు స్థాయి కమిటీలను ఏర్పాటు చేయలేదు. మచ్చుకు తనిఖీ చేసిన పట్టణ స్థానిక సంస్థలలో ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం ప్రత్యేకమైన పర్యవేక్షణ, మూల్యాంకన బృందాన్ని ఏర్పాటు చేయలేదు.

## 7.12 సిఫార్సులు

**(i)** *రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016 అమలును పర్యవేక్షించేలా, ఘన వ్యర్థాలను నీటి వనరులలో పారవేసే పట్టణ స్థానిక సంస్థలపై చర్యలను తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిని ఆదేశించాలి.*

**(ii)** *ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాల పనితీరును సమీక్షించడం కోసం వార్డు స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం, ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి అన్ని పట్టణ స్థానిక సంస్థలలో అంకితమైన పర్యవేక్షణ, మూల్యాంకన బృందం ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థలను ఆదేశించాలి.*

# విభాగం-III

# నియమాల పాటింపుపై ఆడిట్ పేరాలు

## మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి శాఖ

## 1.1 పర్యావరణ ప్రభావ రుసుమును తప్పుగా విధించడం - ₹2.29 కోట్లు

**పర్యావరణ ప్రభావ రుసుము విధింపుపై ప్రభుత్వ ఉత్తర్వులను పాటించడంలో హైదరాబాదు మహానగర పాలక సంస్థ విఫలమైంది, ఫలితంగా ప్రభుత్వం ₹2.29 కోట్ల ఆదాయం కోల్పోయింది.**

2015 జూన్‌లో, సమర్థాధికారి అనగా, స్థానిక సంస్థలు ఆమోదించిన ప్రణాళిక ప్రకారం, 10,000 చదరపు అడుగుల (చ.అ.) కంటే ఎక్కువ నిర్మాణ విస్తీర్ణం కలిగిన భవనాలపై పర్యావరణ ప్రభావ రుసుమును (ఈఐఎఫ్) విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు[179] జారీ చేసింది. భవనం లేదా నిర్మాణ సామగ్రిపై సీనరేజ్ ఛార్జీలకు బదులుగా ఈ రుసుమును విధించడం జరుగుతుంది. భవన నిర్మాణ ప్రణాళికలను మంజూరు చేసేటప్పుడు చదరపు అడుగుకు ₹3 చొప్పున వసూలు చేసి ఖజానాలో[180] జమచేయాలి. 2016 ఫిబ్రవరిలో, పార్కింగ్, ఇతర అనుబంధ సేవల కోసం ఉద్దేశించిన ప్రాంతంతో సహా మొత్తం నిర్మాణ విస్తీర్ణంకు పర్యావరణ ప్రభావ రుసుమును చెల్లించవలసి ఉంటుందని స్పష్టం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు[181] జారీ చేసింది. ఇందులో కాలినడక దారులు ఉన్నాయి.

హైదరాబాదు మహానగర పాలక సంస్థలోని (జీహెచ్ఎమ్‌సీ) ఎల్‌బీ నగర్ జోనల్ కమీషనరు కార్యాలయంలో రికార్డుల మచ్చుకు తనిఖీ సమయంలో, 133 కేసుల్లో ₹0.45 కోట్ల మేర పర్యావరణ ప్రభావ రుసుమును విధించలేదని, 156 కేసుల్లో ₹0.17 కోట్ల మేర పర్యావరణ ప్రభావ రుసుమును తక్కువగా విధించినట్లుగా ఆడిట్‌లో గమనించడమైంది (2019 సెప్టెంబరు). పర్యావరణ ప్రభావ రుసుమును గణించేటప్పుడు, ప్రధానంగా పార్కింగ్, సెల్లార్‌లకు సంబంధించి నిర్మాణ స్థలాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల పర్యావరణ ప్రభావ రుసుమును విధించకపోవడం/తక్కువగా విధించడం జరిగింది.

అభివృద్ధి అనుమతి నిర్వహణ వ్యవస్థ (డీపీఎమ్ఎస్) పోర్టల్[182] ద్వారా జీహెచ్ఎమ్‌సీలోని మొత్తం ఆరు జోన్‌లలో[183] 2016-17 నుండి 2021-22 మధ్య కాలంలో భవన నిర్మాణ అనుమతి మంజూరైన కేసులను విశ్లేషించడమైంది. ఈ కాలంలో మంజూరైన 6,175 కొత్త భవన నిర్మాణ అనుమతులలో, 10,000 చదరపు అడుగుల కంటే ఎక్కువ నిర్మాణ విస్తీర్ణం కలిగిన 4,632 కేసులను క్రమబద్ధీకరించడం జరిగింది. పట్టిక-1.1లో వివరించిన విధంగా, 1,052 కేసులలో (22.71 శాతం) పర్యావరణ ప్రభావ రుసుము ₹2.29 కోట్లు విధించలేదని/తక్కువగా విధించారని[184] ఆడిట్‌లో గమనించడమైనది.

---

[179] పరిశ్రమలు, వాణిజ్యం (గనులు. I) శాఖ జీ.ఓ.ఎంఎస్.నెం.34, తేదీ 2015 జూన్ 17

[180] పద్దు 0853-నాన్-ఫెర్రస్ మైనింగ్, మెటలర్జికల్ ఇండస్ట్రీ, 102-మినరల్ రాయితీలు, ఫీజు, అద్దె, రాయల్టీలు మొదలైనవి, ఎస్‌హెచ్ (03)-పర్యావరణ ప్రభావ రుసుముపై రాయల్టీ

[181] పరిశ్రమలు, వాణిజ్యం (గనులు. I) శాఖ జీ.ఓ.ఎంఎస్.నెం.8 తేదీ 2016 ఫిబ్రవరి 24

[182] పోర్టల్‌లో పీడీఎఫ్‌లో సంవత్సరాల వారీగా, జోన్‌ల వారీగా భవనాల అనుమతులు-మంజూరైన కేసులు ఉన్నాయి

[183] చార్మినారు, ఖైరతాబాదు, కూకట్‌పల్లి, ఎల్‌బీ నగర్, సికింద్రాబాదు, శేరిలింగంపల్లి

[184] విధించనివి: ₹1.77 కోట్లు (503 కేసులు), తక్కువగా విధించినవి: ₹0.52 కోట్లు (549 కేసులు)

పట్టిక-1.1: 2016-17 నుండి 2021-22 వరకు జీహెచ్ఎంసీ పర్యావరణ ప్రభావ రుసుమును విధించకపోవడం / తక్కువగా విధించడానికి సంబంధించిన వివరాలు

| సంవత్సరం | భవన నిర్మాణ అనుమతులు జారీ చేసిన సంఖ్య | తనిఖీ చేసిన కేసుల సంఖ్య | నిర్మాణ విస్తీర్ణం 10,000 చదరపు అడుగుల కంటే ఎక్కువగా ఉన్న భవనాల సంఖ్య | ఈఐఎఫ్ విధించకపోవడం | | ఈఐఎఫ్ తక్కువగా విధించడం | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | కేసుల సంఖ్య | మొత్తం (₹) | కేసుల సంఖ్య | మొత్తం (₹) |
| **2016-17** | 493 | 493 | 341 | 234 | 83,66,399 | 32 | 2,30,809 |
| **2017-18** | 1,217 | 1,217 | 969 | 136 | 47,53,335 | 131 | 16,66,786 |
| **2018-19** | 1,516 | 1,516 | 1176 | 47 | 15,64,732 | 192 | 14,87,680 |
| **2019-20** | 1,235 | 1,235 | 965 | 77 | 27,12,433 | 149 | 13,69,879 |
| **2020-21** | 1,316 | 1,316 | 905 | 6 | 2,00,170 | 38 | 3,76,852 |
| **2021-22** | 398 | 398 | 276 | 3 | 96,032 | 7 | 48,790 |
| **మొత్తం** | **6,175** | **6,175** | **4,632** | **503** | **1,76,93,101** | **549** | **51,80,796** |

మూలం: జీహెచ్ఎంసీ అందించిన సమాచారం

జోనల్ కమిషనర్, ఎల్‌బీ నగర్ కేసులకు సంబంధించి, తెలంగాణ భవన నిర్మాణ నియమాలు 2012[185]లోని నియమం 19 (సి) ప్రకారం, ఏ అంతస్తులోనైనా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు ఎటువంటి రుసుము విధించడం జరుగదని హైదరాబాదు మహానగర పాలక సంస్థ తెలిపింది (2023 ఫిబ్రవరి). అయితే, పార్కింగ్ స్థలాల కోసం ఉద్దేశించిన ప్రాంతంతో సహా మొత్తం నిర్మాణ ప్రాంతంపై పర్యావరణ ప్రభావ రుసుము విధింపుకు సంబంధించి 2016 ఫిబ్రవరిలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఫలితంగా భవన నిర్మాణ నియమాలు 2012లో అవసరమైన సవరణ ఉత్తర్వులు జారీ చేయలేదని పేర్కొన్నారు.

నిర్మాణ ప్రాంతం 10,000 చదరపు అడుగుల కంటే ఎక్కువ కలిగి క్రమబద్ధీకరించిన 4,632 భవన నిర్మాణ అనుమతి మంజూరి కేసులకుగాను, 3,580 కేసుల్లో 2016 ఫిబ్రవరిలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా, పార్కింగ్ ప్రాంతంతో సహా మొత్తం నిర్మాణ ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకుని పర్యావరణ ప్రభావ రుసుము సరిగ్గానే సేకరణ జరిగిందని ఆడిట్‌లో గమనించడమైంది. కావున, జీహెచ్ఎంసీ ఇచ్చిన సమాధానం ఆమోదయోగ్యం కాదు. అయితే, 1,052 కేసుల్లో పర్యావరణ ప్రభావ రుసుమును సరిగ్గా సేకరించలేదు.

ఈ విధంగా, పార్కింగ్ ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకోకుండా పర్యావరణ ప్రభావ రుసుమును తప్పుగా లెక్కించడం, ప్రభుత్వ ఉత్తర్వుల ఉల్లంఘనే కాకుండా ప్రభుత్వం ₹2.29 కోట్ల ఆదాయాన్ని కోల్పోవడానికి దారితీసింది.

ఆదాయ నష్టాన్ని పూడ్చుకోవడానికి కింది దిద్దుబాటు చర్యలను ప్రారంభిస్తామని హైదరాబాదు మహానగర పాలక సంస్థ, తెలంగాణ ప్రభుత్వ ఎమ్ఏయూడీ శాఖ ప్రత్యేక కార్యదర్శికి తెలిపారు (2023 జూన్):

ఎ. జీహెచ్ఎంసీలోని సంబంధిత జోన్‌లకు ఆడిట్‌లో లేవనెత్తిన అన్ని కేసులను పరిశీలించవలసినదిగా సూచనలు ఇవ్వడం జరిగింది. పర్యావరణ ప్రభావ రుసుమును విధించని/తక్కువగా విధించిన కేసులు ఏవైనా ఉంటే, అలాంటి సందర్భాలలో దరఖాస్తుదారులకు / భవన యజమానులకు ప్రత్యేక నోటీసులు జారీ చేసి, తక్కువగా విధించిన రుసుమును వసూలు చేయడం జరుగుతుందని తెలిపింది.

బి. పై అన్ని కేసులలో పర్యావరణ ప్రభావ రుసుమును జమ చేయడాన్ని జోనల్ సిటీ ప్లానర్‌లు పర్యవేక్షించాలి, నిర్ధారించుకోవాలి.

సి. భవన నిర్మాణ అనుమతి చార్జీలను లెక్కించేటప్పుడు అధికారులు, సిబ్బంది అందరూ పర్యావరణ ప్రభావ రుసుము విధింపును సరిచూసుకోవాలి.

ఆడిట్ పరిశీలనకు (2023 మే) 2024 మార్చి నాటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి సమాధానం అందలేదు.

[185] మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి శాఖ జీ.ఓ.ఎంఎస్.నెం.168, తేది 2012 ఏప్రిల్ 07

## 1.2 లైబ్రరీ సెస్సును తక్కువగా వసూలు చేయడం/తక్కువగా జమ చేయడం

**రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు ₹324.96 కోట్ల మేర లైబ్రరీ సెస్సును తక్కువగా వసూలు చేయడం / తక్కువగా జమ చేయడం వలన తెలంగాణ ప్రజా గ్రంథాలయాల చట్టం, 1960 నిబంధనల ఉల్లంఘన జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థలకు నిధులు సమకూర్చాలనే శాసనం తాలూకు ఉద్దేశం నెరవేరలేదు.**

ప్రతి జిల్లా గ్రంథాలయ సంస్థ (జెడ్‌జీఎస్) తన పరిధిలో, ఆస్తిపన్ను లేదా ఇంటి పన్నుపై సర్‌చార్జి రూపంలో లైబ్రరీ సెస్సును విధించడానికి తెలంగాణ ప్రజా గ్రంథాలయాల చట్టం, 1960 (1960లోని చట్టం సంఖ్య VIII)[186] లోని సెక్షన్ 20(1) అధికారం కల్పిస్తోంది. ఆస్తిపన్ను లేదా ఇంటిపన్ను విధించడానికి అనుమతించిన చట్టాల కింద, సంబంధిత ప్రాంతంలో వసూలు చేసిన ఆస్తిపన్ను లేదా ఇంటిపన్నులో ప్రతి రూపాయికి ఎనిమిది పైసలకు మించకుండా, ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి తీసుకుని లైబ్రరీ సెస్సును విధించడం జరుగుతుంది. ఉప-సెక్షన్ 20(2) ప్రకారం, సంబంధిత నగరపాలక సంస్థ లేదా పురపాలిక లేదా గ్రామ పంచాయితీ లేదా ఆస్తిపన్ను వసూలు చేయడానికి అధికారం, పరిధి కలిగిన ఏదైనా ఇతర స్థానిక సంస్థ ద్వారా లైబ్రరీ సెస్సును వసూలు చేయడం జరుగుతుంది. చట్టంలోని సెక్షన్ 20(3) ప్రకారం, ఈ స్థానిక సంస్థలు వసూలు చేసిన లైబ్రరీ సెస్సు మొత్తాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించాలి.

ఆస్తి పన్నుపై ఎనిమిది శాతం చొప్పున లైబ్రరీ సెస్సును వసూలు చేయాలని, రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, పురపాలికల (పట్టణ స్థానిక సంస్థలు) కమీషనరులకు, తెలంగాణ పురపాలక పరిపాలన సంచాలకులు *2016* జూన్‌లో ఆదేశాలు జారీ చేశారు. లైబ్రరీ సెస్సుగా వసూలు చేసిన మొత్తం నుండి 15 శాతం వారి ఖజానా వ్యక్తిగత డిపాజిటు ఖాతాలో ఉంచుకోవాలి. మిగిలిన 85 శాతం మొత్తాన్ని, ప్రజలకు లైబ్రరీ సేవలను అందించడానికి, ప్రతి నెల ఆఖరున క్రమం తప్పకుండా జిల్లా గ్రంథాలయ సంస్థ పద్దుకు లైబ్రరీ సెస్సుగా జమ చేయాలి.

2021 సెప్టెంబరు నుండి 2022 సెప్టెంబరు మధ్యకాలంలో మూడు నగరపాలక సంస్థల[187] రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, నగరపాలక సంస్థలు వసూలు చేసిన ₹6.37 కోట్ల మేర లైబ్రరీ సెస్సును జిల్లా గ్రంథాలయ సంస్థలకు జమ చేయని సందర్భాలను ఆడిట్‌లో గమనించడమైంది. అంతేకాక, 2017-18 నుండి 2021-22 వరకు రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన లైబ్రరీ సెస్సు జమ వివరాలను, హైదరాబాదు మహానగర పాలక సంస్థ కమీషనరు నుండి, పురపాలక పరిపాలన సంచాలకుల నుండి ఆడిట్ సేకరించింది.

2017-18 నుండి 2021-22 మధ్యకాలంలో, రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో లైబ్రరీ సెస్సు వసూళ్లు, జమల స్థితిని పట్టిక-1.2 లో ఇవ్వడమైంది (సంవత్సరాల-వారీ వివరాలను **అనుబంధం**-1.1, 1.2లో ఇవ్వడమైంది).

[186] 2014 జూన్ 02న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాల చట్టం, 1960ని జీఓ.ఎమ్ఎస్.సంఖ్య.45, న్యాయ (ఎఫ్) తేది 2016 జూన్ 01 ద్వారా న్యాయ శాఖ నోటిఫై చేసిన తెలంగాణ చట్టాల అనుసరణ ఉత్తర్వులు, 2016 ప్రకారం తెలంగాణ రాష్ట్రం స్వీకరించడమైంది.

[187] (i) ఖమ్మం నగర పాలక సంస్థ (₹2.55 కోట్లు), (ii) పీర్జాదిగూడ నగర పాలక సంస్థ (₹1.56 కోట్లు), (iii) వరంగల్ మహానగర పాలక సంస్థ (₹2.26 కోట్లు)

పట్టిక-1.2: 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో రాష్ట్రంలో లైబ్రరీ సెస్సు వసూళ్లు, జమల స్థితి

(₹ కోట్లలో)

| పట్టణ స్థానిక సంస్థ | వసూలు చేసిన ఆస్తి పన్ను | లైబ్రరీ సెస్సు వసూలు | | | వాస్తవంగా వసూలు చేసిన లైబ్రరీ సెస్సు నుండి జిల్లా గ్రంథాలయ సంస్థలకు జమ చేసిన లైబ్రరీ సెస్సు | | | తక్కువగా వసూలు చేసిన లైబ్రరీ సెస్సుపై జిల్లా గ్రంథాలయ సంస్థకి జమ చేయాల్సిన లైబ్రరీ సెస్సు (నిలువుగడి 5 లో 85 శాతం) | తక్కువగా వసూలు చేసిన/జమ చేసిన మొత్తం (నిలువుగడి 8ని నిలువుగడి 9తో కూడగా) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వసూలు చేయవలసినది (నిలువుగడి 2లో 8 శాతం) | వాస్తవంగా వసూలు చేసినది | తక్కువగా వసూలు చేసినది (నిలువుగడి 3 నుండి నిలువుగడి 4 తీసివేయగా) | జమ చేయవలసినది (నిలువుగడి 4లో 85 శాతం ) | వాస్తవంగా జమ చేసినది | తక్కువగా జమచేసినది (నిలువుగడి 6 నుండి నిలువుగడి 7 తీసివేయగా) | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| జీహెచ్ఎమ్‌సీ | 4,349.38 | 347.94 | 321.51 | 26.43 | 273.29 | 20.12 | 253.17 | 22.47 | 275.64 |
| ఇతర 141 యూఎల్‌బీలు | 2,298.68 | 183.89 | 183.89 | 0 | 156.30 | 106.98 | 49.32 | 0 | 49.32 |
| మొత్తం | 6,648.06 | 531.83 | 505.40 | 26.43 | 429.59 | 127.10 | 302.49 | 22.47 | 324.96 |

మూలం: హైదరాబాదు మహానగర పాలక సంస్థ కమీషనరు, పురపాలక పరిపాలన కమీషనరు, సంచాలకులు ఇచ్చిన సమాచారం

2017-2022 ఐదేళ్ల కాలంలో, జీహెచ్ఎమ్‌సీలో వసూలు చేయాల్సిన ₹347.94 కోట్ల లైబ్రరీ సెస్సుకు గాను, ₹26.43 కోట్లు (8 శాతం) తక్కువగా వసూలు అయిందని ఆడిట్‌లో గమనించడమైంది. అంతేకాక, జీహెచ్ఎమ్‌సీలో వసూలు చేసిన ₹321.51 కోట్ల లైబ్రరీ సెస్సు నుండి, తప్పనిసరిగా జమ చేయాల్సిన ₹273.29 కోట్లకు (85 శాతం) గాను, జిల్లా గ్రంథాలయ సంస్థలకు జమచేసినది కేవలం ₹20.12 కోట్లు (7 శాతం) మాత్రమే.

141 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి తప్పనిసరిగా జమ చేయాల్సిన ₹156.30 కోట్ల లైబ్రరీ సెస్సుకు గాను, ₹49.32 కోట్లు (32 శాతం) తక్కువగా జమ చేయడం జరిగింది. 2017-22 కాలానికి తక్కువగా జమ చేసిన/ తక్కువగా వసూలు చేసిన మొత్తం లైబ్రరీ సెస్సు ₹324.96 కోట్లు.

ఈ విధంగా, ₹22.47 కోట్ల లైబ్రరీ సెస్సు వసూలులో జీహెచ్ఎమ్‌సీ విఫలమైంది. జీహెచ్ఎమ్‌సీ, ఇతర 141 పట్టణ స్థానిక సంస్థలు మొత్తం లైబ్రరీ సెస్సు ₹302.49 కోట్లు[188] తక్కువగా జమ చేసాయి. ఫలితంగా, పట్టణ స్థానిక సంస్థలు చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించాయి. అందువల్ల, ప్రజలకు లైబ్రరీ సేవలను అందించడానికి జిల్లా గ్రంథాలయ సంస్థలకు తగినంతగా నిధులు సమకూర్చాలనే శాసనం తాలూకు ఉద్దేశం నెరవేరలేదు.

లైబ్రరీ సెస్సు బకాయిలను సంబంధిత జిల్లా గ్రంథాలయ సంస్థలకు తక్షణమే జమ చేయాలనీ, ఇకపై లైబ్రరీ సెస్సును క్రమం తప్పకుండా చెల్లించాలనీ, రాష్ట్రంలోని 141 పట్టణ స్థానిక సంస్థలకు (జీహెచ్ఎమ్‌సీ మినహా) పురపాలక పరిపాలన సంచాలకులు 2023 మేలో ఆదేశాలు జారీ చేసారని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది (2023 ఆగస్టు).

అంతేకాక, లైబ్రరీ సెస్సును విడిగా చూపి మదింపు చేసి, వార్షిక డిమాండులో చేర్చిన జీహెచ్ఎమ్‌సీలోని 14,09,501 ఆస్తుల నుండి 2022 మార్చి 31 నాటికి లైబ్రరీ సెస్సు వసూలు చేయడంమైందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2023 ఆగస్టు). 2009కి ముందు మదింపు చేసిన ఆస్తుల విషయంలో, లైబ్రరీ సెస్సును విడిగా చూపడం, వాటిని వార్షిక డిమాండులో కలపడం జరగలేదనీ, అందువలన లైబ్రరీ సెస్సును వసూలు చేయలేదనీ తెలిపింది.

[188] జీహెచ్ఎమ్‌సీ: ₹253.17 కోట్లు, 141 పట్టణ స్థానిక సంస్థలు: ₹49.32 కోట్లు

లైబ్రరీ సెస్సును విడిగా చూపకుండా 2009కి ముందు మదింపు చేసిన ఆస్తుల సంఖ్యను 2023 సెప్టెంబరు నాటికి ఆడిట్‌కు సమర్పించలేదు.

మదింపు చేసిన ఆస్తులన్నింటిపై తప్పనిసరిగా లైబ్రరీ సెస్సుని విధించి, వసూలు చేయడానికీ, ప్రజలకు సమర్థవంతమైన లైబ్రరీ సేవలను అందించడం కోసం లైబ్రరీ సెస్సును జిల్లా గ్రంథాలయ సంస్థలకు సకాలంలో జమ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.



హైదరాబాదు
తేదీ **25 FEB 2025**

(పి. మాధవి)
ప్రధాన మహాగణకాధికారి (తనిఖీ)
తెలంగాణ

ధ్రువీకరించడమైంది



కొత్త ఢిల్లీ
తేదీ **27 FEB 2025**

(కె. సంజయ్ మూర్తి)
భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

# అనుబంధాలు

## విభాగం II – ఆడిట్ సమీక్ష

### అనుబంధం-1.1
(పేరా 1.8.1 పేజీ 31)

హైదరాబాదు మహానగర పాలక సంస్థలోని ఆరు జోన్లలోని 30 సర్కిళ్లను చూపుతున్న నివేదిక

| క్రమ సంఖ్య | సర్కిల్ సంఖ్య | సర్కిల్ పేరు | జోన్ పేరు |
|---|---|---|---|
| 1. | సర్కిల్ – 1 | కాప్రా | ఎల్‌బీ నగర్ |
| 2. | సర్కిల్ – 2 | ఉప్పల్ | ఎల్‌బీ నగర్ |
| 3. | సర్కిల్ – 3 | హయత్‌నగర్ | ఎల్‌బీ నగర్ |
| 4. | సర్కిల్ – 4 | ఎల్‌బీ నగర్ జోన్ | ఎల్‌బీ నగర్ |
| 5. | సర్కిల్ – 5 | సరూర్‌నగర్ | ఎల్‌బీ నగర్ |
| 6. | సర్కిల్ – 6 | మలక్‌పేట | చార్మినార్ |
| 7. | సర్కిల్ – 7 | సంతోష్‌నగర్ | చార్మినార్ |
| 8. | సర్కిల్ – 8 | చాంద్రాయణగుట్ట | చార్మినార్ |
| 9. | సర్కిల్ – 9 | చార్మినార్ | చార్మినార్ |
| 10. | సర్కిల్ – 10 | ఫలక్‌నుమా | చార్మినార్ |
| 11. | సర్కిల్ – 11 | రాజేంద్ర నగర్ | చార్మినార్ |
| 12. | సర్కిల్ – 12 | మెహిదీపట్నం | ఖైరతాబాద్ |
| 13. | సర్కిల్ – 13 | కార్వాన్ | ఖైరతాబాద్ |
| 14. | సర్కిల్ – 14 | గోషామహల్ | ఖైరతాబాద్ |
| 15. | సర్కిల్ – 15 | ముషీరాబాద్ | సికింద్రాబాద్ |
| 16. | సర్కిల్ – 16 | అంబర్‌పేట | సికింద్రాబాద్ |
| 17. | సర్కిల్ – 17 | ఖైరతాబాద్ | ఖైరతాబాద్ |
| 18. | సర్కిల్ – 18 | జూబ్లీ హిల్స్ | ఖైరతాబాద్ |
| 19. | సర్కిల్ – 19 | యూసుఫ్‌గూడ | శేరిలింగంపల్లి |
| 20. | సర్కిల్ – 20 | శేరిలింగంపల్లి | శేరిలింగంపల్లి |
| 21. | సర్కిల్ - 21 | చందానగర్ | శేరిలింగంపల్లి |
| 22. | సర్కిల్ – 22 | ఆర్‌సి పురం, పటాన్‌చెరువు | శేరిలింగంపల్లి |
| 23. | సర్కిల్ – 23 | మూసాపేట | కూకట్‌పల్లి |
| 24. | సర్కిల్ – 24 | కూకట్‌పల్లి | కూకట్‌పల్లి |
| 25. | సర్కిల్ – 25 | కుత్బుల్లాపూర్ | కూకట్‌పల్లి |
| 26. | సర్కిల్ – 26 | గాజులరామారం | కూకట్‌పల్లి |
| 27. | సర్కిల్ – 27 | అల్వాల్ | కూకట్‌పల్లి |
| 28. | సర్కిల్ – 28 | మల్కాజిగిరి | సికింద్రాబాద్ |
| 29. | సర్కిల్ - 29 | సికింద్రాబాద్ | సికింద్రాబాద్ |
| 30. | సర్కిల్ – 30 | బేగంపేట | సికింద్రాబాద్ |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

అనుబంధం-2.1

(పేరా 2.2, పేజీ 37)

మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఆడిట్ కాలానికి (2017-18 నుండి 2021-22 వరకు) అంచనా వేసిన, ఉత్పత్తయిన, వేరు చేసిన, ప్రాసెస్ చేసిన, నిర్మూలించిన వాస్తవ మునిసిపల్ ఘన వ్యర్థాల వివరాలు

(ఎమ్ఎస్‌డబ్ల్యూ గణాంకాలు ఎమ్‌టీలలో)

| క్రమ సంఖ్య | యూఎల్‌బీ పేరు | ఉత్పత్తయిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | సేకరించని ఎమ్ఎస్‌డ బ్ల్యూ | వేరు చేసిన/ ప్రాసెస్ చేసిన ఎమ్ఎస్‌డ బ్ల్యూ | ప్రాసెస్ చేయకుండా డంపు స్థలంలో పారబోసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూలో ప్రాసెస్ చేయకుండా నిర్మూలించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ శాతం | సంబంధిత యూఎల్‌బీల డంపు స్థలాలలో వ్యర్థాల ప్రాసెసింగ్ సదుపాయాలపై జేపీవీ పరిశీలనలు |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4=(2-3) | 5 | 6=(3-5) | 7=(6/3)*100 | 8 |
| 1. | బొల్లారం | 17,520 | 17,520 | 0 | 8,031 | 9,489 | *54* | డీఆర్‌సీసీ ఉన్నది, కానీ అగ్ని ప్రమాదం కారణంగా పని చేయడం లేదు. కంపోస్టింగ్ సదుపాయం లేదు. |
| 2. | చందూరు | 8,834 | 8,631 | 203 | 8,184 | 447 | *5* | డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ సదపాయం లేదు. |
| 3. | హాలియా | 7,210 | 7,170 | 40 | 6,720 | 450 | *6* | కంపోస్టింగ్ సౌకర్యం లేదు, డీఆర్‌సీసీ నిర్మాణంలో ఉన్నది. |
| 4. | కల్వకుర్తి | 20,100 | 20,000 | 100 | 12,200 | 7,800 | *39* | డీఆర్‌సీసీ ఉన్నది, కంపోస్టింగ్ సదుపాయం లేదు. |
| 5. | ఖమ్మం | 2,51,700 | 2,23,842 | 27,858 | 23,871 | 1,99,971 | *89* | డీఆర్‌సీసీ ఉన్నది, కంపోస్టింగ్ సదుపాయం ఉపయోగంలో లేదు. |
| 6. | ఖానాపూర్ | 14,350 | 14,350 | 0 | 11,300 | 3,050 | *21* | డీఆర్‌సీసీ ఉన్నది, కంపోస్టింగ్ సదుపాయం నిర్మాణంలో ఉన్నది. |
| 7. | కొత్తగూడెం | 48,960 | 48,960 | 0 | 39,600 | 9,360 | *19* | డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ సదుపాయం ఉన్నాయి. |
| 8. | మహబూబ్-నగర్ | 1,59,120 | 1,55,520 | 3,600 | 39,600 | 1,15,920 | *75* | డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ సదుపాయం ఉన్నాయి. |
| 9. | మంచిర్యాల | 70,445 | 70,445 | 0 | 60,210 | 10,235 | *15* | డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ సదుపాయం ఉన్నవి. |
| 10. | నాగారం | 24,929 | 24,929 | 0 | 14,895 | 10,034 | *40* | డీఆర్‌సీసీ ఉన్నది. కంపోస్టింగ్ సదుపాయం లేదు. |
| 11. | పీర్జాదిగూడ | 58,400 | 58,400 | 0 | 28,725 | 29,675 | *51* | డీఆర్‌సీసీ ఉన్నది. యమ్ఎస్‌డబ్ల్యూ కోసం కంపోస్టింగ్ సదుపాయం లేదు. |
| 12. | వర్ధన్నపేట | 32,688 | 20,750 | 11,938 | 20,750 | 0 | *0* | డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ సదుపాయం లేవు. |
| 13. | ఎల్లారెడ్డి | 4,549 | 4,549 | 0 | 3,623 | 926 | *20* | డీఆర్‌సీసీ ఉపయోగంలో లేదు. కంపోస్టింగ్ సదుపాయం లేదు. |
| 14. | జహీరాబాదు | 79,920 | 79,920 | 0 | 95 | 79,825 | *99* | డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ సదుపాయం ఉన్నాయి. |
| మొత్తం | | 7,98,725 | 7,54,986 | 43,739 | 2,77,804 | 4,77,182 | *63* | |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

అనుబంధం-2.2

(పేరా 2.6.1, పేజీ 41)

**జీహెచ్ఎమ్‌సీ రూపొందించిన డీపీఆర్‌లో 2011 నుండి 2041 సంవత్సరాలకు జనాభా అంచనా, ఎమ్ఎస్ డబ్ల్యూను అంచనా వేసిన గణాంకాల వివరాలు**

| సంవత్సరము | డీపీఆర్‌లోని పట్టిక-1.9 ప్రకారం జనాభా అంచనా | డీపీఆర్‌లోని పట్టిక-1.9 ప్రకారం ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (టన్నులు/రోజు) |
|---|---|---|
| **2011** | 83,89,068 | 4,400 |
| **2016** | 90,14,472 | 5,085 |
| **2021** | 1,03,05,480 | 6,263 |
| **2026** | 1,10,15,852 | 7,320 |
| **2031** | 1,20,11,547 | 8,598 |
| **2036** | 1,32,98,779 | 10,255 |
| **2041** | 1,43,96,379 | 11,960 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ వ్యవస్థపై డీపీఆర్

అనుబంధం-2.3

(పేరా 2.6.2, పేజీ 42)

2017-22 కాలానికి మచ్చుకు తనిఖీ చేసిన 14 ఇతర యూఎల్‌బీలలో ఘన వ్యర్థాల అంచనా, ఉత్పత్తి

| యూఎల్‌బీ పేరు : బొల్లారం | | | |
|---|---|---|---|
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి) | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2019లో యూఎల్‌బీ ఏర్పాటైంది | | |
| 2018-19 | | | |
| 2019-20 | 41,833 | 4,581 | 3,650 |
| 2020-21 | 46,016 | 5,879 | 5,840 |
| 2021-22 | 56,000 | 8,176 | 8,030 |
| యూఎల్‌బీ పేరు : చందూరు | | | |
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి) | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2018లో యూఎల్‌బీ ఏర్పాటైంది | | |
| 2018-19 | 14,125 | 2,373 | 2,300 |
| 2019-20 | 14,500 | 2,446 | 2,373 |
| 2020-21 | 14,888 | 2,482 | 2,409 |
| 2021-22 | 15,559 | 2,628 | 2,482 |
| యూఎల్‌బీ పేరు : హాలియా | | | |
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2018లో యూఎల్‌బీ ఏర్పాటైంది | | |
| 2018-19 | 13,358 | 1,825 | 1,752 |
| 2019-20 | 14,588 | 2,008 | 1,935 |
| 2020-21 | 16,553 | 2,190 | 2,081 |
| 2021-22 | 17,371 | 2,555 | 2,555 |
| యూఎల్‌బీ పేరు : కల్వకుర్తి | | | |
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 28,110 | 2,581 | 2,581 |
| 2018-19 | 30,091 | 2,776 | 2,776 |
| 2019-20 | 30,091 | 4,257 | 4,257 |
| 2020-21 | 30,091 | 4,550 | 4,550 |
| 2021-22 | 30,091 | 4,782 | 4,782 |
| యూఎల్‌బీ పేరు : ఖమ్మం | | | |
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2,38,000 | 46,355 | 43,435 |
| 2018-19 | 2,69,000 | 51,830 | 48,910 |
| 2019-20 | 3,12,000 | 58,765 | 56,940 |
| 2020-21 | 3,65,000 | 64,970 | 61,685 |
| 2021-22 | 3,98,000 | 67,525 | 65,700 |

| యూఎల్‌బీ పేరు : ఖానాపూర్ | | | |
|---|---|---|---|
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2018లో యూఎల్‌బీ ఏర్పాటైంది | | |
| 2018-19 | 22,622 | 2,920 | 2,920 |
| 2019-20 | 22,848 | 3,285 | 3,285 |
| 2020-21 | 23,076 | 4,015 | 4,015 |
| 2021-22 | 24,757 | 4,380 | 4,380 |

| యూఎల్‌బీ పేరు : కొత్తగూడెం | | | |
|---|---|---|---|
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 79,850 | 9,125 | 9,125 |
| 2018-19 | 79,850 | 9,125 | 9,125 |
| 2019-20 | 79,850 | 9,125 | 9,125 |
| 2020-21 | 79,850 | 9,125 | 9,125 |
| 2021-22 | 87,370 | 13,140 | 13,140 |

| యూఎల్‌బీ పేరు : మహబూబ్‌నగర్ | | | |
|---|---|---|---|
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2,17,143 | 28,080 | 28,080 |
| 2018-19 | 2,20,513 | 28,080 | 28,080 |
| 2019-20 | 2,23,481 | 29,520 | 29,520 |
| 2020-21 | 2,40,564 | 35,280 | 35,280 |
| 2021-22 | 2,54,514 | 38,160 | 38,160 |

| యూఎల్‌బీ పేరు : మంచిర్యాల | | | |
|---|---|---|---|
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 87,153 | 13,505 | 12,775 |
| 2018-19 | 87,153 | 13,505 | 12,775 |
| 2019-20 | 87,153 | 13,505 | 12,775 |
| 2020-21 | 1,10,000 | 16,790 | 16,060 |
| 2021-22 | 1,10,000 | 16,790 | 16,060 |

| యూఎల్‌బీ పేరు : నాగారం | | | |
|---|---|---|---|
| సంవత్సరము | జనాభా అంచనా | యమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ యమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2018లో యూఎల్‌బీ ఏర్పాటైంది | | |
| 2018-19 | | | |
| 2019-20 | 53,400 | 6,935 | 6,935 |
| 2020-21 | 64,544 | 8,869 | 8,869 |
| 2021-22 | 82,446 | 9,125 | 9,125 |

| యూఎల్‌బీ పేరు : పీర్జాదిగూడ | | | |
|---|---|---|---|
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 51,689 | 10,950 | 10,950 |
| 2018-19 | 51,689 | 12,775 | 12,775 |
| 2019-20 | 51,689 | 14,600 | 14,600 |
| 2020-21 | 51,689 | 16,060 | 16,060 |
| 2021-22 | 1,20,000 | 16,790 | 16,790 |

| యూఎల్‌బీ పేరు : వర్ధన్నపేట | | | |
|---|---|---|---|
| సంవత్సరము | జనాభా అంచనా | ఎమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ ఎమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2018లో యూఎల్‌బీ ఏర్పాటైంది | | |
| 2018-19 | 13,732 | 1,825 | 1,752 |
| 2019-20 | 13,732 | 2,008 | 1,935 |
| 2020-21 | 13,732 | 2,190 | 2,081 |
| 2021-22 | 13,732 | 2,555 | 2,519 |
| యూఎల్‌బీ పేరు : ఎల్లారెడ్డి | | | |
| సంవత్సరము | జనాభా అంచనా | యమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ యమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 2018లో యూఎల్‌బీ ఏర్పాటైంది | | |
| 2018-19 | 19,750 | 1,168 | 1,168 |
| 2019-20 | 19,750 | 1,387 | 1,387 |
| 2020-21 | 19,750 | 1,460 | 1,460 |
| 2021-22 | 21,725 | 1,570 | 1,570 |
| యూఎల్‌బీ పేరు : జహీరాబాదు | | | |
| సంవత్సరము | జనాభా అంచనా | యమ్ఎస్‌డబ్ల్యూ అంచనా (ఎమ్‌టీ/సంవత్సరానికి). | వాస్తవ యమ్ఎస్‌డబ్ల్యూ ఉత్పత్తి (ఎమ్‌టీ/సంవత్సరానికి) |
| 2017-18 | 52,193 | 4,285 | 4,285 |
| 2018-19 | 52,193 | 4,285 | 4,285 |
| 2019-20 | 89,355 | 7,351 | 7,351 |
| 2020-21 | 89,355 | 7,351 | 7,351 |
| 2021-22 | 89,355 | 7,351 | 7,351 |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

అనుబంధం-2.4

(పేరా 2.7, పేజీ 44)

ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ఎస్ఎల్బీ పనితీరు సూచికలు, ప్రమాణాలు

| క్రమ సంఖ్య | పనితీరు సూచిక | యూనిట్ శాతంగా | ప్రమాణం (శాతంలో) |
|---|---|---|---|
| 1 | గృహ స్థాయిలో ఎస్డబ్ల్యూఎమ్ సేవల అందజేత | గృహాలు మరియు సంస్థలకు రోజువారీ ఇంటింటి సేకరణ వ్యవస్థ అందుబాటు | *100* |
| 2 | మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ సామర్థ్యం | ప్రాజెక్టు ప్రాంతంలో ఉత్పత్తయిన వ్యర్థాలకు ప్రతిగా సేకరించిన మొత్తం వ్యర్థాలు | *100* |
| 3 | ఎంత మేరకు మునిసిపల్ ఘన వ్యర్థాల వేరుసేత | తమ వ్యర్థాలను వేరుచేసే గృహాలు మరియు సంస్థలు | *100* |
| 4 | ఎంత మేరకు మునిసిపల్ ఘన వ్యర్థాలను తిరిగి రాబట్టడం | సేకరించిన వ్యర్థాలను రీసైకిల్ లేదా శుద్ధి చేసిన పరిమాణం | *80* |
| 5 | ఎంత మేరకు మునిసిపల్ ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్మూలన | నేలపూడికలు, డంపు స్థలాలలో పారబోసిన మొత్తం వ్యర్థాలకు ప్రతిగా పారిశుద్ధ్య నేలపూడికలో పారబోసిన వ్యర్థాలు | *100* |
| 6 | ఎస్డబ్ల్యూఎమ్ సేవల్లో ఎంత మేరకు ఖర్చుల రికవరీ | ఎమ్ఎస్డబ్ల్యూఎమ్ సేవలకు సంబంధించిన అన్ని నిర్వహణ ఖర్చుల వసూలును, యూఎల్బీ ప్రత్యేకంగా ఎమ్ఎస్డబ్ల్యూఎమ్కి సంబంధించిన వనరుల నిర్వహణ రాబడుల నుండి తీర్చడం. | *100* |
| 7 | వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థత | 24 గంటల్లో అందిన మొత్తం ఎమ్ఎస్డబ్ల్యూఎమ్ ఫిర్యాదులలో, మొత్తం పరిష్కరించిన ఎమ్ఎస్డబ్ల్యూఎమ్ ఫిర్యాదుల సంఖ్య | *80* |
| 8 | ఎస్డబ్ల్యూఎమ్ వినియోగదారు చార్జీల సేకరణలో సమర్థత | సంబంధిత కాలానికి మొత్తం నిర్వహణ ఆదాయాలకు ప్రతిగా ప్రస్తుత సంవత్సరం సేకరించిన ఆదాయాలు | *90* |

మూలం: "సేవా స్థాయి ప్రమాణాల కరదీపిక", పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (2008), భారత ప్రభుత్వం

## అనుబంధం-2.5

(పేరా 2.7.1, పేజీ 45)

**2021-22 సంవత్సరానికి ఎస్‌డబ్ల్యూఎమ్‌కి సంబంధించిన పనితీరు సూచికలకు ప్రతిగా మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 12 యూఎల్‌బీలలో ఎస్ఎల్‌బీల సాధన**

| క్రమ సంఖ్య | మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో ఎస్ఎల్‌బీల ప్రకటన వివరాలు | యూఎల్‌బీల సంఖ్య (పరిధి శాతంలో) | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సున్న | యూఎల్‌బీ పేరు | 1 నుండి 20 | 21 నుండి 50 | యూఎల్‌బీ పేరు | 51 నుండి 80 | యూఎల్‌బీ పేరు | 81 నుండి 100 | యూఎల్‌బీ పేరు |
| 1 | గృహ స్థాయిలో ఎస్‌డబ్ల్యూయమ్ సేవల అందజేత | 0 | | 0 | 0 | | 0 | | 12 | బొల్లారం<br>చందూరు<br>హాలియా<br>కల్వకుర్తి<br>ఖమ్మం<br>ఖానాపూర్<br>మహబూబ్‌నగర్<br>మంచిర్యాల<br>నాగారం<br>పీర్జాదిగూడ<br>ఎల్లారెడ్డి<br>జహీరాబాదు |
| 2 | మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ సామర్థ్యం | 0 | | 0 | 0 | | 0 | | 12 | బొల్లారం<br>చందూరు<br>హాలియా<br>కల్వకుర్తి<br>ఖమ్మం<br>ఖానాపూర్<br>మహబూబ్‌నగర్<br>మంచిర్యాల<br>నాగారం<br>పీర్జాదిగూడ<br>ఎల్లారెడ్డి<br>జహీరాబాదు |
| 3 | ఎంత మేరకు మునిసిపల్ ఘన వ్యర్థాల వేరుసేత | 0 | | 0 | 6 | చందూరు<br>హాలియా<br>ఖమ్మం<br>మంచిర్యాల<br>పీర్జాదిగూడ<br>ఎల్లారెడ్డి | 5 | బొల్లారం<br>కల్వకుర్తి<br>ఖానాపూర్<br>నాగారం<br>జహీరాబాదు | 1 | మహబూబ్‌నగర్ |
| 4 | ఎంత మేరకు మునిసిపల్ ఘన వ్యర్థాలను తిరిగి రాబట్టడం | 1 | కల్వకుర్తి | 0 | 1 | హాలియా | 9 | బొల్లారం<br>చందూరు<br>ఖమ్మం<br>ఖానాపూర్<br>మహబూబ్‌నగర్<br>మంచిర్యాల<br>నాగారం<br>పీర్జాదిగూడ<br>ఎల్లారెడ్డి | 1 | జహీరాబాదు |
| 5 | ఎంత మేరకు మునిసిపల్ ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్మూలన | 10 | బొల్లారం<br>చందూరు<br>హాలియా<br>కల్వకుర్తి<br>ఖమ్మం<br>ఖానాపూర్ | 0 | 0 | | 0 | | 2 | మహబూబ్‌నగర్<br>నాగారం |

| క్రమ సంఖ్య | మచ్చుకు తనిఖీ చేసిన యూఎల్‌బీలలో ఎస్‌ఎల్‌బీల ప్రకటన వివరాలు | యూఎల్‌బీల సంఖ్య (పరిధి శాతంలో) | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | సున్నా | యూఎల్‌బీ పేరు | 1 నుండి 20 | 21 నుండి 50 | యూఎల్‌బీ పేరు | 51 నుండి 80 | యూఎల్‌బీ పేరు | 81 నుండి 100 | యూఎల్‌బీ పేరు |
| | | | మంచిర్యాల<br>పీర్జాదిగూడ<br>ఎల్లారెడ్డి<br>జహీరాబాదు | | | | | | | |
| 6 | ఎస్‌డబ్ల్యూఎమ్ సేవల్లో ఎంత మేరకు ఖర్చుల రికవరీ | 9 | చందూరు<br>హాలియా<br>కల్వకుర్తి<br>ఖమ్మం<br>ఖానాపూర్<br>మంచిర్యాల<br>పీర్జాదిగూడ<br>ఎల్లారెడ్డి<br>జహీరాబాదు | 0 | 2 | బొల్లారం<br>మహబూబ్ నగర్ | 1 | నాగారం | 0 | |
| 7 | వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో సమర్థత | 1 | జహీరాబాదు | 0 | 0 | | 7 | చందూరు<br>హాలియా<br>ఖమ్మం<br>ఖానాపూర్<br>మంచిర్యాల<br>పీర్జాదిగూడ<br>ఎల్లారెడ్డి | 4 | బొల్లారం<br>కల్వకుర్తి<br>మహబూబ్‌నగర్<br>నాగారం |
| 8 | ఎస్‌డబ్ల్యూయమ్ వినియోగదారు ఛార్జీల సేకరణలో సమర్థత | 5 | హాలియా<br>కల్వకుర్తి<br>ఖానాపూర్<br>ఎల్లారెడ్డి<br>జహీరాబాదు | 0 | 0 | | 1 | మహబూబ్‌నగర్ | 6 | బొల్లారం<br>చందూరు<br>ఖమ్మం<br>మంచిర్యాల<br>నాగారం<br>పీర్జాదిగూడ |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 12 యూఎల్‌బీలు అందించిన సమాచారం

## అనుబంధం-2.6

(పేరా 2.7.1, పేజీ 46)

**2021-22లో మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఉత్పత్తి చేసిన, సేకరించిన, వేరు చేసిన /శుద్ధి చేసిన, నిర్మూలించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ వివరాలు**

(ఎమ్ఎస్‌డబ్ల్యూ గణాంకాలు ఎమ్‌టీలలో)

| క్రమ సంఖ్య | యూఎల్‌బీ పేరు | ఉత్పత్తయిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | సేకరించని ఎమ్ఎస్‌డబ్ల్యూ | వేరు చేసిన/ ప్రాసెస్ చేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ | డంపు స్థలంలో పారబోసిన ప్రాసెస్ చేయని ఎమ్ఎస్-డబ్ల్యూ | సేకరించిన ఎమ్ఎస్‌డబ్ల్యూలో ప్రాసెస్ చేయకుండా పారవేసిన ఎమ్ఎస్‌డబ్ల్యూ శాతం |
|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3=(1-2) | 4 | 5= (2-4) | 6=[(5/2)*100] |
| 1. | బొల్లారం | 8,030 | 8,030 | శూన్యం | 3,833 | 4,197 | *52* |
| 2. | చందూరు | 2,628 | 2,628 | శూన్యం | 2,484 | 144 | *5* |
| 3. | హాలియా | 2,520 | 2,520 | శూన్యం | 2,320 | 200 | *8* |
| 4. | కల్వకుర్తి | 5,000 | 4,900 | 100 | 3,100 | 1,800 | *37* |
| 5. | ఖమ్మం | 52,500 | 49,875 | 2,625 | 7,481 | 42,394 | *85* |
| 6. | ఖానాపూర్ | 4,320 | 4,320 | శూన్యం | 3,560 | 760 | *18* |
| 7. | కొత్తగూడెం | 12,960 | 12,960 | శూన్యం | 10,800 | 2,160 | *17* |
| 8. | మహబూబ్‌నగర్ | 38,160 | 37,440 | 720 | 15,120 | 22,320 | *60* |
| 9. | మంచిర్యాల | 16,060 | 16,060 | శూన్యం | 13,680 | 2,380 | *15* |
| 10. | నాగారం | 9,125 | 9,125 | శూన్యం | 7,300 | 1,825 | *20* |
| 11. | పీర్జాదిగూడ | 13,870 | 13,870 | శూన్యం | 12,483 | 1,387 | *10* |
| 12. | వర్ధన్నపేట | 9,936 | 8,510 | 1,426 | 8,510 | 0 | *0* |
| 13. | ఎల్లారెడ్డి | 1,555 | 1,555 | శూన్యం | 1,244 | 311 | *20* |
| 14. | జహీరాబాదు | 19,800 | 19,800 | శూన్యం | 38 | 19,762 | *99* |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

## అనుబంధం-2.7

(పేరా 2.9, పేజీ 50)

### వివిధ వాటాదారుల సామర్థ్యం పెంచేందుకు అవలంబిస్తున్న పద్ధతులు

**ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్‌లో సామర్థ్యం పెంపుదల**

**సీనియర్ అధికారులు**

1. క్షేత్ర స్థాయిలో అమలు
2. క్షేత్రస్థాయి కార్యకలాపాలను పర్యవేక్షించడం
3. ఆన్‌సైట్ పర్యవేక్షణ
4. క్షేత్రస్థాయి సిబ్బంది సంక్షేమం
5. అభిప్రాయ సేకరణ లేదా నవీకరణల నివేదన
6. క్షేత్ర స్థాయి మరియు పరిపాలన సిబ్బంది సామర్థ్యం పెంపు

**సేకరణ సిబ్బంది**

1. ఇంటింటికీ సేకరణ
2. వేరు చేసిన వ్యర్థాలను విడిగా సేకరించడం
3. క్రమం తప్పకుండా మరియు సకాలంలో సేకరణ
4. పీపీఈల వినియోగం
5. యూఎల్‌బీలకు సహకారం

**తరలింపు సిబ్బంది**

1. వేరు చేసిన వ్యర్థాల తరలింపు
2. ద్వితీయ సేకరణ మరియు తరలింపు మధ్య సమకాలీకరణ
3. వాహనాలు వెళ్ళే మార్గం
4. నివారణ నిర్వహణ
5. సురక్షితమైన మరియు పరిశుభ్రమైన వ్యర్థాలు

**ఎన్జీవోలు /సీబీవోలు**

1. సామాజిక సమీకరణ
2. ఐఈసీ ద్వారా సామాజిక సామర్థ్యం పెంపుదల
3. సేకరణ సిబ్బంది మరియు వ్యర్థాల ఉత్పత్తిదారుల సామర్థ్య పెంపుదల

**ఎన్నికైన ప్రజాప్రతినిధులు**

1. విధాన రూపకల్పన, ప్రణాళిక తయారి మరియు చట్టం
2. మౌలిక సదుపాయాల అభివృద్ధి
3. పర్యవేక్షణ మరియు పరీక్షణం
4. నిరంతర అభివృద్ధి
5. మానవ వనరుల అభివృద్ధి
6. బడ్జెటు మరియు ఆర్థిక స్థితిగతులు
7. పౌరుల సహకారాన్ని నిర్ధారించడం

**ప్రాసెసింగ్ కేంద్రంలో సిబ్బంది**

1. కేంద్రం వద్ద అందుకున్న వ్యర్థాల పరిమాణీకరణ
2. అందుకున్న వ్యర్థాల విశ్లేషణ
3. ప్రక్రియ రూపకల్పన
4. కేంద్రం యంత్రసామాగ్రి ఓ అండ్ యమ్
5. ప్రాసెస్ చేయని వ్యర్థాల నిర్మూలన
6. అగ్ని, ఆరోగ్యం, భద్రత మరియు పర్యావరణం

మూలం: ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్, కరదీపిక 2016 (భాగం-II), సెక్షను 1.4.5.4

## అనుబంధం-3.1

(పేరా 3.5, పేజీ 59)

**ఎమ్ఎస్‌డబ్ల్యూను జీహెచ్ఎమ్‌సీలోని జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి తరలింపు కొరకు 9 యూఎల్‌బీలు మరియు ఒక గ్రామ పంచాయితీ నుండి రావలసిన టిప్పింగ్ ఫీజు బకాయిలు**

| క్రమ సంఖ్య | యూఎల్‌బీ/గ్రామ పంచాయితీ పేరు | 31.03.2022 నాటికి రావలసిన బకాయిలు (₹) |
|---|---|---|
| 1. | పోచారం | 51,81,245 |
| 2. | పీర్జాదిగూడ | 3,55,10,321 |
| 3. | నిజాంపేట | 3,54,79,136 |
| 4. | నార్సింగి | 2,39,20,965 |
| 5. | మణికొండ | 5,24,39,625 |
| 6. | కొంపల్లి | 15,91,593 |
| 7. | అమీన్‌పూర్ | 2,12,03,452 |
| 8. | బండ్లగూడ | 26,00,109 |
| 9. | బోడుప్పల్ | 52,93,819 |
| 10. | పీరం చెరువు (గ్రామ పంచాయితీ) | 1,01,60,511 |
| | మొత్తం | 19,33,80,776 |

మూలం: టీయఫ్ విధింపు మరియు సేకరణపై జీహెచ్‌యమ్‌సీ అందించిన సమాచారం మరియు పత్రాలు

## అనుబంధం-4.1

(పేరా 4.1.1.1, పేజీ 61)

**2017-22 మధ్యకాలంలో మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఎమ్ఎస్‌డబ్ల్యూ మూలం వద్ద విభజన కోసం డబ్బాల కొనుగోలు**

| యూఎల్‌బీ పేరు | కొనుగోలు చేసిన డబ్బాల సంఖ్య | | | చేసిన ఖర్చు (₹) | గృహాలకు సరఫరా చేసిన డబ్బాల సంఖ్య | | |
|---|---|---|---|---|---|---|---|
| | పొడి వ్యర్థాలు | తడి వ్యర్థాలు | గృహ సంబంధమైన ప్రమాదకర వ్యర్థాలు | | పొడి వ్యర్థాలు | తడి వ్యర్థాలు | గృహ సంబంధమైన ప్రమాదకర వ్యర్థాలు |
| బొల్లారం | 10,000 | 10,000 | 0 | 5,97,996 | 10,000 | 10,000 | 0 |
| చందూరు | 4,400 | 4,400 | 0 | 4,43,812 | 4,400 | 4,400 | 0 |
| హాలియా | 7,500 | 7,500 | 0 | 9,81,750 | 7,500 | 7,500 | 0 |
| కల్వకుర్తి | 7,500 | 7,500 | 0 | 8,97,974 | 7,500 | 7,500 | 0 |
| ఖమ్మం | 1,00,000 | 1,00,000 | 0 | 95,00,000 | 1,00,000 | 1,00,000 | 0 |
| ఖానాపూర్ | 4,000 | 4,000 | 0 | 10,57,903* | 4,000 | 4,000 | 0 |
| కొత్తగూడెం | 22,000 | 22,000 | 0 | 31,24,130 | 22,000 | 22,000 | 0 |
| మంచిర్యాల | 29,671 | 29,671 | 0 | 31,94,344 | 29,671 | 29,671 | 0 |
| మహబూబ్‌నగర్ | కొనుగోలు చేయలేదు | | | | | | |
| నాగారం | 15,000 | 15,000 | 0 | 19,63,500 | 15,000 | 15,000 | 0 |
| పీర్జాదిగూడ | 30,000 | 30,000 | 30,000 | 58,90,000 | 30,000 | 30,000 | 30,000 |
| వర్ధన్నపేట | 4,000 | 4,000 | 0 | 4,48,000 | 4,000 | 4,000 | 0 |
| ఎల్లారెడ్డి | వివరాలు అందించలేదు | | | 5,61,000 | వివరాలు అందించలేదు | | |
| జహీరాబాదు | 20,000 | 20,000 | 0 | కార్పొరేట్ సామాజిక బాధ్యతగా మహీంద్రా కంపెనీ సరఫరా చేసింది | 20,000 | 20,000 | 0 |
| మొత్తం | | | | **2,86,60,409** | | | |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

* వ్యూహాత్మక ప్రదేశాలలో ఉంచడం కోసం కొనుగోలు చేసిన 20 పొడి చెత్త సామాజిక/చెత్త డబ్బాల వ్యయం కలిసి ఉంది (అనుబంధం-*4.2*)

## అనుబంధం-4.2

(పేరా 4.1.1.1, పేజీ 61)

**2017-22 మధ్యకాలంలో మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు ఎమ్ఎస్‌డబ్ల్యూ వ్యర్థాల మూలం వద్ద విభజన కోసం సామాజిక/చెత్త డబ్బాల కొనుగోలు**

| యూఎల్‌బీల పేరు | కొనుగోలు చేసిన సామాజిక/చెత్త డబ్బాల సంఖ్య | | | చేసిన ఖర్చు (₹) | వ్యూహాత్మక ప్రదేశాల వద్ద ఉంచిన సామాజిక /చెత్త డబ్బాల సంఖ్య | | |
|---|---|---|---|---|---|---|---|
| | పొడి వ్యర్థాలు | తడి వ్యర్థాలు | గృహ సంబంధమైన ప్రమాదకర వ్యర్థాలు | | పొడి వ్యర్థాలు | తడి వ్యర్థాలు | గృహ సంబంధమైన ప్రమాదకర వ్యర్థాలు |
| బొల్లారం | 55 | 55 | 55 | 7,66,482 | 55 | 55 | 55 |
| చందూరు | 15 | 15 | 0 | 45,000 | 15 | 15 | 0 |
| హాలియా | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| కల్వకుర్తి | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| ఖమ్మం | 120 | 120 | 120 | 14,00,000 | 120 | 120 | 120 |
| ఖానాపూర్ | 20* | 0 | 0 | * | 20 | 0 | 0 |
| కొత్తగూడెం | 16 | 16 | 16 | 1,00,000 | 16 | 16 | 16 |
| మహబూబ్‌నగర్ | 120 | 120 | 70 | 10,00,000 | 120 | 120 | 70 |
| మంచిర్యాల | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| నాగారం | 38 | 38 | 15 | 1,34,500 | 38 | 38 | 0 |
| పీర్జాదిగూడ | 35 | 35 | 35 | 4,99,878 | 35 | 35 | 35 |
| వర్ధన్నపేట | 5 | 5 | 5 | 75,000 | 5 | 5 | 5 |
| ఎల్లారెడ్డి | వివరాలు అందించలేదు | | | 1,60,000 | వివరాలు అందించలేదు | | |
| జహీరాబాదు | 114 | 114 | 0 | 8,50,000 | 114 | 114 | 0 |
| మొత్తం | | | | 50,30,860 | | | |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

*₹10,57,903/- తో కొనుగోలు చేసిన 4,000 తడి మరియు పొడి చెత్త డబ్బాల నుండి ఖర్చు (*అనుబంధం-4.1*)

## అనుబంధం-4.3

(పేరా 4.2.1, పేజీ 69)

మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో ఎస్ఎడబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం అందుబాటులో ఉన్న వాహనాలు

| క్రమ సంఖ్య | యూఎల్‌బి పేరు | గృహాల సంఖ్య (2021-22లో) | వార్డుల సంఖ్య (2021-22లో) | యూఎల్‌బీలోని హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలు మొదలైన వాటి సంఖ్య (2021-22లో) | ఎస్ఎడబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం సొంత వాహనాలు | | ఎస్ఎడబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం అద్దె వాహనాలు | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | సంఖ్య | వాహనాల రకం | సంఖ్య | వాహనాల రకం |
| 1. | బొల్లారం | 17,500 | 22 | 215 | 17 | ట్రాక్టర్లు-2<br>సెవెర్-జెట్టింగ్ మెషిన్-1<br>ఆటోలు-12<br>జేసీబీ -1<br>స్వీపింగ్ మెషిన్-1 | 0 | 0 |
| 2. | చందూరు | 4,133 | 10 | 600 | 4 | ఆటోలు-1<br>ట్రాక్టర్లు-3 | 0 | 0 |
| 3. | హాలియా | 5,262 | 12 | సమర్పించలేదు | 9 | ఆటోలు-6<br>ట్రాక్టర్లు-3 | 0 | 0 |
| 4. | కల్వకుర్తి | 7,900 | 22 | 1,100 | 15 | ఆటోలు-11<br>ట్రాక్టర్లు-4 | 0 | 0 |
| 5. | ఖమ్మం | 94,417 | 60 | 6,000 | 103 | ట్రాక్టర్లు-38<br>ఆటోలు-64<br>ఆర్‌సీవీ -1 | 0 | 0 |
| 6. | ఖానాపూర్ | 6,767 | 12 | 193 | 9 | ఆటోలు-6<br>ట్రాక్టర్లు-2<br>డోజర్లు-1 | 0 | 0 |
| 7. | కొత్తగూడెం | 22,109 | 36 | 2,143 | 51 | ఆటోలు-41,<br>ట్రాక్టర్లు-5<br>కాంపాక్టర్-1<br>జేసీబీ -1<br>స్వీపింగ్ మెషిన్-2<br>జెట్టింగ్ మెషిన్ 1 | 0 | 0 |
| 8. | మహబూబ్‌నగర్ | 55,738 | 49 | 2,042 | 65 | ప్రొక్లెయినర్-1<br>ఆటోలు-52<br>డోజర్లు-1<br>ట్రాక్టర్లు-11 | 10 | ట్రాక్టర్-10 |
| 9. | మంచిర్యాల | 29,450 | 36 | 2,768 | 61 | ఆటోలు-46<br>ట్రాక్టర్లు-15 | 0 | 0 |
| 10. | నాగారం | 17,031 | 20 | 570 | 12 | ఆటోలు-10<br>ట్రాక్టర్లు-2 | 3 | ట్రాక్టర్లు-3, |
| 11. | పీర్జాదిగూడ | 30,656 | 26 | 1,605 | 23 | ఆటోలు-15<br>టిప్పర్లు-2<br>ట్రాక్టర్లు-5<br>జేసీబీ -1 | 53 | ఆటోలు-50,<br>ట్రాక్టర్లు-2,<br>జేసీబీ -1 |
| 12. | వర్ధన్నపేట | 3,850 | 12 | సమర్పించలేదు | 5 | ఆటోలు-4<br>ట్రాక్టర్లు-1 | 0 | 0 |
| 13. | ఎల్లారెడ్డి | 4,196 | 12 | 252 | 7 | ఆటోలు-5,<br>ట్రాక్టర్లు-2 | 0 | 0 |
| 14. | జహీరాబాదు | 23,482 | 37 | 2,500 | 47 | ఆటోలు-40,<br>ట్రాక్టర్లు-7 | 0 | 0 |
| | మొత్తం | | | | 428 | | | |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

**అనుబంధం-4.4**

**(పేరా 4.2.2, పేజీ 70)**

**మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో రోజువారీ రోడ్లు ఊడ్చే పరిధి**

| క్రమ సంఖ్య | యూఎల్‌బీ పేరు | వార్డుల సంఖ్య | మొత్తం రోడ్లు దూరం (కిమీలలో) | రోజువారీ రోడ్లు ఊడ్చే పరిధి (కిమీలలో) | రోజువారీ ప్రాతిపదికన రోడ్లు ఊడ్చే శాతం | రోజువారీగా ఊడవని రోడ్ల శాతం |
|---|---|---|---|---|---|---|
| 1. | బొల్లారం | 22 | 42 | 36 | *86* | *14* |
| 2. | చందూరు | 10 | 12 | 10 | *83* | *17* |
| 3. | హాలియా | 12 | 5 | 5 | *100* | *0* |
| 4. | కల్వకుర్తి | 22 | 10 | 10 | *100* | *0* |
| 5. | ఖమ్మం | 60 | 1034 | 156 | *15* | ***85*** |
| 6. | ఖానాపూర్ | 12 | 53.82 | 12 | *22* | ***78*** |
| 7. | కొత్తగూడెం | 36 | 191.15 | 45 | *24* | ***76*** |
| 8. | మహబూబ్‌నగర్ | 49 | 395 | 351 | *89* | *11* |
| 9. | మంచిర్యాల | 36 | 244 | 63 | *26* | ***74*** |
| 10. | నాగారం | 20 | 230.41 | 20 | *9* | ***91*** |
| 11. | పీర్జాదిగూడ | 26 | 260 | 260 | *100* | *0* |
| 12. | వర్ధన్నపేట | 12 | 32 | 3 | *9* | ***91*** |
| 13. | ఎల్లారెడ్డి | 12 | 23.52 | డేటా అందించలేదు | డేటా అందించలేదు | డేటా అందించలేదు |
| 14. | జహీరాబాదు | 37 | 153 | 48 | *31* | ***69*** |
| **మొత్తం** | | **366** | **2,685.9** | **1,019** | | |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

## అనుబంధం-4.5

(పేరా 4.3.2, పేజీ 76)

### మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలలో సరైన అనుమతి లేకుండా ఎస్‌డబ్ల్యూఎమ్ కార్యకలాపాల కోసం వినియోగించిన వాహనాలు

| క్రమ సంఖ్య | యూఎల్‌బీ పేరు | వాహనాల సంఖ్య | | | | ఆడిట్‌కు సమాచారం అందించని వాహనాల సంఖ్య | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | అందుబాటులో ఉన్నవి | నమోదు ధ్రువపత్రం లేనివి (ఆర్‌సీ) | చెల్లుబాటయ్యే చోదక స్థితి ధ్రువపత్రం లేనివి (ఎఫ్‌సీ) | బీమా లేనివి | ఆర్‌సీ | ఎఫ్‌సీ | బీమా |
| 1. | బొల్లారం | 17 | 4 | 7 | 1 | 0 | 10 | 4 |
| 2. | చందూరు | 4 | 4 | 4 | 4 | 0 | 0 | 0 |
| 3. | హాలియా | 9 | 1 | 8 | 8 | 0 | 1 | 1 |
| 4. | కల్వకుర్తి | 15 | 1 | ఎన్ఎఫ్ | ఎన్ఎఫ్ | 0 | 15 | 15 |
| 5. | ఖమ్మం | 103 | 6 | ఎన్ఎఫ్ | 55 | 0 | 103 | 48 |
| 6. | ఖానాపూర్ | 9 | 2 | ఎన్ఎఫ్ | ఎన్ఎఫ్ | 0 | 9 | 9 |
| 7. | కొత్తగూడెం | 51 | 5 | ఎన్ఎఫ్ | 2 | 0 | 0 | 51 |
| 8. | మహబూబ్‌నగర్ | 65 | 4 | 61 | 61 | 0 | 4 | 4 |
| 9. | మంచిర్యాల | 61 | 0 | 41 | 41 | 0 | 20 | 20 |
| 10. | నాగారం | 12 | 11 | 12 | 0 | 0 | 0 | 0 |
| 11. | పీర్జాదిగూడ | 23 | 1 | 13 | 10 | 0 | 10 | 10 |
| 12. | వర్ధన్నపేట | 5 | 3 | 5 | 5 | 0 | 0 | 0 |
| 13. | ఎల్లారెడ్డి | 7 | 0 | ఎన్ఎఫ్ | ఎన్ఎఫ్ | 0 | 7 | 7 |
| 14. | జహీరాబాదు | 47 | 0 | 47 | 0 | 0 | 0 | 0 |
| | **మొత్తం** | **428** | **42** | **198** | **187** | **0** | **179** | **169** |

మూలం: మచ్చుకు తనిఖీ చేసిన ఇతర 14 యూఎల్‌బీలు అందించిన సమాచారం

ఎన్ఎఫ్: ఆడిట్‌కు సమాచారం అందించలేదు.

## అనుబంధం-4.6

(పేరా 4.3.4, పేజీ 78)

### జీహెచ్ఎమ్సీ ప్రాంతంలోని బదిలీ స్టేషన్లు, ద్వితీయ సేకరణ తరలింపు కేంద్రాలు, తిరస్కృతులను కుదించే వాహనాల జాబితా

| జీహెచ్ఎమ్సిలో బదిలీ కేంద్రాలు | | | | | |
|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | జోను | బదిలీ స్టేషన్ ప్రదేశం | పరిధిలోకి వచ్చే సర్కిల్ల సంఖ్య | భూమి హక్కుదారులు | భూ విస్తీర్ణం ఎకరాల్లో |
| 1 | ఎల్బీ నగర్ | మల్లాపూర్ | 1 | జీహెచ్ఎమ్సీ | 1.00 |
| 2 | | సాకేత్ | 1 | ప్రైవేటు భూమి - వివాదాస్పద భూమి | 0.50 |
| 3 | | దేవేందర్ నగర్ | 1 | పారిశ్రామిక ప్రాంత స్థానిక సంస్థ (ఐఎల్ఏ ) భూమి | 0.65 |
| 4 | | నాగోల్ | 3 | హెచ్ఎమ్డీఏ | 1.50 |
| 5 | చార్మినార్ | ఇమ్లీబన్ | 5 | జీహెచ్ఎమ్సీ | 0.50 |
| 6 | | కాటేదాన్ | 1 | ఐఎల్ఏ భూమి | 5.25 |
| 7 | ఖైరతాబాదు | జియాగూడ | 2 | జీహెచ్ఎమ్సీ (టీవీస్ మూసీ నది ఒడ్డున ఉంది) | 1.38 |
| 8 | | యూసఫ్గూడ | 3 | జీహెచ్ఎమ్సీ | 0.62 |
| 9 | శేరిలింగంపల్లి | దీప్తిశ్రీ నగర్ | 1 | హెచ్ఎమ్డీఏ (నిజాం వారసుల మధ్య కోర్టు కేసు) | 3.50 |
| 10 | | ఆర్సీ పురం - పఠాన్ చెరువు | 1 | జీహెచ్ఎమ్సీ (ఐఎల్ఏ నుండి తీసుకున్న భూమి ) | 2.60 |
| 11 | కూకట్పల్లి | ఖైత్లాపూర్ | 2 | జీహెచ్ఎమ్సీ | 4.90 |
| 12 | | హెచ్ఎమ్టీ పైప్లైన్ చింతల్ - జగద్గిరిగుట్ట | 2 | హెచ్ఎమ్టీ భూమి | 6.00 |
| 13 | | మచ్చబొల్లారం | 1 | సొసైటీ భూమి (స్మశానవాటిక) | 2.00 |
| 14 | సికింద్రాబాదు | నేరేడ్మెట్-మల్కాజిగిరి | 1 | రక్షణశాఖ సొసైటీ భూమి | 0.50 |
| 15 | | సంజీవయ్య పార్కు | 2 | జీహెచ్ఎమ్సీ | 1.00 |
| 16 | | లోయర్ ట్యాంకు బండ్ | 1 | జీహెచ్ఎమ్సీ | 1.50 |
| 17 | | అంబర్పేట | 1 | జీహెచ్ఎమ్సీ | 2.50 |

### జీహెచ్ఎమ్సీ ప్రాంతంలో ఎస్సీటీపీలు మరియు ఆర్సీవీల జాబితా

| క్రమ సంఖ్య | ఎస్సీటీపీ ఉన్న ప్రదేశం | క్రమ సంఖ్య | ఆర్సీవీ ఉన్న ప్రదేశం |
|---|---|---|---|
| 1 | హస్తినాపురం | 1 | చింతకుంట |
| 2 | ఆటోనగర్ | 2 | చైతన్యపురి |
| 3 | ఫతేనగర్ నాలా | 3 | లింగోజిగూడ |
| 4 | మెట్రో మాల్ వెనుక వైపు | 4 | అనుపురం కాలనీ |
| 5 | జూబ్లీ హిల్స్ సివిక్ ఎక్స్నోరా | 5 | బతుకమ్మకుంట |
| 6 | ఖాజాగూడ | 6 | మియాపూర్ మెట్రో |
| 7 | పీపుల్స్ ప్లాజా | 7 | కాలా పత్తర్ |
| 8 | వాయుపురి | 8 | సింగరేణి కాలనీ |
| 9 | చాచా నెహ్రూ పార్క్ | 9 | బాబానగర్ |
| 10 | జూబ్లీ హిల్స్ రోడ్#51 | 10 | ఓజీహెచ్ |
| 11 | బండ్లగూడ | 11 | లంగర్ హౌస్ |
| 12 | లోయర్ ట్యాంకు బండ్-గోశాల (ఏసీటీసీ ) | 12 | సీతాఫల్ మండి |
| 13 | హస్మత్పేట చెరువు | 13 | తార్నాక ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద |
| 14 | సైనిక్పురి | 14 | మల్కాజిగిరి |
| 15 | సనత్నగర్ | 15 | కాచిగూడ రైల్వే స్టేషన్ |
| 16 | మాదాపూర్ బ్రిడ్జి కింద | 16 | బోరబండ |
| 17 | వెంగళ్ రావు పార్కు | 17 | ఓయూ క్యాంపస్ |
| 18 | ఉస్మానియా జనరల్ ఆసుపత్రి వెనుక వైపు | 18 | ఆల్విన్ కాలనీ |
| 19 | రాంనగర్ | 19 నుండి 23 | ఉప్పల్ అండ్ కాప్రా సర్కిల్లు (5 సంఖ్యలు) |
| 20 | కేపీహెచ్బి రోడ్ నెం.1 | 24 నుండి 31 | కూకట్పల్లి, సికింద్రాబాదు జోన్లలో వివిధ ప్రదేశాలు (8 సంఖ్యలు) |
| 21 | ఎల్లమ్మబండ | 32 నుండి 66 | అన్ని సర్కిళ్లలో వివిధ ప్రదేశాలు (35 సంఖ్యల) |
| 22 | కార్మిక నగర్ | | |
| 23 | మీర్ ఆలం ట్యాంకు | | |
| 24 | నెహ్రూ నగర్ ఏరియా (చందానగర్) | | |
| 25 | అజమౌర నాలా | | |
| 26 | వొట్ట పల్లి దేవాలయం | | |
| 27 | తాడుబన్ లేబర్ అడ్డ | | |
| 28 | నగీనా పాయింట్ | | |

మూలం: జీహెచ్ఎమ్సీ అందించిన పత్రాల నుండి తీసుకున్న సమాచారం

# అనుబంధం-5 .1

(పేరా 5.1.2, పేజీ 91)

## గృహాల నుండి వ్యర్థాలు జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రానికి చేరుకునే వరకు జరిగే ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రక్రియ




మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన ఫ్లోచార్టు

**అనుబంధం-5.2**

**(పేరా 5.1.2, పేజీ 91)**

**జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రం వద్ద మునిసిపల్ ఘన వ్యర్థాల సేకరణ, శుద్ధి, నిర్మూలన ప్రక్రియ**




మూలం: జీహెచ్ఎమ్‌సీ ప్రాంతంలో సమీకృత మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ (ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్) వ్యవస్థకు సంబంధించిన రాయితీ సంస్థ రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ (రీసస్టేనబిలిటీ లిమిటెడ్‌గా పేరు మార్చడం జరిగింది) అందించిన ఫ్లో చార్టు.

అనుబంధం-5.3

(పేరా 5.2.4, పేజీ 101)

ఎమ్ఎస్‌డబ్ల్యూ నిర్వహణకు సంబంధించి వివిధ ప్రయోజనాల కోసం జవహర్‌నగర్ శుద్ధి, నిర్మూలన కేంద్రంలోని భూమి వినియోగం

| క్రమ సంఖ్య | సదుపాయం వివరణ | వినియోగించిన భూవిస్తీర్ణం ఎకరాలలో |
|---|---|---|
| 1 | పరిపాలన భవనం | 6.69 |
| 2 | ఈపీటీఆర్ఐ భవనం | |
| 3 | ప్రయోగశాల | |
| 4 | అంతర్గత రోడ్లు మరియు కాలువలు | 19.09 |
| 5 | డబ్ల్యూటిఈ ప్లాంట్ | 17.10 |
| 6 | లీచెట్ సేకరణ కుంటలు, కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్రాంతం, బౌల్డర్స్ ప్రాంతం | 4.20 |
| 7 | బయో-మెథనేషన్ ప్లాంట్ | 0.17 |
| 8 | ఆర్‌డీయఫ్ నిల్వ ప్రాంతం | 13.74 |
| 9 | లీచెట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (వ్యర్థ జలాల సేకరణ) | 3.43 |
| 10 | లెగసీ వ్యర్థాలు కప్పబడిన ప్రాంతం | 123.86 |
| 11 | ప్రస్తుతం ఉన్న నేలపూడిక స్థలం ప్రాంతం | 16.19 |
| 12 | కంపోస్ట్ యార్డ్ (పాత + కొత్త) | 24.00 |
| 13 | తూనిక సౌకర్యం | 1.15 |
| 14 | సహాయక యూనిట్లు | 11.74 |
| 15 | ప్రస్తుత నిర్వహణ ప్రాంతం | 43.06 |
| 16 | పచ్చదనం - మొక్కల పెంపుదల | 54.59 |
| వినియోగించిన మొత్తం ప్రాంతం (ఏ ) | | 339.01 |
| 17 | వివాదాస్పద భూమి (బీ) | 12.20 |
| మొత్తం ప్రాంతం (ఏ) + (బీ) | | 351.21 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

## అనుబంధం-6.1

**(పేరా 6.4, పేజీ 121)**

**తెలంగాణలోని జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ సదుపాయం ప్రక్రియ ఫ్లో చార్టు**




మూలం: నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలకు సంబంధించిన రాయితీ సంస్థ అందించిన ఫ్లో చార్టు

## అనుబంధం-6.2

(పేరా 6.4, పేజీ 122)

జీడిమెట్ల నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల శుద్ధి కేంద్రంలో 2020-22 మధ్యకాలంలో మునుపటి మూడు నెలల కాలానికి సేకరించిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల కంటే ఎక్కువ పరిమాణంలో ప్రాసెస్ చేయకుండా పేరుకుపోయిన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల పరిమాణాన్ని చూపించే నివేదిక

(సీ అండ్ డీ వ్యర్థాల గణాంకాలు ఎమ్‌టీలలో)

| నెల | అందుకున్న మొత్తం సీ అండ్ డీ వ్యర్థాలు | గత 3 నెలలలో పోగుబడిన మొత్తం సీ అండ్ డీ వ్యర్థాలు | ప్రాసెస్ చేసిన సీ అండ్ డీ వ్యర్థాలు | ప్రాసెస్ చేయని సీ అండ్ డీ వ్యర్థాలు | పోగుబడిన శుద్ధి చేయని సీ అండ్ డీ వ్యర్థాలు |
|---|---|---|---|---|---|
| మే -2020 | 9,196 | 0 | 3,324 | 5,872 | 5,872 |
| జూన్ -2020 | 26,227 | 0 | 12,412 | 13,815 | 19,687 |
| జులై -2020 | 92,905 | 0 | 8,580 | 84,325 | 1,04,012 |
| ఆగస్టు -2020 | 65,827 | 1,28,327 | 15,539 | 50,288 | 1,54,300 |
| సెప్టెంబరు -2020 | 25,306 | 1,84,958 | 11,543 | 13,763 | 1,68,063 |
| అక్టోబరు -2020 | 18,394 | 1,84,038 | 11,383 | 7,011 | 1,75,074 |
| నవంబరు -2020 | 28,787 | 1,09,527 | 9,962 | 18,825 | 1,93,899 |
| డిసెంబరు -2020 | 27,957 | 72,487 | 10,915 | 17,042 | 2,10,941 |
| జనవరి -2021 | 31,693 | 75,138 | 6,219 | 25,474 | 2,36,415 |
| ఫిబ్రవరి -2021 | 28,235 | 88,437 | 15,857 | 12,378 | 2,48,793 |
| మార్చి -2021 | 31,045 | 87,886 | 28,617 | 2,428 | 2,51,221 |
| ఏప్రిల్ -2021 | 30,514 | 90,973 | 18,571 | 11,943 | 2,63,164 |
| మే -2021 | 31,953 | 89,794 | 15,768 | 16,185 | 2,79,349 |
| జూన్ -2021 | 21,733 | 93,511 | 9,915 | 11,818 | 2,91,167 |
| జులై -2021 | 20,235 | 84,200 | 3,698 | 16,537 | 3,07,704 |
| ఆగస్టు -2021 | 20,585 | 73,921 | 7,376 | 13,209 | 3,20,913 |
| సెప్టెంబరు -2021 | 19,282 | 62,553 | 8,507 | 10,775 | 3,31,688 |
| అక్టోబరు -2021 | 20,646 | 60,103 | 13,137 | 7,509 | 3,39,197 |
| నవంబరు -2021 | 17,905 | 60,513 | 13,132 | 4,773 | 3,43,970 |
| డిసెంబరు -2021 | 16,089 | 57,833 | 13,971 | 2,118 | 3,46,088 |
| జనవరి -2022 | 9,121 | 54,640 | 11,811 | (-)2,690 | 3,43,398 |
| ఫిబ్రవరి -2022 | 2,975 | 43,116 | 9,276 | (-)6,301 | 3,37,097 |
| మార్చి -2022 | 5,817 | 28,186 | 6,084 | (-)267 | 3,36,830 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

### ఫతుల్లాగూడ నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల శుద్ధి కేంద్రం

(సీ అండ్ డీ వ్యర్థాల గణాంకాలు ఎమ్‌టీలలో)

| నెల | అందుకున్న మొత్తం సీ అండ్ డీ వ్యర్థాలు | గత 3 నెలలలో పోగుబడిన మొత్తం సీ అండ్ డీ వ్యర్థాలు | ప్రాసెస్ చేసిన సీ అండ్ డీ వ్యర్థాలు | ప్రాసెస్ చేయని సీ అండ్ డీ వ్యర్థాలు | పోగుబడిన శుద్ధి చేయని సీ అండ్ డీ వ్యర్థాలు |
|---|---|---|---|---|---|
| జూన్ -2021 | 23,831 | 0 | 612 | 23,219 | 23,219 |
| జులై -2021 | 25,238 | 0 | 2,874 | 22,364 | 45,583 |
| ఆగస్టు -2021 | 16,015 | 0 | 6,310 | 9,705 | 55,288 |
| సెప్టెంబరు -2021 | 21,358 | 65,084 | 10,021 | 11,337 | 66,625 |
| అక్టోబరు -2021 | 14,698 | 62,611 | 3,933 | 10,765 | 77,390 |
| నవంబరు -2021 | 23,172 | 52,071 | 1,921 | 21,251 | 98,641 |
| డిసెంబరు -2021 | 23,301 | 59,228 | 5,703 | 17,598 | 1,16,239 |
| జనవరి -2022 | 5,845 | 61,171 | 6,842 | (-)997 | 1,15,242 |
| ఫిబ్రవరి -2022 | 14,044 | 52,318 | 8,062 | 5,981 | 1,21,223 |
| మార్చి -2022 | 8,830 | 43,190 | 4,318 | 4,512 | 1,25,735 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

## అనుబంధం-6.3
(పేరా 6.12, పేజీ 133)

**నిర్మాణం, కూల్చివేత వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం ప్రణాళిక నివేదికలో సిఫార్సులు, జీహెచ్ఎమ్‌సీలో వాటి అమలు స్థితి**

| క్రమ సంఖ్య | పనుల పేరు | సిఫార్సులు | జీహెచ్ఎమ్‌సీలో సిఫార్సుల అమలు స్థితి |
|---|---|---|---|
| 1. | వినియోగదారు రుసుము, జరిమానాలు | ఎ. వసూలు చేసిన జరిమానాలు జీహెచ్ఎమ్‌సీలోని వివిధ విభాగాలకు సంబంధించి నందున, సేకరించిన మొత్తాన్ని సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణ అభివృద్ధికి ఉపయోగించడంలేదు. అందువల్ల జరిమానాలను మెరుగ్గా విధించడం కోసం దీర్ఘకాల సమన్వయం పెంపొందించడం కూడా అవసరం.<br>బి. వినియోగదారులకు అవగాహన పెంచడానికి సీ అండ్ డీ వ్యర్థాల సేకరణ కోసం జీహెచ్ఎమ్‌సీ అంతటా ఉమ్మడి జరిమానా విధివిధానాలు అవసరం. | సీ అండ్ డీ ఉల్లంఘనలపై జరిమానాలు విధించాలని, జీహెచ్ఎమ్‌సీ సాధారణ సంఘం నుండి తగిన ఆమోదం పొందిన తర్వాత వీటిని ప్రకటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మధ్య కాలంలో, జరిమానాలను క్రమబద్ధీకరించడానికి, సీ అండ్ డీ ఏజెన్సీలు స్వయంగా జరిమానాలు విధించుకునే అధికారాన్ని కలిగి ఉన్నాయి. |
| 2. | సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక | ఎ. రాయితీ సంస్థ నిర్వహించే ప్రతి పనులకు రికార్డుల నిర్వహణ తక్కువగా ఉండడంచేత జరిమానాల విధింపును కష్టతరం చేస్తుంది. అందువల్ల, జీహెచ్ఎమ్‌సీ రాయితీ సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఎమ్ఐయస్ డేటాబేసును అభివృద్ధి చేయాలి. ప్రస్తుత స్థితి కొనసాగితే, బిల్లింగ్ సమయంలో రాయితీ సంస్థ అందించిన పిక్-అప్ స్లిప్పులు, రసీదు స్లిప్పులు, తూకం స్లిప్పు వంటి భౌతిక స్లిప్పుల డేటాపై జీహెచ్ఎమ్‌సీ ఆధారపడుతుంది. డిజిటల్ పర్యవేక్షణ డేటాబేసును అభివృద్ధి చేసి వీటి నుండి వచ్చే డేటాని హేతుబద్ధీకరించాలి.<br>బి. టీఎస్ఐఐసీ పారిశ్రామిక ప్రాంతాలలో భూమిని కేటాయించడానికి సీ అండ్ డీ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను రీసైక్లింగ్ పరిశ్రమగా పరిగణించాలి. | ఎ. ప్రస్తుతం ఎమ్ఐఎస్ డేటాబేసును జీహెచ్ఎమ్‌సీ నియమించిన ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ బృందం అభివృద్ధి చేసింది<br>బి. టీఎస్ఐఐసీ కేటాయించిన స్థలంలోనే జీడిమెట్ల ప్లాంట్ ఏర్పాటైనది. జీహెచ్ఎమ్‌సీ స్థలంలో ఫతుల్లాగూడ ప్లాంట్ ఉన్నది. మరో రెండు సీ అండ్ డీ వ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రాల స్థాపనకు అనువైన స్థలాల కోసం తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలికసదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) పారిశ్రామిక ప్రాంతాలలో సీ అండ్ డీ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను రీసైక్లింగ్ పరిశ్రమగా పరిగణించి భూమిని అందించడానికి టీఎస్ఐఐసితో చర్చించినప్పటికీ, కార్యరూపం దాల్చలేదు. అందువల్ల, శంషాబాద్, తూముకుంటలో లైసెన్సింగ్ విధానంలో ప్రత్యామ్నాయ సీ అండ్ డీ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. |
| 3. | జీహెచ్ఎమ్‌సీ చట్టం సవరణ | ఎ. సీ అండ్ డీ వ్యర్థాల చార్జీలు వసూలు చేయడం, జరిమానాను విధించడం, వాటి అమలుకు సంబంధించి జీహెచ్ఎమ్‌సీ చట్టంలో ఎలాంటి నిబంధన లేదు. న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు దానిని సవరించడం అవసరం.<br>బి. అనధికారిక నిర్మాణాలను గుర్తించి, పర్యవేక్షించడానికి నిర్దేశించిన విధంగా సకాలంలో చర్యలు తీసుకోవడానికి, ప్రభుత్వం నగర స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయాలి. | సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణను సవరించిన హైదరాబాదు నగర పాలక సంస్థ చట్టం/ జీహెచ్ఎమ్‌సీ చట్టంలో ప్రతిపాదించడం జరిగింది. ఇది పునఃపరిశీలన దశలో ఉంది<br>మంజూరైన భవనాల అనుమతులకు సంబంధించి ఉల్లంఘనలు, అనధికారిక నిర్మాణాలను తనిఖీ చేయడానికి అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ అనుమతి ఆమోదం, స్వీయ-ధ్రువీకరణ వ్యవస్థ (టీఎస్-బీపీఏఎస్ఎస్ |

| క్రమ సంఖ్య | పనుల పేరు | సిఫార్సులు | జీహెచ్ఎమ్‌సీలో సిఫార్సుల అమలు స్థితి |
|---|---|---|---|
| | | | (తెలంగాణ))కు అనుగుణముగా జీహెచ్ఎమ్‌సీ పట్టణ ప్రణాళిక విభాగం నగర స్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది (2021 మే). |
| 4. | పనుల గుత్తేదారులు (ప్రజా పనులు) | వివిధ మౌలికసదుపాయాల నిర్మాణం, వాటి నిర్వహణ పనులు ఉదా: రోడ్లు, కాలువలు, భవనాలు, వంతెనలు మొదలైనవి, నిర్మూలించాల్సిన సీ అండ్ డీ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాయి. ఒప్పందానికి సంబంధించిన బీఓక్యూలలో ఈ పనికి సంబంధించిన బడ్జెటు ఉన్నప్పటికీ, గుత్తేదారు అనధికారిక స్థలంలో పారవేస్తున్నారు. ఈ వ్యర్థాలను ఎత్తడానికి జీహెచ్ఎమ్‌సీ రాయితీ సంస్థకి టిప్పింగ్ రుసుమును కూడా చెల్లిస్తుంది. ఇది రెట్టింపు చెల్లింపుకు దారితీస్తున్నది. నిర్వహణ, ఇతర పనుల సమయంలో ఉత్పత్తయిన వ్యర్థాలను రాయితీ సంస్థ నేరుగా ఎత్తివేయాలి. జీహెచ్ఎమ్‌సీ నేరుగా రాయితీ సంస్థకు క్లెయిమ్ చేయని వ్యర్థానికి చెల్లింపును జరపాలి. | ప్రజా పనులు/సర్వీసు ప్రొవైడర్ల నుండి సీ అండ్ డీ వ్యర్థాలను సంబంధిత సీ అండ్ డీ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్‌లకు తరలించడానికి, ప్రజా పనులలో రీసైకిల్ చేసిన సీ అండ్ డీ ఉత్పత్తుల వినియోగానికి సంబంధించిన మార్గదర్శకాలను ఖరారు చేయడానికి ఒక కమిటీని వేసింది. ఇది కమిటీ పరిశీలనలో ఉంది. |
| 5. | **కూల్చివేత అనుమతులు** | ఎ. కూల్చివేత అనుమతి అనేది నగరంలో జరుగుతున్న అన్ని కూల్చివేతల రికార్డును నిర్వహించడానికి, అమలు చేసే యంత్రాంగంగా కూడా ఉపయోగపడుతుంది. కూల్చివేత ప్రదేశం, వ్యర్థాలను పారవేసేందుకు ప్రణాళిక, పనిని చేపట్టడానికి ప్రతిపాదిత సమయం వంటి సమాచారాన్ని ఈ అనుమతి కలిగి ఉంటుంది. సదుపాయాల వద్ద వ్యర్థాల ప్రవాహాన్ని నిర్వహించడంలో ఈ ఆమోదం సహాయపడటమే కాకుండా జీహెచ్ఎమ్‌సీ స్థాయిలో కూల్చివేత, నిర్మాణ కార్యకలాపాలను జాడ తీయడంలో కూడా సహాయపడుతుంది.<br><br>బి. ఇది భవన నిర్మాణ ప్రణాళిక అనుమతి వ్యవస్థ మాదిరిగానే ఉన్నందున, ఈ అనుమతిని పట్టణ ప్రణాళిక విభాగం అభివృద్ధి చేసి నిర్వహించాలి. అనుమతి ఆమోదం పొందిన వెంటనే, దరఖాస్తుదారునికి ఒక ప్రత్యేక టోకెన్ నంబర్ కేటాయించడం జరుగుతుంది. ఇది మైజీహెచ్ఎమ్‌సీ యాప్ ద్వారా సీ అండ్ డీ వ్యర్థాలను ఎత్తడానికి అభ్యర్థనలను లేవనెత్తే సమయంలో ఇది ఒక ఇన్పుట్‌గా ఉంటుంది.<br>సి. సీ అండ్ డీ వ్యర్థాల ఉత్పత్తి నుండి నిర్మూలన వరకు అనగా రవాణా, పారవేయడం, మూలాలను కనిపెట్టడం, గమ్యస్థానాలను అంచనా వేయడం, బాధ్యతల జవాబుదారీతనాన్ని నిర్ణయించడం వంటి వాటిని నిర్వహించడానికి సమాచార సాధనాలను ఉపయోగించి సమాచార నిర్వహణ వ్యవస్థ (ఎమ్ఐఎస్)ని ఏర్పాటు చేయాలి. | కూల్చివేత అనుమతిపై సలహాదారు సిఫార్సులను అవసరమైన చర్యలు తీసుకోవడానికి జీహెచ్ఎమ్‌సీలోని పట్టణ ప్రణాళిక విభాగానికి సమర్పించడం జరిగింది. ఇవి పరిశీలన దశలో ఉన్నాయి. |
| 6. | **సాంకేతికత నవీకరణ** | ప్రస్తుతం , మైజీహెచ్ఎమ్‌సీ యాప్‌లో ఫిర్యాదు చేసే సేవ మాత్రమే అందుబాటులో ఉంది. సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణలో ప్రమేయమున్న వివిధ వాటాదారులను అనుసంధానించే సమగ్ర వ్యవస్థను మొబైల్ అప్లికేషన్ ద్వారా అభివృద్ధి చేయాలి. | సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణ కోసం సీజీజీ ఆన్‌లైన్ యాప్‌ను అభివృద్ధి చేసింది. దీనిని మైజీహెచ్ఎమ్‌సీ యాప్‌తో అనుసంధానించడం జరిగింది. |
| 7. | **వ్యర్థాల భారీ ఉత్పత్తిదారులు** | ఎ. వ్యర్థాల నిర్వహణ ప్రణాళికను సమర్పించడం ద్వారా కూల్చివేత అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. | "అనధికారిక ప్రాసెసింగ్ యూనిట్లు, సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణ నియమాలు, 2016ను పాటించిన తర్వాత వాటిని |

| క్రమ సంఖ్య | పనుల పేరు | సిఫార్సులు | జీహెచ్ఎమ్‌సీలో సిఫార్సుల అమలు స్థితి |
|---|---|---|---|
| | | బి. సంబంధిత జీహెచ్ఎమ్‌సీ అధికారి నుండి ఆమోదం పొందాలి.<br>సి. కాంక్రీటు, ఇ సుక, ఉక్కు, చెక్క, ప్లాస్టిక్, ఇటుకలు, మోర్టార్లను వేరు చేయాలి<br>డి. సొంత వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక లేకుంటే, రాయితీ సంస్థకు సేకరణ, తరలింపు, ప్రాసెసింగ్ కొరకు సంబంధిత రుసుమును చెల్లించాలి,<br>ఇ. హైదరాబాదు శివార్లలో, నిర్మాణ సంస్థల మద్దతుతో అనధికారికంగా అనేక ప్రాసెసింగ్ / క్రషింగ్ ప్లాంట్లు పెద్ద ఎత్తున నిర్వహించబడుతున్నాయని గమనించడమైంది. ప్రతికూల పర్యావరణ ప్రభావాలను తగ్గించడానికి ఈ ప్రాసెసింగ్ యూనిట్‌లను సీ అండ్ డీ నియమాలు, 2016కు అనుగుణంగా క్రమబద్ధీకరించాలి, అనుమతించాలి.<br>ఎఫ్. తాత్కాలిక అనుమతి విధానంతో కనీస సమ్మతి ప్రమాణాన్ని అభివృ ద్ధి చేయవచ్చు.. | అనుమతించడం తద్వారా ప్రతికూల పర్యావరణ ప్రభావాలను తగ్గించడం" అనే సిఫార్సును చట్టపరమైన సమస్యల దృష్ట్యా అమలు చేయలేదు.<br><br>క్రమ సంఖ్య 7 (ఎ), (బి), (సి), (డి) మరియు (ఎఫ్)లోని సిఫార్సుల స్థితికి సంబంధించి ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. |
| 8. | అవగాహన మరియు ఐఈసీ కార్యకలాపాలు | ఎ. వ్యర్థాల ఉత్పత్తిదారులు, వ్యర్థాలను సేకరించేవారు మరియు వ్యర్థాల సదుపాయాల నిర్వాహకులకు సీ అండ్ డీ వ్యర్థాల గురించి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా అవగాహన, ఐఈసీ కార్యకలాపాలను కల్పించడం. స్వల్పకాలిక ప్రణాళిక తక్షణ ప్రాముఖ్యత కలిగిన సమస్యలపై దృష్టి పెడుతుంది, అయితే దీర్ఘకాలిక ప్రణాళిక సమగ్ర విధానాన్ని, దృ క్పథాన్ని కలిగి ఉంటుంది.<br>బి. సంస్థాగతంగా, బృందం పరంగా, వ్యక్తిగతంగా పనితీరును మెరుగుపరచడానికి అంతర్గత సంస్థాగత నిర్మాణాలు, వ్యవస్థలు, ప్రక్రియలు, నిర్వహణ, నాయకత్వం, పరిపాలన, మొత్తం సిబ్బంది సామర్థ్యాన్ని బలోపేతం చేయడం.<br>సి. సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణలో సమన్విత చర్యల కోసం శాఖల మధ్యన సమన్వయం ఏర్పరచడం<br>డి. సంబంధిత మార్గాల ద్వారా పౌరులు, సంఘాలు, కార్పొరేట్‌లు, వ్యర్థాలను నిర్వహించే వారితో నిరంతర సంప్రదింపులు జరపాలి. | క్షేత్ర స్థాయిలో పౌరులు, నివాసాల సంక్షేమ సంఘాలు, బిల్డర్లు మొదలైన వారితో ఐఈసీ కార్యకలాపాలు నిర్వహించారు. సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లపై పౌరులకు అవగాహన కల్పించడానికి కరపత్రాలను పంపిణీ చేసారు. జీహెచ్ఎమ్‌సీలో సీ అండ్ డీ వ్యర్థాల నిర్వహణపై బిల్డర్ అసోసియేషన్లు మరియు కాంట్రాక్టర్లతో పరస్పర సమావేశాలను నిర్వహించడం జరిగింది. అనధికారికంగా డంపింగ్ చేసినందుకు జరిమానాలపై ట్రక్కు ఆపరేటర్లు/యజమానులతో పునశ్చరణ కార్యగోష్ఠిలు నిర్వహించడం జరిగింది. జీహెచ్ఎమ్‌సీ సిబ్బందితో సహా వివిధ వాటాదారులలో అవగాహన పెంచడానికి ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ ద్వారా సర్కిల్ స్థాయిలో కార్యగోష్ఠిలను నిర్వహించడం జరిగింది . |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

## అనుబంధం-7.1

(పేరా 7.10, పేజీ 145)

### మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ అమలు దశలు – ఐఈసీ కార్యకలాపాల కింద లక్ష్యాలు మరియు లక్షిత ప్రేక్షకులు

| ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ అంశం | లక్షిత ప్రేక్షకులు | లక్ష్యం |
|---|---|---|
| ఉత్పత్తి | అనధికారిక నివాసాలు మరియు నగరానికి వచ్చి పోయే జనాభాతో సహా నగరంలోని వ్యర్థాల ఉత్పత్తిదారులు. | • ఉత్పత్తయ్యే వ్యర్థాల మొత్తాన్ని తగ్గించడం<br>• పునర్వినియోగం మరియు రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం |
| చెత్త పారవేయుట | సమాజం | బహిరంగంగా చెత్త వేయడాన్ని జరిమానాలను విధించడం తెలియచేయడం ద్వారా నిరోధించవచ్చు |
| వ్యర్థాలను తగలబెట్టుట | యూఎల్‌బీ సిబ్బంది, సమాజం, నగరానికి వచ్చి పోయే జనాభా (అనధికారిక కార్మికులు, తక్కువ-ఆదాయ వర్గ ప్రాంతాలపై దృష్టిపెట్టాలి) | • పారవేయడానికి బదులుగా వ్యర్థాలను కాల్చడాన్ని నిరోధించాలి<br>• వేడి కోసం వ్యర్థాలను బహిరంగంగా కాల్చడాన్ని నివారించాలి, మాన్పించాలి (చలికాలంలో చలి ఎక్కువగా ఉండే నగరాల్లో) |
| వ్యర్థాల విభజన | వ్యర్థాల ఉత్పత్తిదారులందరూ, గృహాలు, వాణిజ్య సంస్థలు, ఇతర సంస్థలు, యూఎల్‌బీ సిబ్బంది | • వ్యర్థాల స్థిరమైన నిర్వహణ, ప్రాసెసింగ్, శుద్ధి వ్యవస్థల పనితీరు, ఆరోగ్యం, పర్యావరణ అంశాలను నిర్ధారించడంలో వ్యర్థాల విభజన ప్రాముఖ్యతను తెలియజేయడం |
| ఇంటింటి సేకరణ | • వ్యర్థాల ఉత్పత్తిదారుల ఇంటింటికీ చెత్తను సేకరించే సేవలు (ఉదా. గృహాలు, వాణిజ్య సంస్థలు, మార్కెట్లు, ఇతర సంస్థలు మొదలైనవి)<br>• ఇంటింటికీ వెళ్ళి వ్యర్థాలు సేకరించడం యూఎల్‌బీ సిబ్బంది, ఎన్‌జీఓలు, ఆర్‌డబ్ల్యూఏలు మొదలైనవారి బాధ్యత | • వ్యర్థాలను ఏ మేరకు విభజించాలో తెలిపే సమాచారాన్ని అందించడం.<br>• వివిధ వ్యర్థాల భాగాల కోసం (వర్తించే చోట) వ్యర్థాల సేకరణ షెడ్యూల్‌పై సమాచారాన్ని అందించడం<br>• సేకరణ సమయాలపై సమాచారాన్ని అందించడం |
| ద్వితీయ సేకరణ | • వ్యర్థాల తరలింపులో పాలుపంచుకున్న సంస్థలు<br>• పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు, ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం ఇతర సిబ్బంది | • ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రణాళిక ప్రకారం వేరుచేసిన వ్యర్థాల తరలింపును నిర్ధారించడం<br>• అక్రమ డంపింగ్, దుష్ప్రవర్తనను నివారించడానికి ఉత్తమ పద్ధతులను అనుసరించడం, వ్యర్థాలను సమర్థవంతంగా తరలించడం |
| తరలింపు | ఈ సేవలను అందించే లేదా పర్యవేక్షించే సిబ్బంది అనగా వ్యర్థాల తరలింపులో పాలుపంచుకున్న ఏజెన్సీలు, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు, ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం ఇతర సిబ్బంది | • ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ ప్రణాళిక ప్రకారం వేరుచేసిన వ్యర్థాల తరలింపును నిర్ధారించడం<br>• వ్యర్థాల తరలింపును సమర్థవంతముగా నిర్వహించడానికి ఉత్తమ పద్ధతులను అవలంబించడాన్ని నిర్ధారించడం, వ్యర్థల తరలింపులో అక్రమ డంపింగ్, దుష్ప్రవర్తనను నివారించడం |
| వ్యర్థాల శుద్ధి లేదా ప్రాసెసింగ్ | • సమాజం<br>• ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం సిబ్బంది<br>• ఘన వ్యర్థాల ప్రాసెసింగ్, శుద్ధిలో పాలుపంచుకున్న ఏజెన్సీలు, ఎన్‌జీఓలు మరియు అధికారిక, అనధికారిక పునర్వినియోగదారులు | క్రింది సమాచారాన్ని ప్రచారం చేయడం:<br>• వ్యర్థాల శుద్ధి, ప్రాసెసింగ్‌లో మెరుగైన సామర్థ్యం కోసం వ్యర్థాల విభజన ఆవశ్యకతపై సమాచారం<br>• ప్రణాళికాబద్ధమైన శుద్ధి, ప్రాసెసింగ్ సదుపాయాలపై సమాచారం<br>• ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ శుద్ధి, ప్రాసెసింగ్‌లో పర్యావరణ పరిరక్షణపై సమాచారం<br>• పర్యవేక్షణ ఆవశ్యకతపై సమాచారం<br>• పర్యవేక్షణ డేటా విశ్లేషణపై కాలానుగుణ సమాచారం |
| వ్యర్థాల నిర్మూలన | • సమాజం<br>• ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ విభాగం సిబ్బంది<br>• ఘన వ్యర్థాల నిర్మూలనలో పాలుపంచుకున్న ఏజెన్సీలు, ఎన్‌జీఓలు మరియు అధికారిక, అనధికారిక పునర్వినియోగదారులు | క్రింది సమాచారాన్ని ప్రచారం చేయడం:<br>• యూఎల్‌బీల వ్యర్థాల నిర్మూలన ప్రణాళికలపై సమాచారం<br>• ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ నిర్మూలన సదుపాయాలలో పర్యావరణ పరిరక్షణపై సమాచారం<br>• పర్యవేక్షణ ఆవశ్యకతలపై సమాచారం<br>• పర్యవేక్షణ డేటా విశ్లేషణపై కాలానుగుణ సమాచారం |

మూలం: ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ మాన్యువల్, 2016 (సెక్షను 1.4.5.13.1)

## విభాగం III – నియమాల పాటింపుపై ఆడిట్ పేరాలు

### అనుబంధం-1.1

(పేరా 1.2, పేజీ 151)

**నగర పాలక సంస్థలు మరియు పురపాలికల (జీహెచ్ఎమ్‌సీ మినహా) ద్వారా లైబ్రరీ సెస్సు వసూలు, జమలు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | వసూలు చేసిన ఆస్తిపన్ను | వసూలు చేయవలసిన లైబ్రరీ సెస్సు (నిలువుగడి 2లో 8 శాతం) | జెడ్‌జీఎస్‌కి జమ చేయాల్సిన లైబ్రరీ సెస్సు (నిలువుగడి 3లో 85 శాతం) | జెడ్‌జీఎస్‌కి జమ చేసిన లైబ్రరీ సెస్సు | జమచేయడంలో కొరత (నిలువుగడి 4 నుండి నిలువుగడి 5 తీసివేయగా) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 2017-18 | 293.28 | 23.46 | 19.94 | 16.33 | 3.61 |
| 2018-19 | 374.28 | 29.94 | 25.45 | 19.19 | 6.26 |
| 2019-20 | 476.36 | 38.11 | 32.39 | 22.35 | 10.04 |
| 2020-21 | 584.26 | 46.74 | 39.73 | 26.31 | 13.42 |
| 2021-22 | 570.50 | 45.64 | 38.79 | 22.80 | 15.99 |
| మొత్తం | 2,298.68 | 183.89 | 156.30 | 106.98 | 49.32 |

మూలం: సీడీఎమ్ఏ అందించిన సమాచారం

### అనుబంధం-1.2

(పేరా 1.2, పేజీ 151)

**జీహెచ్ఎమ్‌సీ ద్వారా లైబ్రరీ సెస్సు వసూలు, జమలు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | వసూలు చేసిన ఆస్తిపన్ను | వసూలు చేయవలసిన లైబ్రరీ సెస్సు (నిలువుగడి 2లో 8 శాతం) | వసూలు చేసిన లైబ్రరీ సెస్సు | వసూలులో కొరత (నిలువుగడి 3 నుండి నిలువుగడి 4 తీసివేయగా) | జెడ్‌జీఎస్‌కి చెల్లించాల్సిన లైబ్రరీ సెస్సు (నిలువుగడి 4లో 85 శాతం) | జెడ్‌జీసీకి జమ చేసిన లైబ్రరీ సెస్సు | జమచేయడంలో కొరత (నిలువుగడి 6 నుండి నిలువుగడి 7 తీసివేయగా) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 2017-18 | 774.93 | 61.99 | 58.87 | 3.12 | 50.04 | 8.77 | 41.27 |
| 2018-19 | 801.02 | 64.08 | 59.29 | 4.79 | 50.40 | 3.79 | 46.61 |
| 2019-20 | 845.82 | 67.67 | 62.09 | 5.58 | 52.78 | 1.80 | 50.98 |
| 2020-21 | 1,015.74 | 81.26 | 77.51 | 3.75 | 65.88 | 2.62 | 63.26 |
| 2021-22 | 911.87 | 72.94 | 63.75 | 9.19 | 54.19 | 3.14 | 51.05 |
| మొత్తం | 4349.38 | 347.94 | 321.51 | 26.43 | 273.29 | 20.12 | 253.17 |

మూలం: జీహెచ్ఎమ్‌సీ అందించిన సమాచారం

# పొడి అక్షరాల వివరణ

## పొడి అక్షరాలు

| | |
|---|---|
| ఏసీ బిల్లు | వియుక్త ఆగంతుక బిల్లు |
| 3ఆర్ | తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం |
| ఏఈ | సహాయక ఇంజనీరు |
| యాప్ | దరఖాస్తు |
| బీజీ | ప్రాథమిక గ్రాంట్లు |
| బీఓటీ | నిర్మాణం, నిర్వహణ, బదిలీ |
| బీడబ్ల్యూజీలు | భారీ వ్యర్థాల ఉత్పత్తిదారులు |
| సీ అండ్ డీ | నిర్మాణం, కూల్చివేత |
| సీఏ | రాయితీ ఒప్పందం |
| సీఏజీ | కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ |
| సీబీజీ | కంప్రెస్డ్ బయో గ్యాస్ |
| సీబీఓలు | సామాజిక ఆధారిత సంస్థలు |
| సీఎఫ్ఈ | స్థాపన కోసం సమ్మతి |
| సీఓడీ | వాణిజ్య కార్యకలాపాల తేది |
| సీపీసీబీ | కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి |
| సీపీహెచ్ఈఈఓ | కేంద్రీయ ప్రజారోగ్యం, పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ |
| సీఎస్పీ | నగర పారిశుద్ధ్య ప్రణాళిక |
| డీఈఏబీఏఎస్ | డబుల్ ఎంట్రీ అక్రూవల్ ఆధారిత అకౌంటింగ్ వ్యవస్థ |
| డీసీ | జిల్లా కలెక్టరు లేదా ఉప కమీషనరు |
| డీసీ బిల్లు | వివరణాత్మక ఆగంతుక బిల్లు |
| డీహెచ్డబ్ల్యూ | గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలు |
| డీఎమ్ఏ | పురపాలక పరిపాలన సంచాలకులు |
| డీపీసీ | జిల్లా ప్రణాళిక సంఘం |
| డీపీసీ చట్టం | విధులు, అధికారాలు, సేవా నిబంధనల చట్టం |
| డీపీఆర్లు | సమగ్ర ప్రాజెక్టు నివేదికలు |
| డీఆర్సీసీలు | పొడి వనరుల సేకరణ కేంద్రాలు |
| డీఎస్ఏ | రాష్ట్ర ఆడిట్ సంచాలకులు |
| ఈఈ | కార్యనిర్వాహక ఇంజనీరు |
| ఈఐఎఫ్ | పర్యావరణ ప్రభావ రుసుము |
| ఈపీటీఆర్ఐ | పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధన సంస్థ |
| ఈఆర్ఎమ్పీఎల్ | ఎవరెన్విరో వనరుల నిర్వహణ ప్రవేటు సంస్థ |
| ఎఫ్ఎఫ్సీ | పద్నాల్గవ ఆర్థిక సంఘం |
| జీహెచ్ఎమ్సీ | హైదరాబాదు మహానగర పాలక సంస్థ |
| జీహెచ్లు | గృహ సముదాయాలు |
| జీఐఎస్ | భౌగోళిక సమాచార వ్యవస్థ |
| జీఓఐ | భారత ప్రభుత్వము |
| జీపీ | గ్రామ పంచాయితీ |
| జీపీఎస్ | భూగోళస్థానీయ వ్యవస్థ. |

| | |
|---|---|
| హెచ్‌సీడీడబ్ల్యూఎల్ | హైదరాబాదు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల ప్రైవేటు సంస్థ |
| హెచ్ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎల్ | హైదరాబాదు సమీకృత మునిసిపల్ ఘన వ్యర్థాల సంస్థ |
| హెచ్ఎస్‌సీలు | హైవ స్టాటిక్ కంటెయినర్లు |
| ఐఏఎల్ఏ | పారిశ్రామిక ప్రాంత స్థానిక సంస్థ |
| ఐఈసీ | సమాచారం, విద్య, ప్రసారం |
| ఐఈఐఎస్ఎల్ | ఇండో ఎన్విరో ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్ లిమిటెడ్ |
| ఐఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ | సమీకృత మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ |
| ఐఎస్‌డబ్ల్యూఎమ్ | సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ |
| జేపీవీ | ఉమ్మడి ప్రత్యక్ష తనిఖీ |
| కేఎల్‌డీ | రోజుకు కిలో లీటర్లు |
| ఎల్‌సీఎస్ | కలుషిత ద్రావణి సేకరణ వ్యవస్థ |
| ఎమ్ఈ | పర్యవేక్షణ, మూల్యాంకనం |
| ఎమ్ఏయూడీ | మునిసిపల్ పరిపాలన-పట్టణాభివృద్ధి |
| ఎమ్ఐఎస్ | సమాచార నిర్వహణ వ్యవస్థ |
| ఎమ్ఎమ్‌టీఎస్ | బహు-విధ రవాణా వ్యవస్థ |
| ఎమ్‌పీపీ | మండల ప్రజా పరిషత్తు |
| ఎమ్ఓఈఎఫ్‌సీసీ | పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ |
| ఎమ్ఓయూడీ | పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ |
| ఎమ్ఎస్‌డబ్ల్యూ | మునిసిపల్ ఘన వ్యర్థాలు |
| ఎమ్ఎస్‌డబ్ల్యూఎమ్ | మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ |
| ఎమ్‌టీ | మెట్రిక్ టన్ను |
| ఎమ్‌వీ | మోటారు వాహనం |
| ఎమ్‌డబ్ల్యూ | మెగా వాట్లు |
| ఎన్‌జీఓలు | ప్రభుత్వేతర సంస్థలు |
| ఎన్‌జీటీ | జాతీయ హరిత ట్రిబ్యునల్ |
| ఎన్ఆర్‌సీలు | నివాసేతర సముదాయాలు |
| పీజీ | పనితీరు గ్రాంటు |
| పీపీఈ | వ్యక్తిగత రక్షణ పరికరం |
| పీపీపీ | ప్రభుత్వ ప్రవేటు భాగస్వామ్యం |
| పీఆర్ఐలు | పంచాయతీరాజ్ సంస్థలు |
| పీఆర్ఐఏసాఫ్ట్ | పంచాయతీరాజ్ సంస్థల అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ |
| పీఆర్ఆర్ఈ | పంచాయతీరాజ్-గ్రామీణ ఉపాధి |
| క్యూఆర్ | తక్షణ ప్రతిస్పందన |
| ఆర్‌సీ | నమోదు ధ్రువపత్రం |
| ఆర్‌సీవీలు | తిరస్కృతులను కుదించే యంత్రం గల వాహనాలు |
| ఆర్‌డీఎఫ్ | వ్యర్థాల నుండి తీసిన ఇంధనం |
| ఆర్‌డీఎఫ్‌పీపీఎల్ | ఆర్‌డీఎఫ్ విద్యుత్తు ప్రాజెక్టు సంస్థ |
| ఆర్ఈఈఎల్ | రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ |
| ఆర్ఓ | రివర్స్ ఆస్మోసిస్ |

| | |
|---|---|
| ఆర్ఆర్ఆర్ | తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం |
| ఎస్ఏటీలు | స్వచ్ఛ ఆటో టిప్పర్లు |
| ఎస్బీఎమ్-యూ | స్వచ్ఛ భారత్ మిషను-పట్టణ |
| ఎస్సీటీపీ | ద్వితీయ సేకరణ తరలింపు కేంద్రం |
| ఎస్ఈఐఏఏ | రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ |
| ఎస్హెచ్జీలు | స్వయం సహాయక బృందాలు |
| ఎస్ఎల్ఏబీ | రాష్ట్ర స్థాయి సలహా సంఘం |
| ఎస్ఎల్బీ | సేవా స్థాయి ప్రమాణాలు |
| ఎస్పీసీబీ | రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి |
| ఎస్ఎస్ఏఏటీ | సామాజిక తనిఖీ, జవాబుదారీతనం, పారదర్శకత కోసం సంఘం |
| ఎస్డబ్ల్యూఎమ్ | ఘన వ్యర్థాల నిర్వహణ |
| టీ అండ్ డీ | శుద్ధి, నిర్మూలన |
| టీఎఫ్ | టిప్పింగ్ రుసుము |
| టీజీఎస్ | సాంకేతిక మార్గదర్శనం, మద్దతు |
| టీపీడీ | రోజుకు టన్నులలో |
| టీఎస్ | తరలింపు కేంద్రాలు |
| టీఎస్పీసీబీ | తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి |
| యూఎల్బీ | పట్టణ స్థానిక సంస్థ |
| వీఎఫ్సీ | వాహన చోదన స్థితిని నిర్ధారించే ధ్రువపత్రం |
| వీఐసీ | వాహన బీమా ధ్రువపత్రం |
| డబ్ల్యూటీఈ | వ్యర్థాల నుండి విద్యుత్తు తయారి |
| జెడ్జీఎస్ | జిల్లా గ్రంథాలయ సంస్థ |
| జెడ్పీపీ | జిల్లా ప్రజా పరిషత్తు |

© భారత కంప్ట్రోలర్ మరియు
ఆడిటర్ జనరల్
**https://cag.gov.in**

© భారత కంప్ట్రోలర్ మరియు
ఆడిటర్ జనరల్
https://cag.gov.in

https://cag.gov.in/ag/telangana/en